పచ్చిరేగుకాయ కఫకరముగ యుండును. వాతమును హరించును. మెత్తనైన రేగుకాయ కొద్దిమధురముగ, భేదకముగ, వాతహరముగ యుండును. రేగుపండు బలకరముగ, పాకశేషముగ యుండును. మరియు పిత్తమును, శ్రమను, శోషను, వాంతిని, దాహమును హరించును.

గంగరేగుపండ్లగుణము రాజనిఘంటు.

శ్లో॥ రాజబదరః సుమధురః శిశిరోదాహార్తి పిత్తవాతహరః।
వృష్యశ్చ వీర్యవృద్ధిః కురుతే శోషశ్రమౌ హరేత్ ॥

గంగరేగుపండు మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, శుక్లవృద్ధిగ యుండును. మరియు తాపమును, పిత్తమును, వాతమును, శోషను, శ్రమను హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ సౌవీరం బదరం స్నిగ్ధం మధురం వాతపిత్తజిత్ ॥

గంగరేగుపండు స్నిగ్ధముగ, మధురముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

పుల్లపెద్దరేగుపండ్లగుణము రాజనిఘంటు.

శ్లో॥ భూబదరీ మధురామ్లా కఫవాతవికారశోషధ్నా।
దీపనపాచనకర్త్రీ కించిత్పిత్తాస్రకారిణీరుచ్యా ॥

పుల్లపెద్దరేగుపండు మధురముగ, పులుపుగ, పథ్యకరముగ, జఠరదీపనముగ, తీక్ష్ణకారిగ, కొంచముపిత్తము, రక్తవికారముకలిగించునదిగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

రేగుపప్పుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ బదరీఫలమజ్జాతు తువరా మధురామతా।
శుక్రకా బలదా వృష్యా కాసశ్వాసతృషాపహా ॥
వాతఘ్నీ ఛర్ది దాహఘ్నీ పిత్తహా మునిభిర్మతా ॥

రేగుగింజలోనిపప్పు వగరుగ, మధురముగ, శుక్లద్రవముగ, బలకరముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు దగ్గును, శ్వాసను, దాహమును, వాతమును, వాంతిని, తాపమును, పిత్తమును, నివారణచేయును.

వివరణము.

రేగుచెట్లు పెద్దవిగాను, మధ్యమాకారముగాను, అంతకుచిన్నవిగాను, మూడురకములుగా యుండును. రేగుకర్ర శారవాటుగా జిగిబిగా తేలికగా యుండును. తుపాకి మానులకు మంచముల కుపయోగింతురు. చెట్టుకు నిండుగా వంకరముండ్లుండును. ఆకులుగుండ్రముగా, కొంచముకొనగలిగి గరుసుగాయుండును. గంగరేగు పెద్దదిగను, జిట్టరేగులను అన్నిటిలో చిన్నదిగను యుండును, సన్నగ గుత్తులుగాలు పూయును. గంగరేగుకాయలు పొడవుగా సంపెంగకాయ ఆకారముగా కొన్ని గుండ్రముగా ఉసిరికాయలంతవి కొన్ని భేదములు గలిగి యుండును. పులుపుపండ్లలోను కొంచెముపెద్దవి, అతిచిన్నవి రెండుభేదములుగా యుండును. గంగరేగుచెట్లు తోటలలోను, గృహావరణములలోను వేసి పెంచెదరు. పెద్దపుల్లరేగుచెట్లు జిట్టరేగుచెట్లు అరణ్యములలోను, చేలలోను విశేషముగాయుండును. రేగుఆకులను



నూరి ఉండచేసి పొట్టుచేసి నీటిలో పూరవేసి, పశువులకు పెట్టెదరు. ఇది సర్వత్రా నిరోధకము. రేగుపండ్లను యెండబెట్టి వొరుగులుగాచేసి యెండించి వాటి నుపయోగింతురు. ఇది సర్వత్రా యుండును. ఫలప్రధానమైనవి.

వెలగపేర్లు.

శ్లో॥ కపిత్థశ్చ దధిఫలస్సాత్త్వ విస్తశ్చ కపిప్రియః।
చిరపాకీ గ్రాహిఫల తథా గ్రంథిఫలోపిచ ॥

కపిత్థ, దధిఫల, కవిస్థ, కపిప్రియ, చిరపాకీ, గ్రాహిఫల, గ్రంథిఫల, (కథిత్థ, పుష్పఫల, దంతశఠ, మన్మథ, దేవహరాహ్వయ, మాలూర, మంగల్య, నీలమల్లికా, కుచఫల, కపీష్ట, గంధఫల, వంతఫల, కరభవల్లభ, కాఠిన్యఫల, కరంజఫలక, అరుసన్యా, దధిద్ధ, అజసన్య, హృద్యగంధ, వికాలక, ఇవి వెలగ సంస్కృతనామములు. హిందీ—కైథ, కబీట. కన్నడము—బేలలు, బేలడా. అరవము—విళా మరం. ఇంగ్లీషు—The wood apple tree. Scientific (Feronia Elephantum)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కపిత్థమామం సంగ్రాహి కషాయం లఘులేఖనం।
పక్వంగురు తృషాహిక్కా శమనం వాతపిత్తజిత్ ॥
స్వాద్వల్పం తువరం కంఠశోధనం గ్రాహిదుర్జరం ॥

పచ్చివెలగకాయ మలబద్ధముగ, వగరుగ, తేలికగ, లేఖనముగ యుండును. వెలగపండు గురుకరమైనది, మరియు దాహమును, ఎక్కిళ్ళను, వాతమును, పిత్తమును హరించును. చిన్నవెలగకాయ (పిందె) వగరుగ, కంఠమును శోధించునదిగ, మలబద్ధముగ, కఠినముగ జీర్ణమగునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఆమం కంఠరుజం కపిత్థ మధికం జిహ్వాజడత్వావహం తద్దోష త్రయ వర్ధనం విషహరం సంగ్రాహకం రోచకం। పక్వంశ్వాస వమిశ్రమ క్లమ హరం హిక్కాపనోద క్షయం సర్వంగ్రాహి రుచిప్రదంచ కథితం సేవ్యం తతః సర్వదా ॥

పచ్చివెలగకాయ కంఠజాడ్యకరముగ, నాలుకకు జడత్వమును కలిగించునదిగ, త్రిదోషములను వృద్ధిపొందించునదిగ, విషహరముగ, మలబద్ధముగ, రుచికరముగ యుండును. వెలగపండు శ్వాసను, వాంతిని, శ్రమను, క్లమను, ఎక్కిళ్ళను, క్షయను హరించును. రుచిప్రదమైనవి. వెలగపండ్లు, పచ్చిది, పండునది మొదలగు వెలగకాయ లన్నియు మలబద్ధమును చేయును. సర్వకాలములయందు భక్షించదగినది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కపిత్థం మధురంచామ్లం తువరంగ్రాహి శీతలం। వృష్యంతిక్తం పిత్త వాత వ్రణనాశకరం మతం ॥ ఫలమామం కపిత్థస్య గ్రాహిచోష్ణంచ రూక్షకం। లఘ్వమ్లం తువరంచైవ లేఖనం వాతపిత్తకృత్ ॥ జిహ్వాజాడ్యకరం రుచ్యం విషస్వర కఫప్రణుత్। తత్పక్వం రుచిదం చామ్లం కషాయం గ్రాహిమా ధురం ॥ కంఠశుద్ధికరం శీతం గురువృష్యంచ దుర్జరం। శ్వాసంక్షయం రక్తరుజం వాంతివాతం శ్రమంతథా ॥ హిద్మానంచ విషంగ్లాని తృషాందోష

శ్రేయం తథా। హిక్కాం శ్వాసం నాశయతి బీజంచ హృద్వ్యాధ్యపహం॥
తృష్ణా వ్యథాం విషంచైవ విసర్పంచైవ నాశయేత్। బీజతైలంచ తువరం గ్రాహి
పాకం స్వాదు పిత్తనుత్। అభ్రోద్భవం కఫంచైవ హిక్కాం వాంతిచ
నాశయేత్। విషనాశకరం పుష్పం పర్ణం వాంత్యతిసారనుత్॥ హిక్కాం
నాశయతి త్వేవం ప్రోక్తం పూర్వైర్మహాఋషిభిః॥

వెలగ మధురముగ, పులుపుగ, వగరుగ, మలబద్ధముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, చేయున యుండును. మరియు పిత్తమును, వాతమును, వ్రణమును నాశము చేయును.

పచ్చివెలగకాయ మలబద్ధముగ, వేడిగ, రూక్షముగ, తేలికగ, పులుపుగ, వగరుగ, శ్లేష్మముగ, వాతజనకముగ, పిత్తప్రదముగ, జిహ్వకు జడత్వమును కలిగించునదిగ, రుచికరముగ యుండును. మరియు విషమును, కంఠధ్వనిని, కఫమును నాశము చేయును.

వెలగపండు రుచికరముగ, పులుపుగ, వగరుగ, మలబద్ధముగ, మధురముగ, కంఠశుద్ధికరమునదిగ, శీతలముగ, గురుతరముగ, ధాతువృద్ధిగ, కఠినముగ జీర్ణమగునదిగ యుండును. మరియు శ్వాసను, క్షయను, రక్తదోషమును, వాంతిని, వాతమును, శ్రమను, కడుపుబ్బరమును, విషమును, గ్లానిని, దాహమును, త్రిదోషములను, ఎక్కిళ్ళను, దగ్గును నాశము చేయును.

వెలగబీజము హృద్రోగమును, శిరోబాధను, విషమును, విసర్పమును నాశము చేయును.

వెలగబీజముల తైలము వగరుగ, మలబద్ధముగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, ఎలుకవిషమును, కఫమును, ఎక్కిళ్ళను, వాంతిని నాశము చేయును.

వెలగపువ్వు విషమును హరించును. వెలగఆకు వాంతిని, అతిసారమును, ఎక్కిళ్ళను నాశము చేయును.

పండుచున్న కాయగుణము రాజనిఘంటు.

శ్లో॥ అథాస్య పక్వాపక్వత్వో విభిన్నా నస్థతయా విశేషగుణాః॥

కొంతపండి, పండుచున్న వెలగపండు భిన్నావస్థగలదిగా యుండును. గాన, విశేష గుణములుగలదై యుండును.

వివరణము.

వెలగ చాలా పెద్దవృక్షము ఇది అరణ్యములలోను, తోటలలోను, చేలలోను విశేషముగా యుండును. దానిమీదిచెక్క తెల్లపులుగల బెరడ్లుగా యుండును. దీనికి ముండ్లుండును, ఆకులు గుండ్రముగ రెమ్మకు రెండుప్రక్కలను సలుపురంగు, వంకలు కలిగి, పైపా పెద్దల్పన యుండును. గుత్తులుగా, తెల్లని, సన్నని పూలు పూయును. ఇది పుష్యమాసములో కాచుట కారంభించి, తిరుగా పుష్యమాసమునుండి పండుట కారంభించును. చెట్టునుండి కాయలు కోయకున్న, వర్షఋతువువరకు వండి రాలుచుండును, కాయ పిందెగానుండునపుడు ఆకుపచ్చగను, కొంచము పెరగగానే తెలుపురంగుగను యుండును. పండు పండేసమయములో, తెలుపురంగు తగ్గిపోవును, ఇవి సర్వత్రా యుండును. ఫలప్రధానమైనది.

నేరేడు చిన్నసాముదాయపుపేర్లు.

శ్లో॥ జంబూ సురభిపత్రాచ శ్యామలా మేఘమోదినీ।
మహాస్కంధా నీలఫలో రాజార్హాశ్చ శుకప్రియా॥



జంబూ, సురభిపత్ర, శ్యామలా, మేఘమోదినీ, మహాస్కంధ, నీలఫల, రాజార్హ, శుకప్రియా, (రాజఫల, జంబు, ఇవి నేరేడు సాముదాయ సంస్కృతనామములు. హిందీ—జామున. కన్నడము—నేరలుపా. అరవము—నావల్. Scientific (Syzygium Zambolanum)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జంబూ కషాయ మధురా శ్రమపిత్తదాహ కంఠార్తి శోషశమనీ క్రిమిదోష
హంత్రీ। శ్వాసాతిసార కఫకాస వినాశనీచ విష్టంభినీ భవతిరోచన పాచ
నీచ॥

నేరేడుచెట్టుచెక్క వగరుగ, మధురముగ, మలబద్ధముగ, రుచికరముగ, జీర్ణకారిగ యుండును. మరియు శ్రమను, పిత్తమును, దాహమును, కంఠరోగమును, శోషను, క్రిమిదోషమును, శ్వాసము, అతిసారమును, కఫమును, దగ్గును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జంబూ వృక్షస్తు తువరో గ్రాహీ మధుర పాచకః। మలస్తంభకరో రూక్షో
రుచికృత్పిత్త దాహహా॥ అమ్లః కంఠ్యః కృమిశ్వాస శోషాతిసారకాస
హా। రక్తదోషం కఫంచైవ వ్రణంచైవ వినాశయేత్॥ ఫలంచ తువరం
చామ్లం మధురం శీతలం మతం। రుచ్యం రూక్షం గ్రాహకంచ లేఖనం కం
ఠ దూషకం॥ మలస్తంభకరం వాతకారకం కఫపిత్తనుత్। ఆధ్మాన
కారకం ప్రోక్తం పూర్వైర్వైద్యర్మునిభిః॥

నేరేడుచెట్టుచెక్క వగరుగ, మలబద్ధముగ, మధురముగ, తీక్ష్ణకారిగ, మలబద్ధకరముగ, రూక్షముగ, రుచికరముగ, పులుపుగ, కంఠమునకు హితవుగ యుండును. మరియు పిత్తమును, దాహమును, కృమిని, శ్వాసము, శోషను, అతిసారమును, దగ్గును, రక్తదోషమును, కఫమును, వ్రణమును నాశము చేయును.

నేరేడుపండు వగరుగ, పులుపుగ, మధురముగ, శీతలముగ, రుచికరముగ, రూక్షముగ, మలబద్ధముగ, లేఖనముగ, కంఠదూషకముగ, మలస్తంభనగ, వాతకారకముగ, కఫహరముగ, పిత్తనాశకముగ, కడుపుబ్బరము చేయునదిగ యుండును.

పెద్దనేరేడుపేర్లు.

శ్లో॥ మహాజంబూ రాజజంబూః స్వర్ణమాతా మహాఫలా।
శుకప్రియా కోకిలేష్టా మహానీలా బృహత్ఫలా॥

మహాజంబూ, రాజజంబూ, స్వర్ణమాతా, మహాఫలా, శుకప్రియా, కోకిలేష్టా, మహానీలా, బృహత్ఫలా, (ఫలేంద్ర, సురభిపత్రా, మహాజంబుర, నందీ, మహాపత్రి, నంద, ఇవి పెద్దనేరేడు సంస్కృతనామములు. హిందీ—బడీజామున. కన్నడము—దొడ్డునేరలు. అరవము—పెరునావల్.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రాజజంబూఫలం మధురా చోష్ణాచ తువరామతా। స్వర్యా మలస్తంభకరీ
శ్వాస శోష శ్రమాపహా। ముఖజాడ్య అతిసారఘ్నీ కఫ కాస వినాశినీ।
ఫలంచాస్యాస్తు రుచిదం మధురం స్తంభకం గురు। దోషనాశకరం స్వాదు
ఋషిభిః పరికీర్తితం।

పెద్దనేరేడుచెట్టుబెరడు మధురముగ, వెడిగ, వగరుగ, స్వరమును శుద్ధిచేయునదిగ, మల మును స్తంభింపజేయునదిగ యుండును. మరియు శ్వాసము, శోషము, శ్రమము, ముఖజాడ్యము, అతి సారమును, కఫమును, వ్రణమును హరించును.

పెద్దనేరేడుపండు రుచికరముగ, మధురముగ, మలస్తంభకరముగ, గురుతరముగ, స్వా స్థ్యముగ, దోషములను నాశముచేయునదిగ యుండును.

మరియు భావప్రకాశే.

శ్లో॥ రాజజంబూ ఫలంస్వాదు విష్టంభి గురురోచనం ॥

పెద్దనేరేడుపండు మధురముగ, మలబద్ధముగ, రుచికరముగ యుండును.

కాకినేరేడు పేర్లు.

శ్లో॥ కాకజంబూః కాకఫలా నాదేయీ కాకవల్లభా ।
భృంగేష్టా కాకనీలాచ ధ్వాంక్షజంబూ ర్ఘనప్రియా ॥

కాకజంబూ, కాకఫలా, నాదేయీ, కాకవల్లభా, భృంగేష్టా, కాకనీలా, ధ్వాంక్షజం బూ, ఘనప్రియా, ఇవి కాకినేరేడు సంస్కృతనామములు. హిందీ—ఛోటీజామున. కన్నడము—[illegible]. అరవము—కరునావల్. Scientific (Engenia Jambolana)

గుణము రాజనిఘంటు.

కాకజంబూః కషాయామ్లా పాకేతు మధురాగురుః ।
దాహశ్రమా తిసారఘ్నీ వీర్యపుష్టి బలప్రదా ॥

కాకినేరేడు వగరుగ, పులుపుగ, మధురపక్వముగ, గురుతరముగ, వీర్యవృద్ధిగ, బలప్రదము గ యుండును. మరియు తాపమును, శ్రమము, అతిసారమును హరించును.

భూనేరేడు (లేకజన్నె) పేర్లు.

శ్లో॥ అన్యాచ భూమిజంబూ హ్రస్వఫలా హ్రస్వాపిచా ।
పికభక్షా కాష్ఠజంబూ తథాచ భృంగవల్లభా ॥

భూమిజంబూ, హ్రస్వఫలా, హ్రస్వా, పికభక్షా, కాష్ఠజంబూ, భృంగవల్లభా, (భ్రమ రేష్టా, సూక్ష్మపత్రా), ఇవి భూనేరేడు, (జన్నె) సంస్కృతనామములు. హిందీ—ఛోటీజామున. కన్న డము—కిరునెగిలు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భూమిజంబూః కషాయాచ మధురా శ్లేష్మపిత్తనుత్ ।
హృద్యా సంగ్రాహిహ్ హృత్కంఠ దోషఘ్నీ వీర్యపుష్టిదా ॥

భూనేరేడు (జన్నె) వగరుగ, మధురముగ, మనోహరముగ, మలబద్ధముగ, వీర్యమును వృద్ధిచేయునదిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, హృదయరోగమును, కంఠదోషమును హరిం చును.

సూక్ష్మనేరేడు (చిన్నజన్నె) పేర్లు.

శ్లో॥ క్షుద్రజంబూః సూక్ష్మపత్రా నాదేయీ జలజంబుకా ॥

క్షుద్రజంబూ, సూక్ష్మపత్రా, నాదేయీ, జలజంబుకా, (దీర్ఘపత్రా, సూక్ష్మకృష్ణఫలా మత్స్యమా), ఇవి సూక్ష్మనేరేడు సంస్కృతనామములు, హిందీ—ఛోటీజామున. అరవము—సిరినావల్.



గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ క్షుద్రజంబూస్తువరా హృద్యాధ మధురామతా । వీర్యప్రదా గ్రాహి నీవ పుష్టికృత్కఫ పిత్తహా । హృద్రోగం కంఠరోగంచ దాహంచైవ వినా శయేత్ । అస్యాః ఫలగుణాః ప్రోక్తా రాజజంబూఫలైః సమాః ॥

సూక్ష్మనేరేడు (చిన్నజన్నె) వగరుగ, మనఃప్రియముగ, మధురముగ, వీర్యజనకముగ, మ లబద్ధకరముగ, పుష్టిప్రదముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, హృద్రోగమును, కంఠరో గమును, తాపమును నాశముచేయును.

సూక్ష్మనేరేడుఫలము పెద్దనేరేడు ఫలగుణములు గలదైయుండును.

బీజగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తన్మజ్జా మధురాగ్రాహీ విశేషాన్మధుమేహహా ।
తదంకురాహిమా రూక్షాగ్రాహకా ధ్మానకారకః ॥

నేరేడుబీజములోనిపప్పు మధురముగ, మలబద్ధముగ, విశేషించి మధుమేహహరముగ యుం డును. నేరేడుచిగురుటాకు శీతలముగ, రూక్షముగ, మలబద్ధకరముగ, కడుపుబ్బరముగ యుండును.

వివరణము.

నేరేడు చాలాపెద్దవృక్షము తాట తెలుపుగ, మందముగ యుండును. ఆకులు పొగడఆకు లవలెయుండును. గుత్తులుగా పూలు పూయును. ఈచెట్టు రోడ్లప్రక్కను అరణ్యములలోను, చేలలోను యుండును.

నేరేడుచెట్లు ఆకారమంతయు ఏకరీతిగానేయుండి రాజజంబూ, పెద్దనేరేడు మృగశిరా ప్రవేశముకసరికి కాయలుఫలించును. కాయలు ఎక్కువపొడవుగా కొన్నియు కొంచముగోడుగాయుం డును. పండునపుడు అన్నియు నలుపుగానేయుండి చిరిపిన ఊదరపుగాయుండును.

భూనేరేడు (జన్నెచెట్టు) ఆకారమంతయు ఇంచుమించుగా పైదానివలెనేయుండి ఆకు లుమాత్రము కొంచముచిన్నవిగాయుండి కాయలు గుండ్రముగా పైదానికన్న చిన్నవిగా యుండును. ఈ కాయలు వర్షకాలములోగాని ఫలించవు. వీటిలోను చిన్న పెద్దభేదములు కలవు. ఇది సర్వత్రాదొరకు ను. ఫలప్రధానమైనది.

చింతచెట్టుపేర్లు.

శ్లో॥ తింత్రిణీ తింత్రికా చించా అమ్లికా చుక్రికా తథా ।
తింతిడీ తింతికా చుక్రా భుక్తికా శాకచుక్రికా ॥

తింత్రిణీ, తింత్రికా, చించా, అమ్లికా, చుక్రికా, తింతిడీ, తింతికా, చుక్రా, భుక్తికా, శాకచుక్రికా, (అమ్లి, దంతశఠా, అమ్లా, చించికా, తింతిడికా, తింతిడీక, వృక్షామ్ల, అమ్లికా, తింతడ అంబిలి, అమ్లికా, అత్యమ్ల, భుక్తా, చారిత్ర, గురుత్ర, పిచ్ఛిలా, యమదూతికా, సుచుక్రికా, సుతింతిడి శాక్తిపత్ర, సర్వామ్ల, ఇవి చింతచెట్టు సంస్కృతనామములు. హిందీ—ఇమలీ. కన్నడము—హుణిసె. అరవము—పులి, యమకం, అంబ్లము. Tamarind tree. Scientific (Tamarindus Indica)

ఫలగుణము రాజనిఘంటు.

శ్లో॥ అమ్లికాయాఃఫలం త్వామమత్యమ్లం లఘుపిత్తకృత్ ।
పక్వంతు మధురామ్లంస్యా ద్భేదీవిష్టంభ వాతజిత్ ॥

పచ్చిచింతకాయ ఆమ్లపులుసుగ, వేడిగ, పిత్తకరముగ యుండును.

బండిచింతకాయ మధురముగ, పులుపుగ, విరేచనకారిగ యుండును. మరియు కఫమున్ను రమును, వాతమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అమ్లికామ్లా గురుర్వాతహరా పిత్తకఫాస్రకృత్ ।
పక్వాతుదీపనీ రూక్షా సరోష్ణా కఫవాతనుత్ ॥

పచ్చిచింతకాయ గురుకరముగ, వాతహరముగ, పిత్తమును, కఫమును, రక్తవికారమును కలిగించునదిగా యుండును.

పండుచింతకాయ జఠరదీపనముగ, రూక్షముగ, విరేచనకారిగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ చించావృక్షో గురుశ్చోష్ణశ్చామ్లః పిత్త కఫప్రదః । రక్తకోపనకారీచ వాతనాశకరో మతః ॥ చించాపుష్పంతు తువరం స్వాదమ్లంచ రుచిప్రదం । విశదం చాగ్నిజనకం లఘువాతకఫాపహం ॥ ప్రమేహఘ్నం సముద్దిష్టం పత్రం శోథహరం మతం । రక్తదోషహరంచైవ ఫలంచాస్యతు కోమలం ॥ అత్యమ్లం గ్రాహితం చోష్ణం రుచ్యం చాగ్నిప్రదీపకం । రక్తపిత్తస్య పిత్తస్య కఫరక్తస్య కోపనం ॥ వాతనాశకరం ప్రోక్తం తత్పక్వం వాతలం మతం । కఫపిత్తకరంచైవ తత్పక్వం మధురం రసం ॥ అమ్లం హృద్యం భేదకంచ మలసంభకరం మతం । దీపనం రుచినం చోష్ణం రూక్షం వస్తివిశోధనం ॥ వ్రణదోషం కఫం వాతం జంతూంశ్చైవ వినాశయేత్ । శుష్కం చించాఫలం హృద్యం లఘుభ్రాంతి శ్రమాపహం ॥ తృష్ణాహరం క్లమహరం క్రిమినాశకరం మతం ॥

చింతచెట్టు గురుకరముగ, వేడిగ, పులుపుగ, పిత్తజనకముగ, కఫప్రదముగ, రక్తమున్ను కోపిరము చేయునదిగ, వాతనాశకరముగ యుండును.

చింతపువ్వు వగరుగ, స్వాదిష్టముగ, పులుపుగ, రుచిప్రదముగ, ప్రకాశమానముగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరియు వాతమును, కఫమును, ప్రమేహమును హరించును.

చింతఆకు వాపును, రక్తదోషమును హరించును.

చింతలేతకాయ అతిపులుపుగ, మలబద్ధకరముగ, వేడిగ, రుచికరముగ, జఠరదీపనముగ, రక్తపిత్తజనకముగ, పిత్తకారకముగ, కఫప్రదముగ, రక్తప్రకోపనముగ, వాతనాశకరముగ యుండును.

అప్పుడుపండుచున్న చింతకాయ వాతలముగ, కఫజనకముగ, పిత్తకారకముగ యుండును.

మాగినచింతపండు మధురరసముగ, పులుపుగ, మనోహరముగ, భేదనకారిగ, మలస్తంభకరముగ, జఠరదీపనముగ, రుచికరముగ, వేడిగ, రూక్షముగ, వస్తిశోధించునదిగ యుండును. మరియు వ్రణదోషమును, కఫమును, వాతమును, జంతువులను నాశము చేయును.

పాతచింతపండు మనఃప్రియముగ, తేలికగ యుండును. మరియు భ్రాంతిని, శ్రమను, దాహమును, క్లమమును, కృమిని నాశము చేయును.



చిగురుటాకుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ త్రింత్రిణీపల్లవం హృద్యం కషాయామ్లం రుచిప్రదం ।
నేత్రరోగహరం మేధ్యం దీపనం కఫవాతజిత్ ॥

చింతచిగురు మనోహరముగ, వగరుగ, పులుపుగ, రుచికరముగ, మేధాజనకముగ, జఠరదీపనముగ యుండును. మరియు నేత్రరోగమును, కఫమును, వాతమును హరించును.

చింతపండుగుణము రాజనిఘంటు.

శ్లో॥ పక్వచించాఫలరసో మధురామ్లో రుచిప్రదః ।
శోఫపాక కరోలేపా ద్వ్రణదోష వినాశనః ॥

చింతపండు మధురముగ, పులుపుగ, రుచికరముగ యుండును. దీనిని లేపముచేసిన, వాపును పక్వముచేయును. వ్రణదోషమును నాశము చేయును.

మరియు నిఘంటురత్నాకరము

శ్లో॥ చించాతు నూతనావాత కఫస్య కరిణీమతా ।
సాపక్వాకీ వాతపిత్త నాశినీ పరికీర్తితా ॥

క్రొత్తచింతపండు వాతకరముగ, కఫజనకముగ యుండును. ఒకసంవత్సరము నిలువయుండిన చింతపండు వాతమును, పిత్తమును హరించును.

పత్రాదులగుణము రాజనిఘంటు.

శ్లో॥ చించాపత్రంచ శోథఘ్నం రక్తదోష వ్యథాపహం ।
తత్త్వక్తత్క్షారం శూలమందాగ్ని నాశనం ॥

చింతాకు వాపును, రక్తదోష సంబంధబాధను హరించును. (అనగా, ఆకును త్రొక్కిగాని, వండిగాని, వాచినచోటను కట్టిన వాపును తగ్గించును) రక్తముచేరి బాధ కలుగుచున్నచోటునకట్టిన రక్తమును విరుచును.

చింతఎండుచెక్క క్షారము, శూలను, అగ్నిమాంద్యమును హరించును.

చింతపండురసము పేర్లు.

శ్లో॥ అమ్లసారస్తు శాకామ్లం చుకామ్లం చామ్లచుక్రికా ।
చించామ్ల మమ్లచూడశ్చ చించారసో పిన స్తథా ॥

అమ్లసార, శాకామ్ల, చుకామ్ల, చామ్లచుక్రికా, చించామ్ల, అమ్లచూడ, చించరస, ఇవి చింతపండురసము సంస్కృతనామములు. హింది—కచ్చాళీట్టా. కన్నడము—హుణసినయలె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అమ్ల సారస్త్వతివామ్లో వాతఘ్నః కఫదాహకృత్ ।
సాపక్వాన శర్కరామిశ్రో దాహపిత్త కఫార్తినుత్ ॥

చింతపండురసము (పచ్చిపులుసు) అతిపులుపుగ, వాతహరముగ, కఫప్రదముగ, తాపకరముగ యుండును. ఆపులుసులో సమానముగా పంచదారను చేర్చిన, తాపమును, పిత్తమును, కఫమును హరించును.

## వివరణము.

చింతచాలా గొప్పవృక్షము. ఇది అరణ్యములలోను, పర్వతములయందు, గ్రామములలోను, సర్వత్రా యుండును. దీని ఆకులు తుమ్మ ఆకులకన్న పెద్దవిగా, రెమ్మకు రెండుప్రక్కలను యుండును. గుత్తులుగా, ఎర్రని, సన్నని పూలుపూయును. కాయలు పొడవుగా యుండును. దీని చిగురుటాకులను, పూతను, లేతకాయలను, ముదురుకాయలను, పండును, అన్నియు కూరల కుపయోగింతురు. కొందరు మునగ ఆకు ఉడికించి రసమును కూరలలోని కుపయోగింతురు. చింత గింజలను [illegible] మరియు [illegible] రుచిపులుపుగల కాయలుకాచు చింతచెట్టుకూడా కలదు. ఇది [illegible] ది. దీనిలో కాయ విరిచిచూచ్చిన [illegible] ప్రదేశములలో "మాధవరాను" [illegible] గలదు. చెట్టుకాయలైతె ఆకారములలో భేదముండును. పత్రఫలాదు లన్నియు ఉపయోగపడును.

## పుల్లేరుచెట్టు పేర్లు.

శ్లో॥ వృక్షామ్ల మమ్లశాక స్తు ఫలామ్లాదమ్ల వృక్షకః।
బీజామ్ల శ్చామ్లఫలకో చూడామ్లః రక్తపూరకః॥

వృక్షామ్ల, అమ్లశాక, ఫలామ్ల, అమ్లవృక్షక, బీజామ్ల, అమ్లఫలక, చూడామ్ల, రక్తపూరక, (అమ్లఫల, చుక్రామ్ల, చక్ర, శాకామ్ల, అమ్లపూర, పూరామ్ల, ఫలామ్లక, అమ్లవృక్ష, రసామ్ల, శ్రేష్ఠామ్ల, అత్యమ్ల, అలంబీజ, చుక్రఫల, ఇవి పుల్లేరుచెట్టు సంస్కృతనామములు. హిందీ—విసాంబిలి. తెలికి. కన్నడము—[illegible]. Scientific (Garciniepurla)

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ వృక్షామ్ల మమ్లంకటుకం కషాయం సోష్ణం కఫార్శోఘ్న ముదీరయంతి।
తృష్ణాసమీరో దరహృద్గదాని గుల్మాతిసార వ్రణదోషనాశి॥

పుల్లేరుచెట్టు పులుపుగ, కారముగ, వగరుగ, వేడిగ యుండును. మరియు కఫమును, మొలలను, దాహమును, వాతమును, ఉదరమును, హృద్రోగమును, గుల్మమును, అతిసారమును, వ్రణదోషమును నాశముచేయును.

## మరియు భావప్రకాశ.

శ్లో॥ వృక్షామ్ల మామ్లమమ్లోష్ణం వాతఘ్నం కఫపిత్తలం। పక్వంతు గురుసం
గ్రాహికటుకం తువరంలఘు। అమ్లోష్ణం రోచనంరూక్షం దీపనం కఫవా
తకృత్। తృష్ణార్శో గ్రహణీగుల్మ శూలహృద్రోగ జంతుజిత్॥

పుల్లేరుకాయ పచ్చిది పులుపుగ, వేడిగ, వాతహరముగ, కఫప్రదముగ, పిత్తకరముగ యుండును. పండుకాయ గురుకరముగ, మలబద్ధముగ, కారముగ, వగరుగ, తేలికగ, పులుపుగ, రుచికరముగ, రూక్షముగ, జఠరదీపనముగ, కఫప్రదముగ, వాతజనకముగ యుండును. మరియు దాహమును, మొలలను, గ్రహణిని, గుల్మమును, శూలను, హృద్రోగమును, జంతువును హరించును.

## వివరణము.

పుల్లేరుచెట్టు మధ్యమాకారవృక్షము దీనిఆకులు ఊడుగ ఆకులకన్న పెడల్పుగా పలచనగా యుండును. పువ్వులు తెల్లగా గుత్తులుగా పూయును. కాయలు నిమ్మకాయలంత యుండును. పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన పసుపుగను యుండును. కాయలు పచ్చిసమయములో అతిపులుపుగా యుండును. దీని ఆకులను పచ్చికాయలను కూరలలోవేసి వండి భుజించెదరు. పండుకాయలు పులుపుగ



లక్ష్మీ [illegible], ఇది విశాఖపట్టణంజిల్లాలో [illegible] ఈచెట్టును విశేషముగా యుపయోగింతురు.

## సాలిగ్రామజీ.

పుల్లేరుచెట్టు చాలాఅందమైనది, గోదావరిప్రాంతములో విశేషముగా యుండును. ఆకులు పొడవుగా కొమ్మకుప్రక్కల పలువిడలును. వసంతఋతువులో పుష్పించి నారింజకాయలంత కాయలు కాచును. దీని సర్వాంగములు పులుపుగా యుండును. యని వ్రాసియున్నారు.

## పుల్లప్రబ్బలిపేర్లు.

శ్లో॥ అమ్లో మ్లవేతసో వేధీ రసామ్లో వీరవేతసః।
శతవేధీ గుల్మకేతు ఫలామ్లా శ్చామ్ల నాయకః॥

అమ్ల, అమ్లవేతస, వేధీ, రసామ్ల, వీరవేతస, శతవధీ, గుల్మకేతు, ఫలామ్ల, అమ్లనాయక, (వేతసామ్ల, అమ్లసార, వేధక, భీమ, భేదన, భేదీ, రాజామ్ల, చుక్ర, సహస్రవంత్, వరాంధిధ, శంఖ ద్రావీ, మహాసుర, వరాంగీ, నిమల, వంజుల, దీర్ఘపత్రక, కలన, నద్రు, సుషేణ ఇది పుల్లప్రబ్బలి సంస్కృతనామములు. హింది—అమలవేత. అరవము—పులిచంటి. అంగ్లము. Common Sor-al. Scientific (Acido Zeyfolia)

## గుణము భావప్రకాశ.

శ్లో॥ అమ్లవేతస మత్యమ్లం భేదనం లఘుదీపనం। హృద్రోగ శూలగుల్మఘ్నం
పిత్తలం లోమహర్షణం॥ రూక్షం విణ్మూత్ర దోషఘ్నం ప్లీహోదావర్త
నాశనం। హిక్కానాహా రుచిశ్వాస కాసాజీర్ణ వమిప్రణుత్॥ కఫవాత
మయధ్వంసి ఛాగమాంస ద్రవిత్వకృత్। చణకామ్ల గుణంజ్ఞేయం లోహ
సూచీ ద్రవత్వకృత్॥

పుల్లప్రబ్బలి అతిపులుపుగ, విరేచనకారిగ, తేలికగ, జఠరదీపనముగ, పిత్తకరముగ, రోమహర్షణముగ, రూక్షముగ, మేకమాంసమును ద్రవింపచేయునదిగ, శనగలవలెనుండే గుణములు కలదిగ, లోహపునూదిని [illegible] యుండును. మరియు హృద్రోగమును, శూలను, గుల్మమును, మలదోషమును, మూత్రదోషమును, ప్లీహను, ఉదావర్తమును, ఎక్కిళ్ళను, కడుపుబ్బరమును, అరుచిని శ్వాసను, దగ్గును, అజీర్ణమును, వాంతిని, కఫమును, వాతవ్యాధులను హరించును.

## మరియు రాజనిఘంటు.

శ్లో॥ అమ్లవేతస మత్యమ్లం కషాయోష్ణంచ వాతజిత్।
కఫార్శోఘ్న శ్రమగుల్మఘ్న మరోచక హరంపరం॥

పుల్లప్రబ్బలి అతిపులుపుగ, వగరుగ, వేడిగ యుండును. మరియు వాతమును, కఫమును, మొలలను, శ్రమను, అరుచిని హరించును.

## మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ అమ్లవేతస మత్యుష్ణం భేదనం లఘుదీపనం।
హృద్రోగ శూలగుల్మఘ్నం పిత్తతృట్కఫ దూషణం॥
పక్వంతు మధురామ్లం స్యాత్స్నిగ్ధం పిత్త కఫాపహం॥

పుల్లప్రబ్బలి ఆకుపచ్చగ, విరేచనకారిగ, శీతలగ, జఠరదీపనముగ యుండును. మరియు హృద్రోగమును, శూలను, గుల్మమును, పిత్తమును, దాహమును, కఫమును హరించును. పుల్లప్రబ్బలి పండు మధురముగ, పులుపుగ, స్నిగ్ధముగ యుండును. మరియు పిత్తమును, కఫమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ అమ్లవేతస మత్యమ్ల మానాహ కఫవాతజిత్ ।
తదేవసిద్ధం దోషఘ్నం శ్రమఘ్నం గ్రాహిహృద్యపి ॥

పుల్లప్రబ్బలి అమిత పులుపుగలది, కడుపుబ్బరమును, కఫమును, వాతమును హరించును. పుల్లప్రబ్బలి పండు మలబద్ధముగ, గురుతరముగ యుండును. మరియు త్రిదోషములను హరించును.

లక్షణము.

పుల్లప్రబ్బలి వృక్షము మధ్యమాకారముగా యుండును. ఇది రెండుభేదములుగలది, ఈచెట్టు తోటలలో వేసి పెంచెదరు. తెల్లని పూలుపూయును. గుండ్రముగా ఖర్బూజ కాయాకారముగా కాయలుకాయును. పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన పసుపుపచ్చగను, జిగటగాను యుండును. (అమ్లవేతసయని అడిగిన ఉప్పులో ఊరవేసి కాయలు బస్తీ దుకాణములలో దొరకును. ఫలప్రధానమైనది.

వరా:- పుల్లప్రబ్బలియనగా పులుపుగానుండు లతా విశేషమని, ఆంధ్రవైద్యులు చెప్పుట కలదు గాని వైనక్యౌషధి గుణకల్పమును బట్టియు రాజవల్లభ నిఘంటు శ్లోకమును బట్టి ఫల విశేషముగానే యున్నదగును.

నిమ్మకాయ పేర్లు.

శ్లో॥ నింబూకస్యా నింబుకం క్లీబే శోధనో దంతఘాతకః ।
వహ్నిర్దీప్యో వహ్నిబీజో నింబూకః జంతుమారకః ॥

నింబూ, నింబుక, క్లీబ, శోధన, దంతఘాతక, వహ్నిదీప్య, వహ్నిబీజ, నింబూక, జంతుమారక, (అమ్లరస, అమ్లసార, జంతుమారి, రోచన, ఇవి నిమ్మ సంస్కృతనామములు. హిందీ—నీంబు. కన్నడము—నింబు, కచిలె. అరవము—ఎలిమిచ్చంగాయ్. Scientific (Citrus acida)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నింబూఫలం ప్రథితమమ్లరసం కటూష్ణం గుల్మామవాత హరమగ్ని వివృద్ధికారీ ।
చక్షుష్య మేతదపి కాసకఫార్తి కంఠవిచ్ఛర్దిహారీ పరిపక్వ మతీవరుచ్యం ॥

నిమ్మకాయ పులుపుగ, కారముగ, వేడిగ, జఠరవృద్ధికరముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు గుల్మమును, ఆమమును, వాతమును, దగ్గును, కఫమును, కంఠరోగమును, వాంతిని హరించును. బాగుగా పండినది విశేషరుచిగా నుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ నింబూక మమ్లం వాతఘ్నం దీపనం పాచనంలఘు ।

నిమ్మకాయ పులుపుగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ, తేలికగ, వాతహరముగ యుండును



మరియు హారీతసంహిత.

శ్లో॥ నింబూకం కృమిసమూహ నాశనం తీక్ష్ణమమ్ల ముదర గ్రహాపహం । వాత పిత్త కఫశూలినే హితం కష్టనష్ట రుచిరోచనం పరం ॥ త్రిదోష వహ్నిక్షయ వాతరోగ నిపీడితానాం విషవిహ్వలానాం । మందానలే బద్ధగుదే ప్రదేయం విషూచికాయాం మునయో వదంతి ॥

నిమ్మకాయ కృమిసమూహమును నాశముచేయునదిగ, తీక్ష్ణముగ, పులుపుగ, ఉదరరోగహరముగ, గ్రహపీడ నివర్తిగ, వాతరోగికి, పిత్తరోగికి, కఫరోగికి, శూలరోగికి, హితకరముగ, అరుచిహరముగ, రుచికరముగ, త్రిదోషముల చేతను, అగ్నిమాంద్యము చేతను, వాతరోగము చేతను, విషబాధ చేతను, అజీర్ణము చేతను, బద్ధగుదము చేతను, విషూచివలన, పీడను పొందువారలకు నిమ్మకాయ నిమ్మట మంచిదని ఋషులచే చెప్పబడినది.

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ త్రిదోష సద్యోజ్వర పీడితానాం దోషాన్వితానాంచ ప్రవహ్లికానాం ।
మలగ్రహే బద్ధగుదే హితంచ విషూచికాయాం మునయోవదంతి ॥

త్రిదోషజ్వరరోగులకు, తరుణజ్వరపీడితులకు, జఠరదోషము గలవారలకు, నోటవెంట నీరుకారువారలకు, మలబద్ధముగల వారలకు, గుదబద్ధము గలవారలకు, విషూచి రోగులకు, నిమ్మకాయ హితమైనది.

మరియు సుషేణసంహిత.

శ్లో॥ నింబూఫలం రోచనమగ్ని వృద్ధింకరోతి పిత్తంచ సవాతరక్తం ।
అచాక్షుషం శ్లేష్మకరం విశేషాద్భుక్తస్య పాకం కురుతేచసద్యః ॥

నిమ్మకాయ రుచిగలది, జఠరమును వృద్ధిపరచునది, పిత్తమును, వాతరక్తమును కలిగించునది, నేత్రములకు హితవుకానిది, కఫకరమైనది, విశేషించి భక్షించిన పదార్థమును వెంటనే జీర్ణము చేయునది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నింబూష్ణం పాచకంచామ్లం దీపనం నేత్రయోర్హితం । అతిరుచ్యంచ కటుకం తువరంచ మతంలఘు ॥ కఫంవాతం వమిం కాసం కంఠరోగం క్షతం తథా । పిత్తంశూలం త్రిదోషంచ మలస్తంభం విషూచికాం ॥ బద్ధోదరం చామవాతం గుల్మంచైవ కృమింజయేత్ । తత్పక్వంచ గుణైః శ్రేష్ఠం ప్రోక్తం వైద్య విశారదైః ॥

నిమ్మకాయ వేడిగ, జీర్ణము చేయునదిగ, పులుపుగ, జఠరదీపనకరముగ, నేత్రములకు హితవుగ, అతిరుచిగ, కారముగ, వగరుగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును, వాంతిని, దగ్గును, కంఠరోగమును, గాయమును, పిత్తమును, శూలను, త్రిదోషములను, మలస్తంభమును, విషూచిని, గుదబద్ధమును, ఉదరమును, ఆమవాతమును, గుల్మమును, కృమిని హరించును. బాగుగా పండిన నిమ్మకాయ శ్రేష్ఠగుణములు గలది.

వివరణము.

నిమ్మచెట్టు నారింజచెట్టుకన్న చిన్నదిగా ఆకులుకూడా చిన్నవిగా వలువరంగుకలిగి, ముళ్లతో కూడియుండును. చెట్టునిండుగా ముండ్లుండును. సన్నగా, తెల్లరేకులుగల పూలుపూయును. కాయలు గుండ్రముగా, ముసిణి కాయలంత లావుగా, పచ్చిసమయములో ఆకుపచ్చగ, పండిన పిమ్మట పచ్చగ యుండును. దీనిపైతోలు పలచనగా యుండి, లోపల నారింజకాయలు మొదలగువానికి వలె తొనలుయుండును. గింజలు నారింజ గింజలకన్న చిన్నవిగా యుండును. దీనిలో పుట్టనిమ్మయను వాని కాయలు కొంచము పెద్దవిగా యుండును. విశేషముగా తోటలలో వేసి నీరుపారించి పెంచెదరు. సర్వత్రా దొరకును. ఫలప్రధానమైనది.

గజనిమ్మపేర్లు.

శ్లో॥ లకుచశ్శుద్రపనసో కషాయో దృఢవల్కలః ।
లికుచశ్చామ్లకః శూరనికుచః గ్రంథిమత్ఫలః ॥

లకుచ, క్షుద్రపనస, కషాయ, దృఢవల్కల, లికుచ, అమ్లక, శూర, నికుచ, గ్రంథిమత్ఫల, (డహు, విరావత, కార్శ్య, స్థూలస్కంధ, కాల, ఇవి గజనిమ్మ సంస్కృతనామములు. హిందీ— లంబాసింబు. Scientific (Atrocarpus lakucha)

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమంలకుచ ముష్ణంచ గురువిష్టంభకృత్తథా । మధురంచ తథామ్లంచ దోషత్రితయ రక్తకృత్ ॥ శుక్రాగ్ని నాశనంచాపి నేత్రయో రహితం స్మృతం । సుపక్వం తత్తుమధుర మమ్లంచానిలపిత్తహృత్ ॥ కఫవహ్ని కరం రుచ్యం వృష్యం విష్టంభి కంచతత్ ॥

పచ్చిగజనిమ్మకాయ వేడిగ, గురుకరముగ, కడుపుబ్బరముగ, మధురముగ, పులుపుగ, త్రిదోషజనకముగ, రక్తకోపప్రదముగ, శుక్లమును, జఠరమును నాశముచేయునదిగ, నేత్రములకు అహితముగ యుండును.

గజనిమ్మపండు మధురముగ, పులుపుగ, కఫజనకముగ, జఠరదీపనముగ, రుచికరముగ, శుక్లవృద్ధిగ, మలబద్ధకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ లకుచః స్వరసోఽతిక్తః కషాయోష్ణో లఘుస్తథా ।
కఫదోషహరో దాహీ మలసంగ్రాహి దాయకః ॥

గజనిమ్మస్వరసము చేదుగ, వగరుగ, వేడిగ, తేలికగ, కఫదోషహరముగ, తాపకరముగ, మలసంగ్రహకారకముగ యుండును.

వివరణము.

గజనిమ్మచెట్టు నిమ్మచెట్టువలెనే యుండును. ఆకులుమాత్రము కొంచము పెద్దవిగా యుండును. పూలు నిమ్మపూలవలెనే తెలుపురంగుగా పూయును. కాయలు కోలగా, చిన్నమామిడి కాయలావుగ, మారేడుపండుకాయ ఆకారముగా యుండును. కాయలు పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన పసుపుపచ్చగను యుండును. దీనిని తోటలలో వేసి పెంచెదరు. సర్వత్రా దొరకును. ఫలప్రధానమైనది.



దబ్బకాయపేర్లు.

శ్లో॥ జంబీరో దంతశఠో జంభ జంభీర జంభలః ।
జంభల స్తుమ్ముఖశోధీచ జంభకో దంతహర్షకః ॥

జంబీర, దంతశఠ, జంభ, జంభీర, జంభల, జంతుజిత్, ముఖశోధి, జంభక, దంతహర్షక, (జంబీర, శోధనక, ముఖశోధి, జాడ్యారి, జంభర, దంతహర్షణ, గంభీర, పేత, రక్తశోధి, జంభీ, జంబీర. ఇవి దబ్బకాయ సంస్కృతనామములు. హిందీ — జంబీరనింబూ. కన్నడము — కంచె, Scientific (Citrus medica)

గుణము భావప్రకాశ.

శ్లో॥ జంబీరముష్ణం గుర్వమ్లం వాతశ్లేష్మ విబంధనుత్ । శూలకాస కఫోత్క్లేశ ఛర్ది తృష్ణామదోషజిత్ ॥ ఆస్యవైరస్య హృత్పీడా వహ్నిమాంద్య కృమీన్హరేత్ । స్వల్ప జంబీరికా తద్వత్తృష్ణాఛర్ది నివారిణీ ॥

దబ్బకాయ వేడిగ, గురుకరముగ, పులుపుగ యుండును. మరియు వాతమును, శ్లేష్మమును, మలబద్ధమును, శూలను, దగ్గును, కఫబాధను, వాంతిని, దాహమును, ఆమదోషమును, నోటిచేదును, హృదయపీడను, అగ్నిమాంద్యమును, కృమిని హరించును. చిన్నదబ్బకాయకూడా పైగుణములుగలదైయుండి, దాహమును, వాంతిని నాశముచేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ తృష్ణాశూల కఫోత్క్లేశ ఛర్ది శ్వాసాఽగ్నిరోగజిత్ ।
వాతశ్లేష్మ విబంధఘ్నో జంబీరః పిత్తజిద్గురుః ॥

దబ్బకాయ గురుకరముగ యుండును. మరియు దాహమును, శూలను, కఫోద్రేకమును, వాంతిని, శ్వాసను, నేత్రరోగమును, వాతమును, కఫమును, మలబద్ధమును, పిత్తమును హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ వాతశ్లేష్మ విబంధఘ్నం జంబీరం గురుపిత్తకృత్ ॥

దబ్బకాయ గురుకరముగ, పిత్తజనకముగ యుండును. మరియు వాతమును, కఫమును, మలబద్ధమును హరించును.

అనుగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పత్రం జంబీరజం తీక్ష్ణం కృమివాత కఫాపహం ।
సుగంధి క్లేదనం రుచ్యం ముఖవైశద్య కారకం ॥

దబ్బఆకు తీక్ష్ణముగ, సువాసనగ, జఠరదీపనముగ, రుచికరముగ, ముఖమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు కృమిని, వాతమును, కఫమును హరించును.

వివరణము.

దబ్బచెట్టు మధ్యమాకారవృక్షము. దీనికి దృఢమగు పెద్దముండ్లుండును. ఆకులు నిమ్మ, నారింజ ఆకులకన్న చాలా పెద్దవి, వాసనగలిగి, పలచనవగు ఆకులంత యుండును. పువ్వులు తెలుపుగా పూయును. కాయలు నారింజకాయలకన్న పెద్దవిగా, దృఢముగా యుండును. పచ్చిది ఆకుపచ్చగ యుండును. పైతోలు మందముగా యుండును. ఈచెట్లు తోటలలో వేసి పెంచెదరు. ఈకాయలు నిమ్మకాయలవలెనే పచ్చడి పెట్టుదురు. సర్వత్రా దొరకును. ఫలప్రధానమైనది.

మాదీఫలములు మరియొక వ్వకలదు. దానిని చిన్నదబ్బ, తియ్యదబ్బయనియు కూడ చెప్పుదురు, దానికి వైశాఖజ్యేష్ఠ మాసములలో పూతపూసి కార్తీకమాసమునకు పండ్లు పండును. అధికముగా యుండి, లోపలి తొనలుండును. దానిలో రసము మధురముగా నుండుటచే, తియ్యదబ్బయని కొందరు, తొనల పెచ్చు గట్టిగ నుండుటచే చిన్నదబ్బయనియు, కొందరు యడవికల నారదబ్బయనియు, యనిరి. తొనలు చిన్నవిగా యుండుటచే చిన్నదబ్బయనియు, కొంప యెకయనవలన నారదబ్బయునియు, యనిరి. తోలు నాయుచెక్క వాడుకగలదు. చెట్టు ఆకారమంతయు దబ్బచెట్టువలెనే యుండును. ఇదియు గాక లాకోట్ల యుండును. ఫలప్రదానమైనది.

ఇరా:- జంబీరమనగా నిమ్మకాయయని శబ్దరత్నాకరాది నిఘంటువులలో కనుపించుచున్నది. నిమ్మకాయకు నింబూక, నింబుకయను సంస్కృతనామములలో వేరుగా భావప్రకాశ, మదనపాల రాజనిఘంటు మొదలగు అనేక నిఘంటువులలో, జంబీరము వేరుగా వ్రాయబడినది. ఇదియుగాక, గ్రామస్థులు చదురామ్లములు చెప్పుటలో.

శ్లో॥ అమ్లవేతస వృక్షామ్ల బృహజ్జంబీర నింబుకైః॥

అమ్లవేతసము, వృక్షామ్లము, బృహజ్జంబీరము, (పెద్దదబ్బకాయ) నింబుక, (నిమ్మకాయ) జంబీర, నింబుక రెండును ప్రత్యేక, ప్రత్యేకముగా చెప్పబడినవి. ఇదిగాక, నిమ్మకాయకు లఘువని, జంబీరమును గురువని చెప్పబడినదిగాన, జంబీరమనగా దబ్బయని యెరుంగునది.

మాదీఫలము పేర్లు.

శ్లో॥ మాతులుంగః బీజపూరో బీజపూర్ణః సుకేసరః।
బీజకః కేసరామ్లశ్చ పూర్ణబీజః సుపూరకః॥

మాతులుంగ, బీజపూర, బీజపూర్ణ, సుకేసర, బీజక, కేసరామ్ల, పూర్ణబీజ, సుపూరక, (ఫలపూరక, రుచక, అమ్లకేసర, సుఫూర, బీజఫలక, జంతుఘ్న, దంతరచ్ఛద, రోచనఫల, పూరక, దంతశ్వత, బృహత్పూర, లుంగాహ్వ) ఇవి మాదీఫలము సంస్కృతనామములు. హిందీ—బిజోరానీంబు. కన్నడము—మాధల. అరవము—కొడిమాదై. ఆంగ్లము—Citrus Scientific (Citrusacida)

గుణము భావప్రకాశ.

శ్లో॥ బీజపూర ఫలంస్వాదు రసేమ్లం దీపనంలఘు।
రక్తపిత్త హరంకంఠ జిహ్వా హృదయ శోధనం॥
శ్వాసకాసా రుచిహరం హృద్యం తృష్ణాహరం స్మృతం॥

మాదీఫలము స్వాదిష్టముగ, పులుపురసముగ, జఠరదీపనముగ, తేలికగ, రక్తపిత్తహరముగ, కంఠమును, జిహ్వను, హృదయమును, శోధించునదిగ, మనఃప్రియముగ యుండును. మరియు రక్తపిత్తమును, శ్వాసను, దగ్గును, అరుచిని, పిపాసను హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ లఘ్వష్ణం దీపనం హృద్యం మాతులుంగ ముదాహృతం। త్వక్తిక్తా దుర్జరా తస్య వాతకృమి కఫాపహా॥ స్వాదుశీతం గురుస్నిగ్ధం మాంసంమారుత పిత్తజిత్। మేధ్యంశూలా నిలచ్ఛర్ది కఫారోచక నాశనం॥ దీపనం లఘుసంగ్రాహి గుల్మార్శోఘ్నంతు కేసరం। శూలాజీర్ణ విబంధేషు మందాగ్నౌ కఫమారుతే॥ అరుచౌచ విశేషేణ రసస్తస్యోపదిశ్యతే। పిత్తానిల కరం బాలం పిత్తలం బద్ధకేసరం॥



మాదీఫలము తేలికగ, పులుపుగ, జఠరదీపనముగ, మనఃప్రియముగ యుండును. కాయపైతోట, వేడిగ, కఠినముగ తీక్ష్ణముగనదిగ యుండును. మరియు వాతమును, కృమిని, కఫమును హరించును. దబ్బముల లోపలి వెల్లకండ మధురముగ, శీతలముగ, గురుకరముగ, స్నిగ్ధముగ, మేధాజనకముగను, వాతపిత్తశాంతియు, శూలను, వాతమును, వాంతిని, కఫమును, అరుచిని నాశముచేయును. మరియు పిత్తమును, శూలను, వాతమును, వాంతిని, కఫమును, అరుచిని నాశముచేయును. తొనలలోని కేసరములు, జఠరదీపనముగ, తేలికగ, మలబంధకరముగ యుండును. మరియు గుల్మమును, మొలలను హరించును, శూల, అజీర్ణము, మలబద్ధము, మందాగ్ని, కఫవాతము, వాతరోగములు మొదలగువానియందును, శూల, అజీర్ణము, మలబద్ధము, మందాగ్ని, కఫవాతము, వాతరోగములు అరుచి గలవారలకు మాదీఫలపు రసమును ఇచ్చుటమంచిది. పచ్చి మాదీఫలము పిత్తవాతకరముగ, పిత్తజనకముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మాతులుంగ ఫలంచామ్ల ముష్ణంకంఠ విశోధకం। తీక్ష్ణంలఘు ప్రియంచాగ్ని దీపకం రుచికారకం॥ స్వాదుమ్లశ్చ జిహ్వాహృదయ శోధకం పిత్తవాతనుత్। కఫశ్వాస తృషాకాసార్శ హిక్కాంచైవ వినాశయేత్॥ అరుచింరక్తపిత్తంచ నాశయే దితికీర్తితం। తద్బాలం మాతులుంగం పిత్తవాత కఫప్రదం॥ రక్తదుష్టికరంచైతే మధ్యమస్యాపి తేగుణాః। పక్వంమహాకఫప్రదం॥ రక్తదుష్టికరంచైతే మధ్యమస్యాపి తేగుణాః। పక్వంమహా వర్ణకరం హృద్యం బల్యంచ పౌష్టికం॥ శూలాజీర్ణ విబంధఘ్నం వాతం శ్వాసం కఫంజయేత్। అగ్నిమాంద్యంచ శోషంచ కాసారోచక నాశకం॥ కృమివాత కఫార్శాంసి హంతి త్వక్ఫలత్వగ్దుర్జరాతిక్తా తీక్ష్ణోష్ణా స్నిగ్ధకాగురుః॥ గురుర్ధాతో వృద్ధికరః స్నిగ్ధః కఫకరః స్మృతః। వాతపిత్తహరః శీతలః॥ స్వాదుశీతలః॥ ధాతుం శూలం కఫంచ్ఛర్దిత్త హరఃప్రోక్తః ప్రోక్తాంతర్భాగకో మధుః॥ వాతంశూలం కఫంచ్ఛర్ది మరోచస్యచ నాశకం। కేసరం దీపనంమేధ్యం లఘుగ్రాహి రుచిప్రదం॥ మదశోష విబంధా గుల్మోదర శ్వాసకాస హిక్కావాత మదాత్యయాన్। మదశోష విబంధా శ్రాంతిశ్చ నాశయత్యలం॥ కేసరస్య రసఃప్రోక్తో వస్తిశూల కఫారుచీః। వాతంచ శ్వాసకాసంచ ఛర్దించైవ వినాశయేత్॥ బీజంతు మాతులుంగస్య గర్భదం దుర్జరంగురు। ఉష్ణం తిక్తం దీపనంచ బల్యమర్శో రుజాపహం॥ వాతపిత్త శోషకఫ న్నాశయే దితికీర్తితం॥ ఫలమజ్జా గురుః శీతాస్వాద్వీ స్నిగ్ధాబలప్రదా॥ వాతపిత్తా న్నాశయేచ్చ మూలమర్శాకృమీహరం। విషూచీ మలబంధంచ శూలంచైవ వినాశయేత్॥ పుష్పంతు మాతులుంగస్య దీపనం గ్రాహిశీతలం। లఘువాతం రక్తపిత్తం నాశయే దితికీర్తితం॥

మాదీఫలము పులుపుగ, వేడిగ, కంఠమును శోధించునదిగ, తీక్ష్ణముగ, తేలికగ, ప్రియకరముగ, జఠరదీపనముగ, రుచికరముగ, స్వాదిష్టముగ, జిహ్వను, హృదయమును శోధించునదిగ యుండును. మరియు పిత్తమును, వాతమును, కఫమును, శ్వాసను, దాహమును, దగ్గును, ఎక్కిళ్ళను, అరుచిని, రక్తపిత్తమును నాశముచేయును.

లేతమాదీఫలపుకాయ పిత్తదోషమును, వాతదోషమును, కఫదోషమును, రక్తవికారమును కలిగించును, మధ్యవయసుకాయ, (పండనికాయయైనా, లేతకాయవలె దుర్గుణములను కలిగించును.

మాదీఫలపు పంటికాయ అమితశరీర కాంతికరముగ, మనోహరముగ, బలకరముగ, తృప్తిప్రదముగ యుండును. మరియు శూలను, అజీర్ణమును, మలబద్ధమును, వాతమును, శ్వాసను, కఫమును, అగ్నిమాంద్యమును, వమనము, దప్పిని, అరుచిని నాశముచేయును.

మాదీఫలముపైని పచ్చతోలు కఠినముగ జీర్ణమగునదిగ, చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, స్నిగ్ధముగ, గురుకరముగ యుండును. మరియు కృమిని, వాతమును, కఫమును హరించును.

మాదీఫలపుకాయ శాటయుక్తరసము, స్వాదిష్టముగ, శీతలముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, కఫకారకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మాదీఫలము పైతొటను లోపటి తెలుపుకండ, మధురముగ యుండును. మరియు వాతమును, శూలను, కఫమును, వాంతిని, అరుచిని నాశముచేయును.

తొనలలోని కేసరములు జఠరదీపనముగ, మేధాజనకముగ, తేలికగ, మలబద్ధముగ, రుచిప్రదముగ యుండును. గుల్మమును, ఉదరమును, శ్వాసను, దగ్గును, ఎక్కిళ్లను, వాతమును, మదాత్యయము, వమనము, శోషము, మలబద్ధమును, మొలలను, వాంతిని నాశముచేయును.

లోపటితొనలలోని కేసరములరసము పార్శ్వశూలను, వస్తిశూలను, కఫమును, అరుచిని, వాతమును, శ్వాసను, దగ్గును, వాంతిని నాశముచేయును.

మాదీఫలపుబీజము గర్భప్రదముగ, కఠినముగ జీర్ణమగునదిగ, గురుకరముగ, వేడిగ, చేదుగ, జఠరదీపనముగ, బలకరముగ యుండును. మరియు మొలలను, వాతమును, పిత్తమును, వంజును, కఫమును నాశముచేయును.

గింజలోనిపప్పు గురుకరముగ, శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, బలప్రదముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మాదీఫలపుచెట్టువేరు మొలలను, కృమిని, విషూచిని, మలబద్ధమును, శూలను నాశముచేయును.

మాదీఫలపుపువ్వు జఠరదీపనముగ, మలబద్ధముగ, శీతలముగ, తేలికగ యుండును. మరియు వాతమును, రక్తపిత్తమును నాశముచేయును.

ఋతుభేదానుపానగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సింధూత్థేన ఘనాఘమేవ సితయా కాలే శరత్సంజ్ఞకే। హేమంతే లవణా
ర్ద్రహింగు మరిచైః సిద్ధార్థ తైలాన్వితైః। ప్రత్యైస్తైః శిశిరే మధావాపియా
తైర్గ్రీష్మే గుడేనాన్వితం॥ వైద్యైరభ్యుమిన మాతులుంగ ముదితం సర్వ
త్ర సాధారణం॥

మాదీఫలమును వర్షఋతువునందు సైంధవలవణమును చేర్చి, శరదృతువునందు పటికపంచదారను చేర్చి, హేమంతఋతువునందు, లవణమును, అల్లమును, ఇంగువను, మిరియములను చేర్చి, శిశిర ఋతువునందు, వసంతఋతువునందు. ఆవనూనెను చేర్చి, గ్రీష్మఋతువునందు, బెల్లమును చేర్చి, సేవించుటమంచిది.

అడవి మాదీఫలముపేర్లు.

శ్లో॥ వనబీజపూరకోఽన్యో వనజో వనపూరకః।
అత్యామ్లశ్చ గంధాఢ్యా దేవదూతీ మహాఫలః॥



వనబీజపూరక, వనజ, వనపూరక, అత్యామ్ల, గంధాఢ్య, దేవదూతి, మహాఫలం, (వనబీజ, వనజోద్భవ, శీతా, దేవదాని, దేవేష్టా, మాతులుంగికా, పావనీ, వనాఢ్య, దేవధూతి, మహోద్భవ, కుళింజా ఇవి అడవిమాదీఫల సంస్కృతనామములు. హింది—వనబిజోరానింబు. కన్నడము—కాడు ఫల.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అమ్లః కటూష్ణో వనబీజపూరో రుచిప్రదో వాత వినాశనశ్చ।
స్వాదామదోషః కృమినాశకారీ కఫాపహః శ్వాస నిషూదనశ్చ॥

అడవిమాదీఫలము పులుపుగ, కారముగ, వేడిగ, రుచిప్రదముగ యుండును. మరియు వాతమును, ఆమదోషమును, కృమిని, కఫమును, శ్వాసను హరించును.

వివరణము.

మాదీఫలపుచెట్టు దబ్బచెట్టు మొదలగువానిలో చేరినది. చెట్టు ఆకారమంతయు దబ్బచెట్టువలెనే యుండును. దీనివేరు మొక్కలను పాతిన, పెరిగి రెండు సంవత్సరములకు కాయలుకాయును. దీని పుష్పములు దబ్బపుష్పములవలె తెల్లగాయుండును. కాయ దోసకాయవలె పొడవుగా, విశేషలావుగాయుండును. కాయ పచ్చిగనుండునప్పుడు ఆకుపచ్చగను, పండిన పసుపువర్ణముగను యుండును. కాయపైతోలు చాలా మందముగా యుండును. కాయ తొనలభాగమునకు పైన పైపొరయగల మధ్యని చర్మమునకు లోపల మందముగా, తెల్లని కండయుండును. అది మధురముగా రుచిగా యుండును. బాగుగా పండి రంగువచ్చిన కాయనే యుపయోగించవలెను. ఈచెట్లను తోటలలోవేసి పెంచెదరు. సర్వత్రాయుండును. ఫలప్రధానమైనది.

అడవి మాదీఫలపుచెట్టు కూడా యిదేరీతిగా యుండును. సర్వత్రాయుండును.

నారింజకాయపేర్లు.

శ్లో॥ నారంగకో నారంగశ్చ త్వక్సుగంధః ముఖప్రియః।
నార్యంగ వక్రవాసశ్చ కిర్మీరః యోగరంగకః॥

నారంగక, నాగరంగ, త్వక్సుగంధ, ముఖప్రియ, నార్యంగ, చక్రవాస, కిర్మీర, యోగరంగక, (నాగరంగ, సురంగ, త్వగ్గంధ, ఐరావత, వక్రవాస, యోగరంగ, గంధాఢ్య, నాగర, గంధపత్రి, నాగరుక, వక్త్రాధివాసి, కిర్మీరత్వక్, వరిష్ట, ఇరావత, గోరక్ష, ఇవి నారింజకాయ సంస్కృతనామములు హింది — నారంగి. కన్నడము — కిత్తళె, హావె. అరవము — కిచిలి. ఆంగ్లము —
Scientific (Citrus Awantum)

గుణము భావప్రకాశ.

శ్లో॥ నారంగో మధురామ్లస్యా ద్దీపనో వాతనాశనః।
అపరం త్వామ్లమత్యుష్ణ దుర్జరం వాతహృత్సరం॥

తియ్యనారింజపండు మధురముగ, పులుపుగ, జఠరదీపనముగ, వాతనాశకరముగ యుండును.

పుల్లనారింజపండు ; పులుపుగ, అమితవేడిగ, కఠినముగ జీర్ణమగునదిగ, వాతహరముగ, విరేచనకారిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నారంగం మధురం చామ్లం గురూష్ణం నైవరోచనం।
వాతామ క్రిమిశూలఘ్నం శ్రమహృద్బలరుచ్యదం॥

నారింజపండు మధురముగ, పులుపుగ, గురుతరముగ, రుచిజనకముగ, బలప్రదముగ, రుచ్యకరముగ యుండును. మరియు వాతమును, ఆమమును, క్రిములను, శూలను, శ్రమను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నారంగం కఫపిత్తామ కారకం దుర్జరం పరం। అత్యమ్లం వాతహారకం చామ్లమ్లంచ మతంబుధైః॥ మధురం తచ్చ మధురం హృద్యమామ్లం బలప్రదం। విశదంగురు రుచ్యంచ సరంచోష్ణం సుగంధికం॥ స్వాదుచామం కృమీన్వాతం శ్రమంశూలంచ నాశయేత్॥

నారింజపచ్చికాయ కఫకారకముగ, పిత్తప్రదముగ, ఆమకారకముగ, కఠినముగ జీర్ణమగునదిగ, విరేచనకారిగ యుండును. అతిపులుపు నారింజపండు అతివేడిగ, వాతహారముగ యుండును.

తియ్యనారింజపండు మధురముగ, మనప్రియముగ, పులుపుగ, బలప్రదముగ, విశదముగ గురుతరముగ, రుచికరముగ, విరేచనకారిగ, వేడిగ, సుగంధముగ, స్వాదిష్టముగ యుండును. మరియు ఆమమును, కృములను, వాతమును, శ్రమను, శూలను నాశముచేయును.

వివరణము.

నారింజచెట్టు మధ్యమాకారవృక్షము. బత్తానారింజచెట్టు మొదలగు వానిని పోలియుండును. చెట్టునందు ముండ్లుండును, ఆకులు నిమ్మ, ఈడె ఆకులకన్న పెద్దవిగా యుండును. ఆకులయందు అన్నిటికి వలెనే పొగరువాసన యుండును. తెల్లని, సన్నని పూలుపూయును. కాయలు, బత్తానారింజకాయలు, దబ్బకాయలు మొదలగు వానియంత వలయుచుండును. బత్తానారింజ కాయవలె నునుపుగా యుండవు, తొటవములుగా, గరుకులుగా యుండును. పండిన పసుపుపచ్చని గులాబీరంగు వచ్చును. ఇవిలో యెక్కువ పులుపుకాయలు, కొంచము పులుపుకాయలు రెండుభేదములుగలవు. తక్కువ పులుపు వాటిని తియ్యనారింజ యనెదరు. ఇవి తోటలలో, గృహావరణములలో వేసి పెంచెదరు. సర్వత్రా దొరకును. ఫలప్రధానమైనది.

బత్తానారింజకాయ పేర్లు.

శ్లో॥ మధురజంబీరో మధుకో తథాచ మధుజంభలః।
మధునింబా శర్కరకో పిత్తద్రావీ షడాహ్వయః॥

మధురజంబీర, మధుక, మధుజంభల, మధునింబ, శర్కరక, పిత్తద్రావి, (మధుజంభ, శంఖద్రావీ), మిష్టనింబు, ఇవి బత్తానారింజకాయ సంస్కృతనామములు. హిందీ—మిఠానింబు. కన్నడము—కిత్తిలె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురో మధుజంబీరః శిశిరః కఫపిత్తనుత్।
శోషఘ్న స్తర్పణో వృష్యః శ్రమఘ్నః పుష్టికారకః॥

బత్తానారింజకాయ మధురముగ, శీతలముగ, తృప్తికరముగ, ధాతువృద్ధిగ, పుష్టికరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, శోషను, శ్రమను హరించును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ మిష్టనింబూఫలం స్వాదు గురుమారుతపిత్తనుత్।
గరరోగవిషధ్వంసి కఫోత్క్లేశిచ రక్తహృత్॥
శోషారుచి తృషాచ్ఛర్ది హారం బల్యంచ బృంహణం॥

బత్తాయినారింజకాయ మధురముగ, గురుతరముగ, బలకరముగ, ధాతువృద్ధికరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, విషరోగములను, సమస్తవిషములను, కఫమును, రక్తదోషమును, శోషను, అరుచిని, దాహమును, వాంతిని హరించును.

వివరణము.

బత్తాయినారింజచెట్టు నారింజచెట్టువలెనే యుండును. గాని, ఆకుల కొనలలో కొద్దిభేదముండును. పువ్వులు నారింజ పూలవలెనే, తెలుపుగా, చిన్నవిగా పూయును. మంచి సువాసన యుండును. కాయ నారింజకాయకన్న నునుపుగా, చర్మము పలచనగా యుండును. బత్తానారింజలను విశేషముగా అంట్లుకట్టి వేయుదురు. అంట్లుకాక మొక్కలు వేసినయెడల, పడియగు కాయలు కాయక, మందపుచర్మము, గట్టితొనలుగలవి కాయుటచే అట్టిచెట్లు కొట్టివేయవలెను వచ్చునుగాన, అంట్లువేయుదురు. ఇవి సర్వత్రా పెంచెదరు. అంతటా దొరకును. దబ్బకాయంతలావు పలుపుముగలిగి యుండును. గాన, మధుర జంబీరమనియు, నిమ్మకాయకు పైతాట పలచనగా తొనలభాగము నంటుకొని యుండును, గాన, మధుర నింబుకమనియు చెప్పబడినది. ఫలప్రధానమైనది.

పంపరపనసకాయ పేర్లు.

శ్లో॥ మధుకర్కటికానామ్నా మధురబీజపూరకః।
మహాఫలా వర్ధమానా మధురా మధుకుక్కుటీ॥

మధురకర్కటికా, మధురబీజపూరక, మహాఫల, వర్ధమానా, మధురా, మధుకుక్కుటీ, (మధుకర్కటీ, మధురకుక్కుటీ, మధురబీజపూర, మధుపర్ణి, మధురకర్కటీ, మధువల్లీ, మధురఫలా, స్వాదులుంగి, ఘంటాలికా, ఘటా, ఇవి పంపరపనసకాయ సంస్కృతనామములు. హిందీ—చకోతరా, కన్నడము—సక్కరేమాదల.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధుకర్కటీమధురా శిశిరా దాహనాశినీ।
త్రిదోషశమనీ రుచ్యా వృష్యాచ గురుదుర్జరా॥

పంపరపనసకాయ మధురముగ, శీతలముగ, రుచికరముగ, ధాతువృద్ధిగ, గురుతరముగ, కఠినముగ జీర్ణమగునదిగ యుండును. మరియు తాపమును, త్రిదోషములను శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మధుకర్కటికా స్వాద్వీ రోచనీ శీతలాగురుః।
రక్తపిత్తక్షయశ్వాస కాసహిక్కాభ్రమాపహా॥

పంపరపనసకాయ మధురముగ, రుచికరముగ, శీతలముగ, గురుతరముగ యుండును. మరియు రక్తపిత్తమును, క్షయను, శ్వాసను, దగ్గను, ఎక్కిళ్ళను, భ్రమను హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ మధుకర్కటికా శీతా శ్లేష్మా స్వస్య ప్రసాదనీ।
రుచ్యాస్వాదు ర్గురుః స్నిగ్ధా వాతపిత్త వినాశినీ॥

పంపరపనసకాయ శీతలముగ, కఫప్రదముగ, ముఖమును శుద్ధిపరచునదిగ, రుచికరముగ, మధురముగ, గురుతరముగ, స్నిగ్ధముగ యుండును. మరియు వాతమును, పిత్తమును నాశముచేయును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ మధుకర్కటికా శీతా రక్తపిత్త హరాగురుః।
తన్మూలంతు విషూచిఘ్నం కర్ణశోథ వినాశనం॥

పంపరపనసకాయ శీతలముగ, గురుతరముగ, రక్తపిత్తహరముగ యుండును.

పంపరపనసచెట్టు వేరు విషూచిని, చెవివాపును నాశముచేయును.

వివరణము.

పంపరపనసచెట్టు నారింజ, బత్తాయిచెట్లకన్న, బలమైన కొమ్మలు గలదిగ, చాలా పెద్ద ఆకులుగలదిగా యుండును. తెల్లని పూలుపూయును, చెట్టుకు లావు ముండ్లుండును. కాయలు గుండ్రముగా, చిన్న గుమ్మడికాయలంత యుండును. కాయ పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన సమయమున పచ్చగను యుండును. పైతొక్క ఎక్కువ మందముగా, కొన్నికాయలకు తక్కువగా యుండును. [illegible] కొన్నిటికి తెలుపుగ, కొన్నిటికి యెరుపుగ యుండును. [illegible] తోటలలో వీని పెంచెదరు. సర్వత్రా దొరకును. ఇది మంచిమైన అంటుకొమ్ములవల్ల పొడమును. [illegible] మధురబీజ పూరకయనియు, [illegible] దోసకాయ వలె [illegible] కాయగా యుండును. గాన, మధుకర్కటియనియు చెప్పబడినది. పాలకొండ సర్కారునందు [illegible] గుండ్రముగా యుండును. గాన, [illegible] విశేషముగా, [illegible] కాయును. ఫలప్రధానమైనది.

ఈదెపండు పేర్లు.

శ్లో॥ పారేవతం సైవతకం శ్వేతపుష్పం మధూఫలం।
పారేవతామృతఫలం తిందుకాభఫలంమతం॥

పారేవత, సైవతక, శ్వేతపుష్ప, మధుఫల, పారేవత, అమృతఫల, తిందుకాభఫల, (సైవత, ఆరేవతక, ఆరేవత, పారేవతక, ఇవి ఈదెపండు సంస్కృతనామములు. హిందీ—పారేవత. కన్నడము—ఉత్తిరిగ.

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ పారేవతం హిమంస్వాదు గురూష్ణం వహ్నివాతజిత్॥

ఈదెపండు శీతలముగ, మధురముగ, గురుతరముగ, వేడిగ యుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పారేవతంతు మధురం క్రిమివాతహారీ వృష్యం తృషాజ్వర విదాహ హారం
చ హృద్యం। మూర్ఛాభ్రమిమ శ్రమవిశోష వినాశకారీ స్నిగ్ధంచ రుచ్య
ముదితం బహువీర్యదాయీ॥



ఈదెపండు మధురముగ, ధాతువృద్ధిగ, మనఃప్రియముగ, స్నిగ్ధముగ, రుచికరముగ, అతివీర్యముగ యుండును. మరియు క్రిములను, వాతమును, దాహమును, జ్వరమును, తాపమును, మూర్ఛను, భ్రమను, శ్రమను, శోషను నాశముచేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ పారేవతం వాతశమనం గుల్మవిద్రధి జిత్వరం।
మందాగ్ని దాహశమనం త్రిపుశుద్ధి కరంపరం॥

ఈదెపండు వాతమును, గుల్మమును, విద్రధిని, మందాగ్నిని, తాపమును శమింపజేయును. మరియు పీనసమును శుద్ధిచేయుటకుం దుత్తమమైనది.

కమలాఫలము పేర్లు.

శ్లో॥ బృహత్పారేవతంచాన్యా స్వర్ణపారేవతం తథా।
మహాపారేవతం ప్రోక్తం ఖారకం రక్తరైవతం॥

బృహత్పారేవత, స్వర్ణపారేవత, మహాపారేవత, ఖారక, రక్తరైవత, (మానవక, మహాపారేవత, సామాన్యివిజ, బృహత్పారేవత, ఇవి కమలాఫలము సంస్కృతనామములు. హిందీ—మహాపారేవత. కన్నడము—దోడఉత్తిరిగ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహాపారేవతం గౌల్యం బలకృత్పుష్టి వర్ధనం।
వృష్యమూర్ఛా జ్వరఘ్నంచ పూర్వోక్త దధికంగుణైః॥

కమలాఫలము గౌల్యముగ, బలకరముగ, పుష్టిప్రదముగ, ధాతువృద్ధికరముగ, ఈదెపండుకన్న అధిక గుణముగలదిగ యుండును. మరియు మూర్ఛను, జ్వరమును హరించును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ పారేవతం హిమంస్వాదు గురూష్ణం పిత్తవాతజిత్।
తద్వన్నారంగకం హృద్యం తృష్ణాఘ్న మిష్టమమ్లకం॥

ఈదెపండు శీతలముగ, మధురముగ, గురుతరముగ, వేడిగ, పిత్తమును, వాతమును హరించునదిగ యుండును.

కమలాఫలము మనఃప్రియముగ, మధురముగ, పులుపుగ, దాహహరముగ యుండును.

వివరణము.

ఈదెచెట్టు, నారింజచెట్టు మొదలగువానికన్న చిన్నదిగా, సన్నని కొమ్మలు గలదిగా, చిన్నని ఆకులుగలదిగా, గుబురుగాను, అందముగలదిగా యుండును. తెల్లని, చిన్నని పూలుపూయును. కాయలు [illegible], ముసిడికాయలంత లావుగా యుండును. పైతొక్క తొనల భాగమున [illegible] [illegible] యుండును. అధికముగా కాయును. పండిన యెడల [illegible] గులాబీరంగుగా, [illegible] యుండును. తోటలలో సర్వత్రా యుండును.

కమలాఫలపుచెట్టు ఆకారమంతయు, ఈదెచెట్టువలెనే యుండును. గాని, చెట్టు నారింజ చెట్టువలె పెద్దదిగా యుండును. ఆకులు ఈదె ఆకులకన్న పెద్దవిగా, నారింజఆకులకన్న చిన్నవిగా

యుండును. పూలు తెలుపుగానే యుండును. కాయలు నారింజకాయలంత పరిమాణముగలిగి, పైచర్మము దళసరిగను, వాటి, లోపలి తొనలు నారింజవలెనే యుండును. ఇవి తోటలలో సర్వత్రా యుండును. ఫలప్రధానమైనవి.

నిమ్మ, మాతీఫలము, నారింజ, పంపరపనస, కమలాఫలము, కొండమాదీఫల మొదలగు వృక్షములు. పాలకొండ మొదలగు మన్యప్రాంత పర్వతములమీదను, వాటంతటవి పెరిగి విశేషముగా ఫలించును. అచ్చట్లనుండి రాజమహేంద్రవరం, తుని, విశాఖపట్టణం మొదలగు పట్టణములకు విశేషముగా విక్రయింపుటకు తేబడును.

## అనాసకాయ పేర్లు.

శ్లో॥ అనంనాసం పార్వతీనామం కౌతుకసంజ్ఞకం।

అనంనాస, పార్వతీ, ఆమ, కౌతుకసంజ్ఞక. ఇవి అనాసకాయ సంస్కృతనామములు. హిందీ — అనంనాస. ఆంగ్లము — Pine apple Scientific (Annassasafive)

## గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అనంనాస మపక్వంతు రుచ్యంహృద్యం గురుర్మతం। కఫపిత్తకరంచైవ
ప్రోక్తంచాన్న మరోచకం॥ శ్రమంక్లమం నాశయతి తత్పక్వం స్వాదుపి
త్తహృత్। రసా తపవితారంచ నాశయే దితికీర్తితం॥

పచ్చి అనాసకాయ రుచికరమును, మనఃప్రియముగ, గురుకరముగ, కఫప్రదముగ, పిత్తజనకముగ, అన్నమందు అహితవును కలిగించునదిగ యుండును. మరియు శ్రమను, క్లమను నాశముచేయును.

అనాసపండు మధురముగ యుండును. మరియు పిత్తమును, రసదోషమును, యుండును, తీవ వికారమును నాశముచేయును.

## వివరణము.

అనాసచెట్టు, పొగచెట్ల, లేక కలబందవలనే మట్టలు బయలుదేరును. అమట్ట అంచు, మొగలి ఆకులవలె పలచగా యుండి, ప్రక్కలను సన్నని, గరుకు ముండ్లుండును. మధ్యను కాయ బయలుదేరును. ఆకాయపైన ఆకులుగల జుట్టు యుండును. కాయనుకోసి, ఆజుట్టును పాతిన, తిరిగి చెట్టగును, దీనిని తోటలలో పువ్వుపాటికలలో వేసి పెంచెదరు. కింపోచల పర్వతమందు విశేషముగా కాయించి విక్రయించెదరు. ఫలప్రధానమైనది.

అనాస విషయమై పురాతన నిఘంటువులలో లేక, నవీనముగా, నిఘంటు రత్నాకరమందు వ్రాయబడ్డది గాన, అన్యదేశమునుండి రాబడినదిగా యెంచవలెను.

## బొప్పాయికాయ పేర్లు.

శ్లో॥ ఏరండచిర్భిటోవృక్షః చిర్భిటా నలికాదలః।
వాతకుంభ ఫలఃప్రోక్తః సచైవ మధుకర్కటీ॥

ఏరండచిర్భిటావృక్ష, చిర్భిటా, నలికాదల, ఇవి బొప్పాయిచెట్టు సంస్కృతనామములు. వాతకుంభఫల, మధుకర్కటీ, చిర్భిటఫల, మత్తాలాబు. ఇవి బొప్పాయిపండు సంస్కృతనామములు. హిందీ — అండఖర్బూజా, పోపైయా. కన్నడము — పప్పలను. ఆంగ్లము — Papaw Scientific (Caricapapaya)

## గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వాతకుంభ ఫలంగ్రాహీ కఫవాత ప్రకోపనం।
తత్పక్వం మధురంరుచ్యం పిత్తనాశ కరంగురు॥



పచ్చిబొప్పాయికాయ మలబద్ధముగ, కఫమును, వాతమును, ప్రకోపింపజేయునదిగ యుండును.

బొప్పాయిపండు మధురముగ, రుచికరముగ, గురుకరముగ, పిత్తనాశకరముగ యుండును.

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మధ్యేరండ ఫలంపక్వం కించిత్తిక్తంచ మాధురం।
వృష్యం కఫకరం హృద్యం మున్మాదస్య వినాశకం॥
వ్రణరోగ హరంచైవ స్నిగ్ధంవాత వినాశనం॥

బొప్పాయిపండు కొంచముచేదుగ, మధురముగ, ధాతువృద్ధికరముగ, కఫకారకముగ, మనఃప్రియముగ, స్నిగ్ధముగ యుండును. మరియు ఉన్మాదమును, వ్రణరోగమును, వాతమును హరించును.

## మరియు గుణపాఠము.

శ్లో॥ మత్తాలాబు ఫలంరుచ్యం మదస్వాదు కరంబలం।
శీతపిత్త మరుష్యంచ రాజరోగ ప్రదంభవేత్॥

బొప్పాయిపండు రుచికరముగ, మదప్రగంధముగ, మధురముగ, బలప్రదముగ, శీతపిత్తకరముగ, అనృష్యముగ, క్షయరోగజనకముగ యుండును.

## వివరణము.

బొప్పాయిచెట్టును తోటలలోను, గృహావరణములలోను విశేషముగా యుండును. ఇది పోకచెట్టు మొదలగు వానివలె పెరుగును. దీనిఆకులు తక్కిలి లావుగ యెక్కువలావు, చివరన పోలికపట్టు బోలుగల గుజము పొడవుగల గొట్టము చివరను, ఆముదపు ఆకువలె చీల్చలుగల, అముదపాకువ వాల్గు, అయిదు కత్తెరింపులు పెద్దవిగను ఆకులుగలిగి యుండును. గొట్టము మ్రానువంటి యుండి, కుండి పడి పోవును. ప్రతిగొట్టము మొదటను, లావుగల పూలుపూచి కాయలుకాచును. కాయ చిన్న గొబ్బరికాయ లావుతక్కువయుండి, అపర్వములుగా కొంచము చిన్నాలు కనుపించుచుండును. కాయ పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన పచ్చపచ్చగను యుండును. పచ్చికాయను గిల్లినను, చెట్టును కొట్టుటచే తెల్లని పాలువచ్చును. పండులోన నాయుక్తిదంగముల వంటి చాలా బీజములుండును. దీనిలో మొగచెట్టని, ఆడచెట్టని రెండు భేదములుగలవు. ఆడచెట్టు మ్రానుకునంటి కాయలుకాచును. మొగచెట్టు మారెడు, బారెడు తంతువులుయలు విడలి, చివరను చిన్నచిన్న కాయలుకాచును. బొప్పాయిపండు జీర్ణశక్తిని, స్త్రీలకు స్తన్యములను కలిగించు శక్తిగలది. ఇది సర్వత్రా దొరకును. దోసకాయ లావు పాదపుగలిగి, గుండ్రముగా యుండును. గాన, చిర్భిట, చిర్భిట ఫలాయనియు, ఆముదపుచెట్టు ఆకులవలె గొట్టముల చివర ఆకులుండును. గాన, ఏరండ చిర్భిటవృక్షమని చెప్పబడ్డది. ఫలప్రధానమైనది.

## అరటిపేర్లు.

శ్లో॥ కదలీ సుఫలా రంభా రాజేష్టా గుచ్ఛదంతికా।
వనలక్ష్మీ గుచ్ఛఫలా మోచా వారణవల్లభా॥

కదలీ, సుఫలా, రంభా, రాజేష్టా, గుచ్ఛదంతికా, వనలక్ష్మీ, గుచ్ఛఫలా, మోచా, వారణవల్లభా, (సుకుమారా, సకృత్ఫలా, హస్తివిషాణి, కాష్ఠీలకా, నిస్సారా, బాలకప్రియ, ఊరుస్తంభా, భానుఫలా, వారణ, అంబుసార, అంశుమతీఫల, చర్మణ్వతీ, వప్పశ్రీ, నాగరోమషి, వారణబు

[illegible] కదళీ, మోచా, [illegible] వారణవుసా, [illegible] గ్రంథిలా, [illegible] మా, కదళీ, [illegible] ఇవి అరటి సంస్కృతనామములు. హింది—కేలా. కన్నడము— [illegible] వారణవుసా, [illegible] ఇవి అరటి సంస్కృతనామములు. ఇంగ్లీషు — Planttain. Scientific (Musa Sapientum) [illegible] అరవము—వాళై.

యర్రఅరటి పేర్లు.

శ్లో॥ గౌరా సువర్ణకదలీ పీతరంభా సురంభికా।
సుభగా హేమఫలాచ తథా కనకమోచకా॥

గౌరా, సువర్ణకదలీ, పీతరంభా, సురంభికా, సుభగా, హేమఫలా, కనకమోచకా, (సు [illegible] వర్ణరంభా, కనకరంభా, పీతా, సువర్ణమోచా, [illegible]రంభా, సువర్ణఫలా, కనకస్తంభా, పీతరంభా, [illegible] ఇవి యర్రఅరటి సంస్కృతనామములు. హింది—సోనా [illegible] [illegible]రంభా, [illegible], సురప్రియా, [illegible]

అడవి అరటిపేర్లు.

శ్లో॥ సుకాష్ఠా వనకదలీ కాష్ఠికా వనమోచకా।
శిలారంభా ఫలాఢ్యాచ తథా దారుకదలికా॥

సుకాష్ఠా, వనకదలీ, కాష్ఠికా, వనమోచకా, శిలారంభా, ఫలాఢ్యా, దారుకదలిక, (కాష్ఠ [illegible] దళీ, అశ్మకదళీ, ఇవి అడవిఅరటి సంస్కృతనామములు. హింది—జంగలీకేలా. కన్నడము— [illegible] వాళై. అరవము—కాట్టువాళై.

కొండఅరటి పేర్లు.

శ్లో॥ గిరిరంభా బహుబీజా గిరిజా గజవల్లభా।
శ్రీకదలీ గురురంభా తథా గిరికదలికా॥

గిరిరంభా, బహుబీజా, గిరిజా, గజవల్లభా, శ్రీకదలీ, గురురంభా, గిరికదలికా, (పర్వ [illegible] తమోచా, గిరికదలీ, అరణ్యకదలీ, వనరంభా, పుణ్యకదలీ, బహుప్రజా, ఇవి కొండఅరటి సంస్కృతనామములు. హింది—పహాడీకేలా. కన్నడము—కాడుబాళె. అరవము—మలైవాళై.

అరటికాయ సామాన్యగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ కదలం మధురం వృష్యం కషాయం నాతిశీతలం।
రక్తపిత్తహరం హృద్యం రుచ్యం శ్లేష్మకరం గురు॥

అరటిపండు మధురముగ, ధాతువృద్ధిగ, వగరుగ, కొంచము శీతలముగ, రక్తపిత్తహరముగ, మనోహరముగ, రుచికరముగ, కఫకరముగ, గురుకరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కదలీ శీతలగుర్వీ వృష్యా స్నిగ్ధా మధురా స్మృతా।
పిత్తరక్త వికారంచ యోనిదోషం తథాశ్మరీ॥
రక్తపిత్తం నాశయతీ త్యేవమాచార్య భాషితం॥

అరటిపండు శీతలముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, రక్తవికారమును, యోనిదోషమును, శిలామేహమును, రక్తపిత్తమును నాశము చేయును.

లేతకాయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోమలం కదలం శీతం మధురంచ కషాయకం।
రుచ్యమమ్లం సముద్దిష్టం పిత్తనాశకరం చ తత్॥



లేతఅరటికాయ శీతలముగ, మధురముగ, వగరుగ, రుచికరముగ, పులుపుగ, పిత్తనాశకరముగ యుండును.

మధ్యవయసుకాయ నిఘంటురత్నాకరము.

శ్లో॥ మధ్యమం కదలం కించిత్తువరం మధురం గురు।
అగ్నిమాంద్యకరంచైవ ఋషిభిః పరికీర్తితం॥

మధ్యవయసు అరటికాయ కొంచము వగరుగ, మధురముగ, గురుకరముగ, అగ్నిమాంద్యకరముగ యుండును.

మరియు.

శ్లో॥ తృడ్రక్త పిత్తాదిగద ప్రమేహాన్ ఫలంకదల్యాస్తరుణం నిహంతి।
సంగ్రాహికం తిక్త కషాయ రూక్షం రక్తాతిసారం శమయేజ్జ్వరంచ॥

మధ్యవయసు అరటికాయ మలబద్ధకరముగ, చేదుగ, వగరుగ, రూక్షముగ యుండును. మరియు దాహమును, రక్తపిత్తమును, ప్రమేహమును, రక్తాతిసారమును, జ్వరమును శమింపజేయును.

అరటిపండు సామాన్యగుణము రాజనిఘంటు.

శ్లో॥ రంభాపక్వఫలం కషాయ మధురం బల్యంచ శీతం తథా పిత్తంచాస్ర విమర్ద నం గురుతరం పథ్యం న మందానలే। సద్యః శుక్రవివృద్ధిదం క్లమహరం తృష్ణాపహం కాంతిదం దీప్తాగ్నౌ సుఖదం కఫామయకరం సంతర్పణం దుర్జరం॥

అరటిపండు వగరుగ, మధురముగ, బలప్రదముగ, శీతలముగ, పిత్తహరముగ, రక్తవికార నివారకముగ, గురుకరముగ, మందానలము గలవారికి, (అజీర్ణముగలవారికి, అపథ్యకరముగ, వెంటనే శుక్లవృద్ధిని చేయునదిగ, క్లమము హరించునదిగ, దాహమును శమింపజేయునదిగ, శరీరకాంతికరముగ, జఠరదీపనము కలిగించునదిగ, సుఖకరముగ, కఫకారకముగ, తృప్తి కలిగించునదిగ, కఠినముగ జీర్ణమగునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పక్వం స్వాదు హిమం పాకేస్వాదు వృష్యంచ బృంహణం।
క్షుత్తృష్ణా నేత్రగదహృన్మేహఘ్నం రుచిమాంసకృత్॥

అరటిపండు మధురముగ, శీతలముగ, మధురపక్వముగ, శుక్లవృద్ధిగ, ధాతువృద్ధిగ, రుచిప్రదముగ, మాంసవర్ధనముగ యుండును. మరియు ఆకలిని, దాహమును, నేత్రరోగమును, ప్రమేహమును హరించును.

ఫలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పక్వంతు కదలం బల్యం తువరం మధురం గురు। శీతం వృష్యం శుక్రవృద్ధికరం సంతర్పణం మతం॥ మాంసవృద్ధిం రుచీనాంచ వర్ధనం దుర్జరం మతం। కఫ కృచ్ఛ్ర తృషా గ్లాని పిత్త రక్తరుజస్తథా॥ మేహ క్షుధా నేత్రరోగ నాశకం పరమం మతం। మందాగ్నీనాం వికృతిశ్చ ఋషిభిః పరికీర్తితం॥

అరటిపండు బలప్రదముగ, వగరుగ, మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, శుక్లవృద్ధిగ, తృప్తికరముగ, మాంసవృద్ధిగ, రుచిజనకముగ, కఠినముగ జీర్ణమగునదిగ, కఫజనకముగ యుండును. మరి

యు దాహమును, గ్లానిని, పిత్తమును, రక్తదోషమును, ప్రమేహమును, ఆకలిని, నేత్రరోగమును నాశ
మును చేయును. మందాగ్నిగలవారికి, ప్రతిశ్యాయ రోగికి, వికారమును కలిగించును.

పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ కదల్యాః కుసుమం స్నిగ్ధం మధురం తువరం గురు।
వాత పిత్తహరం శీతం రక్తపిత్త క్షయప్రణుత్॥

అరటిపువ్వు స్నిగ్ధమును, మధురముగ, వగరుగ, గురుకరముగ, శీతలముగ యుండును. మరి
యు వాతమును, పిత్తమును, రక్తపిత్తమును, క్షయను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పుష్పం కదల్యాః సుస్నిగ్ధం మధురం తువరం గురు। గ్రాహి లిక్తం చాగ్ని
దీప్తికరం వాతవినాశనం॥ కించిదుష్ణంచ వీర్యేస్యాద్రక్త పిత్తం క్షయం క్రి
మీన్। పిత్తం కఫం నాశయతి త్యేవంచ ఋషిభిర్మతం।

అరటిపువ్వు స్నిగ్ధముగ, మధురముగ, వగరుగ, గురుకరముగ, మలబద్ధముగ, చేదుగ, జఠ
రదీపనముగ, వాతనాశకముగ, కొంచముచేదిగ, కొంచముఉష్ణవీర్యముగ యుండును. మరియు రక్తపిత్త
మును, క్షయను, క్రిమిని, పిత్తమును, కఫమును నాశముచేయును.

ఊచగుణము రాజవల్లభనిఘంటు.

కదలీమోచకం హృద్యం కఫఘ్నం కృమినాశనం।
తృష్ణా ప్లీహాజ్వరం హంతి దీపనం వస్తిశోధనం॥

అరటికాచ మనఃప్రియముగ, జఠరదీపనముగ, వస్తిశోధనముగ యుండును. మరియు కఫ
మును, కృమిని, దాహమును, ప్లీహను, జ్వరమును, నశింపజేయును.

దుంపగుణము భావప్రకాశ.

శ్లో॥ శీతలః కదలీ కందో బల్యః కేశ్యోమ్ల పిత్తజిత్।
వహ్నికృద్దాహ హారీచ మధురో రుచికారకః॥

అరటిదుంప శీతలముగ, బలకరముగ, వెంట్రుకలకు మహోపకారముగ, అమ్లపిత్తహరముగ, జఠర
జనకముగ, తాపహారముగ, మధురముగ, రుచికరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కందః కదల్యారూక్షః స్యాద్వాతల స్తువరో గురుః। శీతో బల్య మధుః కే
శ్యో రుచ్యోగ్ని మాంద్యకారకః॥ కర్ణశూలం చామ్లపిత్తం దాహం రక్త
రుజం తథా। సోమరోగం రజోదోషం కృమీన్ కష్టంచ నాశయేత్॥

అరటిదుంప రూక్షముగ, వాతకరముగ, వగరుగ, గురుకరముగ, శీతలముగ, బలకరముగ,
మధురముగ, వెంట్రుకలకుమహోపకారముగ, రుచికరముగ, అగ్నిమాంద్యకరముగ యుండును. మరియు కర్ణ
శూలను, అమ్లపిత్తమును, తాపమును, రక్తవికారమును, సోమరోగమును, రజోదోషమును, కృమిని, క
ష్టమును నాశముచేయును.

అరటిచెట్టులోని నీటిగుణము.

శ్లో॥ రంభాతోయం శీతలం గ్రాహి తృష్ణా కృచ్ఛ్రాణి స్మేహాన్ కర్ణరోగాతిసారాన్।
అస్రసాగ్రం స్ఫోటకాన్ రక్తపిత్తం దాహం హన్యాద్యోనిరోగంచ శోషాన్॥



అరటిచెట్టులోనినీరు శీతలముగ, మలబద్ధముగ యుండును. మరియు దాహమును, మూత్ర
కృచ్ఛ్రము, ప్రమేహమును, కర్ణరోగములను, అతిసారమును, స్రవించురక్తమును, విస్ఫోటకమును, రక్తపి
త్తమును, తాపమును, రక్తవికారమును, యోనిదోషమును, శోషను నివర్తిచేయును.

జిగురుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సారం కదల్యాః సంగ్రాహిచా ప్రియం గురుశీతలం।
తృడ్దాహమూత్ర కృచ్ఛ్రాణి తిసారమేహాంశ్చ సోమకం॥
అస్థిస్రావం రక్తపిత్తం విస్ఫోటాంశ్చైవ నాశయేత్॥

అరటిజిగురు మలబద్ధకరముగ, అప్రియముగ, గురుకరముగ, శీతలముగ యుండును. మరి
యు పిపాసను, తాపమును, మూత్రకృచ్ఛ్రము, అతిసారమును, ప్రమేహమును, సోమరోగమును, అస్థి
స్రావమును, రక్తపిత్తమును, విస్ఫోటకమును నాశముచేయును.

యంత్రఅరటిపండు గుణము రాజనిఘంటు.

శ్లో॥ సువర్ణమోచా మధురా హిమాచ స్వల్పాశనే దీపనకారిణీచ।
తృష్ణాపహా దాహవిమోచనీ కఫావహా వృష్యకరీ గురుశ్చ॥

యంత్రఅరటిపండు మధురముగ, శీతలముగ, స్వల్పముగ భక్షించిన, జఠరదీపనముగ, ధా
తువృద్ధిగ, గురుకరముగ యుండును. మరియు పిపాసను, తాపమును, కఫమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తదేవచంపకాఖ్యంతు వాతపిత్తహరం గురు।
వృష్యం చైవాతిశీతంచ మధురం రసపాకయోః॥

యంత్రఅరటిపండు గురుకరముగ, ధాతువృద్ధిగ, అతిశీతలముగ, మధురరసముగ, మధురప
క్వముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

అడవిఅరటి గుణము రాజనిఘంటు.

శ్లో॥ స్యాత్కాష్ఠకదలీ రుచ్యా రక్తపిత్తహరా హిమా।
గురుర్మందాగ్ని జననీ దుర్జరా మధురా పరా॥

అడవిఅరటి రుచికరముగ, రక్తపిత్తహరముగ, శీతలముగ, గురుకరముగ, మందాగ్నిజనకము
గ, కఠినముగ జీర్ణమగునదిగ, మధురముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాష్ఠస్య కదలీగ్రాహీ హృద్యారుచ్యాచ శీతలా। అగ్నిమాంద్యకరీ గుర్వీ
దుర్జరాచాతిమాధురీ॥ తృడ్దాహ మూత్రకృచ్ఛ్రాణాం రక్తపిత్తస్యనాశినీ।
విస్ఫోటం చాస్థిరోగంచ నాశయే దితికీర్తితం॥

అడవిఅరటి మలబద్ధముగ, మనోహరముగ, రుచికరముగ, శీతలముగ, అగ్నిమాంద్యకరము
గ, గురుకరముగ, కఠినముగ జీర్ణమగునదిగ, అతిమధురముగ యుండును. మరియు పిపాసను, మూత్ర
కృచ్ఛ్రము, రక్తపిత్తమును, విస్ఫోటమును, అస్థిరోగమును నాశముచేయును.

మరియు.

శ్లో॥ అరణ్యకదళీశీతా మధురా బలవర్ధనీ। వీర్యవృద్ధికరీ రుచ్యా దుర్జరాచ గురు స్మృతా॥ తృష్ణాహా శోషపిత్తానాం నాశనీచ ప్రకీర్తితా॥ ఫలంతు స్వాదు రంచాస్య మధురంచ గురుస్మృతం॥

అడవిఅరటి శీతలముగ, మధురముగ, బలవర్ధనముగ, ధాతువృద్ధిగ, రుచికరముగ, కష్టముగ జీర్ణమగునదిగ, గురుకరముగ యుండును. మరియు పిపాసను, తాపమును, శోషను, పిత్తమును నాశముచేయును.

ఫలము వగరుగ, మధురముగ, గురుకరముగ యుండును.

మహేంద్రఅరటిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ మహేంద్రకదళీ చోష్ణా వాతస్యచ వినాశనీ।
ప్రదరం పిత్తరోగంచ నాశయే దితికీర్తితం॥

మహేంద్రఅరటి వేడిగలది, మరియు వాతమును, ప్రదరమును, పిత్తరోగమును నాశము చేయును.

నల్లఅరటిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణాతు కదళీరుచ్యా తువరా మధురాలఘుః।
వాయోర్ధాతు వృద్ధికరీ మేహపిత్త తృషాహరా॥

నల్లఅరటి రుచికరముగ, వగరుగ, మధురముగ, తేలికగ, వాయుజనకముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు ప్రమేహమును, పిత్తమును, దాహమును హరించును.

ఫలగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ కృష్ణరంభాఫలంస్వాదు భేదీహృద్యం హిమం గురు।
సుగంధి బృంహణం మేహ దాహ పిత్తాస్ర నాశనం॥

నల్లఅరటిపండ్లు మధురముగ, విరేచనకారిగ, మనఃప్రియముగ, శీతలముగ, గురుకరముగ, సుగంధముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు ప్రమేహమును, తాపమును, పిత్తమును, రక్తదోషమును హరించును.

బొంతఅరటిపండుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ పిత్తఘ్నం శుక్రలంస్వాదు పిశాచ కదళీఫలం।
రక్తపిత్త ప్రమేహాస్ర పిత్తప్రదర నాశనం॥

బొంతఅరటిపండు శుక్లజనకముగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, రక్తపిత్తమును, ప్రమేహమును, రక్తదోషమును, పిత్తప్రదరమును నాశముజేయును.

భేదములు భావప్రకాశ.

శ్లో॥ మాణిక్య మర్త్యామృత చంపకాద్యా భేదాఃకదల్యా బహవోపిసంతి।
ఉక్తాగుణాస్తే ప్వధికాభవంతి నిర్దోష తాస్యాల్లఘు తాచతేషాం॥

మాణిక్యఅరటి, మర్త్యఅరటి, అమృతఅరటి, చంపకఅరటి, ఈ భేదములు చేరను, అరటులు అనేకభేదములు, గుణములుగలవి, వీనిలో తేలికయ్యునవి, నిర్దోషముగా యుండును.



వివరణము.

అరటిచెట్లు భారతదేశమందంతటను విశేషముగా గలవు. ఇవి అరణ్యములయందు, తోట్లయందును కూడా పెరిగి కాయుచున్నవి. ఇవి అనేక రకములుగా, ఆకారములు, ఆకారభేదములు గలదై యుండును. పండ్లకుపయోగించు కాయలలో, చక్కెరకేళి, కర్పూర చెక్కరకేళి, లేత బంగారు, పచ్చిఅరటిపేరడు, (పండు పైవర్ణము ఆకుపచ్చ వర్ణముగా యుండునది). అమృతపాణి, యర్ర అరటి, సైర్యము మొదలగునవి, వామనఅరటి మొదలగు అనేక భేదములుగలవు. కూరకుపయోగించు కాయలలో బత్తీసా, బొంత, బూడిదబొంత, మలువబొంత, పెద్దబొంత మొదలగు అనేక భేదములు గలవు. ఈకూర కుపయోగించు కాయలుకూడా, పండిన పండ్లకుపయోగింతురు. పండ్లకాయ లలో, చక్రకేళి, కర్పూరచక్రకేళి, పచ్చిఅరటి, అమృతపాణి మొదలగునవి, వామనఅరటి, కంబాలపండ్లు మొదటినుండి యొకదానికన్న మరియొకటి హీనగుణముగలవి. కూరకాయలన్నియు సామాన్యముగా, సమాన గుణములుగలవి. అరటిచెట్టు, రెండు, మూడు గజములపొడవు, అరగజం వెడల్పుగల ఆకులుగలిగి, ఆకులకాలువ మట్ట పొర్లచే ఆవరించబడి మాని ఆకారముగా యుండును. గాని, దాని లోపల కట్టె కర్ర భాగమేమియు యుండదు. గెలవేయుటకు పూవు బయలుదేరవచ్చును, మొత్తని, తెల్లనికాడ మట్టలమధ్యను, బయలువెడలును. ఎర్ర మొదలరంగుగల రేకులు ఆవరించుకొని, పొడవుగా కోనవలిగి అందముగా యుండును. ఆరేకులు విడి రాలిపోయి కాయలు, అరలు, అరలుగా ఆకాడను యుండును. ఆఅరలను, అత్తెములనెదరు. ఆకాయల అత్తెములు కొంతవరకునిలిచి అటుపైనుక పూత రాలుట పారంభించును. అప్పుడు మిగిలిన ఆపూమొగ్గను త్రుంచివెచ్చి పైరేకులను వలచి పైచి లోపలి పూరలోని, చేదుకాడను తీసివైచి కూరకుపయోగింతురు. కాయలు ముదిరి పంటను తయారైనపుడు, ఆచెట్టును మొదటికిజరికి పైగెలను కోసుకొని, పైపట్టలను వలచి లోపటికాడ మెత్తని భాగమునంతయు కూరకుపయోగింతురు, ఆకాడను దూటయనెదరు. అరటిదుంపను కూడా కూర కుపయోగింతురు. పొర్లు ఆరినపెనుక పచ్చడి మొదలగు పచ్చిఆకులను భోజనమునకు విస్తర్లుగా యుపయోగింతురు. పొర్లు ఆరినపెనుక ఆకాడను తీసి పొట్లముల కుపయోగింతురు. ఇవి సర్వత్రా దొరకును. దీనిదుంపనుండి బయలువెడలు పిలకలే దీనికి విత్తనము. ఆపిలకలను తీసినాటెదరు. ఎర్ర్పైరేకులను కాల్చి, బూడిదచేసి శాస్త్రములు తిలకముగ ఉపయోగింతురు. ఫలప్రధానమైనవి.

సీమరేగుపండు పేర్లు.

శ్లో॥ ముష్టిప్రమాణం బదరంసేవం సివితికాఫలం॥

ముష్టిప్రమాణ, బదర, సేవ, సివితికాఫల, (సివిరి, సేవి, ఇవి శీమరేగుపండు సంస్కృతనామములు. హిందీ—సేవ, కన్నడము—సేవ, ఇంగ్లీషు, యాపిలు, apple.

గుణము భావప్రకాశ.

శ్లో॥ సేవం సమీర పిత్తఘ్నం బృంహణం కఫకృద్గురు।
రసేపాకేచ మధురం శిశిరం రుచిశుక్రకృత్॥

సీమరేగుపండు ధాతువృద్ధిగ, కఫజనకముగ, గురుకరముగ, మధురరసముగ, మధురపాకముగ, శీతలముగ, రుచికరముగ, శుక్లజనకముగ యుండును, మరియు వాతమును, పిత్తమును హరించును.

అమృతఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ అమృతఫలం లఘువృష్యంసుస్వాదు శ్రీమహేంద్రోక్తం।
దేశేషుముద్గలానాం బహుళ్యం తల్లభ్యతేలోకైః॥

యత్కాంబాపాళి కాబిల్లప్రభృతిషు దేశేషు నాసపాతీ నా
మ్నా ప్రసిద్ధం॥

అమృతఫలము తేలికగ, ధాతువృద్ధిగ, మధురముగ, త్రిదోషహరముగ యుండును. ఇది పారశీకము, కాబూలుదేశములలో నాసపాతీయను నామముతో ప్రఖ్యాతిజెంది విశేషముగా దొరకును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ అమృతస్యఫలం ధాతువర్ధకం మధురం గురు।
రుచ్యం చామ్లం వాతిహారం త్రిదోషస్యవశామకం॥

అమృతఫలము ధాతువృద్ధిగ, మధురముగ, గురుకరముగ, రుచికరముగ, పులుపుగ, వాతహరముగ, త్రిదోషశమనముగ యుండును.

లక్షణము.

సీమరేగు మూడువిధములుగా యుండును. అమృతఫలమనది ఈమూడింటిలో పెద్ది పైమూడింటిలో కొద్దిభేదముమాత్రముకలదు. సీమరేగుచెట్లు కాశ్మీరదేశమందు, కాబూలుదేశమందు విశేషముగా యుండును. ఈచెట్లు జామచెట్లవలెయుండును. ఆకులు జామఆకులవలెనే కొంచెము పెద్దవ్విగా యుండును. కాశ్మీరదేశపుకాయ యెక్కువమధురముగా యుండును.

వ:— ఈ సీమరేగుకాయలు బెంగుళూరు, మద్రాసు ప్రాంతములలో విశేషముగా యున్నవి. ఇది చిన్నపెద్దభేదములచేతను, రంగుభేదములచేతను వేరుగా కనుపించును. ఇవి మద్రాసు మార్కెట్టులో విశేషముగా దొరకును. ఫలప్రధానమైనవి.

భవ్యఫలముపేర్లు.

శ్లో॥ భవ్యం భవం భవిష్యంచ భావనం వక్త్రశోధనం।
తథా పిచ్ఛలబీజంచ తచ్ఛలోమఫలం మతం॥

భవ్య, భవ, భవిష్య, భావన, వక్త్రశోధన, పిచ్ఛలబీజ, లోమఫల, (ఆక, వెంపటాంగ, కసుమోంద్ర, ఇవి భవ్యఫల సంస్కృతనామములు. హిందీ—చట. కన్నడము—సిప. Scientific (Dillenia Indica)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ భవ్యమమ్లకటూష్ణంచ బాలం వాతకఫాపహం॥
పక్వంతు మధురామ్లంచ రుచికృత్సామ శూలహృత్॥

లేతభవ్యఫలము పులుపుగ, కారముగ, వేడిగ యుండును. మరియు వాతమును హరించును. పండుకాయ మధురముగ, పులుపుగ, రుచికరముగ, ఆమమును, శూలను హరించునదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ భవ్యం స్వాదుకషాయామ్లం హృద్యమాస్యవిశోధనం॥

భవ్యఫలము మధురముగ, వగరుగ, పులుపుగ, మనోహరముగ, ముఖమును శుద్ధిపరచునదిగ యుండును.

లక్షణము.

భవ్యవృక్షము చాలాగొప్పదిగా పెరుగును, పుష్పములు తెలుపు, పచ్చరంగుగ సుగంధము గలిగియుండును. కాయ తాటికాయ ఆకారముగా యుండును. కాయలోనిగుజ్జు జిగటగాయుండు



ను. ఇది పులుపుగానుండును. పచ్చడిగయుకూరలలో వేయుదురు. ఇది కలకత్తా, జగన్నాథం ప్రాంతములలో విశేషముగాయుండును. ఫలప్రధానమైనది.

పనసనాంపేర్లు.

శ్లో॥ పనసః కంటకిఫలః ఫలినః ఫలవృక్షకః।
అతిబృహత్ఫలః స్థూలో స్యామ్మూలఫలదః స్మృతః॥

పనస, కంటకిఫల, ఫలిన, ఫలవృక్షక, అతిబృహత్ఫల, స్థూల, మూలఫలద, (స్థూలకంటఫల, ఫనస, అపుష్ప, ఫలద, కంటాఫల, ఆశయ, చంపకాలు, మూలజఫల, చంపాకోష, పలస, ఫలస, చంపాలు, మహాసర్జ, మృదంగఫల, ఫలిన, పానస, కంటిఫల, అపుష్పఫలద, పూతఫల, గర్భకంటక, ఇవి పనస సంస్కృతనామములు. హిందీ—కటహార, కటహల. కన్నడము—హలసినహణ్ణు. అరవము—పిలా. Scientific (Artocarpus intigrifolia)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ పనసం మధురం పిచ్ఛలం గురుహృద్యం బలవీర్యవృద్ధిదం।
శ్రమ దాహ విశోషనాశనం రుచికృద్గ్రాహిచ దుర్జరం పరం॥

పనసపండు మధురముగ, పిచ్ఛలముగ, గురుకరముగ, మనఃప్రియముగ, బలప్రదముగ, వీర్యవృద్ధిగ, రుచిజనకముగ, మలబద్ధకరముగ, కఠినముగ, జీర్ణముగునదిగ యుండును. మరియు శ్రమను, తాపమును, శోషను నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పనసం శీతలం పక్వం స్నిగ్ధం పిత్తానిలాపహం। తర్పణం బృంహణం స్వాదుమాంసలం శ్లేష్మలం భృశం॥ బల్యం శుక్రప్రదం హంతి రక్తపిత్త క్షతక్షయాన్। ఆమం తదేవవిష్టంభి వాతలం తువరం గురు॥ దాహకృన్మధురం బల్యం కఫమేదో వివర్ధనం। పనసోద్భూత బీజాని వృష్యాణి మధురాణిచ॥ గురూణి బద్ధవర్చాంసి సృష్టమూత్రాణి సంవదేత్। మజ్జాపనసజో వృష్యో వాత పిత్త కఫాపహః॥

పనసపండు శీతలముగ, స్నిగ్ధముగ, తృప్తికరముగ, ధాతువృద్ధిగ, మధురముగ, మాంసవర్ధనముగ, కఫకారకముగ, బలకరముగ, శుక్లప్రదముగ యుండును. మరియు పిత్తమును, వాతమును, రక్తపిత్తమును, క్షతక్షయమును హరించును.

పచ్చిపనసకాయ మలబద్ధకరముగ, వాతలముగ, వగరుగ, గురుకరముగ, తాపజనకముగ, మధురముగ, బలకరముగ యుండును. మరియు కఫమును, క్రొవ్వును హరించును.

పనసబీజములు ధాతువృద్ధిగ, మధురముగ, గురుకరముగ, మలబద్ధముగ, మూత్రజనకముగ యుండును.

పనసబీజములోనిపప్పు ధాతువృద్ధిగలది. మరియు వాతమును, పిత్తమును, కఫమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పనసస్య ఫలంచామం మలావష్టంభి కృన్మతం। మధురం దోషలం బల్యం
తువరం గురువాతలం॥ కోమలం తచ్చమధురం గురుబల్యం కఫప్రదం।

మేదోవృద్ధికరం చైవ దాహ వాత ప్రపిత్తనుత్ ॥ తత్పక్వం శీతలం స్వాదు స్నిగ్ధం నైర్మల్యప్తికారకం। ధాతువృద్ధికరం స్వాదు మాంసలం చ కఫప్రదం। బల్యం పుష్టికరం జంతుకారకం దుర్జరం వృషం। వాతం పిత్తక్షయం రక్త పిత్తం చాను వ్యపోహతి ॥ తద్బీజంతు మధురం వృష్యం విష్టంభకం గురు। తస్య పుష్పం గురుస్నిగ్ధం ముఖశుద్ధికరం మతం ॥

పచ్చి పనసకాయ మలబద్ధముగ, మధురముగ, దోషకరముగ, బలప్రదముగ, వగరుగ, గురుకరముగ, వాతలముగ యుండును.

లేతపనసకాయ మధురముగ, గురుకరముగ, బలప్రదముగ, కఫకారకముగ, కొవ్వును పెంచునదిగ యుండును. మరియు తాపమును, వాతమును, పిత్తమును హరించును.

పనసపండు శీతలముగ, తాపకరముగ, స్నిగ్ధముగ, తృప్తికారకముగ, ధాతువృద్ధిగ, మధురముగ, మాంసమును పెంచునదిగ, కఫప్రదముగ, బలకారకముగ, పుష్టికరముగ, జంతుకారకముగ, కష్టముగ జీర్ణమగునదిగ, శుక్లజనకముగ యుండును. మరియు వాతమును, క్షతక్షయమును, రక్తపిత్తమును నాశముచేయును.

పనసబీజము మధురముగ, ధాతువృద్ధిగ, మలబద్ధముగ, గురుకరముగ యుండును.

పనసపుష్పము గురుకరముగ, చేదుగ, ముఖమును శుద్ధిపరచునదిగ యుండును.

## వివరణము.

పనసచెట్టు చాలా పెద్దదిగా పెరుగును, ఇది భారతదేశమందంతటను గలదు. ఈచెట్టు పట్టను కాటుకెట్టినను, ఆకు త్రుంచినను, కాయకోసినను, తెల్లని పాలువచ్చును. దీనిఆకులు కొంచెము పలుకన్న చిన్నవిగా, మందముగా, అందముగా యుండును. పండుటాకులు విస్తరికూడా కుట్టెదరు. పువ్వులు లావుగ, దృఢముగా యుండును. కాయ చాలాపెద్దదిగా, నిండుగా, అరకాకరకాయవలె ముండ్లుగలిగి యుండును. ఈకాయను, లేతసమయములో యొకర్తు సన్నగాతరిగి కూరకుపయోగించెదరు. ఈకాయలు కొన్ని యొకమనుష్యుడు మోయలేనంత లావుగలవి కూడా కాచును. పండినకాయ అతి తీపైన మధురముగ, సువాసనగలిగి యుండును. పండుకోసినను పాలుయుండును. నూనెను చేతికిరాచి గాని, కోయుటకు వీలుండదు. కాయకోస్తే లోపట పచ్చని కేసరముల మధ్యను తొనలుండును. ఆతొనలతో బీజములుండును. ఆకేసరములుకూడా తొనలవంటివిగనే యుండును. గాని, తీపితక్కువగా యుండును. దీనికఱ్ఱ బహుగట్టిది శ్రేష్ఠమైనది. ఈకఱ్ఱతో మద్దెలలు, వీణలు, తాంబూరలు చేయుదురు. ఈకఱ్ఱతో చేసినవి యెక్కువ ప్రశస్తమైనవి. ఇది సర్వత్రానికారకము. ఫలప్రధానమైనది.

## పోకచెట్టుపేర్లు.

శ్లో॥ పూగంతు పూగవృక్షశ్చ క్రముకో దీర్ఘపాదపః।
వల్కతరు దృఢవల్క శ్చిక్కణశ్చ మునిర్మతః॥

పూగ, పూగవృక్ష, క్రముక, దీర్ఘపాదప, వల్కతరు, దృఢవల్క, చిక్కణ, ఇవి పోకచెట్టు సంస్కృతనామములు. హిందీ—సుపారికాఝాడ్. కన్నడము—అడకేయమర. ఆంగ్లము—The nuttree. Scientific (areca catechu)

## జిగురుగుణము రాజనిఘంటు.

శ్లో॥ పూగవృక్షస్య నిర్యాసో హిమశ్చ సమ్మోహనో గురుః।
విపాకే సోష్ణకత్తారః సామ్లో వాతఘ్న పిత్తలః॥



పోకచెట్టుజిగురు శీతలముగ, మోహనముగ, గురుకరముగ, పక్వపాకముగ (కటువిపాకముగ) క్షారముగ, పులుపుగ, వాతహారముగ, పిత్తకరముగ యుండును.

## పోకపేర్లు.

శ్లో॥ పూగీఫలం గువాకశ్చ ఘోరంటశ్చ కవీతనః।
పూగీ పూగశ్చ ఖపురః ముద్వేగంచ తత్కీర్తితం॥

పూగీఫల, గువాక, ఘోరంట, కవీతన, పూగీ, పూగ, ఖపుర, ముద్వేగ, (ఘోంటా, కటిత్వ, క్రముక, క్రమ, క్రముకీ, అకోట, తంబుసార, సుగంధన, కోమలు, పూగఫల, ఉద్వేగ, సంసి, ఘోంటాఫల, కషాయ, చిక్కణి, చిక్కా, శ్లక్ష్ణ, ఛటాఫల, కరమచ్చా పూగీఫల, ఇవి పోక సంస్కృతనామములు. హిందీ—సుపారి. కన్నడము—అడకేయహోసరు. అడకేమర. అరవము—కొట్టెయ్‌పాక్కు, కముగు.

## గుణము భావప్రకాశ.

శ్లో॥ పూగం గురు హిమం రూక్షం కషాయం కఫపిత్తజిత్। మోహనం దీపనం రుచ్యమాస్యవైరస్య నాశనం॥ అర్ద్రం తద్గుర్వ భిష్యంది వహ్ని దృష్టి హారం స్మృతం। స్విన్నం దోషత్రయచ్ఛేది దృఢమధ్యం తదుత్తమం॥

పోక గురుకరముగ, శీతలముగ, రూక్షముగ, వగరుగ, మోహనముగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, ముఖదుర్గంధమును నాశము చేయును.

పచ్చిపోక గురుకరముగ, అభిష్యందముగ యుండును. మరియు జఠరమును, నేత్రదృష్టిని హరించును. (చెరచును)

వంటచేసినపోక త్రిదోషములను భేదించునది. వంటచేసిన పోకలలో పగులగొట్టిన లోపటి మధ్యభాగము చిక్కనదముగ, దృఢముగా నుండునది ఉత్తమమైనది.

## పోకబాలమధ్యమాది భేదగుణములు.

శ్లో॥ పూగమాద్యా విషంఘోరం ద్వితీయే భేదిదుర్జరం।
తృతీయాదిమ పాతవ్యం సుధాతుల్యం రసాయనం॥

పోక ప్రథమావస్థలో, పచ్చిసమయములో, ఘోరవిషతుల్యమైనది. మధ్యావస్థలో పూర్తిగా యెండించని, పండుపోక, విరేచనకారి. కఠినముగ జీర్ణమగునది. మూడవది మొదలుగ పూర్తిగయెండించిన పండి తయారుచేసినపోక అమృతతుల్యమైనది. ఆయురారోగ్యముల నిచ్చునదిగాన. మొదటి రెంటిని, త్యజించి మూడవదానినే యెండిన, వంటచేసిన పోకనే భక్షించవలసినది.

## పండుపోక గుణము.

శ్లో॥ పక్వంతు వాతలం రూక్షం భేదనం కఫనాశనం॥

పండినపోక వాతలముగ, రూక్షముగ, విరేచనకారిగ, కఫనాశకముగ యుండును.

## యెండిన పోకగుణము.

శ్లో॥ శుష్కమగ్నికరం పూగం కషాయం మధురం పరం॥

యెండినపోక జఠరదీప్తిని కలిగించునదిగ, వగరుగ, మధురముగ యుండును.

పచ్చిపోక గుణము.

శ్లో॥ గుర్వభిష్యంది మధురం తోయస్థ గ్న్యగ్నినాశనం ॥

పచ్చిపోక గురుకరముగ, అభిష్యందముగ, మధురముగ, నీటితో కూడినదిగ, జఠరము నాశము చేయునదిగ, అజీర్ణకారిగ యుండును.

పర్ణరహిత పోకభక్షణగుణము.

శ్లో॥ పర్ణంవినా కేవలంతు భక్షితం శోఫ పాండుకృత్ ॥

తమలపాకు లేక నొకపోకనే భక్షించినయెడల, వాపువ్యాధిని, పాండురోగమును సంభవింపచేయును.

ఆంధ్రదేశోద్భవ పోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆంధ్రదేశోద్భవం పూగం కషాయం మధురంరసే ।
వాతజిద్వక్త్రజాడ్యఘ్నం మీషదమ్లం కఫాపహం ॥

ఆంధ్రదేశమందుపుట్టినదైనపోక వగరుగ, మధురముగ, కొంచము పులుపుగ యుండును. మరియు వాతమును, వక్త్రజాడ్యమును, కఫమును హరించును.

కొంకణదేశోద్భవ పోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ పూగీఫలం చేడులసంజ్ఞకం యత్తత్కొంకణేషు ప్రథితం సుగంధి ।
శ్లేష్మాపహం దీపనపాచనంచ బలప్రదం పుష్టికరం రసాఢ్యం ॥

చేడులసంజ్ఞకమైన కొంకణదేశపుపోక, సుగంధముగ, కఫహరముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ, బలప్రదముగ, పుష్టికరముగ, అధికరసముగలదిగ యుండును.

గులాగరదేశ పోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ యత్కొంకణే బల్లిగులాభిధానకం గిరిప్రోద్భవం పూగఫలం త్రిదోషనుత్ ।
ఆమాపహం రోచనరుచ్య పాచనం విష్టంభ తంద్రామయహారి దీపనం ॥

కొంకణదేశమందలి గులాగర గిరిప్రోద్భవపోక త్రిదోషహరముగ, ఆమనాశకముగ, రోచనముగ, రుచికరముగ, జీర్ణకారిగ, మలబద్ధకరముగ, తంద్రారోగహరముగ, జఠరదీపనముగయుండును.

చంద్రపురోద్భవ పోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ చంద్రాపురోద్భవం పూగం కఫఘ్నం మలశోధనం ।
కటుస్వాదు కషాయంచ రుచ్యందీపన పాచనం ॥

చంద్రాపురోద్భవపోక కఫహరముగ, మలశోధకముగ, కారముగ, మధురముగ, వగరుగ, రుచికరముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ యుండును.

చంపాపురోద్భవ పోకగుణము.

శ్లో॥ చంపావతీ భవంపూగం పాచనం చాగ్నిదీపనం ।
బలప్రదం రసాఢ్యంచ కఫనాశకరంమతం ॥

చంపాపురోద్భవపోక జీర్ణకారిగ, జఠరదీప్తిని కలిగించునదిగ, బలప్రదముగ, అధికరసముగలదిగ, కఫనాశకముగ యుండును.



సోంకనామక పోకగుణము.

శ్లో॥ సోంకసంజ్ఞం పూగఫలం రుచ్యం చాగ్నిప్రదీపనం ।
కటుకం తువరం చోష్ణం పిత్తలం మలరోధకృత్ ॥

సోంకనుపేరుగలపోక రుచికరముగ, జఠరదీపనముగ, కారముగ, వగరుగ, వేడిగ, పిత్తజనకముగ, మలబద్ధముగ యుండును.

తైల్వనపోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ తైల్వనం మధురం రుచ్యం కంఠశుద్ధి కరంలఘు ।
త్రిదోషశమనం దీప్యం రసాలం పాచనంపరం ॥

తైల్వనపోక మధురముగ, రుచికరముగ, కంఠమును శుద్ధిచేయునదిగ, తేలికగ, త్రిదోషశమనముగ, జఠరదీపనముగ, పూర్ణరసముగలదిగ, జీర్ణకారిగ, సమర్థ్యముగలదిగ యుండును.

ఘోంటానామపోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఘోంటాతు కషాయోష్ణా కఠినారుచి కారిణీ ।
మలవిష్టంభ శమనీ పిత్తహ్నా దీపనీపరా ॥

ఘోంటాపోక కారముగ, వగరుగ, వేడిగ, కఠినముగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. మరియు బద్ధమలమును, పిత్తమును శమింపజేయును.

పోకసామాన్యగుణము రాజనిఘంటు.

శ్లో॥ పూగం సమ్మోహకృత్సర్వం కషాయం స్వాదురేచనం ।
త్రిదోష శమనం రుచ్యం వక్త్రక్లేద మలాపహం ॥

పోక సమస్తమును మోహింపజేయునదిగ, వగరుగ, మధురముగ, విరేచనకారిగ, రుచికరముగ యుండును. మరియు త్రిదోషములను, నోటివికారమును, మలమును హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ కఫపిత్తహరం రూక్షం వక్త్రక్లేద మలాపహం ।
కషాయ మీషన్మధురం కించిత్పూగ ఫలంసరం ॥

పోక రూక్షముగ, కొంచము మధురముగ, కొంచము విరేచనకారిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, నోటివికారమును, మలమును హరించును.

వివరణము

పోకచెట్టు, తాడి, కొబ్బరిచెట్లవలె మిగులనెత్తుగా పెరుగును. మామూలుగా, తాడిచెట్టుకన్న అతిసన్నగ యుండును. ఆకులు చీలలుగా పట్టియుండును. ఆకు మట్టలమొదటినుండి పూవసంతి గెలలుబైలుదేరి, కాయలు గుత్తులుగా కాచును. కాయ గుండ్రముగా, చిన్నకాయలవలె యుండి, పైన పీచుగల బెరడుయుండి, లోపట గుండ్రముగా పోకయుండును. కాయ పండి రంగుయుండి, పైన పీచుగల బెరడును తీసివైచి ముక్కలుగాకాని, గోటుకను వండెదరు. అటువంటి ఉడికించినపోకలే మనదేశమునందు పైబెరడును తీసివైచి ముక్కలుగాకాని, పోకలు వలెగ్రాము, పేటినను అమ్ముచున్నారు. మరియు వండక యుండించినదికూడా అమ్మబడును. దీనిలో యెక్కువచిలు, కత్తిరింపులు, చూర, మొదలగు పేర్లతో అనేకరకములు అమ్ముచున్నారు. వరాగ్రములలో కూడా చెక్కవివి, ఉత్తమమైన కొట్టబడును, చావగలది. పేటిగాన, అతికోమలమైనది. వరాగ్రములలో కూడా చెక్కవివి ఉత్తమమైనవి యుండును. ఇవి అంతట ప్రసిద్ధముగా దొరకును. ఘంప్రధానమైనవి.

ఫుల్లకాయ పేర్లు.

శ్లో॥ కర్మరంగః పీతఫలః ధారాఫలశ్చ కర్మరః।
కర్మరకః శిరాలశ్చ ముద్గరశ్చ బృహద్దలః॥

కర్మరంగ, పీతఫల, ధారాఫల, కర్మర, కర్మరక, శిరాల, ముద్గర, బృహద్దల, (రాజ, కర్కప్రియ, ముజాకర, కర్మార, కర్మారక, ముద్గరఫల, ఇవి ఫుల్లకాయ సంస్కృతనామములు. హిం ది—కమరఖ, కొంకణి కర్మర. ఆంగ్లము—Carambola fruit. Scientific (Averrhoa Carambola)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కర్మరంగః హిమం గ్రాహీ స్వాద్వమ్లం కఫ వాతకృత్॥

ఫుల్లకాయ శీతలముగ, మలబద్ధముగ, మధురముగ, పులుపుగ యుండును. మరియు కఫ మును, వాతమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ కర్మరంగంతు తీక్ష్ణోష్ణం కటుపాకేమ్ల పిత్తకృత్॥

ఫుల్లకాయ తీక్ష్ణముగ, వేడిగ, కటుపక్వముగ, ఆమ్లపిత్తజనకముగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కర్మరకామ్ల ఉష్ణశ్చ వాతహృత్పిత్త కారకః।
పక్వంతు మధురామ్లస్యా ద్బలపుష్టి రుచిప్రదః॥

పచ్చిఫుల్లకాయ పులుపుగ, వేడిగ, వాతహరముగ, పిత్తకారకముగ యుండును. పండు ఫుల్లకాయ మధురముగ, పులుపుగ, బలకరముగ, పుష్టికరముగ, రుచిప్రదముగ యుండును.

వివరణము.

ఫుల్లకాయలచెట్టు తోటలలో వేసి పెంచెదరు. ఇది రాచఉసిరిచెట్టును పోలియుండును. ఆకులు రెమ్మకు రెండుప్రక్కలను, వేపఆకులవలెనే రాచఉసిరి ఆకులకన్న పెద్దవిగా యుండును. చెట్టుఆకులు పెద్దవిగాని, దూరమునకు ఆకారమంతయు రాచఉసిరి చెట్టువలెనే కనుపించును. రాచఉసిరివలెనే గుత్తులుగా పూయును. కాయ మూడు, నాల్గు అంగుళముల పొడవును, నాల్గు, అయిదు కత్తివంటి ధారలుగలిగి కోతిచే గిల్లిన రాచఉసిరి కాయలవలె దిగును. ఈకాయలను ముదిరిన వెనుక, పప్పువగయిరాలలో పులుపునకు గాను, ఉపయోగింతురు. కాయముదిరిన, నిమ్మకాయంత పులుపుగా యుండును. పండిన కొంచము పులుపుతగ్గును. కాయను కోస్తే లోపటనల్లని, చిన్నని బీజములుండును. ఇది సర్వత్రాగలదు. ఫలప్రధానమైనది.

లవలీఫలముపేర్లు.

శ్లో॥ లవలీ సుగంధమూలా పాండుః కోమలవల్కలా॥

లవలీ, సుగంధమూలా, పాండు, కోమలవల్కలా, (రాచామల, ఇవి లవలీఫలము సంస్కృత నామములు. హింది—హరఫారేవడి. Scientific (Phyllanthus longifolius)

గుణముభావప్రకాశ.

శ్లో॥ లవలీఫల మశ్మర్యః కఫ పిత్తహరం గురు।
విశదం రోచనం రూక్షం స్వాద్వమ్లం తువరంరసే।



లవలీఫలము గురుకరముగ, విశదముగ, రోచనముగ, రూక్షముగ, మధురముగ, పులుపుగ, వగరుగ యుండును. మరియు శిలామేహమును, మొలలను, కఫమును, పిత్తమును హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ కషాయం కఫపిత్తఘ్నం కించిత్తిక్త రుచిప్రదం।
హృద్యం సుగంధివిశదం లవలీఫలముచ్యతే॥

లవలీఫలము వగరుగ, కొంచెముచేదుగ, రుచిప్రదముగ, మన ప్రియముగ, సుగంధముగ, ప్రకాశమానముగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ రాయాఫలంతు తువరం రుచిప్రదం ప్రియంచామ్లం। తిక్తం రూక్షం విశదం
స్వాదుసుగంధి వాతలం చోక్తం॥ స్వాదిష్టం లఘుచోక్తం కఫపిత్తహరంచ
వాతపిత్తఘ్నం। మూత్రాశ్మర్యర్శఘ్న మృషిభి ర్ప్రోక్తంచ పూర్వసైగ్రంథే॥

లవలీఫలము వగరుగ, రుచిప్రదముగ, ప్రియముగ, పులుపుగ, చేదుగ, రూక్షముగ, ప్రకాశమానముగ, మధురముగ, సుగంధముగ, వాతలముగ, స్వాదిష్టముగ, తేలికగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వాతపిత్తమును, మూత్రాశ్మహరమును, శిలామేహమును హరించును.

లక్షణము.

లవలీవృక్షము అతిసుందరమైనది. ఉద్యానవనములలో వేసి పెంచెదరు. దీని ఆకులు కసివింద ఆకులవలెయుండును. కాయలు మేడికాయలవలె శాఖలలోనుండి వెడలును.

ప్రాచీనామలకముపేర్లు.

శ్లో॥ ప్రాచీనామలకం లోకే పానీయామలకం స్మృతం॥

ప్రాచీనామలక, పానీయామలక, ప్రాచీనామలక సంస్కృతనామములు. హింది—పానీ ఆమలా.

గుణముభావప్రకాశ.

శ్లో॥ ప్రాచీనామలకం దోషత్రయం జ్జ్వరఘ్నాలిచ॥

ప్రాచీనామలకము త్రిదోషములను, జ్వరమును హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ ప్రాచీనామలకం రుచ్యం స్నిగ్ధం గురు గరాపహం।
వాతఘ్నం పిత్తకఫహృ ద్దుష్టం గురు సమీరజిత్॥

ప్రాచీనామలకము రుచికరముగ, స్నిగ్ధముగ, గురుకరముగ, వేడిగ యుండును. మరియు విషమును, వాతమును, పిత్తమును, కఫమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ పర్ణామలకం మధురం రుచిప్రదం గురుచోష్ణం।
విష త్రిదోషశమనం కఫతృష్ణా వాతహం ప్రోక్తం॥
సుతరాం తదేవపక్వం కఫ పిత్తకరం విశేష తప్రోక్తం॥

పారిజాతమాకులు మధురముగ, రుచిప్రదముగ, గురుతరముగ, శీతలముగ యుండును. ఇది యుదరమును, త్రిదోషములను, కఫమును, దాహమును, భారమును హరించును. పండుకాయ వి పరించి కఫమును, పిత్తమును చేయును.

లక్షణము.

పారిజాతమువృక్షము జలాశయ సమీపములలో యుత్పన్నమగును. దీనికి ముండ్లు కలిగియుండును. దీనిపువ్వులు తెల్లగా యుండును, దీని పండ్లు యెరుపుగాయుండి తగుగుండ్రము గాక నిగిడియుండును. ఫలప్రధానమైనది.

కొబ్బరికాయ పేరు.

శ్లో॥ నారికేళో దృఢఫలః తోయగర్భః సదాఫలః।
శిరఃఫల స్సదాపుష్పో తృణరాజః జటాఫలః॥

నారికేల, దృఢఫల, తోయగర్భ, సదాఫల, శిరఃఫల, సదాపుష్ప, తృణరాజ, జటాఫల, (నారికేర, లాంగలీ, కూర్చశీర్షక, తుంగ, స్కంధఫల, నారికేలీ, నారికారి, నారికేరీ, దృఢఫల, ఫలాఢ్యక, నారికేర, రసఫల, సుతుంగ, కూర్చశేఖర, దృఢనీర, నీలతరు, మాంగల్య, ఉచ్చతరు, స్కంధతరు, దక్షిణాత్య, దురారుహా, త్ర్యంబకఫల, కంకాంథ, మృదుఫల, కౌశికఫల, ఫలముండ, ముండఫల, విశ్వామిత్రప్రియ, నారికేర, సుతుంగ, ఫలకేసర, వరఫల, మహాఫల, శ్రీఫల, తోయగర్భ, త్రిణేత్రఫల, మహాఫల. రసఫల ఇవి కొబ్బరికాయ సంస్కృతనామములు. హింది — నారియల, ఖోపరా. కన్నడము — టెంగినకాయి. అరవము — తెం. ఆంగ్లము. Cocoanut fruit. Scientific (Cocos nucifera)

పచ్చికొబ్బరిగుణము భావప్రకాశ.

శ్లో॥ నాలికేళఫలం శీతం దుర్జరం వస్తిశోధనం।
విష్టంభి బృంహణం బల్యం వాతపిత్తాస్ర దాహనుత్॥

కొబ్బరికాయ శీతలముగ, కఠినముగ జీర్ణమగునదిగ, వస్తిశోధనముగ, మలబద్ధకరముగ, ధాతువృద్ధిగ, బలకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, తాపమును హరించును.

మరియు అత్రేయసంహిత.

శ్లో॥ నారికేళం సుమధురం గురు స్నిగ్ధంచ శీతలం।
హృద్యం సంబృంహణం వస్తిశోధనం రక్తపిత్తనుత్॥

కొబ్బరికాయ మధురముగ, గురుతరముగ, స్నిగ్ధముగ, శీతలముగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, వస్తిశోధకముగ యుండును. మరియు రక్తపిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నారికేళం గురు స్నిగ్ధం శీతం వృష్యంచ దుర్జరం। వస్తిశుద్ధికరం బల్యం బృంహణం కఫకారకం॥ స్వాదు విష్టంభకృత్ప్రోక్తం శోషతృట్పిత్తనాశనం। వాతపిత్తం రక్తదోషం దాహంచైవ వినాశయేత్॥ క్షతక్షయం నాశయతి త్వేవముక్తం కృపాలుభిః॥



కొబ్బరికాయ గురుతరముగ, స్నిగ్ధముగ, శీతలముగ, శుక్లవృద్ధిగ, కఠినముగ జీర్ణమగునదిగ, వస్తిశుద్ధికరమునదిగ, బలకరముగ, ధాతువృద్ధిగ, కఫకారకముగ, మధురముగ, మలబద్ధకరముగ యుండును. మరియు శోషమును, దాహమును, పిత్తమును, వాతపిత్తమును, రక్తదోషమును, తాపమును, క్షతక్షయమును నాశముచేయును.

లేతకొబ్బరిగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ విశేషతః కోమలనారికేళం నిహంతి పిత్తజ్వర మస్రదోషాన్।
తృడ్వృద్ధిదాహశమయ మాశుహన్యా త్సారక్తపిత్త ప్రభవాంశ్చరోగాన్॥

లేతకొబ్బరి విశేషించి పిత్తజ్వరమును, రక్తదోషమును హరించును, మరియు పిపాసను, వాంతిని, తాపమును, రక్తపిత్తసంబంధ రోగములను శీఘ్రముగా నివారణచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ విశేషతః కోమలనారికేళం నిహంతి పిత్తజ్వర పిత్తదోషాన్॥

లేతకొబ్బరి విశేషించి పిత్తజ్వరమును, పిత్తదోషములను హరించును.

పండుకొబ్బరిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పక్వంచ నారికేళంతు దాహకం పిత్తలం గురు।
వృష్యం మలస్తంభకరం రుచిదం మధురం మతం॥
దీపనం బలకృత్ప్రోక్తం వీర్యస్యచ వివర్ధకం॥

పండుకొబ్బరి తాపకరముగ, పిత్తప్రదముగ, గురుతరముగ, ధాతువృద్ధిగ, మలబద్ధముగ, రుచికరముగ, మధురముగ, జఠరదీపనముగ, బలజనకముగ, వీర్యవర్ధనముగ యుండును.

ఎండుకొబ్బరిగుణము.

శ్లో॥ నారికేళఫలం శుష్కం దుర్జరం దాహకం గురు।
స్నిగ్ధం మలస్తంభకరం బలవీర్య రుచిప్రదం॥

ఎండుకొబ్బరి కఠినముగ జీర్ణమగునదిగ, తాపకరముగ, గురుతరముగ, స్నిగ్ధముగ, మలబద్ధముగ, బలప్రదముగ, వీర్యజనకముగ, రుచికరముగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఖుబరం నారికేళస్య స్నిగ్ధం గురుచదుర్జరం।
దాహ విష్టంభదం రుచ్యం బలవీర్య వివర్ధనం॥

ఎండుకొబ్బరిపలకిడి స్నిగ్ధముగ, గురుతరముగ, కఠినముగ జీర్ణమగునదిగ, తాపకరముగ, మలబద్ధకరముగ, రుచికరముగ, బలప్రదముగ, వీర్యవృద్ధిగ యుండును.

అతిలేతకొబ్బరికాయనీటిగుణము, రా॥ వల్లభ.

శ్లో॥ నారికేలాంబుతరుణం తృష్ణాఘ్నం పిత్తనాశనం॥

అతిలేతకొబ్బరికాయలోనినీరు దాహమును, పిత్తమును హరించును.

లేతకాయలోని నీటిగుణము రాజవల్లభని॥

శ్లో॥ బాలస్య నారికేలస్యజలం ప్రోక్తం విరేచనం।
శీతంపమధుమూర్ఛాఘ్నం పిత్తజ్వర వినాశనం॥

లేత కొబ్బరికాయలోనినీరు విరేచనకారిగ, శీతలముగ, యుండును. మరియు పాండుత్వ, మూర్ఛను, పిత్తజ్వరమును నాశముచేయును.

వంపుకాయలోని నీరుగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ నారికేలోదకం జీర్ణం విష్టంభి గురుశీతలం॥

వంపు కొబ్బరికాయలోని నీరు మలబద్ధకరముగ, గురుకరముగ, శీతలముగ యుండును.

ముదురుకాయలోని నీరుగుణము.

శ్లో॥ స్నిగ్ధంస్వాదు హిమంహృద్యం దీపనం బస్తిశోధనం।
వృష్యంపిత్త పిపాసఘ్నం నారికేలోదకం గురు॥

ముదురు కొబ్బరికాయలోనినీరు మధురముగ, శీతలముగ, మనఃప్రియముగ, జఠరదీపకముగ, బస్తిశోధింపునదిగ, ధాతువృద్ధిగ, గురుకరముగ యుండును. మరియు పిత్తమును, దాహమును హరించును.

కొబ్బరిపాలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ దుగ్ధంతు నారికేలస్య బల్యంహృద్యం గురుస్మృతం।
పాకేస్వాదు సముద్దిష్టం స్నిగ్ధం వృష్యంచ దాహకం॥
కించిదుష్ణం వాతకఫ గుల్మకాస వినాశకం॥

కొబ్బరిలోనుండి తీయబడ్డిపాలు బలప్రదముగ, రుచికరముగ, గురుకరముగ, మధురపక్వముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, తాపకరముగ, కొంచమువేడిగ యుండును. మరియు వాతమును, కఫమును, గుల్మమును, దగ్గును నాశముచేయును.

పుష్పగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నారికేలస్య పుష్పంతు శీతం రక్తాతిసారహృత్।
రక్తపిత్తం ప్రమేహంచ సోమరోగంచ నాశయేత్॥
మలస్తంభకరంచాపి ప్రోక్తం పూర్వమనీషిభిః॥

కొబ్బరిపువ్వు శీతలముగ, మలబద్ధకరముగ యుండును. మరియు రక్తాతిసారమును, రక్తపిత్తమును, ప్రమేహమును, సోమరోగమును నాశముచేయును.

పుష్పజలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నారికేల పుష్పజలం గురువృష్యం ప్రకీర్తితం।
తత్కాల మదకృత్ప్రోక్తం చాతిస్నిగ్ధ మిదీరితం॥
తచ్ఛేదమ్లం కఫకరం పిత్తలం కృమివాతనుత్॥

నారికేలపుష్పజలము (పూగెలను గీయగావచ్చు కల్లు) గురుకరముగ, ధాతువృద్ధిగ, అప్పుడు మత్తునుకలిగించునదిగ, అతిస్నిగ్ధముగ, పులుపుగ, కఫకరముగ, పిత్తప్రదముగ యుండును. మరియు కృమిని, వాతమును హరించును.

కల్లుగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ నారికేల తరుతోయమతీవ స్నిగ్ధమాశు మదకృద్గురు వృష్యం।
సామ్లభావం సముపైత్య పరాహ్ణే శ్లేష్మపిత్తజనకంచ కృమిఘ్నం॥



కొబ్బరిచెట్టునుండి తీయబడినసారు (కల్లు) అతిస్నిగ్ధముగ, వెంటనే మదమును కలిగించునదిగ, గురుకరముగ, ధాతువృద్ధిగ యుండును. అపరాహ్ణమునకు పులుపుగలిగి కఫప్రదముగ, పిత్తజనకముగ, కృమిహరముగ యుండును.

కొబ్బరినూనె గుణము.

శ్లో॥ నారికేలభవంతైలం రసేపాకే మధుస్మృతం।
బల్యం కేశ్యం వాతహర ముష్ణం నేత్రరుజాపహం॥

కొబ్బరినూనె మధురముగ, మధురపక్వముగ, బలకరముగ, వెంట్రుకలకు హితవుగ, వేడిగ యుండును. మరియు వాతమును, నేత్రరోగమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నారికేల ఫలోద్భూతంతైలం వాజీకరం గురు। పోషణం క్షీణధాతూనాం
వాతపిత్త ప్రణాశనం॥ మూత్రాఘాతే ప్రమేహేచ శ్వాసే కాసే సయక్ష్మ
ణి। మేధాలోపేచ హితదం వృద్ధానాం భరణంతథా॥

కొబ్బరినూనె వాజీకరముగ, (శుక్లవృద్ధిగ) గురుకరముగ, క్షీణధాతువులను పుష్టిపొందించునదిగ, వాతపిత్తనాశకముగ యుండును. మరియు మూత్రాఘాతరోగికి, ప్రమేహరోగికి, శ్వాసరోగికి, దగ్గుగలవారికి, క్షయరోగికి, మేధాశక్తితక్కువవానికి, హితమైనది. గాయమును పూరించునదియైయున్నది.

తియ్యకొబ్బరికాయ గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురం మధునారికేలముక్తం శిశిరం దాహతృషార్తి పిత్తహారి।
బలపుష్టికరంచ కాంతిమయం కురుతే వీర్యవివర్ధనంచ రుచ్యం॥

తియ్యకొబ్బరి మధురముగ, శీతలముగ, బలకరముగ, పుష్టిప్రదముగ, కాంతిమయముగ, వీర్యవృద్ధిగ, రుచికరముగ యుండును. మరియు తాపమును, పిపాసను, పిత్తమును హరించును.

వివరణము.

కొబ్బరిచెట్టు భారతదేశ మందంతటను గలదు. విశేషించి సముద్రప్రాంతములలో అధికముగా గలదు, ఇది శాఖలులేక తాటి, ఈత, ఖర్జూర, పోక, మొదలగు చెట్లవలెనే పెరుగును, దీని ఆకులు ఈతాకులకన్న చాలా పెద్దమట్టలుకలిగి, పొడవు ఆకులు. దృఢముగ ఈనెలు గలిగి యుండును. ఇది నెలకువక మట్ట మొవ్వునుండి బయలువెడలును. మట్టలమధ్య నుండి, నెలకు వకకాయలు కాను. [illegible] దీని కాయపైన పీచుగల భాగముండును. అది నలుచ్చి గట్టిపెంకు [illegible] ముదురుటచే కొబ్బరి. [illegible] భాగములో నీరుయుండును. [illegible] కొంతకాలమునకు నీరు [illegible] కాయ పండి, [illegible] ఇది సర్వత్రా [illegible] ప్రసిద్ధముగా [illegible] వీనిలో గంగాఫలి, చెన్నంగి, దేశవాళి, పచ్చకొబ్బరి, యఱ్ఱకొబ్బరి, [illegible] నలదుకొబ్బరి మొదలగు అనేక జాతులుగలవు. ఇతర దీవులనుండి, అరగజము కొబ్బరిచిప్పలు కూడా వచ్చుచున్నవి. మలబారులో పిండివంటలు, కూరలు కొబ్బరినూనెతోనే చేసి యుపయోగింతురు. [illegible] ప్రధానమైనది.

ఖర్జూరకాయ పేర్లు.

శ్లో॥ ఖర్జూరీతు ఖరస్కంధా దుష్ప్రధర్షా దురారుహః ।
నిశ్శ్రేణీచ కషాయాచ యవనేష్టా హరిప్రియా ॥

ఖర్జూర, ఖరస్కంధా, దుష్ప్రధర్షా, దురారుహః, నిశ్శ్రేణి, కషాయా, యవనేష్టా, హరిప్రియా, (మధుఖర్జూరి, మధుకర్కటికా, కోలకర్కటికా, కంటకినీ, మధుఫలికా, మాధ్వీ, మధుస్రా మధురఖర్జూరి, ఇవి ఖర్జూరకాయ సంస్కృతనామములు, ఇంగ్లీషు —Wild date palm Scientific (Phaenix sylvestris)

ఛుహారాఖర్జూర ఆకారనామము.

శ్లో॥ ఖర్జూరీ గోస్తనాకారా పరద్వీపాదిహాగతా ।
జాయతే పశ్చిమేదేశే సాచ్ఛోహారేతి కీర్త్యతే ॥

గోస్తనాకారముగల ఖర్జూరకాయ ఇతరద్వీపములనుండి రాబడుచున్నది. దానికి పశ్చిమ దేశమందు ఛుహారాయను పేరు వాడుదురు.

భూమిఖర్జూరము పేర్లు.

శ్లో॥ భూమిఖర్జూరికా స్వాద్వీ దురారోహా మృదుచ్ఛదా ।
తథాస్కంధఫలా కాకకర్కటీ స్వాదుమస్తకా ॥

భూమిఖర్జూరికా, స్వాద్వీ, దురారోహా, మృదుచ్ఛదా, స్కంధఫలా, కాకకర్కటీ, స్వాదుమస్తకా, (భూఖర్జూరీ, భుక్తా, వసుధాఖర్జూరికా, భూమిఖర్జూరి, ఇవి భూమిఖర్జూరకాయ సంస్కృతనామములు.

ముద్దఖర్జూరము పేర్లు.

శ్లో॥ దీప్యాచ పిండఖర్జూరీ స్థలపిండా మధుస్రవా ।
ఫలపుష్పా స్వాదుపిండా హయభక్ష్యా రసాధికా ॥

దీప్యా, పిండఖర్జూర, స్థలపిండా, మధుస్రవా, ఫలపుష్పా, స్వాదుపిండా, హయభక్ష్యా, రసాధికా, (పిండఖర్జూరికా, రాజజంబూ, పిండీఫల, ముద్గరికా, సపిండా, ఇవి ముద్దఖర్జూర సంస్కృతనామములు. హింది—ఖర్జూర, ఛుహారా, పిండఖర్జూర, కన్నడము—ఇంచిలు, సింహఇంచిలు, కిఱుయించిలు, అరవము—పేరీచ్చం.

మూడింటిగుణము భావప్రకాశ.

శ్లో॥ ఖర్జూరీత్రితయం శీతం మధురం రసపాకయోః । స్నిగ్ధం రుచికరం హృద్యం
క్షతక్షయ హరంగురు ॥ తర్పణం రక్తపిత్తఘ్నం పుష్టి విష్టంభ శుక్రదం ।
కోష్ఠమారుతహృ ద్బల్యం వాంతి వాత కఫాపహం ॥ జ్వరాతిసార క్షుత్తృ
ష్ణా కాస శ్వాస నివారకం । మద మూర్ఛా మరుత్పిత్త మద్యోద్భూత గ
దాంతకృత్ ॥ మహతీభ్యాం గుణైరల్పా స్వల్ప ఖర్జూరికాస్మృతా ॥

ఖర్జూర, భూమిఖర్జూర, ముద్దఖర్జూర కాయలు మూడును శీతలముగ, మధురముగ, మధుర పక్వముగ, స్నిగ్ధముగ, రుచికరముగ, మనఃప్రియముగ, క్షతక్షయహరముగ, గురుకరముగ, తృప్తికరముగ, రక్తపిత్తహరముగ, పుష్టిప్రదముగ, మలబద్ధముగ, శుక్లజనకముగ, కోష్ఠమందలి వాయువును హరించునదిగ, బలకరముగ యుండును. మరియు వాంతిని, వాతమును, కఫమును, జ్వరమును, అతిసారము



ను, ఆకలిని, దాహమును, దగ్గును, శ్వాసను, మదమును, మూర్ఛను, వాతపిత్తమును, మద్యపానమువలన గలిగిన రోగములను, నివర్తిచేయును. పెద్దఖర్జూర కాయకన్న, చిన్నఖర్జూరకాయ గుణహీనమైనది. (పెద్దకాయకన్న, చిన్నకాయ హీనగుణముగలది.

అపక్వ పక్వగుణభేదము ఆత్రేయసంహిత.

శ్లో॥ అపక్వ ఖర్జూరఫలం త్రిదోషాణాం ప్రకోపనం ।
పక్వమేవ హితం శ్రేష్ఠం త్రిదోష శమనం పరం ॥

పచ్చిఖర్జూరకాయ త్రిదోషములను ప్రకోపింపజేయును. పండుఖర్జూరకాయ హితవుగ, శ్రేష్ఠముగ, త్రిదోషశమనముగ యుండును.

ఖర్జూరకాయగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ఖర్జూరం మధురం వృష్యం బృంహణం గురు శీతలం ।
క్షయేభిఘాతే దాహేచ వాతపిత్తేచ తద్ధితం ॥

ఖర్జూరకాయ మధురముగ, శుక్లవృద్ధిగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, శీతలముగ యుండును. మరియు క్షయరోగికి, అభిఘాత, (దెబ్బతగిలినవానికి.) తాపము గలిగినవానికి, వాతరోగికి, పిత్తరోగికి హితమైనది.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ ఖర్జూరికాఫలం శీతం స్వాదు స్నిగ్ధం క్షతాస్రజిత్ ।
బల్యం హంతిమరుత్పిత్తం మదమూర్ఛా మదాత్యయాన్ ॥
తస్మాదల్పగుణం జ్ఞేయ మన్యత్ఖర్జూరికాఫలం ॥

ఖర్జూరకాయ శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, బలకరముగ యుండును. మరియు గాయమును, రక్తదోషమును, వాతమును, పిత్తమును, మదమును, మూర్ఛను, మద్యపానమువలన కలిగిన రోగములను హరించును. ఖర్జూరకాయ కన్న భూమిఖర్జూర, పిండఖర్జూర, సులేమాని మొదలగు ఖర్జూరకాయలు అల్పగుణముగలవి.

భూమిఖర్జూరగుణము రాజనిఘంటు.

శ్లో॥ భూఖర్జూరీ మధురా శిశిరాచ విదాహ పిత్తహరా ॥

భూమిఖర్జూరకాయ మధురముగ, శీతలముగ యుండును. మరియు తాపమును, పిత్తమును హరించును.

ముద్దఖర్జూరగుణము రాజనిఘంటు.

శ్లో॥ దాహఘ్నీ మధురాస్య పిత్తశమనీ తృష్ణార్తి దోషాపహా శీతా శ్వాస కఫ
శ్రమో దయహరా సంతర్పణీ పుష్టిదా । వహ్నేర్మాంద్యకరీ గురుశ్చ హ
రాహృద్యాచ ధత్తేబలం స్నిగ్ధా వీర్య వివర్ధనీచ కథితా పిండాఖ్య ఖర్జూ
రికా ॥

ముద్దఖర్జూరము మధురముగ, తృప్తికరముగ, పుష్టిదాయకముగ, అగ్నిమాంద్యముగ, గురుకరముగ, మనఃప్రియముగ, బలప్రదముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు తాపమును, పిత్తమును, దాహమును, శ్వాసను, కఫమును, శ్రమను, విషమును హరించును.

సులేమానిఖర్జూరగుణము భావప్రకాశ.

శ్లో॥ సులేమాని శ్రమ భ్రాంతి దాహ మూర్ఛాస్ర పిత్తహృత్ ॥

సులేమానిఖర్జూరకాయ శ్రమను, భ్రాంతిని, తాపమును, మూర్ఛను, రక్తదోషమును, పిత్తమును హరించును.

పగరుఖర్జూరకాయగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఖర్జూరీతు కషాయాచ పక్వా గౌల్యాకషాయక ।
పిత్తఘ్నీ కఫదాచైవ క్రిమి కృద్వృష్య బృంహణీ ॥

పగరుఖర్జూరకాయ, పగరుగానుండు పండుకాయ గౌల్యముగ, పగరుగ, పిత్తహరముగ, కఫప్రదముగ, క్రిమిజనకముగ, శుక్లవృద్ధిగ, ధాతువృద్ధిగ యుండును.

కల్లుగుణము భావప్రకాశ.

శ్లో॥ ఖర్జూరీ తరుతోయంతు మదపిత్తకరంభవేత్ ॥
వాతశ్లేష్మహరం రుచ్యం దీపనం బల శుక్రకృత్ ॥

ఖర్జూరచెట్టునుండితీసిన్నీరు (కల్లు, మదమును, పిత్తమును, కలిగించునదిగ, రుచికరముగ, జఠరదీపనముగ, బలప్రదముగ, శుక్రజనకముగ యుండును. మరియు వాతమును, కఫమును హరించును.

మొవ్వగుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ తన్మజ్జా మూర్ధజం శీతో వృష్యః పిత్తాస్ర దాహజిత్ ॥

ఖర్జూరచెట్టు చివరమొవ్వలోని మెత్తనిభాగము, (బుర్రగుంజు, శీతలముగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, తాపమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ నారికేలస్య తాలస్య ఖర్జూరస్య శిరాంసితు ।
కషాయ స్నిగ్ధ మధురం బృంహణాని గురూణిచ ॥

కొబ్బరిచెట్టుయొక్క, తాటిచెట్టుయొక్క, ఖర్జూరచెట్టుయొక్క చివరమొవ్వలోని మెత్తని భాగము (బుర్రగుంజు) పగరుగ, స్నిగ్ధముగ, మధురముగ, ధాతువృద్ధిగ, గురుతరముగ యుండును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ గువాకతాల ఖర్జూర నారికేళ శిరాంసిచ ।
స్వాదుతిక్త కషాయాణి మూత్రాతంక హరాణిచ ॥
బలప్రాణ హరణ్యాహుః శుక్రవృద్ధి కరాణిచ ॥

పోకచెట్టుయొక్క, తాటిచెట్టుయొక్క, ఖర్జూరచెట్టుయొక్క, కొబ్బరిచెట్టుయొక్క చివరమొవ్వలోని మెత్తనిభాగము, మధురముగ, చేదుగ, పగరుగ, మూత్రఘాతహరముగ, బలకరముగ ప్రాణప్రదముగ, శుక్లవృద్ధికరముగ యుండును.

వివరణము.

ఖర్జూరచెట్టు ఈతచెట్టు ఆకారముగా యుండును. దీనిఆకులు, మట్టలు ఈతవానికన్న పెద్దవిగా, నలుపుగా, బూడిదవర్ణిపట్టుగా యుండును. ఈతగెల లాగునసే గెలలు మట్టమధ్యనుండి బయలువెడలి ఈతకాయలకన్న పెద్దకాయలుకాచును. కాయను ఈతకాయవలెనే ముదిరికయుండును



ఖర్జూరపుమొదలులను అద్భుతముగ కల్పకముగా సేవించి కాయుటలేదు. ఇవి కొంగాల, ఈతచెట్లు ఖారకఖర్జూరమనబరగును పారసీకదేశములలో హిమాలయ ప్రాంతములలో ఇరవ దీవులలో విశేషముగా కాయుచున్నవి. కాయ లు బజారులలో అమ్మబడుచున్నవి. ఫలప్రదాన మైనది

తాటిచెట్టుపేర్లు.

శ్లో॥ తాల స్తాలద్రుమః పత్రీ దీర్ఘస్కంధో ధ్వజద్రుమః ।
తృణరాజో లేఖ్యపత్రో చిరాయుః దీర్ఘపాదపః ॥

తాల, తాలద్రుమ, పత్రి, దీర్ఘస్కంధ, ధ్వజద్రుమ, తృణరాజ, లేఖ్యపత్ర, చిరాయు, దీర్ఘపాదప, (మహోన్నత, మధురస, మహాధ్వజ, దరురాజ, గజభక్ష, దృఢచ్ఛద, దీర్ఘపత్ర, గుచ్ఛపత్ర, అసవద్రు, ధూమపిత్తాదు, దీర్ఘతరు, దృమశ్రేష్ఠ, దృమేశ్వర, కరపత్రవాన్, దీర్ఘద్రు, తంతునిర్యాస, తరురాజ, గర్భీ, కరభర్యా, దుర్ధారుహ, మహాభుజ, చిరపాకీ, కృష్ణకాయ, త్రిబీజ, సర్వాంగ ఇవి తాటిచెట్టు సంస్కృతనామములు. హింది — తాడ. కన్నడము — తాళిమార. అరవము — పనై. ఆంగ్లము

Palmyra tree. Scientific (Borassus fiabelliformis)

శ్రీతాలముపేర్లు.

శ్లో॥ శ్రీతాలో మధుతాలశ్చ లక్ష్మీశ్తాలో మృదుచ్ఛదః ।
విశాలపత్రో లేఖహా మహీ లేఖ్యదల స్తథా ॥

శ్రీతాల, మధుతాల, లక్ష్మీతాల, మృదుచ్ఛద, విశాలపత్ర, లేఖార్హ, అక్షి, లేఖ్యదల, (మృదుచ్ఛద, శిరాలపత్ర, యామ్యోద్భవ, ఇవి శ్రీతాలము సంస్కృతనామములు. హింది — శ్రీతాడ. మాలవదేశ ప్రసిద్ధము.

గిలకతాడిపేర్లు.

శ్లో॥ హింతాలః స్థూలతాలశ్చ వల్కపత్రో బృహద్దలః ।
గర్భస్రావీ లతాతాలీ భీషణో బహుకంటకః ।

హింతాల, స్థూలతాల, వల్కపత్ర, బృహద్దల, గర్భస్రావీ, లతాతాలీ, భీషణ, బహుకంటక స్థిరపత్ర, దృఢలేఖ్య, శిరాపత్ర, స్థిరచ్ఛద, ఆమ్లసార, బృహత్తాల, ప్రాగరోట, అద్రిరాంద్రిక, హి మహావక, మీనతాల, ఇవి గిలకతాటిచెట్టు సంస్కృతనామములు. హింది — హింతాల.

Scientific (phaenix Paludosa)

తాటిచెట్టుగుణము రాజనిఘంటు.

శ్లో॥ తాలశ్చమధురః శీత పిత్త దాహ శ్రమాపహః ।
సరశ్చ కఫ పిత్తఘ్నో మదకృద్దాహ శోధనుత్ ।

తాటిచెట్టు మధురముగ, శీతలముగ, విరేచనకారిగ, మత్తకరముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను, కఫపిత్తమును, శోషను, హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తాలస్యఫలశ్చ మధురశ్ శీతలో మదకృద్గురుః । పుష్టికృచ్ఛుక్ర కఫకృన్నేత్ర కృ ద్బలకారకః ॥ వృష్యశ్చ సారకః పిత్త దాహ శోష విషశ్రమాన్ ।
విష కుష్ఠ కృమీ రక్తదోష వాతాంశ్చ నాశయేత్ ॥

తాటిపొట్టు మధురముగ, శీతలముగ, మదజనకముగ, గురుకరముగ, తృప్తికరముగ, శుక్లకర ముగ, కఫప్రదముగ, శోష్యముగలిగించునదిగ, బలకారకముగ, ధాతువృద్ధిగ, పౌష్టికముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శోషను, దప్పిని, శ్రమను, కుష్ఠును, క్రిమిని, రక్తదోషమును, వాతమును నాశముచేయును.

పండుగుణము భావప్రకాశ.

శ్లో॥ పక్వంతాలఫలం పిత్త రక్త శ్లేష్మ వివర్ధనం।
దుర్జరం బహుమూత్రంచ తంద్రాభిష్యంది శుక్రదం॥

తాటిపండు పిత్తమును, రక్తమును, కఫమును, వృద్ధిపరచునదిగ, కఠినముగ జీర్ణమగునదిగ, అతిమూత్రజనకముగ, తంద్రను, అభిష్యందమును, శుక్లమును, కలిగించునదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ వాతహా బృంహణో బల్యః క్రిమిహా కుష్ఠనాశనః।
రక్తపిత్తహరః స్వాదుస్తాలః సప్తగుణాన్వితః॥

తాటిపండు ధాతువృద్ధిగ, బలకరముగ, మధురముగ యుండును. మరియు వాతమును, క్రిమిని, కుష్ఠును, రక్తపిత్తమును హరించును. ఈప్రకారము యేడుగుణములు గలది.

కాల్చినపండుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ అగ్నిదగ్ధంతు యత్తాలఫలం తత్స్వాదు పిత్తజిత్।
బృంహణం శీతలం స్నిగ్ధం బల్యం శ్లేష్మకరం గురు॥

కాల్చినతాటిపండు మధురముగ, పిత్తహరముగ, ధాతువృద్ధిగ, శీతలముగ, స్నిగ్ధముగ, బలకరముగ, కఫప్రదముగ, గురుకరముగ యుండును.

పచ్చికాయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమమస్యఫలం ప్రోక్తం స్నిగ్ధం స్వాదు గురుస్మృతం। మలావరోధకం బల్యం శీతలం ధాతువర్ధకం॥ వృష్యం తృప్తికరం మాంసకఫో త్పిత్తకరం స్మృతం। వాతం శ్వాసం రక్తపిత్తం వ్రణం దాహం క్షతంతథా॥ పిత్తం క్షయం రక్తదోషం నాశయే దితికీర్తితం॥

పచ్చితాటికాయ స్నిగ్ధముగ, మధురముగ, గురుకరముగ, మలబద్ధముగ, బలకరముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, శుక్లవృద్ధిగ, తృప్తికరముగ, మాంసజనకముగ, కఫప్రదముగ యుండును. మరియు వాతమును, శ్వాసను, రక్తపిత్తమును, వ్రణమును, తాపమును, గాయమును, పిత్తమును, క్షయను, రక్తదోషమును నాశముచేయును.

తాటతోకూడిన ముంజగుణము సాలిగ్రామ.

శ్లో॥ అర్ధ్రింతు ఫల బీజంచ మూత్రలం శీతలం స్మృతం।
రసేపాకేచ మధురం కఫ కృద్వాత పిత్తహృత్॥

పైతాటతోకూడిన తాటిముంజ మూత్రజనకముగ, శీతలముగ, మధురముగ, మధురపక్వముగ, కఫప్రదముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ తాలమజ్జాతు తరుణః కించిన్మదకరోలఘుః।
శ్లేష్మలో వాతపిత్తఘ్నః సస్నేహో మధురఃసరః॥

తాటిలేతముంజ కొంచముమదకరముగ, తేలికగ, కఫజనకముగ, చమురుసంబంధగలదిగ, మధురముగ, విరేచనకారిగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

కల్లుగుణము భావప్రకాశ.

శ్లో॥ తాలజం తరుణంతోయ మతీవ మదకృన్మతం।
అమ్లీభూతం తదాతుస్యా త్పిత్తకృద్వాత దోషహృత్॥

నూతనతాటికల్లు అమితమత్తును కలిగించును. నిలువయుండినకల్లు పిత్తమునుకలిగించి, వాతమును హరించును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ శ్లేష్మదోషకరా వృష్యా వాతలా శ్లేష్మవర్ధనీ।
కాస హృల్లాసవిధ్వంసనకరణా తాడమంజీతా॥

తాటికల్లు శ్లేష్మదోషజనకముగ, ధాతువృద్ధిగ, వాతకారకముగ, కఫవృద్ధిగ యుండును. మరియు దగ్గును, వొల్లగారుటను ధ్వంసముచేయును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తాలాంబు పిత్తజిత్ శుక్ర స్తన్యవృద్ధికరం గురు॥

తాటికల్లు పిత్తహరముగ, శుక్లమును, స్తన్యములను వృద్ధిపొందించునదిగ, గురుకరముగ యుండును.

మొవ్వగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ తాలవృక్షస్య శీర్షస్థః పంజరో ధాతువర్ధనం।
వాత పిత్తహరశ్చైవ వస్తిశుద్ధి కరఃపరః॥

తాటిమొవ్వలోపటి మెత్తనిభాగము ధాతువృద్ధిగ, వస్తిని శుద్ధిపరచునదిగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

తాటిటేగలగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ శుక్రలో బద్ధ విణ్మూత్ర స్తాలకంద త్రిదోషజిత్॥

తాటిటేగలు శుక్లజనకముగ, మలమును, మూత్రమును బంధించునదిగ, త్రిదోషహరముగ యుండును.

తాటివేళ్ళగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ తన్మూలంతు భవేత్స్వాదు పాకేచ రక్తపిత్తహృత్।

తాటివేళ్లు మధురపక్వముగ, రక్తపిత్తహరముగ యుండును.

విసనకఱ్ఱగాలిగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తాలవృంత భవోవాత స్త్రిదోష శమనోలఘుః॥

తాటియాకు విసనకఱ్ఱగాలి త్రిదోషశమనముగ, తేలికగ యుండును.

శ్రీతాళగుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్రీతాలో మధురోత్యంత మీషదామ్లశ్చ కషాయకః।
పిత్తఘ్న శ్లేష్మకారీచ వాతమీష ప్రకోపయేత్॥

శ్రీతాళము అతిమధురముగ, కొంచెమువగరుగ, పిత్తహరముగ, కఫకరముగ, కొంచెము వాతప్రకోపముగా యుండును.

గిలకతాడిగుణము రాజనిఘంటు.

శ్లో॥ హింతాలో మధురామ్లశ్చ కఫకృత్పిత్త దాహనుత్।
శ్రమతృష్ణాపహారీచ శీతలో వాతదోషనుత్॥

గిలకతాడి మధురముగ, పులుపుగ, కఫజనకముగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను, దాహమును, వాతమును హరించును.

వివరణము.

తాటిచెట్టు భారతదేశమందంతటను విశేషముగాగలదు. దీనిలో కాయలుకాచు దాని స్త్రీయనియు, కాయలుకాయక వట్టి కాడలువేసెడుదానిని పురుషజాతియనియు, వాడుదురు. ఇది వ లయాకారముగలిగి కొబ్బరిచెట్టు వలెనే పెరుగును. ఇది భూలోక కల్పవృక్షమని చెప్పుదురు. ఇది అనేక వందల సంవత్సరములు జీవించును. దీనిలో పనికిరాని అంగి మేదియులేదు. ఇది సర్వకాలీనతెల్లని విధ యుమేగాన, విశేషించి ఆవశ్యకము. దీనిగెలలను గీచి తీపిరసమును కల్లుయనియు, ఆకల్లును కాచి, ఆకరమైన తీపిదానిని పాకాను యనియు, తాగుదురు, రెండును మత్తుకలిగించును. తాటిచెట్ల ఆకారముగా, జమట్టుతో యుండునవి అనేకరకములు. మద్రాసు వినోద్యానములలో గనవగును.

ద్రాక్షపేర్లు.

శ్లో॥ ద్రాక్షా చారుఫలా కృష్ణా యక్ష్మఘ్నా తాపసప్రియా।
గుచ్ఛఫలా మృద్వీకాచ స్వాద్వీహ్యమృతఫలాచసా॥

ద్రాక్షా, చారుఫలా, కృష్ణా, యక్ష్మఘ్నా, తాపసప్రియా, గుచ్ఛఫలా, మృద్వీకా, స్వాద్వీ, అమృతఫలా, మధురసా, గోస్తనీ, ప్రియాల, రసాలా, రసా, స్వాదుఫలా, ఫలోత్తమా, సుఫలా, మధుయోని, కాలమేషికా, పథికా, కపిల, ఇవి ద్రాక్షపండు సంస్కృతనామములు. హింది—దాఖ. కన్నడము—ద్రాక్షే. అరవము—కొడిముద్రి. ఇంగ్లీషు—The grape plant. Scientific (Vitis Vinifera)

పెద్దద్రాక్షపేర్లు.

శ్లో॥ కపిలద్రాక్షా మృద్వీకా దీర్ఘఫలా హిమోత్తరా।
హారాహూరా హైమవతీ గోస్తనీ శతవీర్యకా॥

కపిలద్రాక్ష, మృద్వీకా, దీర్ఘఫలా, హిమోత్తరం, హారాహూరా, హైమవతీ, గోస్తనీ, శతవీర్యకా, (కపిలఫలా, అమృతరసా, మధువల్లీ, మధుఫలా, మధూలీ, హరితా, సుఫలా, మృద్వీకా పథికా, కాశ్మీరి, ఇవి కపిలద్రాక్ష సంస్కృతనామములు. హింది—కాలీదాఖ. కన్నడము—దొడ్డద్రాక్షే. అరవము—కొడిముందిరికై.

చిన్నద్రాక్షపేర్లు (కిస్మిస్)

శ్లో॥ అన్యాసా కాకలీద్రాక్షా జంబుకాచ ఫలోత్తమా।
లఘుద్రాక్షాచ నిర్బీజా సువృత్తా రుచికారిణీ॥



కాకలీద్రాక్ష, జంబుకా, ఫలోత్తమా, లఘుద్రాక్షా, నిర్బీజా, సువృత్తా, రుచికారిణీ, ఇవి చిన్నద్రాక్ష (కిస్మిస్) సంస్కృతనామములు. హింది—కిస్మిస్. కన్నడము—చిక్కద్రాక్షే.

ద్రాక్షపండుగుణము రాజనిఘంటు.

శ్లో॥ ద్రాక్షాతిమధురామ్లాచ శీతాపిత్తార్తి దాహజిత్।
మూత్రదోషహరా రుచ్యా వృష్యా సంతర్పణీ పరా॥

ద్రాక్షపండు అతిమధురముగ, పులుపుగ, శీతలముగ, రుచికరముగ, ధాతువృద్ధిగ, తృప్తికరముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, మూత్రదోషమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ద్రాక్షాపక్వా సరాశీతా చక్షుష్యా బృంహణీగురుః। స్వాదుపాక రసా
స్వర్యా తువరా సృష్టమూత్రవిట్॥ కోష్ఠమారుత కృద్వృష్యా కఫపుష్టి
రుచిప్రదా। హంతితృష్ణా జ్వరశ్వాస వాతవాతాస్ర కామలా॥ కృచ్ఛ్రా
స్ర పిత్తసంమోహ దాహశోష మదాత్యయా॥

ద్రాక్షపండు విరేచనకారిగ, శీతలముగ, నేత్రములకు హితవుగ, ధాతువృద్ధిగ, గురుత్వకరముగ, మధురముగ, మధురపక్వముగ, స్వరమునకు హితవుగ, వగరుగ, మూత్రమును, మలమును, వెడలించునదిగ, కోష్ఠమందు వాతమును కలిగించునదిగ, శుక్రవృద్ధిగ, కఫప్రదముగ, పుష్టికరముగ, రుచిదాయకముగ యుండును. మరియు దాహమును, జ్వరమును, శ్వాసను, వాతమును, వాతరక్తమును, కామెర్లను, మూత్రకృచ్ఛ్రను, రక్తపిత్తమును, మోహమును, తాపమును, శోషను, మద్యపానమువలన గలిగిన రోగములను హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శీతా పిత్తాస్రదోషం దమయతి మధురా స్నిగ్ధ పాకాతిరుచ్యా చక్షుష్యా
శ్వాస కాస శ్రమవమి భ్రమ శోష తృష్ణాజ్వరఘ్నీ। దాహాధ్మాన భ్రమా
దీ నపనయతి పరాతర్పణీ పక్వశుష్కా ద్రాక్షా సుక్షీణవీర్యానపి మదన
కలాకేలి దక్షాన్విధత్తే॥

పండిన, పండి యెండిన, రెండురకముల ద్రాక్షపండ్లు. శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, మధురపక్వముగ, అతిరుచిగ, నేత్రములకు హితవుగ, తృప్తికరముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, శ్వాసను, దగ్గును, శ్రమను, వాంతిని, నంజును, దాహమును, జ్వరమును, తాపమును, కడుపుబ్బరమును, భ్రమను శమింపజేయును.

లేతకాయలు మొదలగువానిగుణము రా॥

శ్లో॥ ద్రాక్షాబాలఫలం కటూష్ణ విశదం పిత్తాస్ర దోషప్రదం మధ్యంచామ్ల ర
సం రసాంతరగతే రుచ్యాతి వహ్నిప్రదం। పక్వం చేన్మధురం తథామ్ల
సహితం తృష్ణాస్ర పిత్తాపహం పక్వం శుష్కతమం శ్రమార్తి శమనం సం
తర్పణం పుష్టిదం॥

ద్రాక్ష లేతకాయ కారముగ, వేడిగ, విశదముగ, పిత్తదోషమును, రక్తదోషమును కలిగించునదిగ యుండును, మధ్యవయసుకాయ పులుపుగ, రుచికరముగ, అగ్నిజనకదీపకముగ యుం

ము. దాడిమఫలము మధురముగ, ఫలుప్రగ యుండును. మరియు దాహమును, రక్తపిత్తమును హరిం
చును. దాడిమఫలము మధురముగ, క్రమము హరించునదిగ, తృప్తికరముగ, ప్రీతికారకముగ యుండును.
ము. మంచి పండినదానికి శ్రమము హరించునదిగ, తృప్తికరముగ, పుష్టికారకముగ యుండును.

పెద్దదానిమ్మగుణము రాజనిఘంటు.

శ్లో॥ గో స్తనీ మధురా శీతా హృద్యా స్వాద మనహార్షణీ।
దాహమూర్ఛా జ్వర శ్వాస తృష్ణా హృల్లాస నాశినీ॥

పెద్దదానిమ్మపండు మధురముగ, శీతలముగ, మనఃప్రియముగ, మలకరముగ, హృద్యమైనదిగ యుండును. మరియు తాపమును, మూర్ఛను, జ్వరమును, శ్వాసను, దాహమును, వాంతిగారుటను నాశము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ దాడిమాతు గోస్తనీశీతా హృద్యా వృష్యా గురుర్మతా। వాతానులోమనీ స్నిగ్ధా హర్షదా శ్రమ నాశినీ॥ దాహ మూర్ఛా శ్వాస కాస కఫపిత్త జ్వరాపహా। రక్తదోషం తృషా ంవాతం హృద్వ్యథాంచైవ నాశయేత్॥

పెద్దదానిమ్మపండు శీతలముగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, వాతానులోమకారిగ, స్నిగ్ధముగ, హర్షదాయకముగ యుండును. మరియు శ్రమము, తాపమును, మూర్ఛను, శ్వాసను, దగ్గును, కఫమును, పిత్తమును, జ్వరమును, రక్తదోషమును, దాహమును, వాతమును, హృద్రోగమును నాశము చేయును.

చిన్నదానిమ్మగుణము రాజనిఘంటు.

శ్లో॥ లఘుదాడిమాచ నిర్బీజా సువృత్తా రుచికారిణీ।
శిశిరా శ్వాస హృల్లాస నాశినీ జనవల్లభా॥

చిన్నదానిమ్మపండు (కిసిమిసిపండు) బీజములులేనిది, గుండ్రనిది, రుచికరమైనది, శీతలమైనది, జనులకు వల్లభమైనది. మరియు శ్వాసను, వాంతిగారుటను నశింపచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లఘ్వీ దాడిమాతు మధురా శీతా వృష్యా రుచిప్రదా। అమ్లా రసాల సంప్రోక్తా శ్వాస కాస జ్వరాపహా॥ హృద్వ్యథా రక్తపిత్తఘ్నీ తత్క్షయ వినాశినీ। స్వరభేదం తృషాం వాతం పిత్తంచైవ వినాశయేత్॥ తిక్తకాంచ ముఖస్యాపి నాశయే దితికీర్తితా॥

చిన్నదానిమ్మపండు (కిసిమిస్) మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, రుచిప్రదముగ, పులుపుగ, రసాలముగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, జ్వరమును, హృద్రోగమును, రక్తపిత్తమును, క్షయమును, స్వరభేదమును, దాహమును, వాతమును, పిత్తమును, నోటియందు కలిగిన చేదును నాశము చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అబీజాన్యా స్వల్పతరా గోస్తనీ సదృశీగుణై॥
అబీజా శుష్కబీజ కిసుమిస్ ఇతిలోకే॥



బీజములులేనిదిగాని స్వల్పబీజములుగలదిగాని. చిన్నదానిమ్మపండును, కిసుమిస్సని లోకమందు ప్రసిద్ధమైయున్నది. ఈచిన్నదానిమ్మపండు (కిసిమిస్‌పండు, పెద్దదానిమ్మపండుకు సమానగుణములు గలదైయున్నది.

పర్వతోత్పన్నదానిమ్మగుణము భావప్రకాశ.

శ్లో॥ దాడిమా పర్వతజాలఘ్వీ సామా శ్లేష్మామ్ల పిత్తకృత్।
దాడిమా పర్వతజాయా దృశ్యా దృశీకరమద్రికా॥

పర్వతమందుత్పన్నమగు దానిమ్మపండు తేలికగ, పులుపుగ, కఫజనకముగ, అమ్లపిత్తమును కలిగించునదిగ యుండును. మరియు పర్వతజాతీయమైన దానిమ్మపండు సాధారణ గుణములకంటె గుణములుతక్కువగలది. గానిమలలో కాయుండినను పండినను, అధికపులుపుగల దానిమ్మపండు, అమ్లపిత్తాది దుర్గుణములుగలదియని భావము.

మద్యగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ దాడిమోద్భవ విదాహిత్వా ద్రక్తపిత్తేషు శస్యతే।
బలపుష్టికరం మద్యం రక్తార్శోహారి దీపనం॥

దానిమ్మమద్యము బలకరముగ, పుష్టిదాయకముగ, జఠరదీపనముగ, రక్తపిత్తమందు హితవుగయుండును. మరియు తాపమును, రక్తమొలలను హరించును.

వివరణము.

దానిమ్మచెట్లు ఈచెట్లు చాలాలావుగనుండి చాలాసంవత్సరములు జీవించును. దీని ఆకులు కొద్దిచిల్లులుగలిగి వెడల్పుగా యుండును. ఈచెట్లను పండ్లకొరకు పెంచు చుందురు. ఇది గుత్తులుగా పూచి గుత్తులుగా కాయలు కాచును. చల్లనిదేశములలో విశేషముగా కాచును. ఈపండ్లు విశేషముగా అమ్మకమునకు వచ్చును. వీటిలో అతిద పండ్లుగాక పండినసమయములో కూడానుండు పండ్లలో ఎరుపురంగునవి, తెలుపురంగునవి గలవు. తెలుపు రంగు పండ్లు పండినను పులుపుగ సమధికముగా యుండునవి భ్రాంతి జాతీయములుగా చెప్పుదురు. ఎరుపురంగుగానుండు పండ్లు, తెలుపుగా కొలగానుండునవి మధురరసమధికముగా యుండును. మరియు దానిమ్మశ్లోకములలో కృష్ణ (నలుపు)యను శబ్దముకూడా ప్రయోగింపబడియుండుటంబట్టి రసముతోకూడినపండును, ఔషధములలో యుపయోగించునప్పుడు నల్లపండు గుణకరమైనది. తెల్లపులుపుపండు అమ్లపిత్తాది దుర్గుణములను కలిగించును గాన అట్టిపండ్లనుపయోగించరాదు. బజారులలో విక్రయించబడు ఎండిన పెద్దదానిమ్మగింజలలోకూడా పులుపుగానుండిన దుర్గుణములను కలిగించునని గ్రహించవలెను. మధురముగానుండు పెద్దదానిమ్మ మొదలగు పండ్లన్నియు మంచివి.

ఇప్పచెట్టుపేర్లు.

శ్లో॥ మధూకో మధువృక్షస్స్యాద్ గుడపుష్పో మహాద్రుమః।
వానప్రస్థో లోధ్రపుష్పః తీక్ష్ణసారో మధుస్రవః॥

మధూక, మధువృక్ష, గుడపుష్ప, మహాద్రుమ, వానప్రస్థ, లోధ్రపుష్ప, తీక్ష్ణసార, మధుస్రవ. (మధుష్ఠీల, మాధవ, మధ్వగ, ద్రోణాఫల, మధు, మధూక, మధువార, మధ్వల, మధుపుష్ప, మధుపాణియ, భ్రోగ, గోలాఫల, మధుద్రుమ, ఇవి ఇప్పచెట్టు సంస్కృతనామములు. హిందీ—మహువా. కన్నడము—మహూఇప్పె. అరవము—ఇలుప్పయ్. Scientific (Bassia latifolia)

### చిన్నయిప్పపేర్లు.

శ్లో॥ మధూకోన్యో మధూలశ్చ జలజో దీర్ఘపత్రకః।
హ్రస్వపుష్పే స్వాదుఫలో గాలికాఖ్యో మధూలికః॥

మధూల, జలజ, దీర్ఘపత్రక, హ్రస్వపుష్పే, స్వాదుఫల, గాలికాఖ్య, మధూలిక, (జలమధూక, మంగల్య, మధుపుష్ప, క్షౌద్రప్రియ, చకంగ, క్షీరేష్ట, గాలిక, హ్రస్వకమ్మఫలి, గాలిక, మధూలికా, క్షౌద్రప్రియ, గాలకాఖ్య, గాలకాఖ్య, క్షీరవృక్ష, టపకంటి, చకంగమ, ఇది ఇప్పచెట్టు సంస్కృతనామములు. హింది—జలమహూవా. కన్నడము—తోరెఇప్ప. అరవము—శిరయిలుప్పయ్.

### ఇప్పచెట్టుగుణము రాజనిఘంటు.

శ్లో॥ మధూకం మధురం శీతం పిత్తదాహ శ్రమాపహం।
వాతలం జంతుదోషఘ్నం వీర్య పుష్టివివర్ధనం॥

ఇప్పచెట్టు మధురముగ, శీతలముగ, వాతలముగ, వీర్యవర్ధకముగ, పుష్టిప్రదముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను, జంతుదోషమును హరించును.

### పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ మధూకపుష్పం మధురం శీతం గురు బృంహణం।
బల శుక్రకరం ప్రోక్తం వాత పిత్త వినాశనం॥

ఇప్పపుష్పము మధురముగ, శీతలముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ. బలకరముగ, శుక్లజనకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును నాశము చేయును.

### ఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ ఫలంశీతం గురు స్వాదు శుక్రలం వాత పిత్తనుత్।
అహృద్యం హంతిపిత్తాస్ర దాహ శ్వాస క్షతక్షయాన్॥

ఇప్పపండు శీతలముగ, గురుకరముగ, మధురముగ, శుక్లజనకముగ, అప్రియముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తపిత్తమును, తాపమును, శ్వాసను, క్షతక్షయమును హరించును.

### మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మధూకోమధురః శీతః శ్లేష్మలో వీర్యదః స్మృతః। పుష్టికృత్తువర స్తిక్తః పిత్త దాహ వ్రణ శ్రమాన్॥ కృమిదోషంచ వాతంచ నాశయే దితికీర్తితం। పుష్పంచ మధురం శీతం ధాతువృద్ధికరం గురు॥ స్నిగ్ధం వికాశిహృద్యంచ దాహ పిత్త మరుత్ప్రణుత్। ఫలమస్య గురు శ్శీత మహృద్యం శుక్రలం మతం॥ స్నిగ్ధంరసేచ పాకేచ మధురం ధాతువర్ధకం। మలావష్టంభకం బల్యం రక్తరుగ్వాత పిత్తకం॥ తృషాం దాహం శ్వాస కాసం క్షతియక్ష్మాపహం స్మృతం। తదేవపక్వం బలదం పిత్త వాత వినాశనం॥

ఇప్పచెట్టు మధురముగ, శీతలముగ, కఫజనకముగ, వీర్యకరముగ, పుష్టిదాయకముగ, వగరుగ, చేదుగ యుండును. మరియు పిత్తమును, తాపమును, వ్రణమును, శ్రమను, కృమిదోషమును, వాతమును నాశముచేయును.



ఇప్పపుష్పము మధురముగ, శీతలముగ, ధాతువృద్ధికరముగ, గురుకరముగ, స్నిగ్ధముగ, వికాసముగ, మనఃప్రియముగ యుండును. మరియు తాపమును, పిత్తమును, వాతమును హరించును.

ఇప్పకాయ గురుకరముగ, శీతలముగ, అప్రియముగ, శుక్లజనకముగ, స్నిగ్ధముగ, మధురముగ, మధురపాకమ్ముగ, ధాతువృద్ధిగ, మలబద్ధముగ, బలకరముగ యుండును. మరియు రక్తదోషమును, వాతమును, పిత్తమును, పిపాసను, తాపమును, శ్వాసను, దగ్గును, గాయమును, క్షయమును హరించును.

ఇప్పపండు బలప్రదమైనది. మరియు పిత్తమును, వాతమును నాశముచేయును.

### చెక్కగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ మధూకం రక్తపిత్తఘ్నం వ్రణశోధన రోపణం॥

ఇప్పచెట్టుచెక్క రక్తపిత్తహరముగ, వ్రణశోధనముగ, వ్రణరోపణముగ యుండును.

### చావగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ మధూకసారో నస్యేన భూతాది కఫ వాతజిత్॥

ఇప్పచెట్టుచావదూర్ణమును నస్యముచేయించిన, భూతాదిబాధలను, కఫమును, వాతమును, హరించును.

### తైలగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ మధూకతైలం మధురం పిచ్ఛిలం తువరం మతం।
కఫపిత్తజ్వరం చైవ దాహ పిత్తంచ నాశయేత్॥
పలాశపాటలాయాస్తు తైల మప్యేతే గుణామతాః॥

ఇప్పతైలము మధురముగ, పిచ్ఛిలముగ, వగరుగ యుండును. మరియు కఫపిత్తములను, జ్వరమును, తాపమును, పిత్తమును నశింపజేయును. మోదుగ, కలిగొట్టు తైలములుకూడా ఇప్పతైలగుణములు గలవైయున్నవి.

### కల్లుగుణము హారీతసంహిత.

శ్లో॥ వాత పిత్తకరో రూక్షః కషాయో విషదోగురుః।
శ్లేష్మలో భేదనో గ్రాహీ మూత్రకృచ్ఛ్ర శిరో ర్తినుత్॥

ఇప్పకల్లు వాతకరముగ, పిత్తప్రదముగ, రూక్షముగ, వగరుగ, విశదముగ, గురుకరముగా కఫజనకముగ, విరేచనకారిగ, గ్రాహకముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, శిరోబాధను నివర్తిచేయును.

### వివరణము.

ఇప్పచాలాగాప్పవృక్షము ఇది పర్వతములయందు అరణ్యములయందు తోటలలోను కూడా యుండును. దీని మ్రానుకఱ్ఱ చాలాగట్టిది. దీనికి పాలుకూడా యుండును. దీనిఆకులు బాదమఆకులవలె కొంచము అండముగా యుండును. దీనిపుష్పములు తెలుపుపసుపు వంటివలె మెత్తగా మందముగా తెలి మిసిమంట్లంత యుండును. పుష్పములలో సన్నని బీజములవంటి రజయుండును. దానిని రాల్చినపైని భక్షించెదరు. కొంచము వెగటుగలిగి మధురముగా యుండును. అధికముగా భక్షించిన కొంచముమత్తును కలిగించును. వమనముకూడాయుండును. ఈపూవులతో సారాయిని కాచెదరు. పూర్వము నైజాము రాజ్యమునందు ఈసారాయి అధికముగా తయారగుచుండెడిది. దీనికాయలు గుండ్రముగా నుత్తులుగా యుండును. ఈచెట్టు సర్వత్రా దొరకును.

తేజఃఫలముపేర్లు.

శ్లో॥ తేజఃఫలో బహుఫల స్తకోశః శాల్మలీఫలః ।
ఫల స్నిగ్ధాది సంయుక్తః ఫలాంత స్తవకాదికః ॥
స్త్రియాంఫలో గంధఫలః కంటవృక్షః ప్రకీర్తితః ॥

తేజఃఫల, బహుఫల, శాల్మలీఫల, ఫలస్నిగ్ధ, ఫలాంత, తవకాదిక, స్త్రియాంఫల, గంధఫల, కంటవృక్ష, ఇవి తేజోఫల సంస్కృతనామములు. కన్నడము—గావటు. Scientific (Zanthoxylum alatum)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ తేజఃఫలః కటు స్తీక్ష్ణః సుగంధి ర్దీపనః పరః ।
వాత శ్లేష్మ రుజిఘ్నశ్చ శూలఘ్నాకరః పరః ।

తేజోఫలము కారముగ, తీక్ష్ణముగ, సుగంధముగ, జఠరదీపనముగ, శూలకఫనాశ్యకమైనదిగ యుండును. మరియు వాతమును, కఫమును, అరుచిని హరించును.

గంగేరుకముపేర్లు.

శ్లో॥ గంగేరుకం కర్కటకం కారికం మృగలిండకం ॥

గంగేరుక, కర్కటక, కారక, మృగలిండక, (కర్కట, కాగ్కట, కర్కు, క్షుద్రధాత్రి), క్షుద్రామలకసంజ్ఞ, కర్కటఫల, ఇవి గంగేరుచెట్టు సంస్కృతనామములు. హిందీ—కాతలంపలా. కన్నడము—వలిక. Scientific (A variety of Phyllanthus emblica)

తోదనముపేర్లు.

శ్లో॥ తోదనం కందనం చాన్యాత్ మృగవిట్సదృశంతథా ॥

తోదన, కందన, మృగవిట్సదృశ, ఇవి తోదన సంస్కృతనామములు.

గంగేరుకగుణము మదనపాల.

శ్లో॥ గంగేరు రేచనం పక్వం గురు వాతాస్రజిత్ మతం ॥

గంగేరుకఫలము విరేచనకారిగ, గురుతరముగ, వాతరక్తహరముగ యుండును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ కర్కటంతుఫలం రుచ్యం కషాయం దీపనం పరం ।
కఫపిత్తహరం గ్రాహి చక్షుష్యం లఘు శీతలం ॥

గంగేరుకఫలము రుచికరముగ, వగరుగ, జఠరదీపనముగ, మలబద్ధముగ, నేత్రములకు హితముగ, తేలికగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, హరించును.

తోదనఫల గుణముమదనపాల.

శ్లో॥ తోదనం గ్రాహి మధురం వాత పిత్తహరం లఘు॥

తోదనఫలము మలబద్ధముగ, మధురముగ, తేలికగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తోదనం గ్రాహకం చామ్లం లఘూష్ణం చాగ్నిదీపకం । పిత్తలంచ ఫలం
బాహ్యాః పక్వంతు మధురం మతం ॥ స్నిగ్ధంచ తువరంప్రోక్తం కఫ వాత



హరంస్మృతం । గంగేరుకంతు తువర మమ్లం చోష్ణం గురుస్మృతం ॥ రక్త
పిత్త కఫకరం పారకం వాతహారకం। పక్వం గంగేరుకఫలం రుచికరంచ
గురుస్మృతం॥ వాతరక్త హరంపిత్త నాశకం మునయోజగుః ॥

పచ్చితోదనకాయ మలబద్ధముగ, పులుపుగ, తేలికగ, వేడిగ, జఠరదీపనముగ, పిత్తకరముగ యుండును. పండుకాయ మధురముగ, స్నిగ్ధముగ, వగరుగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

పచ్చి గంగేరుకకాయ వగరుగ, పులుపుగ, వేడిగ, గురుతరముగ, రక్తపిత్తప్రదముగ, కఫకరముగ, పారకముగ, వాతహారముగ యుండును. పండుకాయ రుచికరముగ, గురుతరముగ యుండును. మరియు వాతరక్తమును, పిత్తమును నశింపజేయును.

లక్షణము.

గంగేరుక, తోదనవృక్షములు పర్వతములమీదను విశేషముగా యుండును. ఆకులు, రెమ్మలును చింతాలుగా యుండును. కాయలు ఉసిరికాయలకన్న బహుచిన్నవిగా యుండును.

ధాన్యనామజాత్యాదులు.

శ్లో॥ ధాన్యం భోగ్యంచ భోగార్హ, మన్నాద్యం జీవసాధనం ।
తత్త్వశాప త్రిధాజ్ఞేయం శూక శింబీ తృణాహ్వయం ॥

ధాన్య, భోగ్య, భోగార్హ, అన్న, అద్య, జీవసాధన, ఇవి ధాన్యసామాన్యము సంస్కృతనామములు. శూకధాన్యమనియు, శింబీధాన్యమనియు, తృణధాన్యమనియు ధాన్యములు మూడుభేదములు గలవి.

ధాన్యభేదములు భావప్రకాశ.

శ్లో॥ శాలిధాన్యం వ్రీహిధాన్యం శూకధాన్యం తృతీయకం। శింబీధాన్యం క్షు
ద్రధాన్యం మిత్యుక్తం ధాన్యపంచకం॥ శాలయో రక్తశాల్యాద్యా వ్రీ
హయః షష్టికాదయః। యవాదికం శూకధాన్యం ముద్గాద్యం శింబిధాన్య
కం॥ కంగ్వాదికం క్షుద్రధాన్యం తృణధాన్యంచ తత్స్మృతం॥

శాలిధాన్యము, వ్రీహిధాన్యము, శూకధాన్యము, శింబీధాన్యము, క్షుద్రధాన్యము, ఈ ఐదుభేదములచే ధాన్యపంచక మనబడును. రక్తశాల్యాది ధాన్యములు, శాలిధాన్యములు, షష్టికధాన్యాదులు, వ్రీహిధాన్యాములు, యవగోధుమాదులు, శూకధాన్యములనబడును. ముద్గ, మాషాదులు, శింబీధాన్యము లనబడును. కంగ్వాదులు, (కొర్రలు మొదలగునవి. క్షుద్ర ధాన్యములు, లేక తృణధాన్యములు యనబడును. ఇంగ్లీషు—Paddy.

శాలిధాన్యముల పేర్లు భావప్రకాశ.

శ్లో॥ రక్తశాలిః సకలమః పాండుకః శకునాహృతః। సుగంధకః కర్దమకో మహా
శాలిశ్చ దూషకః॥ పుష్పాండకః పుండరీక స్తథా మహిషమస్తకః। దీర్ఘ
శూకః కాంచనకో హాయనో లోధ్రపుష్పకః॥ ఇత్యాద్యాః శాలయః
సంతిబహవో బహుదేశజాః। గ్రంథవిస్తరభీతేస్తాః సమస్తా నాత్రభాషితాః॥

రక్తశాలి, కలమ, పాండుక, శకునాహృత, సుగంధక, కర్దమక, మహాశాలి, దూషక, పుష్పాండక, పుండరీక, మహిషమస్తక, దీర్ఘశూక, కాంచనక, హాయన, లోధ్రపుష్పక, ఈమొదల

న శాలిధాన్యములు అనేకములు, అనేకదేశముల యందున్నన్ని మరియున్నవి. గ్రంథవిస్తరభీతిచేతను అన్నింటిని చెప్పలేదు. పింటి—శాలి, దాన. కన్నడము—నెల్లు, అరవము—

వివరణము.

శ్లో॥ కండనేన వినాశుక్లా హేమంతాః శాలయస్స్మృతాః॥

శాలిధాన్యము దంపకనీయగనే, తెలుపుగాయుండును. మరియు హేమంతఋతువులో పండును, గాన, హేమంతములని చెప్పబడినవి.

గుణము భావప్రకాశ.

శ్లో॥ శాలయో మధురాః స్నిగ్ధా బల్యా బద్ధాల్పవర్చసః।
కషాయా లఘవో రుచ్యాః స్వర్యా వృష్యాశ్చ బృంహణాః॥
అల్పానిలకఫాశ్శీతాః పిత్తఘ్నా మూత్రలాస్తథా॥

శాలిధాన్యము మధురముగ, స్నిగ్ధముగ, బలకరముగ, స్వల్పమలబద్ధముగ, వగరుగ, తేలికగ, రుచికరముగ, స్వరమునకు హితవుగ, ధాతువృద్ధిగ, శరీరమును పెంచునదిగ, కొంచము వాతముగ, కఫకారిగ, శీతలముగ, పిత్తహరముగ, మూత్రజనకముగ యుండును.

కాలినమంటిలో పండిన ధాన్యగుణము, భా॥ ప్ర॥

శ్లో॥ శాలయో దగ్ధభూజ్జాతాః కషాయా లఘుపాకినః।
సృష్టమూత్రపురీషాశ్చ రూక్షాః శ్లేష్మాపకర్షణాః॥

శాలిఅనగా మెట్టభూమిలో పండిన ధాన్యము. వగరుగ, తేలికగ జీర్ణమగునదిగ, మూత్రమును, పురీషమును కలిగించునదిగ, రూక్షముగ, కఫమును శోషింపచేయునదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ దగ్ధభూమివనాజాతాః శాలయో లఘుపాకినః।
కషాయా బద్ధవిణ్మూత్రరూక్షాః శ్లేష్మాపకర్షిణః॥

శాలిఅనగా మెట్టభూమిలో పండిన ధాన్యము. తేలికగ పక్వమగునదిగ, వగరుగ, మలమూత్రములను బంధించునదిగ, కఫమును శోషింపచేయునదిగ యుండును.

దున్నివేసిపండించ్ని ధాన్యగుణము. భా॥ ప్ర॥

శ్లో॥ కైదారా వాతపిత్తఘ్నా గురవః కఫశుక్రలాః।
కషాయాల్పవర్చస్కా మేధ్యాశ్చైవ బలావహాః॥
కైదారాః కృష్టక్షేత్రజాః ఉక్తాః॥

పల్లపుమళ్ళలో పండించ్ని ధాన్యములు వాతపిత్తహరమైనవి, గురుకరమైనవి, కఫప్రదమైనవి, శుక్లజనకమైనవి, వగరుగలవి, స్వల్పమలమును కలిగించునవి, మేధాజనకమైనవి, బలమును కలిగించునవి,

స్వయముగమొలచిపండిన ధాన్యగుణము, భా॥ ప్ర॥

శ్లో॥ స్థలజాః స్వాదవః పిత్తకఫఘ్నా వాతపిత్తదాః।
కించిత్తిక్తాః కషాయశ్చ విపాకే కటుకా అపి॥
స్థలజాః అకృష్టభూమిజాతాః స్వయం జాతాః॥

దున్నక, వేయక, మొలచిపండిన ధాన్యము మధురముగ, పిత్తకఫములను హరించునదిగ, వాతపిత్తజనకముగ, కొంచముచేదుగ, వగరుగ, కటుపక్వముగా యుండును.



నాటిపండించ్ని ధాన్యగుణము భావప్రకాశ.

శ్లో॥ వాపితా మధురావృష్యా బల్యాః పిత్తప్రణాశనాః। శ్లేష్మలాశ్చాల్పవర్చ
స్కాః కషాయా గురవో హిమాః॥ వాపితేభ్యో గుణైః కించిద్ధీనాః
ప్రోక్తా అవాపితాః॥— వాపితాః కృష్టక్షేత్రే అకృష్టక్షేత్రే చ॥

నాటుకోసి నాటిపండించ్ని ధాన్యముగాని, లేక విత్తనములుచల్లి మొలిపించి పండించిన ధాన్యముగాని, మధురముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, పిత్తనాశనముగ, కఫజనకముగ, మలమును కలిగించునదిగ, వగరుగ, గురుకరముగ, శీతలముగ యుండును. నాటిపండించిన ధాన్యముకంటెన్న విత్తనములు చల్లిపండించ్ని ధాన్యము కొంచము హీనగుణముగలది.

కొత్త, పాతధాన్యగుణము భావప్రకాశ.

శ్లో॥ రోపితాస్తు నవావృష్యాః పురాణా లఘవః స్మృతాః। తేభ్యస్తు రోపి
తా భూయః శీఘ్రపాకా గుణాధికాః॥ ఛిన్నారూఢా హిమారూక్షా బ
ల్యాః పిత్తకఫాపహాః। బద్ధవిట్కాః కషాయశ్చ లఘవశ్చాల్పతిక్తకాః॥

నాటిపండించిన కొత్తధాన్యము వీర్యవృద్ధిగలది, అనగా బలకరమైనది. కఠినముగ జీర్ణమగునదియని భావము. పాతధాన్యము తేలికయ్యినది. (అనగా, తేలికగా జీర్ణమగునదియని భావము) నాటుచేసి పండించ్నిది. చల్లిపండించినది రెండింటిలోను, నాటుచేసి పండించిన ధాన్యము శీఘ్రముగా జీర్ణమగునది, అధిక గుణముగలది. వరిపంట తరువాతకోసిన్న మోదుంపను తిరిగి చిగుర్పుట్టి పండిన ధాన్యము శీతలముగ, రూక్షముగ, బలకరముగ, పిత్తకఫములను హరించునదిగ, మలబద్ధకరముగ, వగరుగ, తేలికగ, కొంచము చేదుగ యుండును.

యర్రవరియ్యముగల ధాన్యగుణము భావప్రకాశ.

శ్లో॥ రక్తశాలిర్వరస్తేషు బల్యో వర్ణ్యస్త్రిదోషజిత్। చక్షుష్యో మూత్రలః
స్వర్యః శుక్రలస్తృడ్జ్వరాపహః॥ విషవ్రణ శ్వాసకాసదాహనుద్వహ్ని
పుష్టిదః। తస్మాదల్పాంతర గుణాః శాలయో మహదాదయః॥

యర్రవరియ్యధాన్యము అన్ని ధాన్యములలో శ్రేష్ఠమైనదిగ, బలకరముగ, శరీరకాంతికారకముగ, నేత్రములకు హితవుగ, మూత్రజనకముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, శుక్లప్రదముగ, జఠరాగ్నిని బలపరచునదిగ యుండును. మరియు త్రిదోషములను, దాహమును, జ్వరమును, విషమును, వ్రణమును, శ్వాసను, దగ్గును, తాపమును హరించును. రక్తశాలి ధాన్యమునకన్న, మహాశాలి మొదలగు ధాన్యములు హీనగుణముగ్గలవి.

రాజశాలి ధాన్యగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రాజాన్నశాలికా స్నిగ్ధా మధురా చాగ్నిదీపనీ। బలకాంతి ధాతువర్ధ్యకా
రకాః త్రిదోషహా॥ లఘ్వీగుణైరభ్యధికా జ్ఞేయాశ్చైవోత్తరోత్తరం।
శ్వేతారక్తాసిధాన్యస్తా జ్ఞేయాశ్చ గుణదర్శిభిః॥

రాజశాలికా ధాన్యము స్నిగ్ధముగ, మధురముగ, జఠరదీపనముగ, బలకరముగ, శరీరకాంతికారకముగ, ధాతువృద్ధిగ, పథ్యకారిగ, త్రిదోషహరముగ, తేలికగ యుండును. ఇది తెలుపు, యెరుపు, నలుపురంగుల భేదములచే మూడువిధములుగా యుండును. ఈమూడును మొదటిదానికన్న రెండవది, రెండవదానికన్న మూడవది, అధికగుణములు గలిగి యుండును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ రక్తశాలిర్మహాశాలిః కలమః షష్టికాపరా। ఖంజరీటా మహాహింద జీరకా
న్యా కపింజలా॥ సాగంధీ శూకలాధాన్యా లిలవాసీ కఠోరకా। గరు
డా రుక్మవంతీచ కలమాన్యా రథాపరా॥ బిల్వజా మాగధీ శీతా శాలయష్ట
దశశాలయః॥

రక్తశాలి, మహాశాలి, కలమా, షష్టికా, ఖంజరీటా, మహాహింద, జీరకా, కపింజలా, సాగంధీ, శూకలా, లిలవాసీ, కఠోరకా, గరుడా, రుక్మవంతీ, అన్యకలమా, బిల్వజా, మాగధీ, శీతా, ఈ పదునెనిమిది శాలిధాన్య భేదములు.

గుణము హారీతసంహిత.

శ్లో॥ రక్తశాలి స్త్రిదోషఘ్నీ చక్షుష్యా మూత్రరోగహా। మహాశాలి ర్గురువృ
ష్యా చక్షుష్యా బలవర్ధినీ॥ శీతా గురు స్త్రిదోషఘ్నీ మధురా పరషష్టికా।
జీరకా వాతపిత్తఘ్నీ కలమా శ్లేష్మపిత్తహా॥ కపింజలా శ్లేష్మలాస్యా
న్మాగధీ కఫవాతలా। లిలవాసీ గురుశ్చాపి పిత్తఘ్నీ శుక్రవర్ధనీ॥ శూక
లా పిత్తవాతఘ్నీ కఠోరా పిత్తనాశినీ। గరుడాన్యాచ తాపఘ్నీ పిత్త
మూత్ర గదాపహా॥ రుక్మవంతీ లఘు రుచి బల పుష్టికరామతా। కలమా
న్యా లఘుః పథ్యా వాతశ్లేష్మ వివర్ధినీ॥ బిల్వజా మాగధీ శీతా సామా
న్యాస్తా గుణాగురైః। రుచికృద్బల కృన్మూత్ర దోషఘ్నీచ శ్రమాపహా॥
దగ్ధగాత్రి మాచ కేదారాః శాలయో లఘుపాకినః। సుపథ్యా బద్ధవిణ్మూత్ర
రూక్షా శ్లేష్మాపకర్షిణః॥ కేదార ప్రథమారూఢా వాతపిత్త వినాశనం।
రక్తపిత్త వికారఘ్నా వాతలాః కఫకారకాః॥ దేశే దేశే విభిన్నానినామా
ని మలినకరయేత్। సమానగుణైశ్చ సర్వస్థా భూమిభాగో ద్భవా న్వి
మః॥ శాలియ భిన్నరోహాశ్చ మూత్రలా వాతలా హిమా॥

రక్తశాలి ధాన్యము త్రిదోషహరముగ, నేత్రములకు హితవుగ, మూత్రరోగ హరముగ యుండును.

మహాశాలి ధాన్యము గురుతరముగ, ధాతువృద్ధిగ, నేత్రములకు హితవుగ, బలవర్ధనముగ యుండును.

షష్టిక ధాన్యము శీతలముగ, గురుతరముగ, త్రిదోషహరముగ, మధురముగ యుండును.

జీరకయను ధాన్యము వాతమును, పిత్తమును హరించును. కలమధాన్యము కఫమును, పిత్తమును హరించును.

కపింజల ధాన్యము కఫకరమైనది, మగధిధాన్యము కఫమును, వాతమును కలిగించును.

లిలవాసిధాన్యము గురుతరముగ, పిత్తహరముగ, శుక్లవృద్ధిగ యుండును.

శూకలధాన్యము పిత్తవాతములను హరించును. కఠోరధాన్యము పిత్తనాశకరమైనది.

గరుడధాన్యము తాపమును, పిత్తమును, మూత్రరోగమును హరించును.

రుక్మవంతధాన్యము తేలికగ, రుచికరముగ, బలదాయకముగ, పుష్టిప్రదముగ యుండును.



అంపవకలమ తేలికగ, పథ్యకరముగ, వాతశ్లేష్మములను వృద్ధిచేయునదిగ యుండును.

బిల్వజధాన్యము, మాగధిధాన్యము, శీతధాన్యము, ఈమూడును గుణదోషములు రెండును సమానముగా గలవి, మరియు రుచికరముగ, బలప్రదముగ యుండును. మరియు మూత్రదోషమును, శ్రమను హరించును.

దగ్ధగాత్రిమములయందు (తిరుగక యుండ వేడిమిచే కాలియుండిన, మెరకభూముల యందు, పర్వతముల యందున్నవైన ధాన్యము తేలికగ జీర్ణమగునదిగ, పథ్యకరముగ, మలమూత్రములను బంధించునదిగ, రూక్షముగ, కఫమును శోషింపచేయునదిగ యుండును.

మళ్ళలోపండించిన ధాన్యము రూక్షముగ, వాతపిత్తనాశకముగ, రక్తపిత్తహరముగ, వాతకరముగ, కఫజనకముగ యుండును.

భిన్నభిన్న దేశములయందు వేరువేరు నామములతో ఈధాన్యముల నామములు వాడబడుచున్నవి. సమప్రదేశముల యందున్నవైనను భిన్నభిన్న ధాన్యములన్నియు, సామాన్యముగా సమాన గుణములు గలవిగా గ్రహింపవలెను.

భిన్నరోహధాన్యము మూత్రకారకముగ, వాతజనకముగ, శీతలముగ యుండును.

సన్నధాన్యగుణము రాజనిఘంటు.

శ్లో॥ సూక్ష్మశాలి ర్మధురో లఘుః పిత్తాస్రదాహనుత్।
దీపనః పాచనశ్చైవ కించిద్వాత వికారజిత్॥

సన్నధాన్యము మధురముగ, తేలికగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, తాపమును, కొంచము వాతవికారములను నణచునదిగ యుండును.

వ్రీహిధాన్యలక్షణము భావప్రకాశ.

శ్లో॥ వార్షికాః కండితాః శుక్లావ్రీహయ శ్చిరపాకినః। కృష్ణవ్రీహిః పాటలశ్చ
కుక్కుటాండక ఇత్యపి॥ శాలాముఖో జతుముఖ ఇత్యాద్యా వ్రీహయః
స్మృతాః। కృష్ణవ్రీహిః సవిజ్ఞేయో యః కృష్ణతుష తండులః॥ పాటలః
పాటలాపుష్పవర్ణకో వ్రీహి రుచ్యతే। కుక్కుటాండాకృతిర్వ్రీహిః కుక్కు
టాండక ఉచ్యతే॥ శాలాముఖః కృష్ణశూకః కృష్ణతండుల ఉచ్యతే। లా
క్షావర్ణం ముఖంయస్య జ్ఞేయో జతుముఖస్తుసః॥

వర్షకాలమునందు పండిన బియ్యము తెలుపుగానుండి, ఆలస్యముగా జీర్ణమగును. కొన్నింటిని వ్రీహిధాన్య మనియెదరు. దానిలో కృష్ణవ్రీహి పాటల, కుక్కుటాండక, శాలాముఖ, జతుముఖ, ఈమొదలగు వ్రీహిధాన్యముల భేదములుగలవు. నైపొట్టు, బియ్యము నలుపుగానుండునది కృష్ణవ్రీహి యనబడును. కలిగొట్టు పువ్వుల రంగుగానుండు ధాన్యము పాటలయనబడును. కోడిగ్రుడ్డాకారముగా నుండు ధాన్యము కుక్కుటాండక మనబడును. గింజచివర ముల్లు నలుపుగానుండి, బియ్యము నలుపుగా నుండు ధాన్యము, శాలాముఖ మనబడును. గింజ ముచ్చికయందు లక్కరంగుగలిగిన ధాన్యమును, జతుముఖమనెదరు.

గుణము భావప్రకాశ.

శ్లో॥ వ్రీహయః కథితాః పాకే మధురా వీర్యతో హిమాః।
అల్పాభిష్యందినో బద్ధవర్చసః షష్టికైః సమాః॥
కృష్ణవ్రీహి ర్వరస్తేషాం తస్మాదల్ప గుణాః పరే॥

వ్రీహిధాన్యములన్నియు మధురవిపాకమును, శీతవీర్యమును, అల్పాభిష్యందమును, మలబద్ధకరమును, షష్టికధాన్యమువలె (అరువదిరోజులలోపంటధాన్యమువలె) సమానముగనుండును. వ్రీహిధాన్యములలో కృష్ణవ్రీహి ధాన్యము ఉత్తమమగును. తక్కిన వ్రీహిధాన్యములు దీనికన్న అల్పగుణముగలవి.

కృష్ణవ్రీహిధాన్యగుణము వైద్యనిఘంటు.

శ్లో॥ కృష్ణవ్రీహి స్త్రిదోషఘ్నీ మధురా కాన్త్యహారిణీ ।
పిత్తఘ్నీ పిచ్ఛిలా శుక్ర రూప వర్ణ బలప్రదా ॥

కృష్ణవ్రీహిధాన్యము త్రిదోషహరమును, మధురమును, కృశత్వనాశకమును, పిత్తనివారకమును, పిచ్ఛిలమును, శుక్లజనకమును, రూపకారకమును, శరీరకాంతిప్రదమును, బలకరమును యుండును.

శరద్గ్రీష్మఋతువుల ధాన్యగుణము రాజవల్లభ ని॥

శ్లో॥ ధాన్యం శరద్గ్రీష్మభవం పాకేఽమ్లం పిత్తకృద్గురు ।

శరదృతువునందు గ్రీష్మఋతువునందు ఫలించిన ధాన్యము అమ్లవిపాకమును, పిత్తజనకమును, గురుతరమును యుండును.

షష్టికధాన్యనామభేదములు భావప్రకాశ.

శ్లో॥ షష్టికః శతపుష్పశ్చ ప్రమోదక ముకుందకౌ ।
మహాషష్టిక ఇత్యాద్యాః షష్టికాః సముదాహృతాః ॥
ఏతేపి వ్రీహయః ప్రోక్తా వ్రీహిలక్షణ దర్శనాత్ ॥

షష్టిక, శతపుష్ప, ప్రమోదక, ముకుందక, మహాషష్టిక, ఈ మొదలగునవి షష్టికధాన్యములని చెప్పబడియున్నవి. వీనిలో వ్రీహిధాన్యముల లక్షణములు కనుపించుచుండుటచే పెద్దలు వీనిని కూడా వ్రీహిధాన్యములనియెదరు.

లక్షణము రాజనిఘంటు.

శ్లో॥ షష్టివాసరజః సోఽయం జ్ఞేయో మాసద్వయోద్భవః ॥

అరువదిరోజులలో లేక రెండుమాసములలో పండుధాన్యము షష్టికయనబడును.

గుణము భావప్రకాశ.

శ్లో॥ షష్టికా మధురాః శీతా లఘవో బద్ధవర్చసః । వాతపిత్తప్రశమనాః శాలిభిః సదృశా గుణైః ॥ షష్టికా ప్రవరాస్తేషాం లఘ్వీ స్నిగ్ధా త్రిదోషజిత్ । స్వాద్వీ మృద్వీ గ్రాహిణీ చ బలదా జ్వరహారిణీ ॥ రక్తశాలి గుణై స్తుల్యా తతః స్వల్పగుణాపరా ॥

షష్టిక (అరువదిరోజులకు పండుధాన్యము మధురమును, శీతలమును, తేలికయు, మలబద్ధమును, వాతపిత్తశమనమును, శాలిధాన్యమువలె సమానగుణమును యుండును. షష్టికధాన్యము అన్నింటిలోను శ్రేష్ఠమైనది, తేలిక, స్నిగ్ధమును, త్రిదోషహరమును, మధురమును, మృదుత్వమును, గ్రాహకమును, బలప్రదమును, జ్వరహరమును, రక్తశాలిధాన్యమువలె తుల్యగుణములుగలదిగ యుండును. తక్కినధాన్యములన్నియు, షష్టికధాన్యముకంటె స్వల్పగుణములు గలవి.

మరియు వాగ్భటసంహిత.

శ్లో॥ స్నిగ్ధో గ్రాహీ గురుః స్వాదు స్త్రిదోషఘ్నః స్థిరో హిమః ।
షష్టికో వ్రీహిషు శ్రేష్ఠో గౌరశ్చాసితగౌరతః ।



షష్టికధాన్యము స్నిగ్ధమును, మలబద్ధమును, గురుతరము, మధురము, త్రిదోషహరమును, స్థిరమును, శీతలమును సమస్తధాన్యములలో శ్రేష్ఠమైనదిగ యుండును. నలుపుషష్టికధాన్యముకన్న గౌరవర్ణషష్టికధాన్యము గుణాధికమైనది.

మరియు హారీతమునిమతము.

శ్లో॥ స్నిగ్ధో వాతహర స్త్రిదోషశమనః పథ్యః సదా ప్రాణినాం శ్రేష్ఠో వ్రీహిషు షష్టికః శ్రమహరః కృచ్ఛ్రాభిఘాతాపహః । గౌరశ్చాసిత గౌరతోపి వితరాం సేవ్యః కరోత్యుష్ణకైః శుక్రం శ్వాసహరః క్షతక్షయహరః కాసాదిదోషాపహః ॥

వ్రీహిధాన్యములలో తెలుపుధాన్యము, నలుపుధాన్యము, శ్రేష్ఠమును, స్నిగ్ధమును, ప్రాణులకెల్లను సర్వదా పథ్యకరమును యుండును. మరియు వాతమును, త్రిదోషములను, శ్రమను, మూత్రకృచ్ఛ్రాదిదోషములను, శుక్లదోషమును, శ్వాసము, క్షతక్షయమును, కాసాదిదోషములను హరించును.

నివారిధాన్యము పేరు.

శ్లో॥ నివార ఉండికావాడీ మునివ్రీహి ర్మునిప్రియః ॥

నివార, ఉండికావాడీ, మునివ్రీహి, మునిప్రియ, (అరణ్యధాన్య, సాధికా, తృణాన్న, ఆరణ్యశాలీ, ఇవి నివారిధాన్య సంస్కృతనామములు. హింది—నివార, తిని. కన్నడము—జవపాసేథ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ నివారః శీతలో గ్రాహీ పిత్తఘ్నః కఫవాతకృత్ ॥

నివారిధాన్యము శీతలమును, మలబద్ధమును, పిత్తహరమును, కఫవాతజనకమును యుండును.

మరియు రాజనిఘంటు

శ్లో॥ నీవారో మధురః స్నిగ్ధః పవిత్రః పథ్యదో లఘుః ॥

నివారిధాన్యము మధురమును, స్నిగ్ధమును, పవిత్రమైనదిగ, పథ్యకరమును, తేలికగ యుండును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ నీవారః శ్లేష్మలో రూక్షః కషాయో వాతలో హిమః ।
లేఖనో బద్ధవిణ్మూత్రః స్వాదుః పిత్తహరో లఘుః ।

నివారిధాన్యము కఫప్రదమును, రూక్షమును, వగరు, వాతకరమును, శీతలమును, లేఖనముగ, మలమూత్రబంధనమును, మధురమును, పిత్తహరమును, తేలికగయుండును.

వివరణము.

ధాన్యములు ప్రస్తుతము దేశమునందు పండుచున్నవి గణనాతీతమైన జాతులు గలవు. వాట్లనామములు దేశభాషలలో మాత్రము వాడుకలోయున్నవి. ఆయుర్వేద గ్రంథములలో వ్రాసిన సంస్కృతపదములు దేశమందెచ్చటను వాడుకయందులేవు. మొత్తముమీదను, వరివ్రీహి కలధాన్యము అన్నిటిలో శ్రేష్ఠమనియు అరువదిరోజులకు పండుధాన్యము రోగులకు పథ్యమనియు శ్రేష్ఠమనియు ధాన్యములన్నియు సామాన్యముగా సమానగుణములుగలిగి కొంచెము వ్యత్యాసగుణములు గలవిగా యుండుననియు చెప్పబడినది. రాజనిఘంటు మొదలగు నిఘంటువులలో అనేక ధాన్యనామగుణములు చెప్పబడినవి అవి అన్నియు సంస్కృతనామములు మాత్రమే కలిగియుండుటచే గ్రంథవిస్తరభీతిచే విడువబడినవి. నివారిధాన్యము మనుజులలో దానంతటయది మొలచి పండును. ఋషులు వాడుకలో ఉండియున్న ధాన్యముల పేర్లు వంటకుపట్టునవములు కొన్నింటిని వ్రాయబడినవి.

| మిక్కిలి శీఘ్రపాకములు 104 మొదలు 130 దినములు. | | శీఘ్రపాకములు 131 మొ॥ 145 దినములు. | | మధ్యమములు 146 మొ॥ 160 దినములు. | | దీర్ఘములు 161 మొ॥ 175 దినములు. | | మిక్కిలి దీర్ఘములు 189 మొ॥ 194 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పేరు. (1) | ఫలించుటకు పట్టు దినములు. | పేరు. (2) | ఫలించుటకు పట్టు దినములు. | పేరు. (3) | ఫలించుటకు పట్టు దినములు. | పేరు. (4) | ఫలించుటకు పట్టు దినములు. | పేరు. (5) | ఫలించుటకు పట్టు దినములు. |
| కొరివిరా | 104 | బొంగ్రెక్షి | 131 | గాక్కరాసులు | 146 | సన్నబయ్యహాండో (గంజాం) | 161 | కొరంగసంబా | 189 |
| మెలగోపంథి | 109 | రసంగి (రకాలు 38 | 131 | రాజాప్రయాగ | 147 | | | కొత్తమల్లిసంబా | 189 |
| అంబాళీలు | 109 | రసంగి (రకాలు 75 | 132 | బొద్దమణి | 147 | కనకసాంబ (రా॥ 14 | 161 | ఇల్లసిరిమణి | 189 |
| సన్నాలు (రకాలు 9 | 114 | కకీసన్నవరి | 132 | సన్నాళవ్వలు | 148 | నరకోటసన్నాలు (రా॥ 4 | 162 | కరైసంబార్లె | 190 |
| కొత్తిమీరలుమ్మను | 116 | బొరిగ | 132 | సుకన్నమకీలు | 148 | డిటో (రా॥ 6 | 162 | ముసిపిహారం | 192 |
| ఎంబా | 116 | రసంగి (రకాలు 55 | 133 | టొకారాసులు | 149 | గో | 162 | ఎర్రసిరిమణి | 192 |
| లొద్దిలు | 117 | రసంగి (రకాలు 61 | 133 | బొక్కిరికంటె | 149 | కృష్ణకాటుకలు (రా॥ 3 | 162 | రామగరుడసంబా | 192 |
| ఆరవపాంసంబా | 119 | మ్రిత్యుమ్మలు | 135 | పాలగమ్మసరి (రా॥ 1 | 151 | కోనామణి (రా॥ 14 | 162 | విహారం | 192 |
| ఎర్రకాలు | 121 | కేశవకాంపా | 136 | తెల్లరాగాప్రయాగ | 151 | పాలబుడగలు | 162 | మొలకొలకులు | 193 |
| నల్లాలు | 122 | కోడామెరి | 137 | చిలకమహిపాలి | 151 | చిట్టిబయ్యహాండో | 162 | ముత్తుసంబా | 294 |
| సల్లతెలు (దాళ్వా) | 123 | కాటసాంబ | 138 | పునాసకోనామణి | 151 | నగరిబికసన్నాలు | 162 | సన్నవరి | 194 |
| హేమసన్నాలు | 123 | కెర్దకన్నెరాలు | 138 | కొవాకిద్దీలు | 152 | గొయ్యసాంబ | 162 | | |
| కొత్త-సన్నము | 125 | రసంగి (రకాలు 25 | 139 | గుడాకిసన్నాలు | 152 | ఒలరామభోగం | 162 | | |
| బర్మా | 127 | రసంగి (రకాలు 24 | 140 | కాకిరెక్కలు | 152 | [illegible] | 162 | | |
| కొండమరిని | 127 | ముత్యంబయ్యహాండో | 141 | పునాసకోనామణి | 153 | గురుమ్మసరి | 162 | | |
| పునాసఅక్రిగడా | 128 | అల్లూరుసన్నాలు | 142 | వంకెలు | 153 | మహారాజభోగం | 162 | | |



| డిటో (1) | | డిటో (2) | | డిటో (3) | | డిటో (4) | | డిటో (5) |
|---|---|---|---|---|---|---|---|---|
| రసంగి (రకాలు. 27 | 130 | రసంగి (రకాలు 29 | 142 | పాలగమ్మసరి (రా॥ 7 | 153 | రాజకస్తాలు | 162 | |
| మిస్సాలో | 130 | రసంగి (రకాలు 46 | 143 | పునాసఅమ్మక్లీ (రా॥ 10 | 154 | గుమ్మపురంసన్నాలు | 161 | |
| బొటాముకోలా | 130 | కలహండిసన్నాలు | 143 | బొరకోపాంకో | 154 | బంగారుతీగలు (రా॥ 3 | 162 | |
| | | సుంకిసన్నాలు | 143 | పల్లకోనామణి | 154 | గోవిసాంబ | 162 | |
| | | రసంగి (రకాలు 20 | 144 | సుబామళ్లా | 154 | కనకసాంబ (రా॥ 9 | 162 | |
| | | రసంగి (రకాలు 26 | 144 | సన్నబయ్యహాండో | 155 | రత్నసుడి (గంజాం) | 192 | |
| | | దొంగిహాదాళగకో | 144 | పునాసఅక్కల్లీ (రా॥ 1 | 155 | మహిపాలి | 163 | |
| | | చిన్నముంచాలాలా | 144 | డిటో (రా॥ 3 | 155 | రత్నసుడి (రా॥ 13 | 163 | |
| | | ముంజ్లవరి | 144 | డిటో (రా॥ 5 | 155 | ప్రయాగ | 164 | |
| | | పుల్లియా | 145 | వాసనవస్లు | 156 | విక్కిరిసన్నాలు | 164 | |
| | | వావిలిశాటిసన్నాలు | 145 | బర్మా 2 | 156 | రత్నసుడి (రా॥ 9 | 164 | |
| | | రసంగి (రకాలు 21 | 145 | దాళరథీలు | 157 | బర్మా (రా॥ 3 | 164 | |
| | | | | బంగారుతీగలు | 157 | మొపవ్రులు | 165 | |
| | | | | బయ్యహాండా | 157 | కృష్ణకాటుకలు | 165 | |
| | | | | పునాసఅక్కల్లీ (రా॥ 23 | 157 | కోనామణి (రా॥ 15 | 165 | |
| | | | | రత్నసుడి (రా॥ 5 | 157 | డిటో (రా॥ 16 | 165 | |
| | | | | కనకసాంబ 4 | 157 | రత్నసుడి (రా॥ 10 | 165 | |
| | | | | పునాసఅక్కల్లీ (రా॥ 5 | 158 | పాండురంగలా | 166 | |
| | | | | సన్నకుష్మ (రా॥ 5 | 158 | నరకోటసన్నాలు (రా॥ 5 | 166 | |
| | | | | బర్మా | 159 | వాకిరేకర | 167 | |

| | డిటో (3) | | | డిటో (4) | | |
|---|---|---|---|---|---|---|
| | నిమ్మమడి (రి॥ | 27 | 159 | చరకొటేసనాన్నలు రి॥ | 3 | 168 |
| | సూన్యవన్నపూర్ణ | | 159 | సైటర్ ఫకీర్ | | 169 |
| | పాలుకమ్మరి (రి॥ | 4 | 160 | లక్ష్మమడి (రి॥ | 15 | 169 |
| | కల్పిడిసంగా (రి॥ | 24 | 160 | డిటో (రి॥ | 11 | 169 |
| | బంగారుతీగలు (రి॥ | 2 | 160 | కవికొంత (రి॥ | 7 | 170 |
| | కరకరితాన్నలు | | 160 | స్వర్ణఅన్నపూర్ణ | | 170 |
| | | | | బర్మా (రి॥ | 4 | 174 |

యవల పేర్లు.

శ్లో॥ యవస్తు సితశూకస్స్యా దక్షతః తురగప్రియః।
ధాన్యరాజ స్తీక్ష్ణశూకః భవ్యో దివ్యశ్చ కంచుకైః॥

యవ, సితశూక, అక్షత, తురగప్రియ, ధాన్యరాజ, తీక్ష్ణశూక, భవ్య, దివ్య, కంచుకీ, (పవిత్రధాన్య, శక్తు, హయేష్ట, హయప్రియ, తురంగప్రియ, శితశూక, యవక, శ్వేతశృంగ, శీతశూక ఇవి యవల సంస్కృతనామములు. హిందీ—జౌ. కన్నడము—మూండజవె. అరవము—వాకులి, ఇవి యవల సంస్కృతనామములు. హిందీ—జౌ. కన్నడము—మూండజవె. అరవము—వాతిలరిసి, ఆంగ్లము—Barley. Scientific (Hordeum Vulgare)

భేదములు భావప్రకాశ.

శ్లో॥ యవస్తు సితశూకస్స్యా న్నిశ్శూకో తియవస్స్మృతః।
తోక్మ స్తు హరితః ప్రోక్తః స్వల్పశ్చ కీర్తితః॥

తెల్లని పొట్టుగల యవబీజమును యవయనియు ముల్లులేని యవబీజమును అతియవ యని పొట్టులేక పసిమిరంగుగలిగి చిన్నబీజముగా యుండు దానిని తుక్మయనియు, యనెదరు.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ యావః సశూక నిశ్శూక హరిద్భేదై స్త్రిధామతః।
సశూకో గుణవాం స్తస్మా న్నిశ్శూకోల్ప గుణస్స్మృతః॥
హరిద్వర్ణో హీనగుణో మునిభిః పరికీర్తితః॥

పొట్టుతోకూడినవి, పొట్టులేనివి, పసిమిరంగువి, యవలు మూడు విధములయ్యెను. పొట్టుగల యవలు అధిక గుణములుగలవి. శూకరహితమైనవి, అల్పగుణములుగలవి. పసిమిరంగువి, హీనగుణము గలవి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ యవఃకషాయో మధురః సుశీతలః ప్రమేహ జిత్ తృక్ త కఫాపహారకః।
అశూక మిత్యుక్తో యవో బల్యప్రదో వృష్యశ్చ నృణాం బహువీర్య పుష్టిదః॥

యవలు వగరుగ, మధురముగ, అతిశీతలముగ, ప్రమేహ నివారకముగ, చేదుగ, కఫహారముగ యుండును. అతియవలు, బలప్రదముగ, శుక్లజనకముగ, అధిక ధాతువృద్ధిగ, పుష్టికరముగ యుండును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ యవః కషాయో మధుర శ్శీతలో లేఖనో మృదుః। వ్రణేషు తిలవత్పథ్యో రూక్షో మేధాగ్ని వర్ధనః॥ కటుపాకో నభిష్యంది స్వర్యో బలకరో గురుః। బహువాత మలో వర్ణ స్థైర్యకారీచ పిచ్ఛిలః॥ కంఠత్వగామయ శ్లేష్మ పిత్తమేదః ప్రణాశనః। పీనసశ్వాస కాసోరు స్తంభ లోహిత తృట్ప్రణుత్॥ తస్మాదతి యవః ప్రోక్తో న్యూన స్తోక్మో న్యూన తరస్స్మృతః॥

యవలు వగరుగ, మధురముగ, శీతలముగ, లేఖనముగ, మృదువుగ, వ్రణములకు, పథ్యముగ, రూక్షముగ, మేధాజనకముగ, జఠరవృద్ధిగ, కటుపక్వముగ, అభిష్యందిగానుండు, స్వరమునకు హితవుగ, బలకరముగ, గురుకారిగ, అమిత వాతకారిగ, విశేష మలప్రదముగ, శరీరకాంతి కారకముగ, స్థిరకరముగ, పిచ్ఛిలముగ యుండును. మరియు కంఠరోగమును, చర్మరోగమును, కఫమును, పిత్తమును, కొవ్వును, పీనసను, శ్వాసను, దగ్గును, ఊరుస్తంభమును, రక్తవికారమును, దాహమును హరించును. యవలకంటె, అతియవలు. అతియవలకంటె, తుక్మము (పసిమిరంగుగానుండు చిన్నయవలు హీనగుణముగలవి.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ యవః కషాయో మధురో వాతరక్త హరో గురుః।
రూక్షః స్థైర్యకరః శీతో మూత్రమేదః కఫాపహః॥

యవలు వగరుగ, మధురముగ, వాతరక్తహరముగ, గురుకరముగ, రూక్షముగ, స్థిరకరముగ, శీతలముగ యుండును. మరియు మూత్రదోషమును, కొవ్వును, కఫమును హరించును.

గోధుమల పేర్లు.

శ్లో॥ గోధూమో బహుదుగ్ధస్స్యా దపూపో మ్లేచ్ఛభోజనః।
యవనో నిస్తుషః క్షీరీ రసాలః సుమనశ్చసః॥

గోధూమ, బహుదుగ్ధ, అపూప, మ్లేచ్ఛభోజన, యవన, నిస్తుష, క్షీరి, రసాల, సుమన (ఆపూప, గోధుమ, సుమన, ఇవి పెద్దగోధుమల సంస్కృతనామములు. మధూలీ, యావలిలా, ఇవి క్షుద్రగోధుమల సంస్కృతనామములు. నందీముఖి, అల్పగోధూమ, లోకేశి, పామిక, ఇవి సన్నగోధుమల పేర్లు. హిందీ—గేహూం. కన్నడము—గోధి. ఆంగ్లము. Wheat.

భేదములు భావప్రకాశ.

శ్లో॥ మహాగోధూమ ఆఖ్యాతః పశ్చాద్దేశాత్స మాగతః।
మధూలీతు తతః కించి దల్పాసామధ్యదేశజా॥
నిశ్శూకో దీర్ఘ గోధూమః క్వచిన్నందీ ముఖాభిధః॥

గోధుమ మూడుభేదములుగలది. పశ్చిమదేశ, (గుజరాతు మొదలగు దేశముల నుండి వచ్చుగోధుమలను పెద్దగోధుమలనియు, కొంచము చిన్నవిగానుండు గోధుమలను మధూలీ యనెదరు. (ఢిల్లీ, ఆగ్రా), మధ్యరపాంతముల నుండివచ్చును. మరియు పొట్టులేక పొడుపుగానుండు వాటిని నందీముఖములనెదరు.

గుణము భావప్రకాశ.

శ్లో॥ గోధూమో మధురః శీతో వాతపిత్తహరో గురుః।
కఫశుక్రప్రదో బల్యః స్నిగ్ధః సంధానకృత్సరః॥
జీవనో బృంహణో వర్ణ్యో వ్రణ్యో రుచ్యః స్థిరత్వకృత్॥
కఫప్రదో నవీనః సనపురాణః॥

గోధుమలు మధురముగ, శీతలముగ, వాతపిత్తహరముగ, గురుకరముగ కఫప్రదముగ, శుక్రకారకముగ, బలకరముగ, స్నిగ్ధముగ, విరిగిన యెముకలను కూడించునదిగ, విరేచనకారిగ, ఆయుష్షు నిచ్చునదిగ, ధాతువృద్ధిగ, శరీరకాంతిజనకముగ, వ్రణములకు హితవుగ, రుచికరముగ, స్థిరమును కలిగించునదిగ యుండును. మరియు క్రొత్తగోధుమలు, కఫప్రదమైనవి. పాతగోధుమలు కఫమును కలిగించవు, (అనగా, కఫహరము.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ గోధూమః స్నిగ్ధమధురో వాతఘ్నః పిత్తదాహహృత్।
గురుః శ్లేష్మప్రదో బల్యో రుచిరో వీర్యవర్ధనః॥

గోధుమలు స్నిగ్ధముగ, మధురముగ, గురుకరముగ, కఫప్రదముగ, మలకారకముగ, బలకారకముగ, రుచికరముగ, వీర్యవృద్ధిగ యుండును. మరియు, వాతమును, పిత్తమును, తాపమును హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ గోధూమ ఉక్తో మధురో గురుశ్చ బల్యః స్థిరః శుక్రరుచిప్రదశ్చ।
స్నిగ్ధోఽతిశీతోఽనిలపిత్తహంతా సంధానకృచ్ఛ్లేష్మకరః సరశ్చ॥

గోధుమలు మధురముగ, గురుకరముగ, బలప్రదముగ, స్థిరత్వజనకముగ, శుక్లప్రదముగ, రుచికారకముగ, స్నిగ్ధముగ, అతిశీతలముగ, వాతపిత్తహరముగ, సంధానకరముగ, కఫప్రదముగ, విరేచనకారిగ యుండును.

చిన్న పొడవు గోధుముల గుణము భావప్రకాశ.

శ్లో॥ మధూలీ శీతలా స్నిగ్ధా పిత్తఘ్నీ మధురా లఘుః।
శుక్రలా బృంహణీ పథ్యా తద్వన్నందీముఖీ స్మృతా॥

చిన్నగోధుమలు శీతలముగ, స్నిగ్ధముగ, పిత్తహరముగ, మధురముగ, తేలికగ, శుక్లప్రదముగ, ధాతువృద్ధిగ, పథ్యకరముగ యుండును. మరియు పొడవుగోధుమలుకూడా చిన్నగోధుముల గుణములుగలవైయుండును.

అడవిగోధుముల పేర్లు.

శ్లో॥ గవేధుకా కర్షణీస్యాద్గోజిహ్వా కల్లిణీమతా॥

గవేధుక, కర్షణీ, గోజిహ్వా, కల్లిణీ ఇవి అడవిగోధుముల సంస్కృతనామములు. హిందీ — గార్హేడువా.

గుణము భావప్రకాశ.

శ్లో॥ గవేధుకా కటుః స్వాద్వీ కార్శ్యకృత్కఫనాశనీ॥

అడవిగోధుమలు కారముగ, మధురముగ, కృశింపజేయునదిగ, కఫనాశకముగ యుండును



గోధుమాదుల తైలగుణము రాజనిఘంటు.

శ్లో॥ గోధూమయావనాలవ్రీహియవాద్యఖిలధాన్యజంతైలం।
వాతకఫపిత్తశమనం కండూకుష్ఠాదిపామిచర్మఘ్నం॥

గోధుమలు, జొన్నలు, వడ్లు ధాన్యములు, (...) యవలు మొదలగు సమస్తధాన్యముల తైలము, వాతమును, కఫమును, పిత్తమును, దురదను, కుష్ఠును, పామను, హరించును. చర్మములకు హితకారి.

వివరము.

యవలు, గోధుమలు, దేశమందంతటను ప్రసిద్ధిగా అమ్మబడుచున్నవి. అవి వర్షము మెట్టభూములలో విశేషముగా ఫలించును. గరపభూములలో ఫలించవు. గోధుమపిండిని నుగ్రములవారు విశేషముగా యుపయోగింతురు.

జొన్నల పేర్లు.

శ్లో॥ యవనాలో యవనాలః శిఖరీ వృత్తతండులః।
దీర్ఘనాలో దీర్ఘశరః క్షేత్రేక్షు శ్చేక్షుపత్రకః॥

యావనాల, యవనాల, శిఖరీ, వృత్తతండుల, దీర్ఘనాల, దీర్ఘశర, క్షేత్రేక్షు, ఇక్షుపత్రక, దేవధాన్య, జుహ్వారీ, జువ్వాల, అనల, ఇవి జొన్నల సంస్కృతనామములు. హిందీ—జువారీ. కన్నడము—జోలదహొసరు. అరవము—చోలం.

భేదనామములు షాలిగ్రామనిఘంటు.

శ్లో॥ లలితాకోష్ఠపుచ్ఛాచ శిఖిబండీచ సుగంధికా।
కృష్ణా భద్రపదీ చాన్యా శ్వేతా మండా చ జార్ణికా॥
రక్తికా వల్లికాద్యాశ్చ బహ్వాహ్వా జూర్ణాహ్వ జాతయః॥

లలితా, కోష్ఠపుచ్ఛా, శిఖిబండీ, సుగంధికా, కృష్ణా, భద్రపదీ, శ్వేతా, మండా, జార్ణికా, రక్తికా, వల్లికా, ఈమొదలగు పేర్లుగల జొన్నలు, అనేకజాతులుగలవు.

జొన్నలగుణము భావప్రకాశ.

శ్లో॥ యవనాలో హిమః స్వాదు ర్లోహితః శ్లేష్మపిత్తజిత్।
అవృష్య స్తువరో హృష్టః క్లేదకృ త్తృడ్ధితో లఘుః॥

జొన్నలు శీతలముగ, మధురముగ, ధాతువృద్ధిలేకను, వగరుగ, రూక్షముగ, క్లేదకరముగ, తేలికగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ యావనాలో గురుః శీతో రూక్షోఽగ్నిర్హి రుచిప్రదః।
వృష్యో మలస్తంభకరః స్వాదుః పిత్తకఫాపహః॥
రక్తరోగప్రశమనో ఋషిభిః పరికీర్తితః॥

జొన్నలు గురుకరముగ, శీతలముగ, రూక్షముగ, మలబద్ధకరముగ, రుచిప్రదముగ, ధాతువృద్ధిగ, మలస్తంభకరముగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును శమింపజేయును.

తెల్లజొన్నల పేర్లు.

శ్లో॥ ధవలోయావనాలస్తు పాండురస్తార తండులః।
నఖాశాస్త్రీశృతివిస్తారో వృత్తో హారీతిక తండులః॥

ధవలయావనాల, పాండుర, తారతండుల, నఖాశాస్త్రీకృతివిస్తార, వృత్త, హారీతికతండుల, (జూర్ణాహ్వయ, వేదనాస్య, జూర్ణాల, బీజపుష్పక, జూనల, పుష్పగంధ, సుగంధ, సీగుశుంబ, ఇవి తెల్లజొన్నల సంస్కృతనామములు. హిందీ—సుఫేదజావారీ. కన్నడము—బిళియజోళ. Scientific (Andropogon sorghum)

తెల్లజొన్నల గుణము రాజనిఘంటు.

శ్లో॥ ధవలోయావనాలస్తు గౌల్యోబల్య స్త్రిదోషజిత్।
వృష్యోరుచి ప్రదోర్యోష్ణః పథ్యోగుల్మ వ్రణాపహః॥

తెల్లజొన్నలు గౌల్యముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, రుచిప్రదముగ, పథ్యకరముగ యుండును. మరియు త్రిదోషములను, మొలలను, గుల్మమును, వ్రణమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధవలోయావనాలస్తు పథ్యోవృష్యో బలప్రదః।
త్రిదోషఘ్నో వ్రణహరో గుల్మారుచి వినాశకః॥

తెల్లజొన్నలు పథ్యకరముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ యుండును. మరియు త్రిదోషములను, మొలలను, వ్రణమును, గుల్మమును, అరుచిని నాశనముచేయును.

యఱ్ఱజొన్నలపేర్లు.

శ్లో॥ అథతువరయావనాల స్తువరస్తు కషాయయావనాలశ్చ।
సరక్తయావనా లోహితలోహితస్తు వరధాన్యశ్చ॥

తువరయావనాల, తువరకషాయయావనాల, రక్తయావనాల, లోహిత, లోహితతువరధాన్య, ఇవి యఱ్ఱజొన్నల సంస్కృతనామములు. హిందీ—లాలుజావారీ. కన్నడము—కెంగళజోళ. Scintific (Sorghum Vnlgare)

యఱ్ఱజొన్నలగుణము రాజనిఘంటు.

శ్లో॥ తువరోయావనాలస్తు కషాయోష్ణో విశోషకృత్।
సంగ్రాహీ వాతశమనో విదాహీ శోషకారకః॥

యఱ్ఱజొన్నలు వగరుగ, వేడిగ, శోషముకలిగించునదిగ, మలబద్ధకరముగ, వాతశమనముగ, తాపకరముగ, శోషకారకముగ యుండును.

శరత్కాలజొన్నలగుణము రాజనిఘంటు.

శ్లో॥ శారదో యావనాలస్తు శ్లేష్మదః పిచ్ఛలోగురుః।
శిశిరో మధురో వృష్యో దోషఘ్నో బలపుష్టిదః॥

శరత్కాలపుజొన్నలు కఫకారిగ, పిచ్ఛలముగ, గురుకరముగ, శీతలముగ, మధురముగ, ధాతువృద్ధిగ, త్రిదోషహరముగ, బలప్రదముగ, పుష్టికరముగ యుండును.



వివరణము.

జొన్నలు భారతభూమియందంతటను గలవు. వీనిలో భవానీజొన్నలు, గిద్దజొన్నలు, పాలాజొన్నలు, గొంజితెల్లజొన్నలు, భవాని తెల్లజొన్నలు పైరుపచ్చజొన్నలు శ్రేష్ఠమైనవి. పాలాజొన్నలను, యఱ్ఱజొన్నలు అంతమంచివిగా యెంచబడుచున్నవి.

మొక్కజొన్నలపేర్లు.

శ్లో॥ మకాయస్తు మహాకాయోకటుజః కాండజః స్మృతః।
శిఖాలుః సంపుటాంతస్థో యావనాల సమోగుణైః॥

మకాయ, మహాకాయ, కటుజ, కాండజ, శిఖాలు, సంపుటాంతస్థ, యావనాలసమోగుణ, ఇది మొక్కజొన్నల సంస్కృతనామములు. హిందీ—మక్కా. భూంటె. ఆంగ్లము. Maize.

శ్లో॥ మహాకాయ స్తృప్తికరో వాతలః కఫపిత్తహృత్।
విష్టంభజనకో రూక్షః కోమలో రుచిపుష్టికృత్॥

మొక్కజొన్నలు తృప్తికరముగ, వాతకరముగ, కఫపిత్తహరముగ, కడుపుబ్బరకరముగ, రూక్షముగ యుండును. లేతమొక్కజొన్నలు, రుచిజనకముగ, పుష్టిప్రదముగ యుండును.

వివరణము.

మొక్కజొన్నలు వింధ్యదక్షిణ ప్రాంత మధ్యరాష్ట్రములో విశేషముగా పైరుచేయుదురు. ఇదియు జొన్నకఱ్ఱవలె పెరుగును. కఱ్ఱముద్దకణుపులందు పొత్తుపెరుగును. దీనిలోను నక్క-మొక్క-జొన్న, పచ్చమొక్క-జొన్న మొదలగు చాలాభేదములుగలవు. మొక్క-జొన్న పొత్తులను పచ్చిసమయములో కాల్చి విశేషముగా భక్షింతురు.

సజ్జలపేర్లు.

శ్లో॥ వర్జరీ నాలికా నాలి నీలసస్యంచ సాజకం।
అగ్రధాన్యం వర్జరికా తథానీల కణాస్మృతా॥

వర్జరీ, నాలికా, నాలీ, నీలసస్య, సాజక, అగ్రధాన్య, వర్జరికా, నీలకణా, ఇవి సజ్జలసంస్కృతనామములు. హిందీ—బాజరా.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ సాజకో వాతలో హృద్యో బల్యఃకాంతికరోమతః॥
అగ్నిదీప్తి కరశ్చోష్ణో రూక్షః పిత్తప్రకోపనః।
స్త్రీకామదో దుర్జరశ్చ పుంస్త్వపుష్టి హరోమతః॥

సజ్జలు వాతకరముగ, మనఃప్రియముగ, బలకరముగ, కాంతికారకముగ, జఠరదీప్తిగ, వేడిగ, రూక్షముగ, పిత్తప్రకోపకముగ, స్త్రీలకు కామవృద్ధికరముగ, కఠినముగజీర్ణమగునదిగ, పుంస్త్వమును, పుష్టిని హరించునదిగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వర్జరీ దుర్జరాజ్ఞేయా కఫ వాతప్రణాశినీ॥

సజ్జలు కఠినముగ జీర్ణమగునదిగ, కఫవాత హరముగయుండును.

వివరణము.

పెసలు వర్షాకాలమందును [illegible] అన్నికాలములందును పండును. [illegible] గుంటూరు, [illegible] మొదలగు దేశములందు [illegible] విస్తారముగా పండును.

పెసలపేర్లు.

శ్లో॥ ముద్గస్తు సూపశ్రేష్ఠః స్యాద్వర్ణార్హో హ్యరసోత్తమః।
భుక్తిప్రదో హయానందః సుఫలో వాజిభోజనః॥

ముద్గ, సూపశ్రేష్ఠ, వర్ణార్హ, రసోత్తమ, భుక్తిప్రద, హయానంద, సుఫల, వాజిభోజన, ఇవి పెసల సంస్కృతనామములు. హిందీ—మూంగ్.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ముద్గో రూక్షో లఘుర్గ్రాహీ కఫపిత్తహరో హిమః।
స్వాదుః స్వల్పానిలో నేత్ర్యో జ్వరఘ్నో వనజస్తథా॥

పెసలు రూక్షముగ, శీతలముగ, మలబద్ధముగ, కఫమును, పిత్తమును హరించునవిగ, తేలిక ముగ, మధురముగ, స్వల్పవాతముగ, నేత్రములకు హితవుగ, జ్వరమును హరించునవిగా యుండును, అడవి పెసలుకూడ ఇదేగుణములు కలవు.

పెసలభేదము భావప్రకాశ.

శ్లో॥ ముద్గో బహువిధః శ్యామో హరితః పీతకస్తథా।
శ్వేతో రక్తశ్చ తేషాం తు పూర్వపూర్వో లఘుః స్మృతః॥
సుశ్రుతేన పునః ప్రోక్తో హరితః ప్రవరో గుణైః।
చరకాది భిరప్యుక్తమ ఏవగుణాధికః॥

పెసలు నీలి, ఆకుపచ్చ, పసుపుపచ్చ, తెలుపు, ఎరుపు, రంగులభేదములచేతను, అనేకవిధములైనవి ఇవి చివరనుండి మొదటి వరకొకదానికన్న నొకటి తేలికయ్యినవి. (మొదటిది అతితేలిక, తరువాతవి క్రమానుసారము గురువులనియర్థము) ఆకుపచ్చపెసలు అన్నిటిలో అధికగుణములుకలవని సుశ్రుతుడు చెప్పుచున్నాడు. చరకాదులు కూడా పెసలలో ఆకుపచ్చవి శ్రేష్ఠములని చెప్పుచున్నారు.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ కృష్ణముద్గ మహాముద్గ గౌరాహరిత పీతకాః।
శ్వేతా రక్తాశ్చ నిర్దిష్టా లఘువః పూర్వపూర్వతః॥
ప్రధానా హరితాస్తత్ర వన్యముద్గాస్తు ముద్గవత్।
ముద్గః కషాయో మధురః కఫపిత్తాస్రజిల్లఘుః॥
గ్రాహీ శీతః కటుః పాకే చక్షుష్యో నాతివాతలః॥

నల్లపెసలు, పెద్దపెసలు, (అరుణరంగుపెసలు గౌరరంగుపెసలు, పచ్చరంగుపెసలు, పసుపురంగుపెసలు, తెలుపురంగుపెసలు, ఎరుపురంగుపెసలు, ఇట్లు అనేకవిధములయినవి వీనిలో చివరనుండి మొదటికి వరుసగనొకదానికన్న మరియొకటి తేలికయ్యినవి. (మొదటిది అతితేలిక, తరువాతవి ఒకదాని



కన్నను, మరియొకటి గురువు) వీని యన్నిటిలోను, ఆకుపచ్చరంగుపెసలు, ప్రధానమైనవి. [illegible] అడవిపెసలు, పెసలకుసమముగ [illegible]. పెసలు, వగరుగను, మధురముగను, కఫపిత్త, రక్తదోషములు జయించునవిగను, మలబద్ధముగను, శీతలముగను, నేత్రములకు హితకరముగను, [illegible] యుండును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ ముద్గః కషాయో మధురః పిత్తదాహాతిసారజిత్।
ప్రమేహశమనో [illegible] రక్తపైత్త్య నిలాపహః॥

పెసలు వగరుగను, మధురముగ యుండును. మరియు పిత్త, తాప, అతిసార, ప్రమేహముల శమింపచేయును. శుక్లవృద్ధి కలిగించును, రక్తపైత్త్యమును, వాతమును హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ముద్గఃపిత్తకఫాపహో [illegible] కంఠామయఘ్నో లఘుః। పథ్యోవాత వికర్షణస్తు తథానేత్ర్యో మయే సర్వదా। నైవాధ్మానకరస్తథా నిలహరో మందానలే శస్యతే। భక్ష్యానామపి చోత్తమః స్వరకరో మూత్రామయచ్ఛేదనః॥

పెసలు పిత్తమును, కఫమును హరించునవి. వ్రణమును హరించునవి. కంఠరోగములకు శాంతపరచునవి. తేలికయ్యినవి, మరియు వాతరక్తవ్యాధికి, కృమివ్యాధికి, నేత్రవ్యాధుల కన్నింటికి, పథ్యకరమైనవి, కడుపుబ్బరము చేయునవికావు, వాతమును కలిగించునవికావు, అగ్నిమాంద్యమును పోగొట్టునవి, భోజనమునకు ఉత్తమమయ్యినవి, స్వరమునకు హితకరమైనవి, మూత్రరోగములను ఛేదించునవియైయున్నవి.

నల్లపెసల పేర్లు.

శ్లో॥ కృష్ణముద్గస్తు వాసంతో మాధవశ్చ సురాష్ట్రజః॥

కృష్ణముద్గ, వాసంత, మాధవ, సురాష్ట్రజ, ఇవి నల్లపెసల సంస్కృతనామములు. హిందీ—కాలామూంగ్.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కృష్ణముద్గ స్త్రిదోషఘ్నో మధురో వాతనాశనః।
లఘుశ్చ దీపనః పథ్యో బలవీర్యాంగపుష్టిదః॥

నల్లపెసలు త్రిదోషములను హరించునవి, మధురమైనవి, వాతమును నాశముచేయునవి, తేలికయ్యినవి, జఠరదీప్తికరమైనవి, పథ్యకరమైనవి, బలమును, వీర్యమును, శరీరపుష్టిని కలిగించునవియై యున్నవి.

పచ్చపెసల పేర్లు.

శ్లో॥ శారదస్తు హరిన్ముద్గో ధూసరోఽప్యథ శారదః॥

శారద, హరిన్ముద్గ, ఈ రెండును, పచ్చపెసల సంస్కృతనామములు. ధూసర, శారద, ఈ రెండును, ధూసరరంగు పెసల సంస్కృతనామములు.

పచ్చపెసల గుణము రాజనిఘంటు.

శ్లో॥ హారిన్ముద్గః కషాయస్స్యా న్మధురః కఫపిత్తహృత్ ।
రక్తదాహాస్రి మదహృచ్చ శీతలో లఘుదీపనః ॥

పచ్చపెసలు వగరుగ, మధురముగ యుండును. కఫమును, పిత్తమును హరించును. రక్తదోషములను, మూత్రవ్యాధులను నశింపజేయును. మరియు శీతలమైనవి, తేలికైనవి, జఠరదీప్తిని కల్గించునవి.

ధూసరపెసల గుణము రాజనిఘంటు.

శ్లో॥ తద్వచ్చ ధూసరోముద్గో రసవీర్యా దిభిస్స్మృతః ।
కషాయో మధురోరుచ్యః పిత్తవాత విబంధకృత్ ॥

ధూసరరంగు పెసలు రసవీర్యాదులయందు పచ్చపెసలకు సమానమైనవి. వగరుగను, మధురముగను, రుచికరముగను యుండును. మరియు పిత్తమును, వాతమును, మలబద్ధమును చేయును.

అడవిపెసల పేర్లు.

శ్లో॥ మకుష్ఠకో మకుష్ఠశ్చ వనముద్గః కృమిలకః ।
అమృతో రణ్యముద్గశ్చ వల్లీ ముద్గశ్చకీర్తితః ॥

మకుష్ఠక, మకుష్ఠ, వనముద్గ, కృమిలక, అమృత, అరణ్యముద్గ, వల్లీముద్గ, (మకుష్ఠక, మకుష్ఠ, మయష్ఠ, మయష్ఠక, రాజముద్గ, వనక, నిగూఢక, వరీవక, ఖండి, ముద్గష్ఠ, ముద్గష్ఠక, మయుష్టక, మకుష్ఠ, మయుష్ఠ, కాంక్షీకా, వనజా, ఇవి అడవిపెసర సంస్కృతనామములు. హిందీ—మోఠా.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మకుష్ఠో వాతలోగ్రాహీ కఫపిత్త హరోలఘుః ।
వహ్నిజి న్మధురఃపాకే కృమికృ జ్జ్వరనాశనః ॥

అడవిపెసలు వాతకరమైనవి, మలబద్ధము చేయునవి, కఫమును, పిత్తమును హరించునవి. తేలికైనవి, జఠరమును జయించునవి, మధురపక్వముగలవి, కృమిని కలిగించునవి, జ్వరమును నాశము చేయునవి.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మకుష్ఠకః కషాయస్స్యా న్మధురో రక్తపిత్తజిత్ ।
జ్వరదాహ హరఃపథ్యో రుచికృత్సర్వ దోషహృత్ ॥

అడవిపెసలు వగరుగ, మధురముగ యుండును. మరియు రక్తపిత్తమును, జ్వరమును, తాపమును హరించును. పథ్యకరమైనవి, రుచినికలిగించునవి, సమస్తదోషములను పోగొట్టునవి.

మరియు శాలిగ్రామనిఘంటు.

శ్లో॥ సరక్తపిత్త కఫవాతహంతా చోష్ణః కషాయో మధురః ప్రదిష్టః ।
గ్రాహీ సుశీతోగుదకీల గుల్మాన్ మకుష్ఠకః సర్వగదాన్నిహంతి ॥

అడవిపెసలు రక్తపిత్త, కఫ, వాతములను హరించునవి. వేడిగలవి, వగరుగలవి, మధురమైనవి, మలబద్ధకరమైనవి, శీతలమైనవి, గుదకీలను, గుల్మమును, సమస్తరోగములను పోగొట్టును.



పప్పుగుణము ద్రవ్యగుణనిఘంటు.

శ్లో॥ మకుష్ఠసూపోల్పబలః పాచనో దీపనో లఘుః ।
చక్షుష్యో బృంహణో వృష్యః పిత్తశ్లేష్మాస్రరోగజిత్ ॥

అడవిపెసరపప్పు స్వల్పబలముగలదిగ, పాచనకారిగ, జఠరదీపనముగ, తేలికగ, నేత్రములకుహితవుగ, పుష్టికారిగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును హరింపజేయును.

వివరణము.

పెసలు నలుపు, ఆకుపచ్చ, మొదలగు రంగులభేదములచేతను, అనేకవిధములుగా యుండును. పెసరమొక్కజాతిచెట్టు కొమ్మలను, ఆకులను స్వల్పమాగుయుండును. ఆకులు కొనలుగలిగి సంద్రముగాయుండును. దీనికి కెలలాగు కాడపెకలి పచ్చనిపూలుపూచి రెండంగుళములుపొడవు, నూలుబాపు యుండుకాయలు కాచును. కాయలో అయిదుబీజములుండును. బీజములు మాత్రము రంగుల భేదములను బొందియుండును. పచ్చపెసలు, వర్షఋతువునందు ఫలించునవి, శీతఋతువునందు పైరుగ ఫలించునవి రెండువిధములుగా యుండును. పైరుగఫలించునవి శ్రేష్ఠమైనవి. అడవిపెసరచెట్టుకూడా పైవానివలెనేయుండి కాయలు, బీజములు, కొంచము పెద్దవిగాయుండును.

పిల్లిపెసరయనునదియొకటి కాదగు ఆకులు నూగులేకసన్నని తీగెలతో వ్యాపించి సన్నని పచ్చని పెసరపూలవంటి పూలుపూచి, పెసరకాయలవంటి అతిసన్నని కాయలుకాచి, సన్ననిబీజములుండును. దీనిలో కొంచెము పెద్దవి, చిన్నవి రెండుభేదములుగాయుండును. దీని పైరుచేసి పశువులమేతకుపయోగింతురు. ఇదియు కారుపెసరకన్న కొంచము తక్కువగుణములుగలదై యుండును. పెసరజాతులన్నియు సర్వత్రాయుండును. పెసలు, బీజప్రధానమైనవి. పిల్లిపెసర సర్వాంగోపయోగమైనది. పశ్వు భక్షించెదరు.

కారుపెసరపేర్లు.

శ్లో॥ ముద్గపర్ణీ క్షుద్రసహా కాకముద్గావసాధికా ।
సింహీ మార్జారగంధీచ సూర్పపర్ణీ సుముద్గకా ॥

ముద్గపర్ణీ, క్షుద్రసహా, కాకముద్గా, వసాధికా, సింహీ, మార్జారగంధి, సూర్పపర్ణీ, సుముద్గః, (వనజా, శృంగిణీ, దాలి, తిక్తహారి, మంజరీ, కాకపర్ణీ, సూర్యపర్ణీ, అల్పికా, సహా, మార్జారగంధికా, శింబీపర్ణిక, సింహీపర్ణి, శింబీ, రింగిణీ, హ్రస్వా, కురంగికా, కోగిలా, వనోద్భవా, వనముద్గా అరణ్యముద్గా, ముద్గవల్లీ, వన్యా, కరంజికా, ఇవి కారుపెసర సంస్కృతనామములు. హిందీ—ముగవన. కన్నడము — కోహెసరు. అరవము — నరిప్పయరు, ల్యాటిన్, ఫ్యాసియోలస్ ట్రిలోబేటస్
Phasiolns Trilobetns.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ముద్గపర్ణీ హిమారూక్షా తిక్తా స్వాదుశ్చశుక్రలా । చక్షుష్యాక్షతశోథఘ్నీ
గ్రాహిణీ జ్వరదాహనుత్ ॥ దోషత్రయ హారిలఘ్వీ గ్రాహ్యణ్యర్శోతిసారజిత్ ॥

కారుపెసర శీతలముగ, రూక్షముగ, చేదుగ, మధురముగ, శుక్లజనకముగ, నేత్రములకుహితవుగ, గాయమును నివారణచేయునదిగ, వాపునుహరించునదిగ, మలబద్ధకరముగ, జ్వరనాశకముగ, తా

విహారమును, త్రిదోషహారమును, చేరిగ, యుండును. మరియు ఆమవిరేచనములను, మొలలను, అతిసారమును నివారించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ ముద్గపర్ణీ హిమాశీతా వాతరక్తక్షయాపహా।
పిత్తదాహ జ్వరానాశం హంతి చక్షుష్య శుక్రవృద్ధికృత్ ॥

కాయపెసర శీతలము, నేత్రములకుహితవు, శుక్లమును వృద్ధిపొందించునదిగ యుండును. మరియు దగ్గను, వాతరక్తమును, క్షయను, పిత్తమును, తాపమును, జ్వరమును, హరింపచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ముద్గపర్ణీ హిమాశీతా వాతరక్త జ్వరాపహారేత్ । స్వాద్వీలఘ్వీ త్రిదోషఘ్నీ గ్రహణీ కృమినాశినీ ॥ అతిసార కఫార్శోఘ్నీ పిత్తనాశ కరీమతా।
రక్తస్తంభ కరాప్రోక్తా చోక్తానైదైవ్య ర్నిఘంటుకే ॥

కాయపెసర శీతలము, మధురము, చేదిగ, రక్తమును స్తంభింపచేయునదిగ, రూక్షముగ యుండును. మరియు దగ్గను, వాతరక్తమును, జ్వరమును, త్రిదోషములను, ఆమవిరేచనములను, కృముని, అతిసారమును, కఫమును, మొలలను, పిత్తమును నాశము చేయును.

ధాన్వంతరగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ముద్గపర్ణ్యాః శోఫదాహ గ్రహణ్యర్శోతి సారహృత్ ॥

కాయపెసర ధాన్యకము సంజ్ఞను, తాపమును, ఆమవిరేచనములను, మొలలను, అతిసారమును హరించును.

వివరణము.

కాయపెసర పెసరఆకులవలె చిన్నని ఆకులుగలిగి తీగగా ప్రాకి, పెసరపూవంటి పూవులు, పెసరకాయలవంటి సన్నని కాయలుకాయును. ఇది కొండకీడు ప్రాంత నల్లభూములలో అధికముగా యుండును. మరియు నల్లభూములలో తరచుగా యుండును. సర్వాంగముల నుపయోగింతురు. మాత్ర రెండుమాషములు. ఇది పర్ణీచతుష్టయములోనొకటి.

మినుముల పేర్లు.

శ్లో॥ మాషస్తు కురువిందఃస్యా ధాన్యవీరో వృషాంకురః।
మాంసలశ్చ బలాఢ్యశ్చ పిత్ర్యశ్చ పితృభోజనః ॥

మాష, కురువింద, ధాన్యవీర, వృషాంకుర, మాంసల, బలాఢ్య, పిత్ర్య, పితృభోజన, (బీజరత్న, మాషక, బలీ, మాషధాన్య, హరేణు, వసతీ, కరాళ, మాషధాన్యక, ఇవి మినుముల సంస్కృతనామములు. హిందీ—ఉడద. కన్నడము—ఉద్దు. అరవము — ఉలందు. ఆంగ్లము — కిడ్నిబీన్.
Kidney bran-Scientific (Phas Colus Radiatus)

గుణముభావప్రకాశ.

శ్లో॥ మాషోగురుః స్వాదుపాకః స్నిగ్ధోరుచ్యో నిలాపహః॥స్రంసనస్తర్పణో బల్యః శుక్రలో బృంహణఃపరః ॥ భిన్నమూత్ర మలస్తన్యో మేదః పిత్త కఫప్రదః।



గుదకీలార్దిత శ్వాస పంక్తి శూలానినాశయేత్ ॥ కఫ పిత్తకరా మాషాః కఫపిత్త కరంమధి । కఫపిత్తకరామత్స్య వృంతాకం కఫ పిత్తకృత్ ।

మినుములు గురుతరము, మధురపాక్యము, స్నిగ్ధము, రుచికరము, వాతహరము, స్రంసనము, తృప్తికరము, బలప్రదము, శుక్లవృద్ధి, పుష్టికరము, మలమూత్రములను భేదించునది, క్షీరజనకము, కొవ్వును, పిత్తమును, కఫమును, కలిగించునదిగ, యుండును. మరియు మొలలను, అర్దిత రోగమును, శ్వాసను, పంక్తిశూలను, నశింపచేయును. మినుములు, పెరుగు, చేపలు, వంకాయలు, ఈపదార్థములు సాధ్యము, కఫపిత్తములను కలిగించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ మాషఃస్నిగ్ధో బహుమలకరః శోషణః శ్లేష్మకారీ వీర్యే ఉష్ణో రుచతి కురుతే రక్తపిత్త ప్రకోపం। హన్యాద్వాతంగురుబలకరో రోచనీభక్ష్యమాణః స్వాదున్నిత్యం శ్రమసుఖనశాం సేవనీయోనరాణాం ॥

మినుములు స్నిగ్ధమైనవి. అధికమలప్రదమైనవి, శోషకరమైనవి, కఫజనకమైనవి, ఉష్ణవీర్యముగలవి. శీఘ్రముగా రక్తపిత్తమును ప్రకోపింపచేయునవి, వాతహరమైనవి, బలమును కలిగించునవి. రుచిదమైనవి. మధురమైనవి. మరియు శ్రమచేసి, (అనగా, శరీరములయొత్తుట్లు పనులుచేసి, సుఖము చుభునజులు. మినుములను భక్షించవలెను.

మరియుహారీతసంహిత.

శ్లో॥ స్నిగ్ధోభవృష్యో మధురశ్చబల్యో మరుత్కృశానాం పరిబృంహణశ్చ।
పాకేల్పమోష్ణో విదితో హిమశ్చమాషోభహృద్యః కథితోనరైశ్చ ॥

మినుములు స్నిగ్ధము, ధాతువృద్ధిగ, మధురము, బలప్రదము, వాతజనకము, కఫప్రదము, అమ్లపక్వము, వేడిగ, శీతలముగ తోచును, మనఃప్రియముగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కషాయభావాన్న పురీషభేదీ సమూత్రలో నైవ కఫస్యకర్తా।
స్వాదుర్విపాకే మధురోలసాంద్రః సంతర్పణః స్తన్యరుచి ప్రదశ్చ।

మినుములు వగరుగలవగుటచేతను, మలభేదకమును, మూత్రజనకమును, కఫప్రదమునకాపు మధురపక్వమైనవి. మధురమైనవి, సాంద్రమైనవి. తృప్తికరమైనవి, స్తన్యజనకమైనవి. రుచిప్రదమైనవి, గాయున్నవి.

మరియు వాగ్భటము.

శ్లో॥ మాషః స్నిగ్ధో బలశ్లేష్మమల పిత్తకరః సరః।
గుర్వుష్ణో నిలహాస్వాదుః శుక్రవృద్ధివిరేకకృత్ ॥

మినుములు స్నిగ్ధము, బలకరము, కఫప్రదము, మలజనకము, పిత్తకారిగ, సారకముగ, గురుకరము, వేడిగ, వాతహరము, మధురము. శుక్లవృద్ధిగ, శుక్లవిరేచనకారిగ యుండును.

మరియు చరకసంహిత.

శ్లో॥ వృష్యఃపరం వాతహరం స్నిగ్ధోష్ణ మధురోగురుః।
బల్యోబహుమలః పుంస్త్వం మాషం శీఘ్రంబదాతిచ ॥

మినుములు అధికధాతువృద్ధిగ, వాతహరముగ, స్నిగ్ధముగ, వేడిగ, మధురముగ, గురుత్వముగ, బలప్రదముగ, అధికమలకారిగ, శీఘ్రముగ, శుక్రస్తంభనము గలిగించునదిగ యుండును.

## వివరణము.

మినుములనుభూమిని సర్వత్రా పైరుచేసి పండింతురు. కొమ్మలను, ఆకులను, కాయలను గలదియుండును. ఆకులు నలుపురంగుగా యుండును. కాయలు నలుపురంగుగా, నూలులాంటి అంకురసూక్ష్మరోమములుండును. కాయయందుగల్గు, అయిదు బీజములుండును. ఇది బీజప్రధానమైనది. సర్వత్రా ప్రసిద్ధి గలది.

## కారుమినుముపేర్లు.

శ్లో॥ మాషపర్ణీ సూర్యపర్ణీ కృష్ణవృంతా మహాసహా।
ఆర్ద్రిమాషా సింహవిన్నా హంసమాషాచపుచ్ఛికా॥

మాషపర్ణి, సూర్యపర్ణీ, కృష్ణవృంత, మహాసహా, ఆర్ద్రిమాష, సింహవిన్నా, హంసమాష, పుచ్ఛికా, (మంగళా, సూర్యపర్ణీ, పాలపర్ణీ, వృద్ధిపర్ణీ, శైవశాలా, అశులోచనా, హయపుచ్ఛికా, పాండురోమశపర్ణీ, పర్ణినీ, పాండులోమశా, హయపుచ్ఛీ, ఋషిప్రోక్తా, సింహపుచ్ఛికా, సింహపుచ్ఛీ, లోమశపర్ణి, పాండులోమా, మాంసమాషా, అశ్వపుచ్ఛీ, కల్యాణీ, వజ్రమూలీ, కాలిపర్ణీ, విషాదినీ, ఆర్ద్రమృదునా, బహుఫలా, స్వయంభూ, సులభా, మసా, విశాలినికా, మూరపర్ణీ, పాంశుకా, సింహముఖీ, మాషపర్ణికా, ఇవి కారుమినుము సంస్కృతనామములు. హింది మాషవన. కన్నడము కాలోడిండు. అరవము—పేరివిడికోళ్. ల్యాటిన్—గాంజియామెటూరినుపాటనా Grangea Madras Patana; Glycine dedilis.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ మాషపర్ణీ రసేతిక్తా వృష్యా దాహజ్వరాపహా।
శుక్రవృద్ధికరీ బల్యాశీతలాపుష్టివర్ధనీ॥

కారుమినుము చేదుగ, ధాతువృద్ధిగ, తాపహరముగ, జ్వరనివారకముగ, శుక్లవృద్ధిగ, బలప్రదముగ, శీతలముగ, పుష్టికరముగ, యుండును.

## మరియుభావప్రకాశ.

శ్లో॥ మాషపర్ణీ హిమాతిక్తా రూక్షా శుక్రబలాస్రకృత్।
మధురా గ్రాహిణీ శోథ వాత పిత్తజ్వరాస్రజిత్॥

కారుమినుము శీతలముగ, చేదుగ, రూక్షముగ, శుక్లజనకముగ, కఫకరముగ, రక్తప్రదముగ, మధురముగ, మలబద్ధకారిగ, యుండును. మరియు వాపును, వాతమును, పిత్తమును, జ్వరమును, రక్తదోషమును, హరించును.

## మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ మాషపర్ణీ మహావృష్యా బృంహణీ బలవర్ణకృత్।
స్తన్య కేశహితాస్నిగ్ధా వాత పిత్తాపహాహిమా॥

కారుమినుము అధికధాతువృద్ధిగ, పుష్టికరముగ, బలప్రదముగ, శరీరకాంతి జనకముగ, స్తన్యములకు, కేశములకు హితవుగ, స్నిగ్ధముగ, వాతహరముగ, పిత్తనివారకముగ, శీతలముగ యుండును.



## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మాషపర్ణీ శుక్రవృద్ధికరా వృష్యాచ తిక్తకా। బలకాపుష్టికా శీతాహా కఫకరీమతా॥ రక్తరుజ్నాశినీ గ్రాహీ త్రిదోష జ్వరపి గ్రహా। రక్తపిత్త క్షయం కాసం వాతం శోషంచ దాహకం॥ వాతరక్తం పిత్తదోషం నాశయే దితికీర్తితం॥

కారుమినుము శుక్లవృద్ధిగ, ధాతువృద్ధిగ, చేదుగ, బలప్రదముగ, పుష్టికరముగ, శీతలముగ, రూక్షముగ, కఫజనకముగ, మలబద్ధకరముగ యుండును. మరియు రక్తదోషమును, త్రిదోషములను, జ్వరమును, పిత్తమును, రక్తపిత్తమును, క్షయరోగమును, దగ్గును, వాతమును, శోషను, తాపమును, వాతరక్తమును, పిత్తదోషమును నాశమొనర్చును.

## ధారిణకగుణము అర్క ప్రకాశ.

శ్లో॥ మాషపర్ణ్యాః శుక్రకరో వాతపిత్త జ్వరాస్రజిత్॥

కారుమినుము ధారిణకము శుక్లజనకమైనది. మరియు వాతమును, పిత్తమును, జ్వరమును, రక్తదోషమును హరించును.

## వివరణము.

కారుమినుము మినపచెట్టుకన్నను చిన్నదిగాయుండి, ఆకులుకూడా చిన్నవిగా యుండి, తీగెగా అల్లుకొని, వాగుగలిగి, మినపకాయలవలెనే నల్లనిరంగుగల కాయలుకాయును. పుష్పములు కూడా మినపచెట్టువలెనే పచ్చగాయుండును. కాయ పచ్చిగనున్నపుడులో ఆకుపచ్చగనుండి, ముదిరిన నల్లబడును. మినపగింజలకన్న చిన్నవగు ధూసరవర్ణముగ బీజములుండి రుచికి మినుములవలెనే యుండును. ఇది వర్షభూములలో విశేషముగా యుండును. మెట్టభూములలోకూడా స్వల్పముగా యుండును. ఇది శరత్కాలము అంతమునకు పండి, ఎండిపోవును. హేమంతఋతువులో కూడా పైరుచేలలో నిలచియుండును. అనంతర మనలేయుండదు. ఉపయోగమునందు సర్వాంగములు. మాత్ర రెండుమాషములు. ఇదియు పర్ణీ చతుష్టయములో నొకటి.

## అలచందల పేర్లు.

శ్లో॥ రాజమాషో మహామాష శ్చపలో దీర్ఘబీజకః।
సితమాషో నీలమాషో నృపమాషో నృపోచితః॥

రాజమాష, మహామాష, చపల, దీర్ఘబీజక, సితమాష, నీలమాష, నృపమాష, నృపోచిత, (చపల, వర్బుట, మసుత్క్యార, ద్విజసప్త, రాజమాషక, సుకుమారా, దీర్ఘశింబీ, ఇవి అలచందల సంస్కృతనామములు. హింది—లోభియా, కన్నడము—అలసందీ, తడగణి. అరవము—కారామణి.

Scientific (Vigna Catiang)

## భేదములు భావప్రకాశ.

శ్లో॥ శ్వేతోరక్త స్తథా కృష్ణ స్త్రివిధః సప్రకీర్తితః।
మహామహాం స్తేషు భవతి సవకోక్తో గుణాధికః॥

తెలుపు, ఎరుపు, నలుపు రంగుల భేదములవలన అలచందలు, మూడువిధములుగా యుండును. అలచందలలో పెద్దవిగా యుండునవి అధికగుణముగలవి.

గుణము భావప్రకాశ.

శ్లో॥ రాజమాషో గురుస్స్వాదు స్తువర స్తర్పణస్సరః ।
రూక్షో వాతకరో రుచ్యః స్తన్యభూరి బలప్రదః ॥

అలచందలు గురుకరముగ, మధురముగ, వగరుగ, తృప్తికరముగ, సారకముగ, రూక్షముగ, వాతకరముగ, రుచిప్రదముగ, క్షీరములను కలిగించునవిగ, అధిక బలప్రదముగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కఫపిత్తహరో రుచ్యో వాతకృద్బలదాయకః ॥

అలచందలు కఫపిత్తహరమైనవి, రుచిగలవి, వాతకరమైనవి, బలదాయకమైనవి.

మరియు చరకసంహిత.

శ్లో॥ రూక్షశ్చైవ కషాయశ్చ వాతలః శ్లేష్మపిత్తహా ।
విష్టంభీ చాప్యవృష్యశ్చ రాజమాషః ప్రకీర్తితః ॥

అలచందలు రూక్షముగ, వగరుగ, వాతలముగ, కఫపిత్తహరముగ, కడుపుబ్బరము చేయునవిగ, అవృష్యముగ, (ధాతువృద్ధి లేకను) యుండును.

మరియు వైద్యనిఘంటు.

శ్లో॥ రూక్షో గురుర్వృహా కృచ్ఛల కృచ్ఛలేంవీ ధాన్యాధమస్త్వమపి నాగమ
వేపమిథ్యా । హే రాజమాష తవరాజ పదం ప్రదత్తం మాషం విహాయ
విధినా తలదృష్టమేవ ॥

ఓ అలచందలారా, మీరలు రూక్షముగ, గురుకరముగ, అధిక మలమును కలిగించు స్వభావముగ, సర్వధాన్యములలో అధమమైనవిగ యుండుట. అబద్ధముగాదు, నిజాల, మిను, మాషశబ్దమును, రాజశబ్దమును చేర్చి ఇచ్చుటయాధ, మాసిద్ధ్యఫలముగాక మరేమిటి.

వివరణము.

అలచందలకు ఆకులు, పూతలు చిక్కుడును పోలియుండును. దీనిపూత తోవారంగుగా యుండును. కాయ సన్నగా, ఆరు అంగుళములవరకు పొడవుండి. పది పదిహేను గింజలుండును. గింజలు నలుపు, యెరుపు, తెలుపు మూడురకములుగా యుండును. దీనిలోనే అడుగువరకు పొడవుండు తెల్లని కాయలుకాచునవి కూడా యుండును. ఆహారముకొరకు, కూరల కుపయోగింతురు. ఇవి అన్నియు ఆంధ్రదేశమునందు విశేషముగా పైరుచేయుదురు. వీనిని బొబ్బర్లని కూడాయనెదరు.

కందుల పేర్లు.

శ్లో॥ ఆఢకీతు వరీవర్ణ్యా కరవీర భుజాతథా ।
వృత్తబీజా పీతపుష్పా శ్వేతారక్తా సితాత్రిధా ॥

ఆఢకీ, తువరీ, వర్ణ్యా, కరవీరభుజా, వృత్తబీజా, పీతపుష్పా, (మృత్స్నా, మృత్సాలక, కాక్షీ, సురాష్ట్రజ, మృత్స్నా, తువరిక, శణపుష్పక, ఇవి కందుల సంస్కృతనామములు. ఇవి తెలుపు, యెరుపు, నలుపు రంగుల భేదములచేతను మూడు విధములయ్యెను. హిందీ—అరహర, అడహర, తువర్. కన్నడము—తొగరి. Scientific (Cajanus Indicus) ఆంగ్లము. Red-gram.



గుణము హారీతసంహిత.

శ్లో॥ మధురః కషాయశ్చ స్వరక్త పిత్తంవాతం కఫంహంతి ముఖవ్రణంచ ।
గుల్మం జ్వరారోచక కాసఛర్ది హృద్రోగ మూర్చ్ఛాను హరాఢకీస్యాత్ ॥

కందులు మధురముగ, వగరుగ యుండును. మరియు రక్తపిత్తమును, వాతమును, కఫమును, ముఖవ్రణమును, గుల్మమును, జ్వరమును, అరుచిని, దగ్గును, వాంతిని, హృద్రోగమును, మూర్ఛను హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ తువర్యాతి కషాయాచ మధుః శ్లేష్మాస్రపిత్తజిత్ ।
విబంధాధ్మాన కృత్స్వాద్వీ స్వాదుపాకాల్ప వాతలా ॥
శీతలాబద్ధ విణ్మూత్రా లఘ్వీ రూక్షా ప్రకీర్తితా ॥

కందులు అధికవగరుగ, మలబద్ధకరముగ, కడుపుబ్బరముగ, మధురముగ, మధురపాకముగ, స్వల్పవాతముగ, శీతలముగ, మలమూత్రములు బంధించునవిగ, తేలికగ, రూక్షముగ యుండును. మరియు కొవ్వును, కఫమును, రక్తదోషమును, పిత్తమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఆఢకీ తువరారూక్షా మధురా శీతలాలఘుః ।
గ్రాహిణీవాత జననీవర్ణ్యా పిత్తకఫాస్రజిత్ ॥

కందులు వగరుగ, రూక్షముగ, మధురముగ, శీతలముగ, తేలికగ, మలబద్ధకరముగ, వాతజనకముగ, శరీరకాంతికారముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును శమింపజేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆఢకీ మధురాకించి ద్వాతలాచ కషాయకా । గుర్వీరుచ్యా గ్రాహిణీచ
రూక్షావర్ణ్యాచ శీతలా ॥ కఫపిత్త జ్వరవిష రక్తరుగ్గుల్మ వాతనుత్ । ఆర్శో
నాశకరా ప్రోక్తా ఘృతయుక్తాచ వాతహా ॥ కఫపిత్త హరాలేపైః స్నే
హైశ్శ్మేద కఫాపహా । తువరీ దాలికావధ్యా కించిద్వాత కరామతా ॥ కృ
మిత్రిదోష శమనీ ఘృతయుక్తా త్రిదోషహా ॥

కందులు మధురముగ, స్వల్పవాతముగ, వగరుగ, గురుకరముగ, రుచికరముగ, మలబద్ధముగ, రూక్షముగ, శరీర కాంతికారకముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, విషమును, రక్తదోషమును, గుల్మమును, వాతమును, మొలలను నాశము చేయును.

కందులతో ఘృతమునుచేర్చి సేవించిన వాతమును, లేపముచేసిన కఫపిత్తములను, కాచిన కొవ్వును, కఫమును హరించును.

కందిపప్పు పథ్యకరముగ, స్వల్పవాతకరముగ యుండును. మరియు కృమిని, త్రిదోషములను శమింపచేయును. ఘృతయుక్తమైన కందిపప్పు త్రిదోషములను హరించును.

తెల్ల కందులగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతాతు తువరీరుచ్యా వాతపిత్త ప్రకోపదా।
అమ్లపిత్తకరా గ్రాహిహృద్యా పథ్యా ధ్మానకారిణీ॥

తెల్లకందులు రుచికరముగ, వాతపిత్తప్రకోపనముగ, అమ్లపిత్తకరముగ, మలబద్ధకరముగ, ఆధ్మానకరముగ, కడుపుబ్బరమును కలిగించునదిగ యుండును.

యెఱ్ఱకందులగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తాతు తువరీరుచ్యా బల్యాపథ్యా జ్వరాపహా।
పిత్తసంతాపాది నానారోగ నాశకరీమతా॥

యెఱ్ఱకందులు రుచికరముగ, బలప్రదముగ, పథ్యకారిగ యుండును. మరియు జ్వరమును, పిత్తమును, తాపము మొదలగు సమస్తరోగములను నాశము చేయును.

నల్ల కందులగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణాతు తువరీబల్యా చాగ్నిదీప్తి కరామతా।
పిత్తదాహ ప్రశమనీ ఋషిభిః పరికీర్తితా॥

నల్లకందులు బలకరముగ, జఠరదీపనముగ యుండును. మరియు పిత్తమును, తాపమును శమింపజేయును.

వివరణము.

కందిచెట్టు మూడుగజముల యెత్తువఱకు పెరుగును. శాలా కొమ్మలువేసి గుబురుగా యుండును. పచ్చని పూలుపూయును, గుండ్రముగా రెండంగుళముల పొడవుగల కాయలుకాయును, ఇది ప్రోటుకంది. ఎఱ్ఱకంది, పెద్దకంది మొదలగు నామములచే దేశభేదము ననుసరించి చాలా భేదములుగా, భరతఖండమందంతటను పైరగుచున్నది.

శనగల పేర్లు.

శ్లో॥ చణస్తు హరిమంథః స్యా ద్వాజిమంథశ్చ కందుకః।
బాలభోజ్యో వాజిభక్షశ్చణకః జీవనశ్చనః॥

చణ, హరిమంథ, వాజిమంథ, కందుక, బాలభోజ్య, వాజిభక్ష, చణక, జీవన, (సకలప్రియ, హరిమంథక, హరిమంథజ, సుగంధ, కృష్ణచంచుక, కంచుకీ, బాలహైషిజ్య, ఇవి శనగల సంస్కృతనామములు. హిందీ—చనే, చనా. కన్నడము—కడలె. అరవము—కడలై. Scientific (Cicer arietinum) ఇంగ్లీషు. Bengal-gram.

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ చణకః శీతలో రూక్షః రక్తపిత్త కఫాపహః।
లఘుః కషాయో విష్టంభీ వాతలః కుష్ఠనాశనః॥

శనగలు శీతలముగ, రూక్షముగ, రక్తపిత్తహరముగ, కఫనివారకముగ, తేలికగ, వగరుగ, కడుపుబ్బరముగ, వాతజనకముగ, కుష్ఠను నాశముచేయునదిగ యుండును.



మరియు హారీతసంహిత.

శ్లో॥ రక్తేకఫే పీనసకేతు కంఠరోగాననయే వాతదుష్టే సపిత్తే।
శీతః ప్రతిశ్యాయ కృమీన్నిహంతి శుష్కః స్తరార్ధశ్చణకః ప్రశస్తః॥

రొండుశనగలు, పచ్చిశనగలు తినుట, రక్తవికారమును, కఫమును, పీనసరోగమును, కంఠరోగమును, గళరోగమును, వాతరోగమును, పిత్తమును, శైత్యకారమును, కృములను హరించుటకుండు ప్రశస్తమైనవి. మరియు శీతలమైనవి.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ చణకో మధురో రూక్షో మహాజడ్యాత పిత్తకృత్।
దీప్తివర్ణకరో బల్యో రుచ్యశ్చాధ్మానకారకః॥

శనగలు మధురముగ, రూక్షముగ, ప్రమేహహరముగ, వాతప్రదముగ, పిత్తజనకముగ, దీప్తిగ, శరీరకాంతికరముగ, బలదాయకముగ, రుచికరముగ, కడుపుబ్బరమును కలిగించునదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ చణకో వాతలః శీతః కఫాసృక్పిత్త పుంస్త్వనుత్॥

శనగలు వాతకరముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, రక్తదోషమును, పిత్తమును, పుంస్త్వమును హరించును. ఇది చేరశనగలగుణము.

మరియు భావప్రకాశ.

శ్లో॥ చణకః శీతలో రూక్షః పిత్తరక్త కఫాపహః। లఘుః కషాయో విష్టంభీ
వాతలో జ్వరనాశనః॥ సచాంగారేణ సంభృష్ట స్తైలభృష్టశ్చ తద్గుణః।
ఆర్ద్రభృష్టో బలకరో రోచనశ్చ ప్రకీర్తితః॥ శుష్కభృష్టో తిరూక్షశ్చ
వాతకుష్ఠ ప్రకోపణః। స్విన్నః పిత్తకఫౌ హన్యాత్సూపః క్షోభకరో మ
తః॥ ఆర్ద్రోతి కోమలో రుచ్యః పిత్తశుక్ర హరోహిమః। కషాయో వా
తలో గ్రాహీ కఫపిత్త హరో లఘుః॥

శనగలు శీతలముగ, రూక్షముగ, తేలికగ, వగరుగ, కడుపుబ్బరముగ, వాతకారకముగ యుండును. మరియు పిత్తమును, రక్తవికారమును, కఫమును, జ్వరమును నాశముచేయును. అగ్నిచే కనుగాని, తైలముచేతనుగాని వేయించినశనగలు పైగుణములనే కలిగియుండును. వేయించిన పచ్చిశనగలు, బలకరముగ, రుచికరముగ యుండును. వేయించిన రొండుశనగలు, అతిరూక్షముగ, వాతమును, కుష్ఠమును, ప్రకోపింపజేయునదిగ యుండును. ఉడికించినశనగలు, (శనగగుగ్గిళ్ళు) పిత్తమును, కఫమును హరించును. శనగపప్పు క్షోభముకలిగించును, పచ్చిశనగలు, అతికోమలముగ, రుచికరముగ, పిత్తమును, శుక్లమును హరించునదిగ, శీతలముగ, వగరుగ, వాతకరముగ, మలబద్ధకరముగ, కఫపిత్తహరముగ, తేలికగ యుండును.

పచ్చిశనగలగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆమస్తుణః శీతలరుచ్యకారీ సంతర్పణో దాహతృషాపహారీ।
గాల్యోక్షరీ శోషవినాశకారీ కషాయ ఈషత్కటు వీర్యకారీ॥

పచ్చిశనగలు శీతలముగ, రుచికరముగ, తృప్తికరముగ, తాపమును, పిపాసను హరించునవిగ, గాల్యముగ, మూత్రకృచ్ఛ్రనివారకముగ, శోషవినాశకముగ, వగరుగ, కొంచముకారముగ, వీర్యజనకముగ యుండును.

వేయించిన శనగలగుణము రాజనిఘంటు.

శ్లో॥ భృష్టస్తు చణకో రుచ్యో వాతఘ్నో రక్తదోషకృత్।
వీర్యోష్ణో లఘుశ్చైవ కఫశైత్యాపహారకః॥

బాగుగా వేయించినశనగలు రుచికరముగ, వాతహరముగ, రక్తదోషజనకముగ, ఉష్ణవీర్యముగ, తేలికగ యుండును. మరియు కఫమును, శైత్యమును హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వినాజలేన భృష్టాశ్చాతి రూక్షాశ్చ వాతలాః।
కుష్ఠప్రవర్ధనాః ప్రోక్తా గుణాస్త్వన్యేతు పూర్వవత్॥

నీరులేకుండా (నానవేయకుండా) వేయించినశనగలు, అతిరూక్షముగ, వాతకరముగ, కుష్ఠమును వృద్ధిచేయునవిగ యుండును. తక్కిన పైవానిగుణములు గలిగియుండును.

నల్లశనగలగుణము రాజనిఘంటు.

శ్లో॥ కృష్ణస్తు చణకః శీతో మధురః కాసపిత్తహృత్।
పిత్తాతిసార శ్వాసఘ్నో బల్యశ్చైవ రసాయనః॥

నల్లశనగలు శీతలముగ, మధురముగ, బలకరముగ, ఆయురారోగ్యముల నిచ్చునవిగ యుండును. మరియు దగ్గును, పిత్తమును, పిత్తాతిసారమును, శ్వాసను హరించును.

గౌరవర్ణ శనగలగుణము రాజనిఘంటు.

శ్లో॥ చణోగౌరస్తు మధురో బలకృద్రోచనః పరః॥

గౌరవర్ణముగాయుండు శనగలు మధురముగ, బలజనకముగ, రుచికరముగ యుండును.

తెల్లశనగలగుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతో వాతకరో రుచ్యః పిత్తఘ్నః శిశిరో గురుః॥

తెల్లశనగలు వాతకరముగ, రుచికరముగ, పిత్తహరముగ, శీతలముగ, గురుకరముగ యుండును.

శనగఆకు కూరగుణము భావప్రకాశ.

శ్లో॥ రుచ్యం శణకశాకం స్యాద్దుర్జరం కఫవాతకృత్।
అమ్లం విష్టంభజనకః పిత్తనుద్దంత శోధహృత్॥

శనగఆకుకూర రుచికరముగ, కఠినముగ జీర్ణమగునదిగ, కఫవాతజనకముగ, పులుపుగ, మలబద్ధకరముగ యుండును. మరియు పిత్తమును, దంతమూలమందలి వాపును హరించును.



శనగపులుసుగుణము భావప్రకాశ.

శ్లో॥ చణకామ్లక మత్యుష్ణం దీపనం దంతహర్షణం।
లవణానురసం రుచ్యం శూలాజీర్ణ విబంధనుత్॥

శనగపులుసు అతిఉష్ణమైనదిగ, జఠరదీపనముగ, దంతహర్షణముగ, లవణరసముగ, రుచికరముగ యుండును. మరియు శూలను, అజీర్ణమును, మలబద్ధమును నివారణచేయును.

వివరణము.

శనగ క్షుపజాతిచెట్టు. దీనిఆకులు సన్నపల్లేరు ఆకులవలె యుండి, పులుపుగాయుండును. దీని శీతకాలమందు పంటచేలయందు మైరుచేసి పండించెదరు. ఇది పచ్చని పూలుపూచి, చిన్నవేరుశనగ కాయవంటి ఆకారముగల కాయకాచి, కొమ్మలనిండుగ వ్రేలాడుచుండును. దీని ముదురుకాయలను, కాల్చి, వలచితినిన అమితరుచి గలిగియుండును. ఇది సర్వత్రా దొరకును.

ఈచేనుమీదను రాత్రిపూట, సన్నని మురికిలేని వస్త్రమును పరచి, ఉదయమునకది పిండిన నీరుకారును. అది అమితపులుపుగా యుండును. రాత్రి చేనుమీద వస్త్రముకప్పకుండా, ఉదయమునకే, మురికిలేని, సన్నని వస్త్రమును, మంచుచేనిండియుండిన చేనుమీదను పరచుచు, వస్త్రము తడసినాకే పిండుచూ, తిరిగి మిగిలినచోట్లను, పరచి తడిపి పిండుచూ, నీరుపిండుదురు, ఇది మరియొకవిధము. ఈరెండువిధముల తీసిన నీరు అమితపులుపు గలిగియుండును. దీనినే శనగపులుసనెదరు.

ఉదయమునకే పైప్రకారము వస్త్రమును తడిపి, పిండించి, తిరిగి ఆవస్త్రమునే, తిరిగి చేనుమీద తడుపుచూ, ఈప్రకారము ఇరువది యొకమారుచేసి, ఆవస్త్రమును, స్వచ్ఛమైన నీటిలో కడగి తేరనిచ్చి పైనీరు పారబోసి. అడుగున నక్షత్రమువలె క్షారము పేరుకొనును, దానికి శనగక్షారమని పేరు, ఈక్షారము శనగపులుసువంటి రుచులు, గుణములు గలదై యుండును.

బటానీల పేర్లు.

శ్లో॥ కలాయో వర్తులః ప్రోక్తః సతీనశ్చ హరేణుకః।
ఖండికః ముండచణకో సతీలో అతివర్తులః॥

కలాయ, వర్తుల, సతీన, హరేణుక, ఖండిక, ముండచణక, సతీల, అతివర్తుల, (హరేణు రేణుక, సతీనక, త్రిపుట, శమన, నీలక, వాలిక, కంటీ, అమలక, శారిసన, క్షుద్రఖండిక, ఇవి బటానీల సంస్కృతనామములు. హిందీ—మటరు, కేరావ. కన్నడము—వట్టకడలె, వటాణి. అరవము—పటాణి. ఇంగ్లీషు—Peas-Scientific·)Pisums-atirum.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కలాయః మధురో వాతం పిత్తదాహ కఫాపహః।
రుచిపుష్టిప్రదః శీతః కషాయ శ్చామదోషకృత్॥

బటానీలు వాతకరముగ, రుచిప్రదముగ, పుష్టిదాయకముగ, శీతలముగ, వగరుగ, ఆమదోషజనకముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, కఫమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కలాయో మధురః స్వాదుః పాకేరూక్షశ్చ శీతలః॥

బటానీలు మధురముగ, మధురపక్వముగ, రూక్షముగ, శీతలముగ యుండును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ కలాయః కఫపిత్తఘ్నో గ్రాహీ శీతోతి వాతలః।
త్రిపుటోపి గుణైరేవం తచ్ఛాకం కఫపిత్తజిత్ ॥

బటానీలు మలబద్ధకరముగ, శీతలముగ, అమితవాతముగ, లంకలనంటి గుణముగలదిగ యుం డును. మరియు కఫమును, పిత్తమును హరించును. బటానీచెట్టు ఆకుకూర, కఫపిత్తహరమైనది.

మరియు హారీతసంహిత.

శ్లో॥ కించిత్కషాయ మధురాః ప్రదిష్టా రక్తప్రశాంతి జనయంతి బల్యాః।
కించిత్సవాతం వినిఘ్నంతి పిత్తం కలాయకా ముద్గ సమానరూపాః ॥

బటానీలు కొంచమువగరుగ, మధురముగ, రక్తవికారమును శాంతిపరచునదిగ, బలప్రద ముగ, స్వల్పవాతముగ, పిత్తహరముగ, పెసలను సమానరూపముగ యుండును.

చిన్నబటానీల పేర్లు.

శ్లో॥ వర్తులస్తు సతీనఃస్యాత్ హరేణుః స్వల్పవర్తులః ॥

వర్తుల, సతీన, హరేణు, స్వల్పవర్తుల, ఇవి చిన్న బటానీల సంస్కృతనామములు.

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ వర్తులః శీతలోగ్రాహీ కఫపిత్త హరోలఘుః।
విపాకే మధురోరూక్షో హరేణుః తద్గుణఃస్మృతః ॥

చిన్నబటానీలు శీతలముగ, మలబద్ధముగ, కఫపిత్తహరముగ, తేలికగ, మధురపక్వముగ, రూక్షముగ యుండును. పెద్దబటానీలకు కూడా ఈగుణములే కలవు.

వివరణము.

బటానీచెట్లు గజమెత్తువరకు పెరుగును, ప్రుల్లనుపాతిన దానినాశ్రయించి పెరుగును. చె ట్టు తెల్లరంగుగా యుండును. ఆకులు, గుండ్రముగాకొన్ని, కొంచము కోలగాకొన్ని, బూడిదెరంగు గలిగియుండును. కణుపున రెండు ఆకులుండును, వకరెమ్మకు ఆరు ఆకులుండును. కొమ్మ కొంతవ ఱకు పెరిగినవెనుక చివర అయిదు ఆరుగణుపుల దిగువునుండి ప్రతికణుపునుండి పూగలవైలువెడలి తెల్ల ని పూలుపూచి పువ్వువెనుక, పులవకాయను, 9, 10, కెట్లు అధికముగా నుండును, పులవకాయ ఆకార ముగల కాయకాచును. కాయయందు, ఆరుబీజములవరకు యుండును. దీనిని సైరుచేసి పండింతురు.

లంకల పేర్లు.

శ్లో॥ లంకా కరాలా త్రిపుటా కాండికా రూక్షణాత్మికా।
కరటా ఖండికా శ్చైవచండికా క్షుద్రఘంటికా॥

లంకా, కరాలా, త్రిపుటా, కాండికా, రూక్షణాత్మికా, కరటా, ఖండికా, చండికా, క్షుద్రఘంటికా, (ఘంటికా, కలాయ, ఇవి లంకల సంస్కృతనామములు. హిందీ—ఖేసారీ, ఖస్సా. కన్నడము—లంకా.

గుణము భావప్రకాశ.

శ్లో॥ త్రిపుటో మధుర స్తిక్తస్తువరో రూక్షణోభృశం। కఫపిత్త హరోరుచ్యో
గ్రాహకః శీతల స్తథా॥ కింతు ఖంజత్వ పంగుత్వ కారీవాతాతి కోపనః॥



లంకలు మధురముగ, చేదుగ, వగరుగ, అమితరూక్షముగ, కఫపిత్తహరముగ, రుచికరము గ, మలబద్ధకరముగ, శీతలముగ యుండును. మరియు ఖంజవాతకరముగ, కుంగువాతప్రదముగ, అమిత వాతప్రకోపకారిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ లంకారుచ్యా హిమాగ్రాహ్యా పిత్తఘ్నావాత కృద్గురుః ॥

లంకలు రుచికరముగ, శీతలముగ, గ్రాహ్యముగ, పిత్తహరముగ, వాతజనకముగ, గురుతర ముగ యుండును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ రూక్షోవిశోషీ మధురః ప్రదిష్టః స్నాయుం కరోత్య స్థిగతం బలిష్టం।
శూలవిబంధ భ్రమశోషకర్తా దాహార్శహృద్రోగ వికారకారీ ॥

లంకలు రూక్షముగ, శోషకరముగ, మధురముగ, నరములను, ఎముకలను, బలమునుకలి గించునదిగ, మరియు శూలను, మలబద్ధమును, భ్రమను, తాపమును, మొలలరోగమును, హృ ద్రోగమును, కలిగించునదై యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లంకాస్తు శీతలోరుచ్యో మధురో వాతకారకః। గురుశ్చ తువరోరూక్షః
కఫపిత్త వినాశకః॥ వృషభాణాం హితఃప్రోక్తః పర్ణశాకాతు వాతలా।
రుచ్యాపిత్త కఫానాంతు హననీ పరికీర్తితా ॥

లంకలు శీతలముగ, రుచికరముగ, మధురముగ, వాతకరముగ, గురుతరముగ, వగరుగ, రూ క్షముగ, కఫపిత్తహరముగ, ఎద్దులకు హితవుగ యుండును. ఆకుకూర, వాతలముగ, రుచికరముగ, పి త్తమును, కఫమును హరించునదిగ యుండును.

వివరణము.

ఇది తృణజాతిచెట్టు ఆకులు సన్నగాయుండును. ఎదురుపూదా రేకులుగల పూలు పూ యును. దీని కాయయందలి బీజములు గోగింజలవలె ఘనచతురంగుగా, ఖల్ల వరుపుగాయుండి, విసిరి నై పొట్టుతొలగించిన్ని చిన్నశనగ బద్దవలె యుండును. ఇది సైజాములోను, నల్లభూములలోను విశేష ముగాఫలించును. పప్పువండి భక్షింతురు.

చిరిశనగల పేర్లు.

శ్లో॥ మసూరో రాగదాలిస్తు మంగల్యాః పృథుబీజకః।
సూరః కల్యాణ బీజశ్చ గురుబీజో మసూరకః ॥

మసూర, రాగదాలి, మంగల్య, పృథుబీజక, సూర, కల్యాణబీజ, గురుబీజ, మసూరక, (మంగల్యక, మసూరిక, శ్రీహికాంచన, గళోలిక, తాంబూలరాగ, హాలాసక, మసుర, మసూరి, మసు రిక, హర, రాఘల, ఇవి చిరిశనగల సంస్కృతనామములు. హిందీ—మసూర, కన్నడము—చణిని. అరవము—మిసుర, పురపుర. Scientific (Cicer lens)

గుణము భావప్రకాశ.

శ్లో॥ మసూరో మధురః పాకే సంగ్రాహీ శీతలో లఘుః ।
కఫపిత్తాస్ర జిద్రూక్షో వాతలో జ్వరనాశనః ॥

చిరుశనగలు మధురపక్వముగ, మలబద్ధకరముగ, శీతలముగ, తేలికగ, రూక్షముగ, వాతప్రదముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, జ్వరమును నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మసూరో మధురః శీతః సంగ్రాహీ కఫపిత్తజిత్ ।
వాతామయ కరశ్చైవ మూత్రకృచ్ఛ్రహరో లఘుః ॥

చిరుశనగలు మధురముగ, శీతలముగ, మలబద్ధకరముగ, వాతవ్యాధులను కలిగించునవిగ, తేలికగ యుండును. మరియు కఫమును, పిత్తమును, మూత్రకృచ్ఛ్రను హరించును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ రూక్షో విశోషీ మధురః ప్రదిష్టః శూలార్తిగుల్మ గ్రహణీ వికారాన్ ॥
కరోతి వాతామయ వర్ధనంచ పిత్తాస్రజం గ్రాహి హరో మసూరః ॥

చిరుశనగలు రూక్షముగ, శోషకరముగ, మధురముగ యుండును. మరియు శూలబాధను, గుల్మమును, గ్రహణీవికారములను కలిగించును, వాతరోగములను వృద్ధిపరచును, పిత్తరక్తమును కలిగించును, గ్రాహి, (ప్రవృత్త్వమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మసూరో లేపనో వర్ణ్యో రూక్షో బద్ధమలో హిమః । వాతాధ్మానకరః కించిత్పిత్తాస్ర కఫహా లఘుః ॥ కషాయో మధురో మేదో హంతా చాసౌ ప్రకీర్తితః । తత్పర్ణ శాకం తువరః లఘుతిక్తంచ కీర్తితః ॥

చిరుశనగలపిండి శరీరమునకు రాచిన, కాంతినికలిగించును. మరియు రూక్షముగ, మలబద్ధకరముగ, శీతలముగ, వాతజనకముగ, కడుపుబ్బరమును కలిగించునవిగ, పిత్తమును, రక్తవికారమును, కఫమును, స్వల్పమైనవానిని హరించునవిగ, తేలికగ, వగరుగ, మధురముగ, క్రొవ్వును హరించునవిగ యుండును. దీని ఆకుకూర, వగరుగ, తేలికగ, చేదుగ యుండును.

వివరణము.

ఇది సెనగసిరివంటి తుప, దీని కాయలు చిన్నబఠాణీ కాయవలె యుండి, బీజములు గుండ్రముగా, ధూసరరంగుగలిగి యుండి, విసిరి పొట్టుతొలగించిన చిన్నశనగబద్దలవలె యుండును. ఇది హైదరాబాద ప్రాంతములలో పండించి మసూరుపప్పుని విశేషముగా కూరకుపయోగింతురు.

ఉలవల పేర్లు.

శ్లో॥ కులిత్థ స్తామ్రబీజశ్చ శ్వేతబీజః సితోపరః ॥

కులిత్థ, తామ్రబీజ, శ్వేతబీజ, సితోపర, (కులిత్థికా, కులత్థ, కాలవృంత, తామ్రవృత్త, తామ్రవృంత, తామ్రబీజ, ఇవి ఉలవల సంస్కృతనామములు. హిందీ—కులథీ. ఆంగ్లము—Horse-gram. Scientific (Dolichos biflorus)



గుణము భావప్రకాశ.

శ్లో॥ కులత్థః కటుకః పాకే కషాయః పిత్తరక్తకృత్ । లఘు ర్విదాహీ వీర్యోష్ణః శ్వాసకాస కఫానిలాన్ ॥ హంతిహిక్కాశ్మరీశుక్ర దాహానాహాన్స పీనసాన్ । స్వేద సంగ్రాహకో మేదో జ్వరక్రిమి హరః పరః ॥

ఉలవలు కటుపక్వముగ, వగరుగ, రక్తపిత్తజనకముగ, తేలికగ, తాపకరముగ, ఉష్ణవీర్యముగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, కఫమును, వాతమును, ఎక్కిళ్ళను, శిలామేహమును, శుక్లమును, తాపమును, కడుపుబ్బరమును, పీనసను, చెమటను, గ్రహణీరోగమును, క్రొవ్వును, జ్వరమును, క్రిమిని హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కులిత్థస్తు కషాయోష్ణో రూక్షో వాత కఫాపహః ॥

ఉలవలు వగరుగ, వేడిగ, రూక్షముగ యుండును. మరియు వాతమును, కఫమును హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వీర్యోచోష్ణాః కులత్థాః కఫ పవనహరాః పిత్తరక్తప్రదాశ్చ పాకేమ్లాః శ్వాసకాసోదర హృదయశిరో వస్తిశూలాపహాశ్చ । మూత్రాఘాతాశ్మరీఘ్నా నయనాగదహరాః శుక్రవిచ్ఛేదనాశ్చ శ్లేష్మాదుర్నామ కుష్ఠ శ్వయథుగద యకృద్గుల్మ తూనీగదేవు ॥

ఉలవలు ఉష్ణవీర్యముగ, కఫవాతహరముగ, రక్తపిత్తప్రదముగ, ఆమ్లపక్వముగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, ఉదరవ్యాధిని, హృద్రోగమును, శిరోరోగమును, వస్తిరోగమును, శూలను, మూత్రాఘాతమును, శిలామేహమును, నేత్రరోగములను, శుక్లమును, మొలలను, కుష్ఠును, వాపును, యకృత్తును, గుల్మమును, తూనిరోగమును హరించును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ ఉష్ణోజయేన్మారుత పీనసంతు కాసప్రతిశ్యాయ విబంధగుల్మాన్ ।
హిక్కాం సరక్తస్తు బలాసపిత్తం నిహంతిమేదశ్చ కులత్థకోయం ॥

ఉలవలు వేడిమైనవి, మరియు వాతమును, పీనసను, దగ్గును, శైత్యభారమును, మలబద్ధమును, గుల్మమును, ఎక్కిళ్ళను, రక్తవికారమును, శ్లేష్మమును, పిత్తమును, క్రొవ్వును హరించును.

మరియు వాగ్భటసంహిత.

శ్లో॥ ఉష్ణాః కులత్థాః పాకేమ్లాః శుక్రాశ్మ శ్వాసపీనసాన్ ।
కాసార్శః కఫవాతాంశ్చ ఘ్నంతి పిత్తాస్రదాః పరం ॥

ఉలవలు వేడిగ, ఆమ్లపక్వముగ యుండును. మరియు శుక్లమును, శిలామేహమును, పీనసను, దగ్గును, మొలలను, కఫమును, వాతమును, పిత్తమును, రక్తదోషమును హరించును. (సాలిగ్రామనిఘంటులో ఉదహరించిన శ్లోకమునకు ఈవ్రాయబడిన అష్టాంగహృదయమందలి శ్లోకమునకు, భేదము కనుపించుచున్నది.)

### అడవిఉలవల పేర్లు.

శ్లో॥ కులత్థా దృక్ప్రసాదాచ జ్ఞేయారణ్య కులత్థికా।
కులాలీ లోచనహితా చక్షుష్యా కుంభకారికా॥

కులత్థా, దృక్ప్రసాద, అరణ్యకులత్థికా, కులాలీ, లోచనహితా, చక్షుష్యా, కుంభకారికా, (వన్యకులథ, వనకులథ, మహాపహో, ఇవి అడవిఉలవల సంస్కృతనామములు. హిందీ - జంగలికులథీ. కన్నడము—కాడహురళి.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ కులత్థికా కటుస్తిక్తా స్వాదుశ్చ శూలనాశనీ।
విబంధాధ్మానశమనీ చక్షుష్యా వ్రణరోపణీ॥

అడవిఉలవలు కారముగ, చేదుగ, నేత్రములకు హితవుగ, వ్రణరోపణకారిగ యుండును. మరియు నొప్పులను, ఉబ్బును, మలబద్ధమును శమింపజేయును.

### మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ అనాహమేదో గుదకీల హిక్కా శ్వాసాపహః శోణిత పిత్తకృచ్చ।
కఫస్య హంతా నయనామయఘ్నో విశేషతో వన్యకులత్థ ఉక్తః॥

అడవిఉలవలు కడుపుబ్బరమును, కొవ్వును, గుదరోగములను, ఎక్కిళ్ళను, శ్వాసను హరించును. రక్తపిత్తమును కలిగించును. కఫమును, నేత్రరోగములను నాశముచేయును.

### మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ వన్యో విశేషతః శీతో నేత్రామయ విషాపహః॥

అడవిఉలవలు విశేషించి, శీతలమైనవి. మరియు నేత్రరోగమును, విషమును హరించును.

### వివరణము.

ఉలవ అల్పలతజాతిది దీనిని, భారతదేశ మందంతటను విశేషముగా పైరుచేసి పండింతురు. ఉలవలను, పశువులకు, గుర్రములకు, దాణాగా ఉపయోగింతురు. ఇవి సర్వత్ర ప్రసిద్ధముగా నుండును.

అడవి ఉలవకూడా ఉలవ ఆకులవంటి ఆకులుగలిగి, అరణ్యములలో చిన్నచెట్లను, కంచెలను ప్రాకును. కాయలు ఉలవకాయలవలెనేయుండి, కాయపైన కొంచము నూగుయుండును. బీజములు, కొంచము చిన్నవిగా, ఉలవల ఆకారముగానే యుండును. సర్వత్ర దొరకును.

### వేరుశనగ పేర్లు.

శ్లో॥ భూశింబికా రక్తబీజా త్రిబీజా స్నేహబీజకా॥
మండపీ భూమిజా భూస్థాతథా భూచణకాస్మృతా॥

భూశింబికా, రక్తబీజా, త్రిబీజా, స్నేహబీజక, మండపీ, భూమిజా, భూస్థా, భూచణకా, ఇవి వేరుశనగ సంస్కృతనామములు. ఆంగ్లము–Ground-nut.

### గుణము శాలిగ్రామనిఘంటు.

శ్లో॥ మండపీ మధురాస్నిగ్ధా వాతలా కఫకారికా।
గ్రాహికా బద్ధవర్చాశ్చ తత్తైలం తద్గుణం స్మృతం॥



వేరుశనగలు మధురముగ, స్నిగ్ధముగ, వాతకరముగ, కఫప్రదముగ, గ్రాహికముగ, మలబద్ధకరముగ యుండును. వేరుశనగనూనె వేరుశనగల గుణములే కలదై యుండును.

### వివరణము.

వేరుశనగ భారతదేశము నంతటను పైరుచేయుదురు. కాని, ఇది పూర్వనిఘంటువులలో లేదు గాన, నవీనముగా వచ్చినట్లు కనుపించుచున్నది. ఇది అల్పలత జాతిది, తీగ భూమికి ఆనిన ప్రతి కణుపునందును, ఊడలవలె భూమిలోనికిదిగి, అచటచివరను, భూమిలో కాయలుండును. పైకొమ్మలకు వచ్చుని పూలుపూయును గాని, అచ్చోటను, కాయలు కాయవు. పండినతరువాతనైన, భూమినిదున్ని, చెట్లుతీసివైచి కాయలు ఏరుదురు. ఒకకాయలో 6 మొదలు, 1 వరకు బీజములుండును. ఆకాయలు వేయించి, ఆబీజములపప్పును, జీడిపప్పువలె భక్షింతురు. బెల్లముకలిపి భక్షించిన అధిక వాతముచేయును.

### నువ్వుల పేర్లు.

శ్లో॥ తిలస్తు హేమధాన్యం స్యాత్పవిత్రః పితృతర్పణః।
పాపఘ్నః పూతధాన్యంచ జటిలస్తు వనోద్భవః॥

తిల, హేమధాన్య, పవిత్ర, పితృతర్పణ, పాపఘ్న, పూతధాన్య, జటిల, వనోద్భవ, (స్నేహఫల, తైలఫల, పూతఫల, తిలఫల, ఇవి నువ్వుల సంస్కృతనామములు. హిందీ - తిల. కన్నడము—ఏలు, అరవము—వాల్లెనేయ, నువు. ఆంగ్లము—Gingily. Scientifie (Sesamum Indicum)

### భేదము భావప్రకాశ.

శ్లో॥ తిలాః కృష్ణః సితో రక్తః సవన్యోల్పతిలః స్మృతః॥

నువ్వులు నలుపు, తెలుపు, ఎరుపు రంగుల భేదములవలన మూడుభేదములుగా యుండును. అడవియందు కాచు నువ్వులు, అల్పబీజములుగా యుండును.

### గుణము భావప్రకాశ.

శ్లో॥ తిలోరసే కటుస్తిక్తో మధురస్తువరో గురుః। విపాకే కటుకః స్వాదుః స్ని
గ్ధోష్ణః కఫపిత్తకృత్ ॥ బల్యః కేశ్యో హిమస్పర్శస్త్వచ్యః స్తన్యో
వ్రణేహితః। దంత్యోల్పమూత్రకృద్గ్రాహీ వాతఘ్నోగ్ని మతిప్రదః।
కృష్ణః శ్రేష్ఠతమస్తేషు శుక్లో మధ్యమఃసితః॥ అన్యే హీనతరాః ప్రో
క్తాస్తజ్ఞై రక్తాదయస్తిలాః॥

నువ్వులు కారముగ, చేదుగ, మధురముగ, వగరుగ, గురుతరముగ, కటువిపాకముగ, స్వాదిష్టముగ, స్నిగ్ధముగ, వేడిగ, కఫపిత్తజనకముగ, (కఫపిత్తహారముగ యనిపాఠాంతరము కూడాగలదు) బలప్రదముగ, కేశములకు హితవుగ, శీతలస్పర్శముగ, చర్మమునకు హితవుగ, స్తన్యములకు, వ్రణమునకు హితవుగ, దంతపటుత్వకరముగ, అల్పమూత్రజనకముగ, మలబద్ధకరముగ, వాతహరముగ, జఠరాగ్నికారకముగ, మనస్సున కుత్సాహప్రదముగ యుండును. నల్లనువ్వులు శ్రేష్ఠమైనవి, తెల్లనువ్వులు, మధ్యమమైనవి, ఎరుపుమొదలగు ఇతరవర్ణపు నువ్వులు, గుణహీనమైనవి.

మఱియు రాజనిఘంటు.

శ్లో॥ స్నిగ్ధోష్ణ బలాగ్ని వృద్ధిజనన స్తన్యానిలఘ్నో గురుః స్తోష్ణః పిత్తకరోల్ప మూత్రకరణః కేశ్యోతి పథ్యోవ్రణే। సంగ్రాహీ మధురః కషాయ సహిత స్తిక్తో విపాకేకటుః కృష్ణః పథ్యతమః సితోల్పగుణకః క్షీణాతథాన్యేతిలాః॥

నువ్వులు స్నిగ్ధముగ, శరీరకాంతికరముగ, బలప్రదముగ, జఠరదీపనముగ, స్తన్యములను, వాతమును హరించునదిగ, గురుకరముగ, వేడిగ, పిత్తకరముగ, అల్పమూత్రకారకముగ, వెంట్రుకలకు హితవుగ, వ్రణమునకు అమితహితవుగ, మలబద్ధకరముగ, మధురముగ, వగరుగ, చేదుగ, కటుపక్వముగ యుండును. నల్లనువ్వులు అధికగుణముగలవి, తెల్లనువ్వులు అల్పగుణముగలవి, తక్కిన అన్నిరకముల నువ్వులు, గుణహీనమైనవి.

మఱియు సుశ్రుతసంహిత.

శ్లో॥ ఈషత్కషాయో మధురః సతిక్తః సంగ్రాహికః పిత్త కర స్తథోష్ణః। తిలో విపాకే మధురో బలిష్ఠః స్నిగ్ధో వ్రణలేపన ఏవపథ్యః॥ దంత్యోగ్ని మేధాజననోల్ప మూత్ర స్త్వచ్యోథ కేశ్యో నిలహాగురుశ్చ। తిలేషు సర్వేష్వసితః ప్రధానో మధ్యమః సితోహీన పరా స్తథాన్యే॥

నువ్వులు కొంచమువగరుగ, మధురముగ, చేదుగ, మలబద్ధకరముగ, పిత్తకరముగ, వేడిగ, మధురపక్వముగ, బలకరముగ, స్నిగ్ధముగ, వ్రణమునకు లేపముచేయుటకు హితమైనవిగ. దంతములకు హితవుగ, జఠరజనకముగ, తెలవిని కలిగించునవిగ, అల్పమూత్రకారిగ, స్తన్యజనకముగ, వెంట్రుకలకు హితవుగ, వాతహరముగ, గురుకరముగ యుండును. మఱియు నల్లనువ్వులు శ్రేష్ఠగుణముగలవి, తెల్లనువ్వులు మధ్యమగుణముగలవి, తక్కిన అన్నిరకములనువ్వులు, గుణహీనమైనవి.

నువ్వులపిండిగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ పలలం బృంహణంస్నిగ్ధం కఫపిత్త కరంగురు॥

నువ్వులపిండి ధాతువృద్ధికరముగ, స్నిగ్ధముగ, కఫకరముగ, పిత్తజనకముగ, గురుకరముగ యుండును.

తెలకపిండిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పిణ్యాకం మధురంరుచ్యం తీక్ష్ణంనేత్ర వికారకృత్ । మలావష్టంభకం రూక్షం కఫవాత ప్రమేహనుత్ ॥ పిత్తాస్ర బలపుష్టించ దదాతీతి భిషఙ్మతం॥

తెలకపిండి మధురముగ, రుచికరముగ, తీక్ష్ణముగ, నేత్రవికారజనకముగ, మలబద్ధకరముగ, రూక్షముగ, కఫహరముగ, వాతనివారకముగ, ప్రమేహనాశకముగ, రక్తపిత్తకారకముగ, బలప్రదముగ, పుష్టికరముగ యుండునని వైద్యులమతము. ఆంగ్లము—Oit cake.

నూనెగుణము భావప్రకాశ.

శ్లో॥ తిలతైలం గురుస్థైర్య బలవర్ణ కరంసరం। వృష్యం వికాశివిశదం మధురం రసపాకయోః॥ సూక్ష్మం కషాయానురసం తిక్తం వాతకఫాపహం। వీర్యే ణోష్ణం హిమంస్పర్శే బృంహణం రక్తపిత్తకృత్ ॥ లేఖనం బద్ధవిణ్మూత్రం గర్భాశయ విశోధనం। దీపనం బుద్ధిదం మేధ్యం వ్యవాయాయి వ్రణ మేహనుత్ ॥ శ్రోత్రయోని శిరశ్శూల నాశనం లఘుతాకరం। త్వచ్యం కేశ్యంచ చక్షుష్య మభ్యంగే భోజనేన్యథా॥ ఛిన్నభిన్న చ్యుతోత్పిష్ట మథితక్షత పిచ్చితే। భగ్నస్ఫుటిత విద్ధాగ్ని దగ్ధవిశ్లిష్ట దారితే॥ తథాభిహతనిర్భగ్న మృగవ్యాఘ్రాది విక్షతే। వస్తిపానేన్న సంస్కారే నస్యే కర్ణాక్షిపూరణే॥ సేకాభ్యం గావగాహేషు తిలతైలం ప్రశస్యతే॥



నువ్వులనూనె గురుకరముగ, స్థిరజనకముగ, బలప్రదముగ, శరీరకాంతిదాయకముగ, విరేచనకారిగ, ధాతువృద్ధిగ, వికాసజనకముగ, ప్రకాశకరముగ, మధురముగ, మధురపక్వముగ, సూక్ష్మముగ, వగరుగ, చేదుగ, వాతహరముగ, కఫనివారకముగ, ఉష్ణవీర్యముగ, శీతలస్పర్శముగ, బృంహణముగ, రక్తపిత్తకరముగ, లేఖనముగ, మలమూత్రబద్ధముగ, గర్భాశయమును శోధించునదిగ, జఠరదీపనముగ, బుద్ధిజనకముగ, తెలివినికలిగించునదిగ, శీఘ్రముగ వ్యాపించునదిగ, వ్రణహరముగ, ప్రమేహనివారకముగ, చెవిపోటును, యోనిశూలను, శిరోబాధను నాశముచేయునదిగ, తేలికైనదిగ, శరీరమునను మర్దనచేసి స్నానముచేస్తి, చర్మమునకు, వెంట్రుకలకు, నేత్రములకు, నిర్మలత్వకరముగ, కడుపులోనికి పుచ్చుకొనిన, చర్మమునకు, వెంట్రుకలకు, నేత్రములకు, హానిచేయునదిగ, అభిఘాతమువలన చిన్న భిన్నమైన మాంసమునకు, ఊడినకండకు, నలిగి ముద్దకట్టినదానికి, నలిగినదానికి, పెలికపడినదానికి, చితికినదానికి, విరిగిన యెముకలకు, పగిలినదానికి, అగ్నిచేత కాలినదానికి, స్థానమునుండి జారినదానికి, చీలుకపోయినదానికి, దెబ్బతగిలినదానికి, వంకరైనదానికి. వ్యాఘ్రాది మృగములవలన కలిగిన గాయములు మొదలగునవి కలిగినప్పుడు, వస్తికర్మకు, శోధించుటకు, ఆహారాదుల పచనమునకు, నస్యకర్మకు, కర్ణపూరణకు. నేత్రపూరణకు, కాపుటకు, శరీరమునకురాచి స్నానముచేయించుటకు, అవగాహమునకు, (మునిగియుండుటకు,) మొదలగు కర్మలకు నువ్వులనూనె శ్రేష్ఠమైనదిగ యుండును.

మఱియు రాజనిఘంటు.

శ్లో॥ తిలతైల మలంకరోతి కేశ్యం మధురం తిక్త కషాయముష్ణ తీక్ష్ణం। బలకృత్కఫవాతజంతు ఖర్జూవ్రణ కండూతిహరంచ కాంతిదాయి॥

నువ్వులనూనె వెంట్రుకలను శుభ్రపరచునదిగ, మధురముగ, చేదుగ, వగరుగ, వేడిగ, తీక్ష్ణముగ, బలప్రదముగ, శరీరమునకు కాంతిని కలిగించునదిగ యుండును. మఱియు కఫమును, వాతమును, గజ్జిని, (లేక చిడుమును) వ్రణమును, దురదను హరించును.

మఱియు హారీతసంహిత.

శ్లో॥ కషాయానురసంస్వాదు సూక్ష్మముష్ణం వ్యవాయిచ। పిత్తకృద్వాత శమనం శ్లేష్మరోగాది వర్ధనం॥ అల్పం రుచికరంమేధ్యం కండూకుష్ఠ వికారనుత్ । వృష్యం శ్రమహాపహం జ్ఞేయం తిలతైలం విదుర్బుధాః॥ భిన్నే భిన్నే చ్యుతే ఘృష్టే భగ్నాగ్ని దాహకేపిచ। వాతాభిష్యం దిస్ఫుటనే చాభ్యంగే తిలతైలకం॥ విషేవ్యాల నుమఃసర్ప భేకాంభ్యంగా వగాహనే। పానేవస్తౌ బలార్థేచ తిలతైలం వినీయతే॥ తిలతైలం విధేయంస్యా త్సర్వ రోగనివారణే॥

నువ్వులనూనె వగరుగ, మధురముగ, సూక్ష్మముగ, వేడిగ, వ్యాపించునదిగ, పిత్తకారిగ, వాతశమనముగ, కఫరోగవర్ధనముగ, స్వల్ప మలకరముగ, మేధాజనకముగ, మలమును, వస్తును హరించునదిగ, ధాతువృద్ధిగ, శ్రమహరముగ యుండును. మరియు ఆయుధములవలన తెగిన, ఈటె మొదలగువాని పోటుతగిలిన, పడుటవలన వ్రగిలిన, చీరుకపోయిన, విరిగిన, అగ్నిచేకాలిన, వాతాభిష్యందమునను, చగిలిన పైనబూయుటకు తిలతైలము శ్రేష్ఠమైనది, వ్యాల, నక్క, పాము, కప్ప మొదలగువాని విషమునందు, మర్దనచేయుట, అంగమును ముంచియుంచుట, పానము వస్తి, మొదలగు కర్మలు చేయుటకును, కఫవాతవ్యాధియందును, నూనె అనుకూలమైనది. మరియు నువ్వులనూనె, (కర్ణపూరణ, నేత్రపూరణ, నస్యమునను, మొదలగువానిని చేయుటవలన సమస్తవ్యాధులు నివర్తించును.

సుశ్రుతాదులు కూడా విశేషించి వ్రాసియున్నను, గ్రంథవిస్తరభీతిచే విడువబడ్డివి.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ నాస్తితైలాత్పరం కించిదౌషధం మారుతాపహం।
తైలం సంయోగ సంస్కారా త్సర్వరోగాపహం స్మృతం॥

నూనెకు సమానమైన మరియొక యౌషధము, వాతహరమునకు లేదు, యౌషధుల సంయోగముచే పక్వముచేసి తయారుచేయబడ్డి తైలము సమస్తరోగములను హరించును.

మరియు.

శ్లో॥ ఘృతాచ్ఛ్రేష్ఠ తమం తైలం మర్దనే నచ భోజనే। ఘృతమబ్దా త్పరంపక్వం
హీనవీర్యం ప్రజాయతే॥ తైలంపక్వ మపక్వం వాచిరస్థాయి గుణాధికం॥

నూనె నేతికంటె, గుణములయందు, అతిశ్రేష్ఠమైనది. అశ్రేష్ఠత్వము మర్దనవలన గలుగుగాని, భుజించుటకు పుచ్చుకొనినలేదు. ఘృతము, నక సంవత్సరము గడచినవెనుక, తిరిగికాచిన, హీనవీర్యముగలదగును. నూనెమాత్రము పక్వముచేసినా, పక్వముచాయక యుపయోగించిన, యెన్నిదినములు నిలువయుండి, అధికహానిరవగుటో, అంతయెక్కువ గుణముగలదిగా యుండును.

మరియు.

శ్లో॥ నపిత్తరోగేనచ శోణితేచ పథ్యేమహా వాతవికారసంఘే।
తిలోద్భవం తైల ముదాహరంతి వాతాశ్రితాన్ హంతి సమస్తదోషాన్॥

నువ్వులనూనె పిత్తరోగమందు, రక్తవికారమందు పథ్యకరమైనది కాదు, మహావాతరోగముల సమూహమందు పథ్యకరమైనది. మరియు వాతసంబంధమగు, సమస్తరోగములను హరించును.

వివరణము.

నువ్వులు భారత దేశమందంతటను పైరుచేసి పండించబడుచున్నవి. ఇవి నలుపు, తెలుపు, యెరుపు, గౌరవర్ణము మొదలగు రంగుల భేదములచేతను, పలువిధములుగా యుండును. నువ్వుచెట్టు ఆకారము, పెరుగుతోటకూర చెట్టును పోలియుండును. తెల్లని పూలుపూచి, నాలుగు భాగములుగా విడదీయనగు రెండంగుళముల పొడవుకాయ కాచి, పండి, యెండిన, కాయ దిగువవదంచిన నాలుగు గొట్టములలోని గింజలు, కారి పడిపోవును, ఈనువ్వులను, గానుగలోవైచి త్రిప్పి చమురు తీయుదురు. ఈతీయుటలో పైపొట్టును తీసి, తీయకనుకూడా నూనెతీయుదురు. పొట్టుతీసిన నువ్వులనూనె మలినములేక నిర్మలముగా నేతిలో సమానముగా యుండును. ముడినువ్వులనూనె మలినముగాయుండును.



కొఱ్ఱల పేర్లు.

శ్లో॥ కంగుణీ కంగునీ కంగు చీనకః పీతతండులః।
వాతలః కంగునీకాచ ప్రియంగుః సుకుమారకః॥

కంగుణీ, కంగునీ, కంగు, చీనక, పీతతండుల, వాతల, కంగునికా, ప్రియంగు, సుకుమారక, ఇవి కొఱ్ఱల సంస్కృతనామములు. హిందీ—కంగనీ. కన్నడము—నవణె. Scientific (Setaria Italica)

కొఱ్ఱల భేదములు.

శ్లో॥ కంగూ చతుర్విధ ప్రోక్తా కృష్ణారక్త సితాతథా।
పీతాచ వర్ణభేదాచ తస్యాస్త్రిమాంత్రి పీతావరాస్మృతా॥

కొఱ్ఱలు నలుపు, యెరుపు, తెలుపు, పచ్చరంగుల భేదములచేతను, నాలుగు విధములయ్యెను. వీనిలో యెరుపువి, పచ్చనివి, శ్రేష్ఠమైనవి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ప్రియంగు ర్మధురోయచక్షం కషాయః స్వాదుశీతలః।
వాతకృత్పిత్తదాహఘ్నో రూక్షో భగ్నాస్థి బంధకృత్॥

కొఱ్ఱలు మధురముగ, మలకరముగ, వగరుగ, స్వాదిష్టముగ, శీతలముగ, వాతకరముగ, పిత్తహరముగ, తాపనివారకముగ, రూక్షముగ, విరిగిన యెముకలను, బంధించునదిగ, (జోడించునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కంగుస్తు భగ్నసంధాన వాతకృద్బృంహణీ గురుః।
రూక్షా శ్లేష్మ హరాతీవ వాజీనాంగుణ కృద్భృశం॥

కొఱ్ఱలు విరిగిన యెముకలను జోడించునదిగ, వాతజనకముగ, ధాతువృద్ధికరముగ, గురుకరముగ, రూక్షముగ, అమితకఫహరముగ, గుఱ్ఱములకు అతిహితవుగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కంగుః శీతోవాతకరో రూక్షో వృష్యః కషాయకః। ధాతువృద్ధి కరఃస్వాదు
ర్గురుశ్చాశ్వ హితావహః॥ భగ్నాస్థి సంధానకరో గర్భపాతే హితావహః।
కఫపిత్త హరశ్వేతః కృష్ణ రక్తాశ్చ పీతకైః॥ వర్ణైశ్చతుర్ధా సమతోగుణై
శ్చోత్తరతోధికః॥

కొఱ్ఱలు శీతలముగ, వాతకరముగ, రూక్షముగ, వృష్యముగ, వగరుగ, ధాతువృద్ధికరముగ, మధురముగ, గురుకరముగ, గుఱ్ఱములకు హితవుగ, విరిగిన యెముకలను జోడించునదిగ, గర్భపాతమునను సహాయకారిగ, కఫపిత్తహరముగ యుండును. కొఱ్ఱలు, తెలుపు, నలుపు, యెరుపు, పసుపు రంగుల భేదములచేతను, నాలుగు విధములయినవి, నాలుగు రంగులవి సమానగుణములు గలవైయుండి, ఒకదానికన్న యొకటి అధికగుణముగా యుండును.

పెద్దచిక్కిలింత బీజముల పేర్లు.

శ్లో॥ చీనాకః కాకకంగుశ్చ సుక్ష్మాః శ్లక్ష్ణకః స్మృతః॥

చీనాక, కాకకంగు, సూక్ష్మ, శ్లక్ష్ణక, ఇవి పెద్దచికిలింత బీజముల సంస్కృతనామములు. హిందీ—చీనా, చీనా. కన్నడము—చీనకి.

### గుణము భావప్రకాశ.

శ్లో॥ చీనాకః కంగుభేదోస్తి సజ్ఞేయః కంగువద్గుణైః ॥

పెద్దచికిలింత బీజములు కొర్రలభేదమైయున్నవి. గాన, కొర్రలగుణములే కలిగియుండును.

### పెద్దకొర్రల పేర్లు.

శ్లో॥ వరకః స్థూలకంగుశ్చ హతః స్థూలప్రియంగుకః ॥

వరక, స్థూలకంగు, హతు, స్థూలప్రియంగుక, ఇవి పెద్దకొర్రల సంస్కృతనామములు. హిందీ—చీనాభేద. కన్నడము—ప్రియంగు.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ వరకోమధురో రూక్షః కషాయో వాతపిత్తకృత్ ॥

పెద్దకొర్రలు మధురముగ, రూక్షముగ, వగరుగ, వాతపిత్తజనకముగ యుండును.

### వివరణము.

కొర్రలు తృణధాన్యము, ఇవి భారతదేశ మందంతటను పైరుచేసి పండింతురు. ఇది చికిలింతవలె నాల్గు అడుగుల యెత్తువరకు పెరిగి, చికిలింతవలెనే, చివరను వెన్ను వేసి, పండును. బీజములు, పెద్దఆవగింజలంత విట్టునగలిగి, సామాన్యముగా అందరూపండింపునవి. పచ్చరంగుగా యుండును.

చికిలింతకూడా కొర్రవలెనే యుండి, బీజములు మాత్రము కొర్రలకన్న సన్నగా యుండును.

### వరిగల పేర్లు.

శ్లో॥ వర్తకో నృత్యకుండశ్చ భూచరాచ మహీయసః ।
కఠినో గుచ్ఛకణిశో లంఘనో బహుపత్రకః ॥

వర్తక, నృత్యకుండ, భూచరా, మహీయస, కఠిన, గుచ్ఛకణిశ, లంఘన, బహుపత్రక, ఇవి వరిగల సంస్కృతనామములు. హిందీ—వర్తకమాలవా. కన్నడము—టపిగుచవె.

### గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ వర్తక స్తువర స్తిక్తో మధుర స్తర్పణో లఘుః । బల్యః శీత పిత్తహర స్త్రిదో
ష శమనో మతః ॥ రక్తదోష హరశ్చైవ మునిభిః పూర్వమీరితః ॥

వరిగలు వగరుగ, చేదుగ, మధురముగ, తృప్తికరముగ, తేలికగ, బలప్రదముగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, త్రిదోషములను, రక్తదోషమును హరించును.

### వివరణము.

వరిగలు తృణజాతిలో చేరినవి, వరిగదుబ్బు, మూరెడు యెత్తువరకు పెరుగును, బీజములు బహు నునుపుగా, మెరయుచు, గట్టి తాటుగలిగియుండును. ఇవి గుంటూరుజిల్లాలో విశేషముగా పైరు చేయుదురు.



### చామల పేర్లు.

శ్లో॥ శ్యామాకః శ్యామకః శ్యామస్త్రిబీజః స్యాదవిప్రియః ।
సుకుమారో రాజధాన్యం తృణబీజో త్తమశ్చసః ॥

శ్యామాక, శ్యామక, శ్యామ, త్రిబీజ, అవిప్రియ, సుకుమార, రాజధాన్య, తృణబీజోత్తమ, ఇవి శ్యామల సంస్కృతనామములు. హిందీ—సమా, సావా కన్నడము—సావె. Scientific (Panicum Fru-mentaceum)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్యామాకో మధురః స్నిగ్ధః కషాయో లఘుశీతలః ।
వాతకృత్ కఫపిత్తఘ్నః సంగ్రాహీ విషదోషనుత్ ॥

చామలు మధురముగ, స్నిగ్ధముగ, వగరుగ, తేలికగ, శీతలముగ, వాతజనకముగ, కఫపిత్తహరముగ, మలబద్ధకరముగ, విషదోష నివారకముగ యుండును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ శ్యామాకః శోషణో రూక్షో వాతలః కఫపిత్తహృత్ ॥

చామలు శోషకరముగ, రూక్షముగ, వాతకరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును.

### వివరణము.

చామలు తృణజాతిధాన్యము, ఇది గజము యెత్తువరకు పెరుగును, ఇది కొడవిసరను, వెన్ను వేయును, దీనిబీజములు, ఆవగింజలకన్న పెద్దవిగాయుండును. దీనిని కృష్ణా, గోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాలలోను, మైదానమునందును పైరుచేసి పండింతురు.

### ఆరికెల పేర్లు.

శ్లో॥ కోద్రవః కోరదూషశ్చ కుద్దాలో మదనాగ్రజః । కోద్దాలః కోరదుష్కః
స్యా ద్ధుద్దాలో వనకోద్రవః । సచ దేశ విశేషేణ నానాభేదః ప్రకీర్తితః ॥

కోద్రవ, కోరదూష, కుద్దాల, మదనాగ్రజ, కోద్దాల, కోరదుష్క, కుద్రవ, కోరదూషక, కోద్దార, కుద్దాల, మదనాగ్రక, కోద్రవ, ఇవి ఆరికెల సంస్కృతనామములు. ఉద్దాల, వనకోద్రవ ఇవి అడవి ఆరికల సంస్కృతనామములు. దేశ భేదములచేతను, అనేక భేదములుగా యుండును. హిందీ—కోదో, హరకం. Scientific (Pas-Palum scrobiculatum)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ కోద్రవో మధుర స్తిక్తో వ్రణానాం పథ్యకారకః ।
కఫపిత్త హరో రూక్షో మోహకృ ద్వాతలో గురుః ॥

ఆరికెలు మధురముగ, చేదుగ, వ్రణరోగులకు పథ్యకరముగ, కఫపిత్త హరముగ, రూక్షముగ, మోహజనకముగ, వాతకారకముగ, గురుకరముగ యుండును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ కోద్రవో వాతలో గ్రాహీ హిమపిత్త కఫాపహః ।
ఉద్దాలస్తు భవేదుష్ణో గ్రాహీ వాతకరో భృశం ॥

ఆరికెలు వాతకరముగ, మలబద్ధముగ, శీతలముగ, పిత్తమును, కఫమును హరించునదిగ యుం డును. అడవి ఆరికెలు, వేడిగ, మలబద్ధకరముగ, విశేష వాతప్రదముగ యుండును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కోద్రవో బద్ధవిణ్మూత్రో వాతలో లేఖనో లఘుః । విషపిత్త కఫఘ్నశ్చ
కషాయో రక్తపిత్తజిత్ ॥ స్పర్శశీతః పరంగ్రాహీ మధురో రూక్షశీతలః ।
ఉద్దాలకస్తు వీర్యోష్ణో లేఖనో వాతలో లఘుః ॥ రూక్షః స్వాదుః కషాయ
శ్చ శ్లేష్మజిద్బద్ధ మూత్రవిట్ ॥

ఆరికెలు మలమూత్రములను బంధించునదిగ, వాతప్రదముగ, లేఖనముగ, తేలికగ, వగరు గ, శీతలస్పర్శముగ, విశేష మలబద్ధకారిగ, మధురముగ, రూక్షముగ, శీతలముగ యుండును. మరియు విషమును, పిత్తమును, కఫమును, ఆమమును, రక్తపిత్తమును హరించును.

అడవి ఆరికెలు ఉష్ణవీర్యముగ, లేఖనముగ, వాతకరముగ, తేలికగ, రూక్షముగ, మధుర ముగ, వగరుగ, కఫహరముగ, మలమూత్రబద్ధముగ యుండును.

వివరణము.

ఆరికెలు తృణజాతిధాన్యము. దీనిమొక్క రెండుఅడుగుల యెత్తువరకు పెరుగును, దీని ఆ కారము ఉప్పగడ్డివలె యుండును. దీనివెన్ను, ఆకులలోనిమిడి, కణుకణుపుగ యుండును. బీజములు ఊదగింజలవలెయుండి, చక్రపక్కను, తాంజేటిపోరవలె యుబ్బియుండును. దీనిని చింతలపూడిప్రాం తములలో విశేషముగా పైరుచేయుదురు.

చోళ్ళ పేర్లు.

శ్లో॥ రాగీతు లాంఛనస్స్యా ద్బహుదలకణిశశ్చ గుచ్ఛకణిశశ్చ ॥

రాగి, లాంఛన, బహుదలకణిశ, గుచ్ఛకణిశ, ఇవి చోళ్ళ సంస్కృతనామములు. హిందీ రాగి, మండియా. కన్నడము — రవిగుడలె. ఆంగ్లము—Ragy. Scientific (Eleusine Coraeana)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తిక్తోమధుర కషాయః శీతః పిత్తాస్ర నాశనో బలదః ॥

చోళ్ళు చేదుగ, మధురముగ, వగరుగ, శీతలముగ, బలప్రదముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును నాశముచేయును.

వివరణము.

చోడె గజముయెత్తుకు లోపుగా పెరుగును, చాలా దుబ్బుచేయును, ప్రతికఱ్ఱచివరను వెన్నువేయును. ఆవెన్ను, యెనిమిది చిల్లలవరకు యుండును. దీనిబీజములు, పెద్దఆవాలకన్న కొంచ ము పెద్దవిగా యుండును, దీనిలో నలుపు గింజలుగలవి, యెఱుపు గింజలుగలవి, మెట్టునపండునవి, నీ రుపారించి పండించునవి, మొదలగు భేదములచేతను, అనేక జాతులుగలవు, ఇది చెన్నపురి రాష్ట్ర మందు విశేషముగా పండింతురు,



పొన్నగంటి పేర్లు.

శ్లో॥ మత్స్యాక్షీ బాహ్లికా మత్స్యగంధా మత్స్యాదనీతిచ ॥

మత్స్యాక్షీ, బాహ్లికా, మత్స్యగంధా, మత్స్యాదనీ, (వాలిక, ఇవి పొన్నగంటి సంస్కృ తనామములు. హిందీ—మత్స్య. అరవము—పొన్నాంగాణి. కన్నడము—హోనగొన్నె.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మత్స్యాక్షీ గ్రాహిణీశీతా కుష్ఠపిత్త కఫాస్రజిత్ ।
లఘుస్తిక్తా కషాయాచ స్వాద్వీకటు విపాకినీ ॥

పొన్నగంటి మలబద్ధకరముగ, శీతలముగ యుండును. మరియు కుష్ఠును, పిత్తమును, కఫ మును, రక్తదోషమును హరించును. తేలికయైనది, చేదుగలది, వగరుగలది, మధురమైనది, కటువిపాకము గలది.

మరియు సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ మత్స్యాక్షీ గ్రాహిణీశీతా కుష్ఠపిత్త కఫాస్రజిత్ ।
హృద్యామేహం విషంపాండుం శ్వాసంకాసం జ్వరంజయేత్ ॥
శోథకండూ ప్లీహవాత శోషచ్ఛర్ద్య రుచింజయేత్ ॥

పొన్నగంటి మలబద్ధముగ, శీతలముగ, మనఃప్రియముగ యుండును. మరియు కుష్ఠుమును పిత్తమును, కఫమును, రక్తదోషమును, ప్రమేహమును, విషమును, పాండురోగమును, శ్వాసము, దగ్గు ను, జ్వరమును, వాపును, దురదను, ప్లీహను, వాతమును, శోషను, వాంతిని, అరుచిని జయించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మత్స్యాక్ష్యర్కో గ్రాహీశీతః కుష్ఠపిత్త కఫాస్రజిత్ ॥

పొన్నగంటి ద్రావకము మలబద్ధముగ, శీతలముగ యుండును. మరియు కుష్ఠును, పిత్త మును, కఫమును, రక్తదోషమును హరించును.

వివరణము.

పొన్నగంటికూర జలాశయ సమీపములలోను, నీటి ప్రదేశములలోను యుండును. దీని ఆకులు పొడవుగ, సన్నగా యుండును. దీని ఆకుమొదలు కణుపుల యొద్దను, గుత్తిగ, సన్నని, తెల్ల ని పూలుపూయును, దీనిని కూరగా యుపయోగింతురు. ఇది సర్వత్రా దొరకును, ఉపయోగమందు సర్వాంగముల నుపయోగింతురు. మాత్ర రెండుమాషములు.

చక్రవర్తికూర పేర్లు.

శ్లో॥ వాస్తుకం వాస్తువాస్తూకం వస్తుకం హిలమోచికా ।
శాకరాజో రాజ్ఞశాక శ్చక్రవర్తీశ్చ కీర్తితః ॥

వాస్తుక, వాస్తు, వాస్తూక, వస్తుక, హిలమోచికా, శాకరాజ, రాజ్ఞశాక, చక్రవర్తీ, (క్షారపత్ర, శాకరాట్, పాంశుపత్ర, శాకశ్రేష్ఠ, రాజశాక, శాకవీర, కంకోల్ల, ఘనాఘన, శాకప త్ర, కంబీర, ప్రసాదక, ఇవి చక్రవర్తికూర సంస్కృతనామములు. కన్నడము — చక్రవర్తిసొప్పు Scientific (Cheuopodivm album)

పెద్దచక్రవర్తికూర పేర్లు.

శ్లో॥ తదేవతు బృహత్పత్రం రక్తం స్యాద్గాఢ వాస్తుకం ॥

గాఢవాస్తుక, (చిల్లీ, చిల్లికా, అగ్రలోహితా, క్షారదలా, పృథుపత్రీ, క్షారపత్రీ, శాకశ్రేష్ఠ, మహాదలా, గాఢవాస్తు, ఇవి పెద్దఆకుల చక్రవర్తికూర సంస్కృతనామములు. హిందీ—వసుల చిల్లీ, బడావథుఆ. కన్నడము—చక్రవర్తి. అరవము—చక్రవర్తికీరై.

చక్రవర్తికూర గుణము రాజనిఘంటు.

శ్లో॥ వాస్తుకంతు మధురం సుశీతలం క్షారమీషదమ్లం త్రిదోషజిత్ ।
రోచనం జ్వరహరం మహార్శసాం నాశనంచ మలమూత్రశుద్ధికృత్ ॥

చక్రవర్తికూర మధురముగ, శీతలముగ, క్షారముగ, కొంచెముపులుపుగ, త్రిదోషములను హరించునదిగ, ముఖమునుశుద్ధిపరచునదిగ, జ్వరహరముగ, అర్శనాశకరముగ, మల, మూత్రముల శుద్ధిపరచునదిగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వాస్తుకోగ్నికరో రసేచమధురః పిత్తాపహశ్చక్షుషః
స్నిగ్ధో వాతవినాశనః కృమిహరః పిత్తాదిదోషాపహః ।
వర్చోమూత్రవిశోధనః ప్రథమతః శ్లేష్మామయానాంతథా
శాకానామ పిచోత్తమో లఘుతరః పథ్యః సదాప్రాణినాం ॥

చక్రవర్తికూర జఠరదీప్తికరముగ, మధురరసముగ, పిత్తహరముగ, నేత్రములకుహితవుగ, స్నిగ్ధముగ, వాతనాశకముగ, కృమిహరముగ, పిత్తాదిదోషహరముగ, శరీరకాంతికరముగ, మూత్రశోధనకారిగ, శ్లేష్మవ్యాధులను నివారించునదిగ, శాకములలో శ్రేష్ఠమైనదిగ, తేలికగ, ప్రాణులకు సదాపథ్యకారిగయుండును.

మరియు.

శ్లో॥ సక్షారః కృమిజిత్త్రిదోషశమనః సందీపనః పాచన చక్షుష్యో మధురః
సరోరుచికరో విష్టంభ శూలాపహః । వర్చో మూత్రవిశోధనః స్వరక
రః స్నిగ్ధో విపాకేగురుః వాస్తుకః సకలామయ ప్రశమన చ్ఛిల్లీతథోత్తమా ॥

చక్రవర్తికూర క్షారముగ, కృమినివారకముగ, త్రిదోషహరముగ, జఠరదీప్తిగ, జీర్ణముచేయునదిగ, నేత్రములకు హితవుగ, మధురముగ, వ్యాపించునదిగ, రుచిప్రదముగ, కడుపుబ్బరమును హరించునదిగ, శూలనాశకరముగ, మూత్రశోధనకారిగ, స్వరమునుశుద్ధిపరచునదిగ, స్నిగ్ధముగ, గురుపాకముగ, సమస్తవ్యాధుల నివారించునదిగ యుండును. ఎఱ్ఱ లేక పెద్దచక్రవర్తికూరకూడా చక్రవర్తికూరకన్న శ్రేష్ఠమైనది.

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ వాస్తుకద్వితయం స్వాదు క్షారం పాకేకటూదితం ।
దీపనం పాచనం రుచ్యం లఘుశుక్రబలప్రదం ॥
సరం ప్లీహాస్ర పిత్తార్శః కృమి దోషత్రయాపహం ॥



రెండువిధములగు చక్రవర్తికూర మధురముగ, క్షారముగ, కటుపక్వముగ, జఠరదీపనముగ, జీర్ణముచేయునదిగ, రుచికరముగ, తేలికగ, శుక్లజనకముగ, బలప్రదముగ, విరేచనకారిగ యుండును. మరియు ప్లీహను, రక్తదోషమును, పిత్తమును, మొలలను, కృములను, త్రిదోషములను హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ చిల్లీవాస్తుకతుల్యాచ సక్షారా శ్లేష్మపిత్తనుత్ ।
ప్రమేహమూత్ర కృచ్ఛఘ్నీ పథ్యాచ రుచికారిణీ ॥

ఎఱ్ఱ లేక పెద్దచక్రవర్తికూర చక్రవర్తికూర సమానగుణములుగలది. క్షారముగ, పథ్యకరముగ, రుచికరముగయుండును. మరియు కఫమును, పిత్తమును, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రమును హరించును.

చిర్రికూరపేర్లు.

శ్లో॥ తండులీయో మేఘనాదః కాండేరస్తండులేరకః ।
భండీరస్తండులీ బీజో విషఘ్నశ్చాల్పమారిషః ॥

తండులీయ, మేఘనాద, కాండేర, తండులేరక, భండీర, తండులీబీజ, విషఘ్న, అల్పమారిష, (తండుల, తండులేయక, భండిర, తండులి, భూవస్వన, తండులీక, తండులీయ్య, గ్రంథిల, బహువీర్యా, సుశాక, పథ్యశాక, స్వార్థఘ్న, స్వనితావ్యాయ, తండులనామా, కాండీర, కచర, ఇవి చిర్రికూర సంస్కృతనామములు. కన్నడము—కిరకిసొప్పు. Scientific (Amaranthus).

నీటిచిర్రికూరపేర్లు.

శ్లో॥ పానీయం తండులీయంతు కచటం సముదాహృతం ॥

పానీయతండులీయ, కచట, (జలతండులి, పానీయతండులి, ఇవినీటిచిర్రికూర సంస్కృతనామములు. హింది—చౌలాయీశాక. కన్నడము—కిరకుసొప్పె. అరవము—కీరుక్కీరై.

గుణము భావప్రకాశ.

శ్లో॥ తండులీయోలఘుః శీతో రూక్షః పిత్తకఫాస్రజిత్ ।
సృష్టమూత్రమలో రుచ్యో దీపనో విషహారకః ॥

చిర్రికూర తేలికగ, శీతలముగ, రూక్షముగ, పిత్తమును, కఫమును, రక్తదోషమును, జయించునదిగ, మూత్రమును, మలమును కలిగించునదిగ, రుచికరముగ, జఠరదీప్తిగ యుండును. విషమును హరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ తండులీయం హిమం రూక్షం రక్తపిత్తాతిసారనుత్ ।
హంతికాసం త్రిదోషంచ విషం స్థావరజంగమం ॥
దీపనం సన్నిపాతఘ్నం జ్వరాతిసారనాశనం ॥

చిర్రికూర శీతలముగ, రూక్షముగ, జఠరదీప్తిగయుండును. మరియు రక్తపిత్తమును, అతిసారమును, దగ్గును, త్రిదోషములను, స్థావర, జంగమవిషములను, సన్నిపాతమును, జ్వరాతిసారమును నాశముచేయును.

పత్రగుణము రాజనిఘంటు.

శ్లో॥ తండులీయక దలం హిమ మర్శః పిత్తరక్త విషకాస వినాశి।
గ్రాహకంచ మధురంచ విపాకే దాహశోష శమనం రుచిదాయి॥

చిర్రికూరఆకు శీతలముగ, మలబద్ధముగ, మధురపక్వముగ, రుచికరముగ యుండును. మరియు మొలలను, పిత్తమును, రక్తదోషమును, విషమును, దగ్గును, తాపమును, శోషను శమింపజేయును.

చిర్రిగుణము హారీతసంహిత.

శ్లో॥ స్వాదుపాక మసృక్పిత్త విషఘ్నం తండులీయకం।
వివిధవాత విడ్భంతా మూత్రవాత కఫేహితః॥

చిర్రికూర మధురపక్వమైనది. రక్తపిత్తమును, విషమును, సమస్త వాతరోగములను హరించును. మూత్రరోగమందు, వాతమందు, కఫరోగమందు హితమైనది

వేరుగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ తండులీయకమూలంస్యా దుష్ణం శ్లేష్మ వినాశనం।
రజోరోధకరం రక్త పిత్త ప్రదర సంహరం॥

చిర్రివేరు వేడిగలది, కఫమును నాశముచేయునది, ఆర్తవమును నిలుపునది, రక్తపిత్తమును, ప్రదరవ్యాధిని హరించును.

నీటిచిర్రిగుణము భావప్రకాశ,

శ్లో॥ కంచటం తిక్తకంరక్త పిత్తానిల హరంలఘు॥

నీటిచిర్రికూర చేదుగలది, రక్తపిత్తమును, వాతమును హరించునది. తేలికయినది.

మరియు ద్రవ్యగుణము.

శ్లో॥ కంచటం తిక్తకం గ్రాహిరక్త పిత్తాపహం స్మృతం॥

నీటిచిర్రికూర చేదుగలది, గ్రాహి, రక్తపిత్తమును హరించును.

వివరణము.

చిర్రికూర శాకప్రధాన తుప, ఇది సర్వత్రాయుండును. ఇది కొయ్యతోటకూర జాతిలో చేరినది, చిన్నచిన్న ఆకులుగలిగి యుండును. దీనివేరును, ప్రదరవ్యాధులలోను, సమూలమును, పారదదోషహరమునకు, మరియు ననేక విషయములలో యుపయోగింతురు. మాత్ర రెండుమాషములు. దీనిని కూరకుపయోగింతురు.

సునిషణ్ణకశాకము పేర్లు. (చవలకూర)

శ్లో॥ సునిషణ్ణ స్సూచిపత్ర శ్శూల్యకః శితివారకః।
శ్రీవారకః శిఖివారః స్వస్తికః కుక్కుటశ్శిఖీ॥

సునిషణ్ణ, సూచిపత్ర, శూల్యక, శితివారక, శ్రీవారక, శిఖివార, స్వస్తిక, కుక్కుటశిఖీ, (సునిషణ్ణక, శితివార, శితివర, కుక్కుట, శిఖి, పర్ణాశ, వితున్న, చుచు, సుశపత్ర, శితిచార, సూచ్యాహ్వయ, సూచ్యాహ్వ, సూచీపత్రక, కురంట, సూచిదల, శ్వేతవర, వత్స, ఇని సునిషణ్ణక శాకము, చవలకూర సంస్కృతనామములు. హిందీ — శిరియారి, చౌపతియా. కన్నడము — చింకలము.

Scientific (Pearsilea quadrifolia)



గుణము భావప్రకాశ.

శ్లో॥ సునిషణ్ణో హిమోగ్రాహీ మేహదోష త్రయాపహః।
అవిదాహీ లఘుస్స్వాదుః కషాయో రూక్షదీపనః॥
వృష్యో రుచ్యో జ్వరశ్వాస మేహకుష్ఠ భ్రమప్రణుత్॥

సునిషణ్ణకశాకము శీతలముగ, మలబద్ధముగ, అవిదాహి (వేడిచేయనిది,) తేలికగ, మధురముగ, వగరుగ, రూక్షముగ, జఠరదీప్తిగ, ధాతువృద్ధిగ, రుచికరముగ యుండును. మరియు ప్రమేహమును, త్రిదోషములను, జ్వరమును, శ్వాసను, మేహమును, కుష్ఠును, భ్రమను హరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ సునిషణ్ణోగ్ని కృద్వృష్యో గురుగ్రాహీ త్రిదోషజిత్।
కాసఘ్నో గ్రంధి వాతఘ్నో వ్రణహారీచ శోఫజిత్॥

సునిషణ్ణకశాకము (చవలకూర) జఠరదీప్తిగలది, ధాతువృద్ధికరమైనది, గురుకరమైనది, మలబద్ధముగలది, మరియు త్రిదోషములను, దగ్గును, గ్రంథిని, వాతమును, వ్రణమును, వాపును హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ సునిషణ్ణో లఘుర్గ్రాహీ వృష్యోగ్నికృ త్రిదోషహః।
మేధారుచి ప్రదోదాహ జ్వరహారి రసాయనః॥

సునిషణ్ణకశాకము (చవలకూర) తేలికగ, మలబద్ధముగ, ధాతువృద్ధిగ, జఠరదీప్తిగ, త్రిదోషహరముగ, మేధాజనకముగ, రుచిప్రదముగ యుండును. మరియు తాపమును, జ్వరమును హరించును. రసాయనము, (ఆయురారోగ్యములనిచ్చునది.

బీజగుణము.

శ్లో॥ సునిషణ్ణక బీజంతు మూత్రకృచ్ఛ్ర నివారణం॥

సునిషణ్ణకశాక (చవలకూర) బీజములు మూత్రకృచ్ఛ్రను హరించును.

లక్షణము భావప్రకాశ.

శ్లో॥ చాంగేరీ సదృశః పత్రై శ్చతుర్దల ఇతీరితః।
శాకో జలాన్వితే దేశే చతుష్పత్రీ తిచోచ్యతే॥

సునిషణ్ణకశాకము (చవలకూర) పులిచింతవలె నాల్గు ఆకుల దళముగలదిగాయుండును. ఈ శాకము, జలములోకూడిన ప్రదేశములో యుండును. దీనిని చతుష్పత్రియని చెప్పుదురు. ఇది వరిమళ్లలో విశేషముగా యుండును. దీనిని కూరకుపయోగింతురు.

వ్యా:—సునిషణ్ణకశాకమును, తెలుగు నిఘంటువులందు, చెంచలికూరయని, నామము ప్రసిద్ధముగా కనుపించుచున్నది. గాని, భావమిశ్రుడు వ్రాసిన లక్షణమునుబట్టి, ఇప్పుడు ప్రశిద్ధముగా వాడబడుచున్న చెంచలికూరగాక పత్రై పులిచింతా కారముగలదిగా గ్రహించవలెను. దానికి చవలకూరయను ప్రసిద్ధ నామకపేరు.

పులిచింత పేర్లు.

శ్లో॥ చాంగేరీ చక్రికా దంత శఠాంబ ష్ఠామ్లలోణికా।
అశ్మంత కశ్చతుర్వర్ణా పిపలీ చామ్లపత్రికా॥

చాంగేరీ, చక్రికా, దంతశఠా, అంబష్ఠా, అమ్లలోణికా, అశ్మంతక, చతుర్వర్ణ, పిపలీ, అమ్లపత్రికా, (క్షుద్రామ్లికా, శాక్వరీ, శఫరీ ఇవి పులిచింత సంస్కృతనామములు. హిందీ—చాంగేరీ, అంబిలోనా. కన్నడము—పులిసేసాప్పు. Scientific (Cakalis Corniculata)

గుణము భావప్రకాశ.

శ్లో॥ చాంగేరీ దీపనీరుచ్యా రూక్షోష్ణా కఫవాతనుత్।
పిత్తలామ్లా గ్రహణ్యర్శః కుష్ఠాతి సారనాశినీ॥

పులిచింతకూర జఠరదీప్తిగ, రుచికరముగ, రూక్షముగ, వేడిగ, పిత్తజనకముగ, పులుపుగ యుండును. మరియు కఫమును, వాతమును, గ్రహణిని, మొలలను, కుష్ఠును, అతిసారమును నాశము చేయును.

మరియు రాజనిఘంటువు.

శ్లో॥ చాంగేరీ శాకమత్యుష్ణం కటురేచన పాచనం।
దీపనం కఫవాతార్శః సంగ్రహణ్యతి సారజిత్॥

పులిచింతకూర అతివేడిగ, కారముగ, విరేచనకారిగ, జీర్ణముచేయునదిగ, జఠరదీప్తిగ యుండును. మరియు కఫమును, వాతమును, మొలలను, సంగ్రహణిని, అతిసారమును హరించును.

మరియు ధన్వంతరినిఘంటువు.

శ్లో॥ క్షుద్రామ్లా దీపనీవృష్యా వాతఘ్నీ జ్వరదోషజిత్।
పిత్తదాహా రుచింహన్తి మర్కటస్య విషాపహా॥

పులిచింతకూర జఠరదీప్తిగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాతమును, జ్వరదోషమును, పిత్తమును, తాపమును, అరుచిని, కోతివిషమును హరించును

మరియు చరకసంహిత.

శ్లో॥ దీపనీచోష్ణ వీర్యాచ గ్రాహిణీ కఫమారుతే।
ప్రశస్యతేమ్ల చాంగేరీ గ్రహణ్యర్శో హితాచసా॥

పులిచింతకూర జఠరదీప్తిగ, ఉష్ణవీర్యముగ, మలబద్ధముగ యుండును, మరియు కఫమును, వాతమును, గ్రహణిని, మొలలను నివారించుటయందు హితమైనది,

వివరణము.

పులిచింతకూర చిన్నచిన్న, గుండ్రని నాల్గు ఆకులుమట్టూ చక్రాకారముగా యుండి, భూమిమీద వ్యాపించు క్షుద్రలత, దీని ఆకు మొదట సన్నని బీజములున్నవ్వనుగునైఅంగిరి మొలచుచుండును. ఇది యున్నచోట తిరిగి పైరుచాయకనే పెరుగుచుండును. ఇది పులుపుగా యుండును. కూరకుపయోగింతురు. సర్వత్రాదొరకును,



చుక్కకూర పేర్లు.

శ్లో॥ చుక్రంతు చుక్రవాస్తుకం లికుచంచామ్ల వాస్తుకం।
దలామ్ల మమ్లశాకాఖ్య మమ్లాది హిలమోచికా॥

చుక్ర, చుక్రవాస్తుక, లికుచ, అమ్లవాస్తుక, దలామ్ల, అమ్లశాకాఖ్య, అమ్లాది, హిలమోచికా, (చుక్రికా, శతామ్ల, రవినీ, శతవధినీ, ఇవి చుక్కకూర సంస్కృతనామములు. హిందీ—చూకా. కన్నడము—అంబటి, ఆమటి. అరవము—శకలిక్కిరై. Scientific (Rumex vesicarius)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చుక్రం సావమ్ల పత్రంతు లఘూష్ణం వాతగుల్మనుత్।
రుచికృద్దీపనం పథ్యం ఈషత్పిత్త కరంపరం॥

చుక్కకూర అపులు పులుపుగ, తేలికగ, వేడిగ, రుచికరముగ, జఠరదీప్తిగ, పథ్యకరముగ, కొద్దిపిత్తము చేయునదిగ యుండును. మరియు వాతమును, గుల్మమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ చుక్రకం దుర్జరంభేది వాతజిత్పిత్తలం గురు॥

చుక్కకూర కఠినముగా జీర్ణమగునది, విరేచనకారి, వాతహరమైనది, పిత్తకరమైనది, గురుకరమైనది.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ చుక్రోగ్ని దీపనశ్చోష్ణో రుచికారీ లఘుస్స్మృతః। పిత్తలః సారకః పథ్యో హృత్యమ్లః శూలనాశకః॥ గుల్మాగ్నిమాంద్య హృత్పీడా బద్ధవిట్కామవాతహా। స్వాదుత్తృష్ణా వాంతి కఫ వాత గుల్మాప హోమతః॥ వాతంచ ముఖవైరస్యం నాశయే దితికీర్తితః॥

చుక్కకూర జఠరదీప్తిగ, వేడిగ, రుచికరముగ, తేలికగ, పిత్తజనకముగ, వ్యాపించునదిగ పథ్యకరముగ, అతిపులుపుగ, స్వాదిష్టముగ యుండును. మరియు శూలను, గుల్మమును, అగ్నిమాంద్యమును, హృదయపీడను, మలబద్ధమును, ఆమవాతమును, దాహమును, వాంతిని, కఫమును, వాతగుల్మమును, వాతమును, ముఖదోషమును, నాశముచేయును.

వివరణము.

చుక్కకూరమొక్కను తోటలలోను, దొడ్లలోను పెంచెదరు, దీనిఆకులు గుండ్రముగా మందముగా కొంచము ఆకుపచ్చగయుండును. ఇదిముదిరినవెనుక తెలుపురేకులుగల పూగుత్తికి ఆపువ్వులలో బీజములు ఏర్పడును. తిరిగి ఆపువ్వులనే నాటెదరు. దీనికాడ, ఆకుయావత్తు అమితపులుపుగా యుండును. దీనిని కూరకు ఉపయోగింతురు. ఇదిసర్వత్రాదొరకును.

మట్టుబచ్చలిపేర్లు.

శ్లో॥ ఉపోదకీ కలంబీచ పిచ్ఛిలా పిచ్ఛలచ్ఛదా।
మోహినీ మదశాకశ్చ విశాలాద్యాహ్యుపోదకీ॥

ఉపోదకీ, కలంబీ, పిచ్ఛిలా, పిచ్ఛిలచ్ఛదా, మోహినీ, మదశాక, విశాలా, యుపోదకీ, (వలిపోదకీ, ఉపోదికా, ఉపోదీ, పృచ్ఛక్రియ, పూతిక, పూతికా, మాలవా, అమృతవల్లరీ, ఇవి మట్టుబచ్చలి సంస్కృతనామములు. హిందీ—పోయికాసాగు. కన్నడము—బసలెసొప్పు, వెసళె. Scientific (Basella rrbra).

చిన్నబచ్చలిపేర్లు.

శ్లో॥ ఉపోదక్యా పరాక్షుద్రా సూక్ష్మపత్రాతు మండపీ॥

క్షుద్రఉపోదకీ, సూక్ష్మపత్రా, మండపీ, ఇవి చిన్నమట్టుబచ్చలి సంస్కృతనామములు. కన్నడము—కారియవలిచబసళె.

గుణము భావప్రకాశ.

శ్లో॥ పోతకీ శీతలాస్నిగ్ధా శ్లేష్మలా వాతపిత్తనుత్ ।
అకంఠ్యా పిచ్ఛిలానిద్రా శుక్రదా రక్తపిత్తజిత్ ॥
బలదా రుచికృత్పథ్యా బృంహణీ తృప్తికారిణీ ॥

మట్టుబచ్చలికూర శీతలముగ, స్నిగ్ధముగ, శ్లేష్మజనకముగ, వాత, పిత్తహరముగ, కంఠమున అహితవుగ, పిచ్ఛిలముగ, నిద్రను, శుక్లమును కలిగించునదిగ, రక్తపిత్తనివారకముగ, బలకరముగ, రుచికరముగ, పథ్యకరముగ, ధాతువృద్ధిగ, తృప్తికరముగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఉపోదకో కషాయోష్ణా కటుకా మధురాచసా ।
నిద్రాలస్య కరీరుచ్యా విష్టంభశ్లేష్మకారిణీ ॥

మట్టుబచ్చలికూర వగరుగ, వేడిగ, కారముగ, మధురముగ, నిద్రను ఆలస్యమును కలిగించునదిగ, రుచికరముగ, మలబద్ధముగ, శ్లేష్మజనకముగ యుండును.

మరియు చరకసంహిత.

శ్లో॥ మధురా మధురాపాకే భేదనీ శ్లేష్మవర్ధనీ ।
వృష్యా స్నిగ్ధాచ శీతాచ మదఘ్నీచ ఉపోదకా॥

మట్టుబచ్చలికూర మధురముగ, మధురపక్వముగ, విరేచనకారిగ, కఫవృద్ధిగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, శీతలముగ, మదనాశముగ యుండును.

చిన్నబచ్చలిగుణము రాజనిఘంటు.

శ్లో॥ రసవీర్య విపాకేషు సదృశీ పూర్వయాన్వయం ॥

చిన్నబచ్చలి రస, వీర్య, విపాకములయందు, బచ్చలికి సమానమైనది.

తీగబచ్చలిపేర్లు.

శ్లో॥ కలంబీ శతపర్వీచ కథ్యంతే తద్గుణాఅథ॥

కలంబీ, శతపర్వీ, (కడంబీ, కలంబు, కలంబికా, ఇవి తీగబచ్చలి సంస్కృతనామములు మరియు మట్టుబచ్చలి గుణములేకలవు. హిందీ—కలంబీశాక. Scientifie (I Pomaea reptans).



గుణము భావప్రకాశ.

శ్లో॥ కలంబీ స్తన్యదాప్రోక్తా మధురాశుక్రకారిణీ॥

తీగబచ్చలి స్తన్యములను కలిగించునది, మధురమైనది. శుక్లకారకమైనది.

అడవిబచ్చలిపేర్లు,

శ్లో॥ ఉపోదకీ తృతీయాచ వన్యజా వనజాహ్వయా॥

తృతీయఉపోదకీ, వన్యజా, వనజాహ్వయా, ఇవి అడవిబచ్చలి సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వనజో పోదకీతిక్తా కటూష్ణా రోచనీచసా ॥

అడవిబచ్చలి చేదుగ, కారముగ, వేడిగ, ముఖమును శుద్ధిపరచునదిగ యుండును.

దుంపబచ్చలి పేర్లు.

శ్లో॥ మూలపోతీ క్షుద్రవల్లీ పోతికా క్షుద్రపోతికా ।
క్షుపో పోదకా నామ్నీచవల్లీః శాకట పోతికా ॥

మూలపోతీ, క్షుద్రవల్లీ, పోతికా, క్షుద్రపోతికా, క్షుపోపోదక, వల్లి, శాకటపోతిక, ఇవి దుంపబచ్చలి సంస్కృతనామములు. కన్నడము—తోంటవసళె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మూలపోతీ త్రిదోషఘ్నీ వృష్యాబల్యా లఘుస్స్మృతః ।
బలపుష్టి కరీరుచ్యా జఠరా నలదీపనీ ॥

దుంపబచ్చలి త్రిదోషహరముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, తేలికగ, బలమును, పుష్టిని కలిగించునదిగ, రుచికరముగ, జఠరాగ్నిని దీపింపజేయునదిగ యుండును.

వివరణము.

బచ్చలిభూభగమున తీగెగను, చాలభేదములుగా యుండును. మట్టుబచ్చలిని, తోటలలోను, చేలలోను మళ్ళుగా వేసి నీళ్ళుపోసి పెంచెదరు. ఇది లావుగల కొమ్మలు, మందముగా, కొంచము పొడవు వెడల్పుగలిగిన, ఆకులు గలిగియుండును, ఇది ముదిరిన గెలలువేసి కాయలుకాయును. దీని కొమ్మల సహితముగ త్రుంచుకొనివచ్చి, కూరవండి భుజించెదరు. విరిచిన, కొమ్మలుతిరిగి పెరుగును. దీనిలోనే చిన్న పెద్ద భేదములుగలవు.

తీగబచ్చలి ఆకులు, కాడ, కాయలు మట్టుబచ్చలివలెనే యుండి, తీగపాకినను, దీనిని పందిళ్ళకెక్కించి, కూరకుపయోగింతురు.

అరణ్యములలో తీగపాకిన బచ్చలి యొకటిగలదు, ఆకారమంతయు, తీగబచ్చలి వలెనే యుండును. పైవానికన్నిటికి పేర్లుండును.

దుంపబచ్చలికూడా తీగబచ్చలి ఆకారముగానే యుండి, భూమిలో దుంపమాత్రముండును. ఇది అరుదుగా దొరకును.

### చిలకతోటకూర పేర్లు.

శ్లో॥ శ్వేతఛిల్లీతు వాస్తుకి సుపత్రా శ్వేతఛిల్లికా।
పీతఛిల్ల్యాం పఛిల్లీచ జ్వరఘ్నీ క్షుద్రవాస్తుకీ॥

శ్వేతఛిల్లీ, వాస్తుకి, సుపత్రా, శ్వేతఛిల్లికా, శీతఛిల్లీ, ఛిల్లీ, జ్వరఘ్ని, క్షుద్రవాస్తుకి, ఇవి తెల్లచిలుక తోటకూర సంస్కృతనామములు. కన్నడము—బిళియచిల్లిక్. Scientific (Chenopodium Virde)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతఛిల్లీ సుమధురా క్షారాచ శిశిరాచసా।
త్రిదోష శమనీపత్యా జ్వరదోష వినాశనీ॥

తెల్లచిలకతోటకూర మధురముగ, క్షారముగ, శీతలముగ, పథ్యకరముగ యుండును. మరియు త్రిదోషములను, జ్వరదోషమును నశింపజేయును.

### యఱ్ఱచిలక తోటకూర పేర్లు.

శ్లో॥ అన్యా శుకఛిల్లీ స్యాత్సుఛిల్లీ శ్వాసఛిల్లికా॥

శుకఛిల్లి, సుఛిల్లి, శ్వాసఛిల్లికా, ఇవి యఱ్ఱచిలక తోటకూర సంస్కృతనామములు. కన్నడము—నాయఛిల్లికె.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వఛిల్లీ కటుతీక్ష్ణాచ కండూతి వ్రణహారిణీ॥

యఱ్ఱచిలకతోటకూర కారముగ, తీక్ష్ణముగ యుండును. దురదను, వ్రణమును హరించును.

### వివరణము.

చిలకతోటకూర మూడు గజములెత్తువఱకు పెరుగును, దీనికి పెరుగుతోటకూరవలెనే కొమ్మలువిడను పెన్ను చేయును, దీనిఆకులు పెరుగుతోటకూర ఆకులకన్న చిన్నవిగా యుండును. వెన్నులో సల్లపూసలవంటి సన్నని బీజములుండును. ఇది తెలుపుగను, తెలుపులేకుండా రెండుభేదములుగా యుండును. దీనిని కూరకుపయోగింతురు. ఇది పైరుచాయకనే స్వయముగా యుత్పన్నమగును. ఇది సర్వత్రా దొరకును.

### కొయ్యతోటకూర పేర్లు.

శ్లో॥ చంచుశ్చ విజలాచుంచుః కలభీ వీరపత్రికా।
చుంచుర చుంచుపత్రశ్చ సుశాకః క్షేత్రసంభవః॥

చంచు, విజలా, చుంచు, కలభీ, వీరపత్రికా, చుంచుర, చుంచుపత్ర, సుశాక, క్షేత్రసంభవ, (చించా, చంచుక్షీ, భీరుపత్రికా, దారుకారామశాక, ఇవి కొయ్యతోటకూర సంస్కృతనామములు.

### పెద్దకొయ్యతోటకూర పేర్లు.

శ్లో॥ బృహచ్చుంచు ర్విషారిస్స్యా న్మహాచుంచుః సుచుంచుకా।
స్థూలచుంచూ దీర్ఘపత్రీ దివ్యగంధాచ సప్తధా॥

బృహచ్చుంచు, విషారి, మహాచుంచు, సుచుంచుకా, స్థూలచుంచూ, దీర్ఘపత్రీ, దివ్యగంధా, ఇవి పెద్దకొయ్యతోటకూర సంస్కృతనామములు.



### చిన్నకొయ్యతోటకూర పేర్లు.

శ్లో॥ క్షుద్రచుంచుః చుంచుఃస్యా చంచుః శుకచుంచుకా।
త్వక్సారా భేదనీక్షుద్రా) కటుకా చిరపత్రికా॥

క్షుద్రచుంచు, చుంచు, చంచు, శుకచుంచుక, త్వక్సారా, భేదిని, క్షుద్రా), కటుకా, చిరపత్రికా, (శుకపత్రికా, ఇవి చిన్నకొయ్యతోటకూర సంస్కృతనామములు. హిందీ—చంచు· చేలునా, చేచుక. కన్నడము—చుంచు.

### కొయ్యతోటకూర గుణము రాజనిఘంటు.

శ్లో॥ చుంచుస్తు మధురాతీక్ష్ణా కషాయా మలశోషణీ।
గుల్మోదర విబంధార్శో గ్రహణీ రోగహారిణీ॥

కొయ్యతోటకూర మధురముగ, తీక్ష్ణముగ, వగరుగ, మలమును శోషింపజేయునదిగయుండును. మరియు గుల్మమును, ఉదరమును, మలబద్ధమును, మొలలను, గ్రహణిని హరించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ చంచుః శీతాసరా రుచ్యాస్వాద్వీ దోషత్రయాపహా।
ధాతుపుష్టి కరీబల్యా మేధ్యా పిచ్ఛిలికాస్మృతా॥

కొయ్యతోటకూర శీతలముగ, వ్యాపించునదిగ, రుచికరముగ, మధురముగ, త్రిదోషహరముగ, ధాతుపుష్టిగ, బలకరముగ, మేధాజనకముగ, పిచ్ఛిలముగ యుండును.

### కొయ్యతోటకూర గుణము గుణపాఠము.

శ్లో॥ దారుకా రామశాకం స్యాదత్యుష్ణం పిత్తరోగదం।
హృద్యచ్ఛాలం మేహరోగంస్యా వాతరోగస్య వర్ధనం॥

కొయ్యతోటకూర అతివేడిగ, పిత్తరోగకరముగ, హృదయవ్యసనకారిగ, ప్రమేహరోగకారకముగ, వాతరోగవృద్ధిగ యుండును.

### పెద్దకొయ్యతోటగుణము రాజనిఘంటు.

శ్లో॥ మహాచుంచూ కటూష్ణాచ కషాయా మలరోధనీ।
గుల్మశూలోదరార్శోర్తి విషఘ్నీచ రసాయనీ॥

పెద్దకొయ్యతోటకూర కారముగ, వేడిగ, వగరుగ, మలమును శోధించునదిగ యుండును. మరియు గుల్మమును, శూలను, ఉదరమును, మొలలను, విషమును హరించును. రసాయనము, (ఆయురారోగ్యముల నిచ్చునది.

### చిన్నకొయ్యతోటకూర గుణము రాజనిఘంటు.

శ్లో॥ క్షుద్రచుంచుస్తు మధురా కటూష్ణాచ కషాయికా।
దీపనీ శూలగుల్మార్శః శమనీచ విబంధకృత్॥

చిన్నకొయ్యతోటకూర మధురముగ, కారముగ, వేడిగ, వగరుగ, జఠరదీప్తిగ యుండును. మరియు శూలను, గుల్మమును, మొలలను శమింపజేయును. మలబద్ధమును కలిగించును.

బీజముల గుణము.

శ్లో॥ చంచుబీజం కటూష్ణంచ గుల్మశూలోదరార్తిజిత్ ।
విషం త్వగ్దోష కండూర్తి అశ్మరోద్గత విషాపహం ॥

కొయ్యతోటకూర బీజములు కారముగ, వేడిగ యుండును. మరియు గుల్మమును, శూలను, ఉదరవ్యాధిని, విషమును, చర్మదోషమును, దురదను, మొలకవిషమును, దుష్టవిషమును హరించును.

వివరణము.

కొయ్యతోటకూర మొక్కను తోటలలోను, దొడ్లలోను, వర్షాకాలమున వేసి పెంచి, కూరకుపయోగింతురు. ఇది చిన్న పెద్ద మొదలగు భేదములుగా యుండును. సామాన్యముగా పెంచబడు కొయ్యతోటకూర, చిన్నమొక్కయు, కాడ కొంచము ఎఱుపుగ, ఆకులు, ఈనెలు ఎఱుపుగ, ఆకు పచ్చగయుండి, దొగ్గలకూర ఆకులకన్న, చిన్నవిగాయుండి, దీనికొమ్మలకు చివరను వెన్ను వేసి, ఆవెన్నులో, నల్లపూసలవంటి, బీజములుండును. ఇది సర్వత్రాదొరకును.

పెరుగుతోటకూర పేర్లు.

శ్లో॥ మారిషో బాష్పకో మార్షః శ్వేతరక్తశ్చసస్మృతః ।

మారిష, బాష్పక, మార్ష, ఇవి పెరుగుతోటకూర సంస్కృతనామములు. ఇది తెలుపు, ఎఱుపు రెండుభేదములుగలదు. హిందీ— సఫేదుమరసా, లాలుమరసా, నటడా. Scientific (Amaranthus Oleraceus)

తెల్లదానిగుణము భావప్రకాశ,

శ్లో॥ మారిషో మధురశ్శీతో విష్టంభీ పిత్తనుద్గురుః ।
వాతశ్లేష్మకరో రక్తపిత్తను ద్విషమాగ్నిజిత్ ॥

తెల్ల పెరుగుతోటకూర మధురముగ, శీతలముగ, మలబద్ధకరముగ, పిత్తహరముగ, గురుకరముగ, వాత, కఫములను కలిగించునదిగ యుండును. మరియు రక్తపిత్తమును, విషమాగ్నిని హరించును.

యఱ్ఱపెరుగుతోటకూరగుణము భావప్రకాశ.

శ్లో॥ రక్తమారిషో గురుర్నాతి సక్షారో మధురస్సరః ।
శ్లేష్మలః కటుకః పాకే స్వల్పదోషఉదీరితః ॥

యఱ్ఱపెరుగుతోటకూర స్వల్పగురుకరముగ, క్షారముగ, మధురముగ, విరేచనకారిగ, కఫజనకముగ, కటుపక్వముగ, స్వల్పదోషముగలదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ మారిషో మధురః శీతోవిష్టంభీ పిత్తజిద్గురుః ।
రక్తనాడ్యాదయ శ్చాస్యేతజ్జాతీయాశ్చతద్గుణాః ॥

పెరుగుతోటకూర మధురముగ, శీతలముగ, మలబద్ధముగ, పిత్తహరముగ, గురుకరముగ యుండును. ఈజాతిలోనే యఱ్ఱకాడలు ఆకులు మొదలుగాగల యఱ్ఱపెరుగుతోటకూర, తెల్లదానితో సమానగుణములు గలది.



మరియు ద్రవ్యగుణము.

శ్లో॥ మారిషో మధురః శీతోవిష్టంభీ గురుపిత్తనుత్ ।

పెరుగుతోటకూర మధురముగ, శీతలముగ, మలబద్ధముగ, గురుకరముగ, పిత్తహరముగ యుండును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ మారిషో రేచనః శీతోగురుశ్శ్లేష్మస్త్రిదోషజిత్ ।

పెరుగుతోటకూర విరేచనకారిగ, శీతలముగ, గురుకరముగ యుండును. మరియు మేహరోగమును, త్రిదోషములను హరించును.

వివరణము.

పెరుగుతోటకూరచెట్టు రెండుగజముల యెత్తువరకు పెరుగును. ఇది తెలుపుజాతిలో అతి తెలుపుగను, కొంచము తెలుపు తక్కువగను, యెఱుపు రకములో అతియెఱుపును, తక్కువ యెఱుపుగను, రెంటినిపోలక, సామాన్యరూపముగాను, అనేక భేదములుగాయుండును. దీనిమాను, కాడ బహుకోమలముగా మృదువుగా యుండును. దీనికాడమైపొరను తొలగించి ముదురుకాడనుకూడా కూరవండుదురు. లేతకాడ ఆకులు యేమియు తొలగింపకనే కూరకుపయోగింతురు. ఆకులు భూసారమునుసరించి అరచేతి వెడల్పు వరకు కొనలుగలిగి, బహుఅందముగా యుండును. దీనికి కొమ్మచివరలను వెన్నువేసి, ఆవెన్నున నల్లపూసలవంటి నల్లని సన్నబీజములుండును. తోటకూరజాతి బీజములన్నియు నొకేరీతిగనే యుండును. ఇది సర్వత్రాదొరకును.

సన్నపావలికూరపేర్లు.

శ్లో॥ లోణా లోణీచ కథితా బృహల్లోణీతు ఘోటికా ।

లోణా, లోణీ, ఇవి సన్నపావలికూర సంస్కృతనామములు. బృహల్లోణీ, ఘోటికా, (ఘోటిలా, ఘోటికా, ఘోటీ, కలంబు, కవలాలుక, ఇవి పావలికూర సంస్కృతనామములు. హిందీ— నోనియా, పల్ఫా, అమ్లనోనియా. కన్నడము— గోళి. Scientific (Portnlacea oleracea)

సన్నపావలి గుణము భావప్రకాశ.

శ్లో॥ లోణీ రూక్షాస్మృతాగుర్వీ వాతిశ్లేష్మ హారీపటుః ।
అర్శోఘ్నీ దీపనీచామ్లా మందాగ్ని విషనాశినీ ॥

సన్నపావలికూర రూక్షముగ, గురుకరముగ, వాత, కఫహరముగ, క్షారముగ, మొలలను నివారించునదిగ, జఠరదీప్తిగ, పులుపుగ, యుండును. మరియు అగ్నిమాంద్యమును, విషమును నశింపజేయును.

పావలిగుణము భావప్రకాశ.

శ్లో॥ ఘోటికామ్లా సరోష్ణా వాతకృత్కఫపిత్తహృత్ ।
వాగ్దోష వ్రణగుల్మఘ్నీ శ్వాస కాస ప్రమేహనుత్ ॥
శోథలోచన రోగేచ హితాతిక్తైరుదాహృతా ॥

పావలికూర పులుపుగ, విరేచనకారిగ, వేడిగ, వాతజనకముగ, కఫమును, పిత్తమును, వాగ్దోషమును, వ్రణమును, గుల్మమును, శ్వాసను, దగ్గును, ప్రమేహమును హరించును, వంజరోగ, నేత్రరోగములయందు హితమైనది.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఘోలికా రుచిదా పథ్యా పిత్తఘ్నా చామ్లికామతా।
సరా కఫకరీ చోష్ణా వాత శ్లేష్మోపనాశినీ॥
గుల్మ వ్రణ శ్వాస కాస నేత్రరుఙ్మేహశోథహా॥

పావలికూర రుచికరముగ, క్షారముగ, పిత్తజనకముగ, పులుపుగ, విరేచనకారిగ, కఫజనకముగ, వేడిగ యుండును. మరియు వాతమును, గుల్మమును, వ్రణమును, శ్వాసము, దగ్గును, నేత్రరోగములను, ప్రమేహమును, నంజును నాశము చేయును.

మరియు

శ్లో॥ రాజపూర్వా ఘోలికాతు హ్రస్వా చామ్లా పటుః స్మృతా।
రుచ్యా కటుశ్చ గుర్వీచ దీపకాగ్నేః కఫాపహా॥
వాతం పార్శ్వం చాగ్నిమాంద్యం విషం శుక్రంచ నాశయేత్॥

రాజపావలికూర రూక్షముగ, పులుపుగ, క్షారముగ, రుచిగ, కారముగ, గురువుగ, జఠర దీప్తిగ యుండును. మరియు కఫమును, వాతమును, మొలలను, అగ్నిమాంద్యమును, విషమును, శుక్లమును నాశము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ క్షుద్రఘోలికా పిత్తలా సరా కఫకరీచ కట్వీ జీర్ణజ్వరార్తిహా।
శ్వాస కాసహా గుల్మనాశినీ మేహ శోథహా సా రసాయనీ॥
వాతహా మతా చోష్ణకారిణీ చామ్లికామతా నేత్రరోగహా।
చర్మదోషహా వ్రణహానీమతా పూర్వవైద్యకైః సా నిరూపితా॥

అమితచిన్నని ఆకుల పావలికూర పిత్తకరముగ, విరేచనకారిగ, కఫజనకముగ, క్షారముగ, రసాయనముగ, వేడిగ, పులుపుగ యుండును. మరియు జ్వరమును, శ్వాసను, దగ్గును, గుల్మమును, ప్రమేహమును, వాపును, వాతమును, నేత్రరోగమును, చర్మదోషమును, వ్రణమును హరించును.

వివరణము.

పావలికూర అమితచిన్న ఆకులుగ, వానికన్న పెద్దవిగా, మరికొంచము పెద్దవిగా ఆకులుగలిగి, రంగునందు. తెలుపు, మెరుపు, ఆకులలో అతిఆపపచ్చ మొదలగు రంగులభేదముచే అనేకరీతులుగా యుండును. ఇదిచిన్నని మందముగుఆకులు సన్ననికాడ నిండుగాగలిగి, తీగవలెప్రాకి వ్యాపించును. ఇది మడుగులమీదను, పెంటదిబ్బల మీదను, యింకా చెరువుల ప్రాంతముల యందును, సర్వత్రాయుండును. దీనిని కూరవపయోగింతురు.

పాలంకికూరపేర్లు.

శ్లో॥ పాలక్యంతు పలక్యాయాం మధురా క్షురపత్రికా।
సుపత్రా స్నిగ్ధపత్రాచ గ్రామీణా గ్రామ్యవల్లభా॥

పాలక్య, పలక్యాయా, మధురా, క్షురపత్రికా, సుపత్రా, స్నిగ్ధపత్రా, గ్రామీణా, గ్రామ్యవల్లభా, (పాలాక్యా, వాస్తుకాకార, ఘురికా, శీరిపచ్ఛదా, పలక్యా, గ్రామిణీ, క్షురికా,



పాలంక్యా, పాలంకీ ఇవి పాలంకికూర సంస్కృతనామములు. హిందీ—పాలక్‌శాక్
Scientific (Betamaritima)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పాలక్యమీషత్కటుకం మధురం పథ్యశీతలం।
రక్తపిత్తహరం గ్రాహి జ్ఞేయం సంతర్పణం పరం॥

పాలంకికూర స్వల్పకారముగ, మధురముగ, పథ్యకరముగ, శీతలముగ, రక్తపిత్తహరముగ, మలబద్ధకరముగ, తృప్తికరముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పాలక్యా వాతలా శీతా శ్లేష్మలా భేదనీ గురుః।
విష్టంభినీ మదశ్వాస పిత్త రక్త కఫాపహా॥

పాలంకికూర వాతజనకముగ, శీతలముగ, కఫకరముగ, దోషములభేదించునదిగ, గురువుగ, మలబద్ధముగ యుండును. మరియు మదమును, శ్వాసను, పిత్తమును, రక్తదోషమును, కఫమును హరించును. పాలంకికూర చక్రవర్తికూరా కారముగా యుండును.

దొగ్గలికూరపేర్లు.

శ్లో॥ కణంజరః కుణంజీచ కణంజో రణ్యవాస్తుకః॥

కణంజర, కుణంజీ, కణంజ, అరణ్యవాస్తుక, (క్షేత్రశాక, సుశాక, మంజరీ, శ్వేతమంజరీ, బుభుక్షువల్లభ, ఇవి దొగ్గలికూర సంస్కృతనామములు. హిందీ—లోనురా. కన్నడము—గోరోజ యాపలేయం. Scientific (Chenopodium Virde).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కణంజర స్త్రిదోషఘ్నో మధురో రుచ్యదీపకః।
ఈషత్కషాయః సంగ్రాహీ పిత్త శ్లేష్మకరో లఘుః॥

దొగ్గలికూర త్రిదోషహరముగ, మధురముగ, రుచికరముగ, జఠరదీప్తిగ, స్వల్పవగరుగ, మలబద్ధముగ, పిత్తమును, శ్లేష్మమును కలిగించునదిగ, తేలికగ యుండును.

వివరణము.

దొగ్గలికూర తోటకూరజాతిలో చేరినది. ఇదిన్నీ తోటకూర ఆకులవంటి ఆకులు కాడవెన్ను బీజములు మొదలగునవి కలిగియుండును. దీనిని కూరవపయోగింతురు. ఇది సర్వత్రా దొరకును.

నాడీశాకముపేర్లు.

శ్లో॥ నాడీకం కాలశాకంచ శ్రాద్ధశాకంచ కాలకం॥

నాడిక, కాలశాక, శ్రాద్ధశాక, కాలక ఇవి నాడీ సంస్కృతనామములు. హిందీ—నాడీశాక్

గుణము భావప్రకాశ.

శ్లో॥ కాలశాకం సరం రుచ్యం వాతకృత్కఫశోథహృత్।
బల్యం రుచికరం మేధ్యం రక్త పిత్తహరం హిమం॥

వాపీశాకము విరేచనకారిగ, రుచికరముగ, వాతజనకముగ, కఫమును, వాపును నివారించు నదిగ, బలకరముగ, రుచిగ, మేధాకరముగ, రక్తపిత్తహరముగ, శీతలముగ యుండును.

పట్టశాకము పేర్లు.

శ్లో॥ పట్టశాకస్తు నాడీకో నాడీశాకశ్చ సస్మృతః॥

పట్టశాక, నాడీక, నాడీశాక, (నాడీక, శేముక, శేమలీ, శేమ, పర్వాలోచన, ఇవి పెద్ద తూటికూర సంస్కృతనామములు. హిందీ—పటుపిశాక.

గుణము భావప్రకాశ.

శ్లో॥ నాడీకో రక్తపిత్తఘ్నో విష్టంభీ వాతకోపనః॥

పట్టశాకము రక్తపిత్తహరముగ, మలబద్ధముగ, వాతమును, వృద్ధిచేయునదిగ యుండును.

తూటికూర పేర్లు.

శ్లో॥ కుంభికా వారిపర్ణీచ వారిమూలీ ఖమూలికా।
ఆకాశమూలీ కుత్సృణం కుముదా జలవల్కలం॥

కుంభికా, వారిపర్ణీ, వారిమూలీ, ఖమూలికా, ఆకాశమూలీ, కుత్సృణ, కుముదా, జలవల్కల, (శ్వేతపర్ణా, ఆకాశమూలీ, పానీయపృష్ఠజ, కుంభీ, వారిమూలీ, ఖమూలీ, పర్ణీ, పృశ్నీ, వారికర్ణిక, జలాధిక, వాతకర్ణీ, ఇవి తూటికూర సంస్కృతనామములు. హిందీ—జలకుంభీ, కుంభీ. కాయి. కన్నడము—హంబలా.

గుణము.

శ్లో॥ వారిపర్ణీ హిమాతిక్తా లఘ్వీస్వాద్వీ సరాకటుః।
దోషత్రయ హరీరూక్ష శోణిత జ్వరశోషకృత్॥

తూటికూర శీతలముగ, చేదుగ, తేలికగ, మధురముగ, విరేచనకారిగ, కారముగ, త్రిదోషహరముగ, రూక్షముగ, రక్తవికారమును, జ్వరమును శోషింపజేయునదిగ యుండును.

వివరణము.

తూటికూర చెరువులలోను, సరస్సులలోను, యల్లప్పుడు నీరుండు మడుగులలోను యుండును. దీనికి గ కణుపులుగలిగి, బోలుగాయుండును. ఆకులు, కొనలుగలిగి పొడవుగా యుండును. పూలు, శాకావలె గుట్టముగలిగి తెల్లగాయుండి, లోపట మెరుపు, ఊదారంగుండును, దీని ఆకును కూరవండి భక్షించెదరు. ఇది సర్వత్రానికారకము.

హిలమోచికశాకము పేర్లు.

శ్లో॥ హిలమోచీ త్రివృత్పర్ణీ విషఘ్నీ హిలమోచికా।

హిలమోచీ, త్రివృత్పర్ణీ, విషఘ్నీ, హిలమోచికా, (బ్రహ్మీ, శంఖధరా, ఆచారి, బ్రాహ్మీ, మోచీ, మత్స్యాంగీ, హేలంబీ, మంచీ, మత్స్యాక్షీ, జలబ్రహ్మీ, చక్రాంగీ, ఇవి హిలమోచిక శాకము సంస్కృతనామములు. హిందీ—హులుహులు, హురహులు. Scientific (Hiugtsha repeus)



గుణము భావప్రకాశ.

శ్లో॥ శోథంకుష్ఠం కఫంపిత్తం హరతే హిలమోచికా॥

హిలమోచికశాకము వాపును, కుష్ఠును, కఫమును, పిత్తమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ హిలమోచీ సరాతిక్తా కుష్ఠఘ్నీ కఫపిత్తజిత్॥

హిలమోచీశాకము విరేచనకారిగ, చేదుగ యుండును. మరియు కుష్ఠును, కఫమును, పిత్తమును హరించును.

లక్షణము.

హిలమోచికశాకమును బ్రహ్మ సువర్చలకూడా యనెదరు. ఇది నీటితోకూడిన భూమియం దుత్పన్నమగును. ఇది బ్రహ్మీలో, (సర్వతిలో భేదముగా యెన్నబడును.

పుట్టగొడుగు పేర్లు.

శ్లో॥ ఉక్తం సంస్వేదజం శాకం భూమిచ్ఛత్రం శిలీంధ్రకం।
క్షితిగోమయ కాష్ఠేషు వృక్షాదిషు తద్భవేత్॥

సంస్వేదజశాక, భూమిచ్ఛత్ర. శిలీంధ్రక, (భూచ్ఛత్ర, పృథ్వీకంద, శిలీంధ్ర, కవచ, భూమిచ్ఛత్ర, భూమిస్ఫోట, ధరాంకుర, భూసత, ఛత్ర, ఛత్రాక, ఉచ్ఛిలీంధ్రము, స్వేదజ, ఇవి పుట్టగొడుగు సంస్కృతనామములు. ఇది భూమి, పేడ, కర్రలు, చెట్లు మొదలగు వానిమీద నుత్పన్నమగును. హిందీ—సాంపకాఛత్రీ, ఛత్రోనా, అంగ్లము. (Ruslroom) Scientific Faugi)

గుణముభావప్రకాశ.

శ్లో॥ సర్వేసం స్వేదజాః శీతా దోషలాః పిచ్ఛిలాశ్చతే। గుర్వశ్ఛర్ద్యతిసార
జ్వర శ్లేష్మామయ ప్రదాః॥ శ్వేతశుభ్రస్థలీ కాష్ఠవంశగో వ్రజసంభవాః।
నాతిదోషకరాస్తేస్యుః శేషాస్తేభ్యోవిగర్హితాః॥

సమస్తవిధములగు పుట్టగొడుగులు శీతలమైనవి, దోషకార్లు, పిచ్ఛిలమైనవి, గురుతరమైనవి, మరియు అతిసారమును, జ్వరమును, కఫసంబంధరోగములను కలిగించును. తెల్లగానుండు పరిశుభ్రమైనటువంటి భూమియందుత్పన్నమైన, కర్రలు, వెదుర్లు, పేడ, మీట్లయందుత్పన్నమైన, పుట్టగొడుగులు, స్వల్పదోషముగలవి. మిగిలినచోట్లను బుట్టినవన్నియు అమితదోషముగలవి.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ శీతా బల్యా సుస్వేదానీ గురుశ్ఛేద కరామధుః। త్రిదోషకారిణీ వృష్యా క
ఫదాచమతాబుధైః॥ భేదాస్త్రయః సమాఖ్యాతాః కృష్ణో రక్తశ్చపాండు
రః। కృష్ణారసేచ పాకేచ మధురోష్ణాగురుఃస్మృతా॥ శ్వేతాతు పాకా
లేచ గుర్వీ రక్తాల్పదోషదా॥

పుట్టగొడుగు శీతలముగ, బలకరముగ, గురుతరముగ, భేదించునదిగ, మధురముగ, త్రిదోషజనకముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, యుండును. ఇది నలుపు, యెరుపు, తెలుపు, రంగులభేదము చేతను, మూడురీతులుగాయుండును. నలుపు పుట్టగొడుగు, రసమందు, పక్వమందు మధురముగ, వేడి

గ, గురుకరముగ యుండును. తెల్లపుట్టగొడుగు పక్వకాలమందు గురువైనది. యెఱ్ఱపుట్టగొడుగు, స్వల్పదోషముగలది.

విపరణము.

పుట్టగొడుగు పుట్టలమీదను, తుప్పప్రదేశములమీదను, చెడిపోయిన మ్రానులమీదను, రంగులభేదముగాను, చిన్న పెద్ద భేదములుగను, అనేకరీతులుగా యుండును. ఇవి పుట్టువప్పుడు పూమొగ్గవలెయుండి, ముదిరిన గొడుగువలె విచ్చును. ఇవి గొడుగువలె విరకపూర్వము కూరకుపయోగింతురు. ఇవి వర్ష ఋతువునందు ఉత్పన్నమగును.

కాబేజీపూలపేర్లు.

శ్లో॥ కేముకా కేముకః కేంబు సుపత్రాదలమాలినీ।
కేలూటః స్వల్పవిటపః స్వాదుకందశ్చ పోలినీ॥

కేముకా, కేముక, కేంబు, సుపత్రా, దలమాలినీ, కేలూట, స్వల్పవిటప, స్వాదుకంద, పోలినీ, (పేముక, పేమనీ, పేమ, పేచికా, జలసారిణీ, కేముకా ఇవి కాబేజీ సంస్కృతనామములు. హిందీ—కేఉంఆ. ఆంగ్లము—కేబేజీ. Cabezi· Scientific (Costns speciosus).

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కేలూటకంతు మధురం రూక్షమచ్ఛంచ శీతలం।
భేదకం గ్రాహకం రుచ్యం గురుపిత్తకఫాపహం॥
వాతనాశకరం నైవ కందేప్యేతే గుణాఃస్మృతాః॥

కాబేజీ మధురముగ, రూక్షముగ, స్వచ్ఛముగ, శీతలముగ, భేదకముగ, మలబద్ధముగ, రుచికరముగ, గురుకరముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, వాతమును నాశము చేయును. దీనిదుంపకూడా పైగుణములుగలది.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కేముకః కటుకఃపాకే తిక్తం గ్రాహీ హిమంలఘు।
దీపనం పాచనం హృద్యం కఫ పిత్త జ్వరాపహం॥
కుష్ఠ కాస ప్రమేహార్శనాశనం వాతలంకటు॥

కాబేజీ కటుపక్వముగ, చేదుగ, మలబద్ధముగ, శీతలముగ, తేలికగ. జఠరదీప్తిగ, జీర్ణకారిగ, మనఃప్రియముగ, వాతజనకముగ, కారముగయుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, కుష్ఠును, దగ్గును, ప్రమేహమును, మొలలను, నాశము చేయును.

విపరణము.

క్యాబేజీపును దొడ్లలోను, తోటలలోను, వేసి పెంచుదురు. ఇది చాలావెడల్పు, మందము, ఆకులోపటిభాగమున, అకులుగలిగియుండి, చెట్టుమధ్యను, గుమ్మడికాయవలె ఆకులుచుట్టుకొనిన మొగ్గ నక్షత్రవలె చిన్నగుమ్మడికాయంత గుండ్రముగా బయలువెడలును. ఆగుత్తినికోసి ఆచేతలకుల సహితముగా తరిగి కూరకుపయోగింతురు. ఇది తెంగుకూర. మెడ్రాసు ప్రాంతములలో మార్కట్టులలో విశేషముగా దొరకును. మరియు చాలాహోట్లనొరకును. దీనివిత్తనము ఖరీదని మొలిపింతురు. దూరదేశముగా భావించునది.



కోసుకూర ముట్టకోసుకూరపేర్లు.

శ్లో॥ పుష్పగోభీ స్వాదుశాకా మధ్యపుష్పా బృహద్దలా॥

పుష్పగోభీ, స్వాదుశాకా, మధ్యపుష్పా, బృహద్దలా, (పీతపుష్పా, పుష్పశాకా, ఇది కోసుకూర, ముట్టకోసుకూర సంస్కృతనామములు, హిందీ—ఫూలగోభీ, గోభీకాఫూలు, గోభీ, ఆంగ్లము Canli flower.

కోసుకూరగుణము సాలిగ్రామ.

శ్లో॥ పుష్పగోభీ గురుస్వాద్వీ వాతశోఫ ప్రకోపినీ।
మధురా గ్రాహిణీ బల్యావహ్నిమాంద్య కరీమతా॥

కోసుకూర గురుకరముగ, స్వాదిష్టముగ, వాతమును, వాపును వృద్ధిచేయునదిగ, మధురముగ, మలబద్ధముగ, బలకరముగ, జఠరమాంద్యముగ యుండును.

పత్రకోసుకూరగుణము.

శ్లో॥ పత్రగోభీ సరారుచ్యా వాతలా మధురాగురుః॥

పత్రకోసుకూర సారకముగ, రుచికరముగ, వాతజనకముగ, మధురముగ, గురుకరముగ యుండును.

గ్రంధికోసుకూరగుణము.

శ్లో॥ గ్రంథిగోభీ మహాబల్యా దుర్జరా గ్రాహిశీతలా॥

గ్రంథికోసుకూర అతిబలముగ, కఠినముగ జీర్ణమగునదిగ, మలబద్ధముగ, శీతలముగ యుండును.

విపరణము.

కోసుకూర కాబేజీజాతిలో చేరినది. కాబేజీ, కోసుకూర, ఇవి యూరపుదేశమునుండి రాబడినవి. వీనిపువ్వులు, పత్రములు, దుంపలు, కూరలకుపయోగింతురు. మద్రాసుమొదలగు పట్టణ మార్కట్టులలో విశేషము దొరకును.

బూడిదగుమ్మడికాయపేర్లు.

శ్లో॥ కూష్మాండీచ కర్కోటికా కుంభాండీతు బృహత్ఫలా।
సుఫలాసా త్కుంభఫలా నాగపుష్పఫలామునిః॥

కూష్మాండీ, కర్కోటికా, కుంభాండీ, బృహత్ఫలా, సుఫలా, కుంభఫలా, ముని, (కూష్మాండ, పుష్పఫలా, పీతపుష్పా, వృణావాస, పిమిమ, గ్రామ్యకర్కటం, కూష్మాండక, కర్కాటశిఖివర్ధక, కుంభాండ, కంసఫలా, నాగపుష్పఫలా, ఘృణావాస, కూష్మాండకీ, పచవాలీ, ఇదిబూడిదగుమ్మడికాయ సంస్కృతనామములు. హిందీ—పేతా, కుంబడా. కన్నడము—గుంబళ. కగుడంట బలకాయ. అరవము—కళ్యాణపూశినిక్కాయ. Scientific (Cncurbito Pepo).

గుణము భావప్రకాశ.

శ్లో॥ కూష్మాండం బృంహణం వృష్యం గురుపిత్తాస్రవాతనుత్। బాలంపిత్తాపహం శీతం మధ్యమం కఫకారకం॥ వృద్ధంనాతిహిమం స్వాదుసక్షారం దీపనంలఘు। వస్తిశుద్ధికరం చేతోరోగ హృత్సర్వదోషజిత్॥

బూడిదగుమ్మడికాయ బృంహణముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, పిత్తమును, రక్తదోషమును, వాతమును హరించునదిగ యుండును. లేతబూడిదగుమ్మడికాయ పిత్తమును హరించునది, శీతలమైనది. కొంచము ముదిరినబూడిదగుమ్మడికాయ కఫజనకమైనది. బాగుగా ముదిరిన పండినబూడిదగుమ్మడికాయ అతిశీతలము లేనిదిగ, మధురముగ, క్షారముగ, జఠరదీప్తిగ, తేలికగ, వస్తిని శుద్ధిపరచునదిగ, యుండును. మరియు మానసికరోగములను, సర్వదోషములను శమింపజేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మూత్రాఘాతహరం ప్రమేహశమనం కృచ్ఛ్రాశ్మరీచ్ఛేదనం। విణ్మూత్ర గ్లపనం తృషార్తిశమనం జీర్ణాంగ పుష్టిప్రదం॥ వృష్యం స్వాదుతరం త్వరోచకహరం బల్యంచ పిత్తాపహం। కూష్మాండం ప్రవరం వదంతిభిషజోవల్లీ ఫలానాంపునః॥

బూడిదగుమ్మడికాయ మూత్రాఘాతమును, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, మలబాధను, మూత్రపీడను, దాహమును, శమింపజేయును. మరియు శుష్కశరీరమును పుష్టిచేయునది, ధాతువృద్ధిగలది, మధురమైనది, అరోచకహరమైనది, బలమును కలిగించునది, పిత్తహరమైనది, సమస్తతీగజాతి ఫలములలో బూడిదగుమ్మడికాయ యుత్తమమైనది.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కూష్మాండం భేద్య భిష్యంది విష్టంభవాతపిత్తజిత్। వస్తిశుద్ధికరం వృష్యం స్వాదుపాకరసం గురు॥ విశేషాత్పిత్తనుద్బాల మధ్యంచైవ కఫాపహం। పక్వంలఘూష్ణం సక్షారం దీపనం పాచనంతథా॥ సర్వదోషహరం హృద్యం పథ్యం చేతోవికారనుత్॥

బూడిదగుమ్మడికాయ భేదకముగ, అభిష్యందముగ, మలబద్ధముగ, వాత, పిత్తములను హరించునదిగ, వస్తిని శుద్ధిపరచునదిగ, ధాతువృద్ధిగ, రసమందు, పక్వమందు, మధురముగ, గురుకరముగ యుండును. లేతకాయ, విశేషించి పిత్తనాశకముగ, మధ్యవయస్సుకాయ, కఫహరముగ యుండును. ముదిరి పండినకాయ, తేలికగ, వేడిగ, క్షారముగ, జఠరదీప్తిగ, జీర్ణకారిగ, సమస్తదోషములను హరించునదిగ, మనఃప్రియముగ, పథ్యకరముగ, మనోవికార నాశకముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కూష్మాండ ఫలంవృష్యం పుష్టికృద్ధాతువర్ధకం। వస్తిశుద్ధి కరంబల్యా మతిస్వాదుచ శీతలం॥ గురురూక్షం సారకంచ హృద్యం కఫకరంమతం। మూత్రాఘాతం ప్రమేహంచ మూత్రకృచ్ఛ్రాశ్మరీం తృషాం॥ అరోచకం వాతపిత్తం పిత్తరక్తరుజంతథా। వాతంరేతో వికారంచ నాశయేదితితస్మృతం॥ తత్కోమలం చాతిశీతం దోషకృత్పిత్తహారకం। తన్మధ్యమం కఫకరం పక్వం కించిచ్చ శీతలం॥ దీపకంచ లఘుస్వాదు క్షారం వస్తేశ్చ శుద్ధిదం। సర్వదోష హారంపథ్యం పక్వమజ్జాచ మాధురీ॥ వస్తిశుద్ధి కరీవృష్యా పిత్తనాశ కరీమతా॥

బూడిదగుమ్మడికాయ శుక్లజనకముగ, పుష్టికరముగ, ధాతువృద్ధిగ, వస్తిని శుద్ధిపరచునదిగ, బలకరముగ, అతిస్వాదిష్టముగ, శీతలముగ, గురుకరముగ, రూక్షముగ, సారకముగ, మనఃప్రియము



గ, కఫకరముగ యుండును. మరియు మూత్రాఘాతమును, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, దాహమును, అరోచకమును, వాతపిత్తమును, పిత్తమును, రక్తదోషమును, వాతమును, శుక్లదోషమును నాశముచేయును.

లేతకాయ అతిశీతలముగ, దోషజనకముగ, పిత్తహరముగ యుండును. మధ్యవయసుకాయ, కఫకరమైనది. పక్వఫలం, కొంచము శీతలముగ, జఠరదీప్తిగ, తేలికగ, మధురముగ, క్షారముగ, వస్తిని శుద్ధిపరచునదిగ, సమస్తదోషములను హరించునదిగ, పథ్యకారిగ యుండును. పండు బూడిదగుమ్మడికాయలోని, బీజము, మధురముగ, వస్తిని శుద్ధిపరచునదిగ, ధాతువృద్ధిగ, పిత్తమును నాశము చేయునదిగ యుండును.

వివరణము.

బూడిదగుమ్మడి తీగపాకి విశేషముగా వ్యాపించును. దీని తీగెను, ఆకును గరుసుగలవై యుండి, ఆకులు పెద్దవిగా బీరాకులవలె, చిల్లులుగలిగి యుండును. పసుపుపచ్చని పూలుపూయును, శీతబుతువందు కాయలు కాచును, కాయలు ముదురుట్కు, ఆకుపచ్చని రంగుతోయుండి, ముదిరిన కాయ పైభాగమంతయు, తెల్లని సుద్దవంటి బూడిదపట్టును. అందువలననే, బూడిదగుమ్మడి యని పేరు. ఈకాయతో, వడియములు పెట్టెదరు, మురబ్బాకూడా చేయుదురు. ఈకాయలోని గింజలు వలచి పప్పుతినిన చాలా రుచిగాయుండును. ఇది సర్వత్రావిరాళము.

మంచిగుమ్మడి పేర్లు.

శ్లో॥ పీతకూష్మాండ పుష్పాచ గ్రామ్యా పీత ఫలాచసా।
గుడయోగ ఫలాచైవ రక్తకూష్మాండ ఇత్యపి॥

పీతకూష్మాండ, పీతపుష్పా, గ్రామ్యా, పీతఫలా, గుడయోగఫలా, రక్తకూష్మాండ, కూష్మాండ, ఇవి మంచిగుమ్మడికాయ సంస్కృతనామములు. హిందీ — పీతపేఠా, మిఠాకద్దూ. ఆంగ్లము — పంప్కిన్. Pumpkin.

గుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ అపరం పీత కూష్మాండం గురుపిత్త కరంపరం।
అగ్నిమాంద్య కరంస్వాదు శ్లేష్మఘ్నం వాతకోపనం॥

మంచిగుమ్మడికాయ గురుకరముగ, పిత్తజనకముగ, అగ్నిమాంద్యమును కలిగించునదిగ, మధురముగ, శ్లేష్మహరముగ, వాతప్రకోపముగ యుండును.

వివరణము.

మంచిగుమ్మడి తీగ బహువిస్తారముగా పాకి వ్యాపించును. దీనితీగె గరుసుగ యుండును. ఆకులు నూగులేకుండా, బూడిదగుమ్మడి ఆకులకన్న పెద్దవిగా, చిల్లులుగలిగి యుండును. పచ్చని పెద్ద పెద్ద పూలుపూయును. ఇదియు శీతబుతువందు కాయలుకాచును, కాయలు పచ్చిసమయములో, ఆకుపచ్చగను, పండినవెనుక, యెరుపుకలిసిన పసుపురంగు గలిగియుండును. దీనిలో చిన్న, పెద్దమొదలగు భేదములచేతను అనేకరకముల కాయలు కాచుచుండును. వరువేరు జాతులుగలవు, అన్నికాయలలోను, గింజలుండును, వానిపొట్టు వలిచితినిన చాలా రుచిగాయుండును, ఇది సర్వత్రాయుండును.

సొరకాయ పేర్లు.

శ్లో॥ అలాబుః కథితా తుంబీద్విధా దీర్ఘాచ వర్తులా॥

ఆలాబు, తుంబీ, (తుంబిః, తుంబా, పిండఫలా, మహాతుంబీ, మిష్టా, రాజాలాబు, ఆలాబునీ, దుగ్ధతుంబీ, క్షీరతుంబీ, దీర్ఘవృంతా, మహాఫలా, దుగ్ధబీజ, దంతబీజ, ఆలాబు, ఏలాబు, లాంబు లాబుకా, తుంబికా, అగీబు, తుంబికా, నవాలాంబు, మాటాభివా, కంలాంబు, ఘటాలాంబు. సంధ తుంబీ, ఇవి గుండ్రని, పొడవగు, రెండువిధములసొరకాయల సంస్కృతనామములు హింది—లంబా కద్దూ, రాంమతొరయి, ఆంకీ. మీఠాతోంబీ. కన్నడము—గుండసొరకాయ. Scientific (Lagenaria Valgaris)

గుండ్రసొరకాయ గుణము రాజనిఘంటు.

శ్లో॥ కుంభతుంబీ సుమధురాశీతలా పిత్తహారిణీ।
గురుః సంతర్పణీ రుచ్యా వీర్యపుష్టి బలప్రదా॥

గుండ్రసొరకాయ మధురముగ, శీతలముగ, పిత్తహరముగ, గురుకరముగ, తృప్తికరముగ, రుచిగ, వీర్యమును, పుష్టిని, బలమును కలిగించునదిగ యుండును.

తెల్లసొరకాయ గుణము రాజనిఘంటు.

శ్లో॥ తుంబీసు మధురాస్నిగ్ధా పిత్తఘ్నీ గర్భపోషకృత్।
వృష్యావాత ప్రదాచైవ బలపుష్టి వివర్ధనీ॥

తెల్లసొరకాయ మధురముగ, స్నిగ్ధముగ, పిత్తహరముగ, గర్భపోషకముగ, ధాతువృద్ధిగ, వాతప్రదముగ, బలమును, పుష్టిని వృద్ధిపరచునదిగ యుండును.

ద్రవ్యగుణము భావప్రకాశ.

శ్లో॥ మిష్టతుంబీ ఫలంహృద్యం పిత్త శ్లేష్మాపహంగురు।
వృష్యం రుచికరం ప్రోక్తం ధాతుపుష్టి వివర్ధనం॥

సొరకాయ మనఃప్రియముగ, పిత్తమును, కఫమును హరించునదిగ, గురుకరముగ, శుక్లవృద్ధిగ, రుచికరముగ, ధాతువృద్ధిగ, పుష్టిని వృద్ధిపరచునదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ఆలాబు ర్భేదినీ గుర్వీ పిత్తఘ్నీ కఫలాహిమా॥

సొరకాయ భేదకరముగ, గురుకరముగ, పిత్తహరముగ, కఫజనకముగ, శీతలముగయుండును.

లేతకాయగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తుంబీసూక్ష్మ ఫలంగ్రాహి వాతపిత్త ప్రకోపనం। విష్టంభీ శోషహృద్రోగ ప్లీహహా రోచనః ప్రదం॥ ఆలాబు శుక్లంమధురం విరూక్షం పిచ్ఛలం గురు। వృష్యంపిత్త ప్రశమనం శ్లేష్మరోగ ప్రకోపనం॥

లేతసొరకాయ మలబద్ధముగ, వాతపిత్తములను ప్రకోపింపజేయునదిగ, విష్టంభముగ, శోషను, హృద్రోగమును, ప్లీహను హరించునదిగ, రుచిగలదిగ నుండును. తెల్లసొరకాయ, మధురముగ, రూక్షముగ, పిచ్ఛలముగ, గురుకరముగ, శుక్లవృద్ధిగ, పిత్తశమనముగ కఫరోగజనకముగ యుండును.

తీగెగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాండమశ్వాచ్ఛ మధురం వాతలం కఫకారకం।
స్నిగ్ధశీతం భేదకంచ పిత్తనాశ కరంజగుః॥



సొరతీగకాడ మధురముగ, వాతమును, కఫమును కలిగించునదిగ, స్నిగ్ధముగ, భేదకముగ పిత్తమును నాశముచేయునదిగ యుండును.

చేదుసొరకాయ పేర్లు.

శ్లో॥ కటుతుంబీ కటుఫలా తుంబినీ తిక్తతుంబినీ।
బృహత్ఫలా రాజపుత్రీ తిక్తాలాబుచ తుంబికా॥

కటుతుంబీ, కటుఫలా, తుంబినీ, తిక్తతుంబినీ, బృహత్ఫలా, రాజపుత్రీ, తిక్తబీజా, తుంబికా, (ఇక్ష్వాకు, పిండఫలా, నృపాత్మజా, ఫలినీ, తిక్తతుంబీ, తిక్తకా, కటుతిక్తకా, కటుకాలాబు, లంబా, ఇవి చేదుసొరకాయ సంస్కృతనామములు. హింది—కటులౌకీ, కడవీతోంబీ. కన్నడము—కైపోరె. అంగ్లము—బిటర్ గార్డ్స్. Bilter gords.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కటుతుంబీ హిమాహృద్యా పిత్తకాస విషాపహా।
తిక్తాకటుర్వి పాకేచ వాతపిత్త జ్వరాంతకృత్॥

చేదుసొరకాయ శీతలముగ, మనఃప్రియముగ, పిత్తమును, దగ్గును, విషమును హరించునదిగ, చేదుగ, కటుపక్వముగ, వాతమును, పిత్తమును, జ్వరమును అంతమొందించునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కటుతుంబీ కటుస్తీక్ష్ణా వాంతికృత్శ్వాస వాతజిత్।
కాసఘ్నీ శోధనీ శోథవ్రణశూల విషాపహా॥

చేదుసొరకాయ కారముగ, తీక్ష్ణముగ, వాంతిజనకముగ, శోధించునదిగ యుండును. మరియు శ్వాసను, వాతమును, దగ్గును, వాపును, వ్రణమును, శూలను, విషమును హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కాసశ్వాస విషచ్ఛర్ది జ్వరార్తే కఫకార్శితే।
ప్రశామ్యతి నరేచైవ వమనార్థం తదిష్యతే॥

చేదుసొరకాయ దగ్గుచేతను, శ్వాసచేతను, విషముచేతను, వాంతిచేతను, జ్వరముచేతను, కఫముచేతను పీడింపబడు మనుజులను, వాంతిచేయించుట కనుకూలమైనది.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పర్ణ పాకేతు మధురం మూత్రశోధనముత్తమం।
పిత్తశాంతికరం ప్రోక్తమృషిభిః సూక్ష్మదర్శిభిః॥

చేదుసొర ఆకులు, మధురపక్వముగలవి, మూత్రమును శోధించునవి, పిత్తమును శాంతిచేయునవి.

వివరణము.

సొరతీగవిశేషముగాప్రాకి వ్యాపించును. ఆకులు, చాలా పెద్దవిగా యొకవిధమగు వాసనగలిగియుండును. తెల్లనిపూలుపూచును. కాయలు చాలాపొడవుగ, కొంచముపొడవుగ, గుండ్రముగ, తొడిమవద్దను లావు, మధ్యనుసన్నము, దిగువున యెత్తుగను, మరియు కంఠములేక పరుపుగా వీణకాయలను పోలునవిగా, తెలుపు, ఆకుపచ్చతెలుపు మచ్చలకంటులుగా అనేకరీతులుగాయుండును.

ఈకాయలు లేతవిగా యుండునప్పుడు కూరవండ నుపయోగింతురు. ఈకాయలలో పొడవుగలిగి బల్లపరుపుగా వరుస అంగుళముల పొడవుగల బీజములుండును. ఇవిసర్వత్రావేళ పెంచెదరు.

వేరుపారంటిగ ఆకు, పూలు, మొదలగునవి, మంచిసొరకాయలఆకారముగానే యుండును, కాయలుమాత్రము, మెడసన్నముగా యుండును. ఈకాయలు పండి యుండినవెనుక, బీజములు తీసివైచి, నాగస్వరముల కుపయోగింతురు. దీనిని వేళ పెంచెదరు కంచెలమీదను దానంతటనే వ్యాపించికాయును.

## నక్కదోసకాయ పేర్లు.

శ్లో॥ కర్కటీ లోమశీ వ్యాళపత్రి ర్వారుర్బృహత్ఫలా ॥

కర్కటీ, లోమశీ, వ్యాళపత్ర, ఏర్వారు, బృహత్ఫలా, (వ్యాలపత్ర, బృహత్పత్రీ), లోమశా, స్థూలా, తోయఫలా, హస్తిదంతఫలా, ఛర్దాపనికా, పీవసా, మూత్రలా, మూత్రఫలా, త్రపుసా, హస్తిపర్ణి, లోమశకాండా, బహుకాండా, చిర్భిటీ, కర్కటూకు, శాంతను, వాలుంగీ, త్రపుషీ, ఏర్వారు, ఇర్వారు, ఈర్వారు ఇవి నక్కదోసకాయ సంస్కృతనామములు. హిందీ—కకడీం, మూళసాంతె, ఏడసాంతె. కన్నడము—సవుతె. ఆంగ్లము. Cncumber. Scientific (Cncunis sativns).

## గుణము భావప్రకాశ.

శ్లో॥ కర్కటీ శీతలా రూక్షా గ్రాహిణీ మధురాగురుః ।
రుచ్యా పిత్తహరా సామాపక్వాతృష్ణాగ్ని పిత్తకృత్ ॥

పచ్చినక్కదోసకాయ శీతలముగ, రూక్షముగ, మలబద్ధకరముగ, మధురముగ, గురుకరముగ, రుచిగ. పిత్తహరముగ యుండును. పండుకాయ తాపమును, జఠరమును, పిత్తమును జనింపచేయును.

## నక్కదోసకాయగుణమురాజనిఘంటు.

శ్లో॥ ఏర్వారుకం పిత్తహరం సుశీతలం మూత్రమయఘ్నం మధురం రుచిప్రదం।
సంతాప మూర్ఛాపహరం సుతృప్తిదం వాతప్రకోపాయఘనంతుసేవితం ॥

నక్కదోసకాయ పిత్తహరముగ, శీతలముగ, మూత్రరోగనాశముగ, మధురముగ, రుచిప్రదముగ, తాపమును, మూర్ఛను, హరించునదిగ, తృప్తికరముగ, అధికముగా సేవించిన వాత ప్రకోపముగా యుండును.

## మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఏర్వారుకంతు మధురం రుచ్యం రూక్షంచశీతలం। తృప్తికృద్గ్రాహకం ప్రోక్తమత్యంత వాతకారకం ॥ గురువాతజ్వర కఫకారకం తాపహారకం। పిత్తం మూర్ఛ మూత్రకృచ్ఛ్రం నాశయేదితికీర్తితం ॥ కోమలైర్వారుకం తిక్తం లఘుస్వాద్వతి మూత్రలం। శీతం రూక్షం రక్త పిత్త మూత్రకృచ్ఛ్రాస్రదోషజిత్ ॥ తత్పక్వం పిత్తలంచాగ్ని దీపనంచ తృషాపహం ॥ ఉష్ణం త్రిదోషశమనం క్లమదాహ హరంమతం ॥ గృహేజీర్ణంతు తజ్ఞేయ యుష్ణం పిత్తకరంమతం ।కఫవాతయోర్నాశకరం ప్రోక్తమాయుర్వేదజ్ఞైః ॥



మధురనక్కదోసకాయ మధురముగ, రుచికరముగ, రూక్షముగ, శీతలముగ, తృప్తికరముగ, మలబద్ధముగ, అధికవాతకరముగ, గురుకరముగ, వాతజ్వరజనకముగ, కఫకారకముగ యుండును. మరియు తాపమును, పిత్తమును, మూర్ఛను, మూత్రకృచ్ఛ్రను నాశముచేయును.

లేతనక్కదోసకాయ చేదుగ, తేలికగ, స్వాదిష్టముగ, అతిమూత్రజనకముగ, శీతలముగ, రూక్షముగయుండును. మరియు రక్తపిత్తమును, మూత్రకృచ్ఛ్రను, రక్తదోషమును హరించును.

నక్కదోసపండు పిత్తలముగ, జఠరదీప్తిగ, దాహహరముగ, వేడిగయుండును. మరియు త్రిదోషములను, శ్రమను, తాపమును, హరించును.

కోసినవెనుక ఇంటిలోపండినకాయ వేడిగ. పిత్తకరముగయుండును. మరియు కఫమును, వాతమును నాశముచేయును,

## పెద్దనక్కదోసగుణము రాజనిఘంటు.

శ్లో॥ కర్కటీ మధురా శీతా త్వతిక్తా కఫపిత్తజిత్ ।
రక్తదోష కరాపక్వా మూత్రరోధా ర్తినాశినీ ॥

నక్కదోసకాయ మధురముగ, శీతలముగ, చేదుగ, కఫపిత్తహరముగ, రక్తదోషకరముగ, యుండును. పండుకాయ మూత్రాఘాతబాధను నాశముచేయును,

## మరియురాజనిఘంటు.

శ్లో॥ మూత్రాఘాతరోధశమనం బహుమూత్రకారి
కృచ్ఛ్రాశ్మరీ ప్రశమనం వినిహంతిపిత్తం।
వాంతిశ్రమఘ్న బహుదాహనివారి రుచ్యం
శ్లేష్మాపహం లఘుచకర్కటికా ఫలంస్యాత్ ॥

పెద్దనక్కదోసకాయ మూత్రాఘాతరోగమును శమింపచేయును. అతిమూత్రమునుకలిగించును. మూత్రకృచ్ఛ్రను, శిలామేహమును, వాంతిని, శ్రమను, అతిదాహమును నివారించును. రుచికరమైనది. శ్లేష్మమును హరించును, తేలికయైనది.

## మరియు రాజవల్లభనిఘంటు,

శ్లో॥ కర్కట్యాస్తు ఫలంపక్వం ఛర్దీ తృష్ణాక్లమా ర్తినుత్ ॥

పెద్దనక్కదోసపండు వాంతిని, దాహమును, శ్రమను, నాశముచేయును.

## పెద్దనక్కదోసకాయ గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కర్కటీ మధురారుచ్యా శీతా లఘ్వీచ మూత్రలా। త్వచాయా కటుకా తిక్తాపాచ కాగ్నిప్రదీపనీ ॥ అవృష్యా గ్రాహిణీప్రోక్తా మూత్రరోధాశ్మరీ హరా। మూత్రకృచ్ఛ్రం వమిందాహం శ్రమంచైవ వినాశయేత్ ॥ సాపక్వారక్తదోషస్యకారి ణ్యుష్మాబలప్రదా ॥

పచ్చిపెద్దనక్కదోసకాయ రుచికరముగ, శీతలముగ, తేలికగ, మూత్రజనకముగ యుండును. దీనిచర్మము, కారముగ, చేదుగ, జీర్ణకారిగ, జఠరదీప్తిగ, అవృష్యముగ, మలబద్ధముగ యుండును, మరియు మూత్రాఘాతమును, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రను, వాంతిని, తాపమును, శ్రమను, నాశముచేయును. పెద్దనక్కదోసపండు రక్తదోషజనకముగ, వేడిగ, బలప్రదముగ యుండును.

పెద్దచిన్ననక్కదోసకాయల గుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ త్రపుషైర్వారుకే స్వాదుగురు విష్టంభిశీతలే।
ముఖప్రియంచ రూక్షంచ మూత్రదం త్రపుషన్త్విది॥
సర్వారుకంచ సంపక్వం దాహతృష్ణాక్లమార్తినుత్॥

పెద్దచిన్న నక్కదోసకాయలు కండును, మధురముగ, గురుకరముగ, మలబద్ధకరముగ, శీతలముగ, ముఖప్రియముగ, రూక్షముగ, మూత్రజనకముగ, యుండును. నక్కదోసపండు తాపమును, దాహమును, శ్రమను, హరించును.

సమస్తనక్కదోసకాయలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సర్వకర్కటికా గుర్వీ దుర్జరా వాతరక్తదా। అగ్నిమాంద్యకరీప్రోక్తా బుధి
భిః శాస్త్రకోవిదైః॥ వర్షశరదిచోత్పన్నానో హితా నచభక్షయేత్॥
హేమంతజా రుచికరా పిత్తహా భక్షితాహితా॥ సైవార్ధపక్వసంప్రో
క్తా పీనసోత్పాదినీమతా। సమ్యక్పక్వాచ మధురా కఫనాశకరీమతా॥

అన్నిరకముల నక్కదోసకాయలు గురుకరముగ, కఠినముగా జీర్ణమగునదిగ, వాతరక్తజనకముగ, అగ్నిమాంద్యకరముగ యుండును, వర్షఋతువునందు, శరదృతువునందు కాచ్చినకాయలు భక్షించుటకు యోగ్యమైనవికావు.

హేమంతఋతువునందుకాచ్చినకాయలు రుచికరముగ, పిత్తహరముగ, భక్షించుటకు హితమైనవిగ యుండును.

సగముపండినకాయ పీనసరోగమును కలిగించును. పూర్తిగా పండినకాయ మధురముగ, కఫనాశకరముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, మూత్రపచ్చను హరించును.

బుడమదోసకాయపేర్లు.

శ్లో॥ మృగాక్షీ శతపుష్పాచ మృగేర్వారుర్మృగాదనీ।
చిత్రవల్లీ బహుఫలా కపిలాక్షీ మృగేక్షణా॥

మృగాక్షీ, శతపుష్పా, మృగేర్వారు, మృగాదనీ, చిత్రవల్లీ, బహుఫలా, కపిలాక్షీ, మృగేక్షణా, (చితా), చిత్రఫలా, పథ్యా, విచితా), మృగచిర్భటా, మరుజా, కుంభసీ, దేవీ, కట్ఫలా, లఘుచిర్భటా, స్యందినీ, మహాదేవీ, ఇవి బుడమదోసకాయ సంస్కృతనామములు.

బుడమదోసకాయ గుణము రాజనిఘంటు.

శ్లో॥ మృగాక్షీ కటుకాతిక్తా పాకేమ్లా వాతనాశనీ।
పిత్తకృత్తీవ్రసహరా దీపనీ రుచికృత్పరా॥

బుడమదోసకాయ కారముగ, చేదుగ, ఆమ్లపక్వముగ, వాతనాశకరముగ, పిత్తజనకముగ, కేశసహరముగ, జఠరదీప్తిగ, రుచికరముగ యుండును.

మరియు సుషేణసంహిత.

శ్లో॥ తిక్తంసుతీవ్రం మధురంచసామ్లం వాతాపహం పిత్తవినాశనంచ।
శ్లేష్మకరం రోచనపాచనంచ కోశీపటంచాగ్నికరం నరాణాం॥



బుడమదోసకాయ తీవ్రముగ, మధురముగ, పులుపుగ, వాతమును, పిత్తమును హరించునదిగ, కఫజనకముగ, రుచిమును, శుద్ధికరమునదిగ, జీర్ణకారిగ, మనుజులకు జఠరదీప్తిని కలిగించునదిగ యుండును.

బుడమకాయపేర్లు.

శ్లో॥ స్యాచ్చిర్భిటా సుచిత్రాచిత్రఫలా క్షేత్రచిర్భిటా పాండుఫలా।
పథ్యాచ రోచనఫలా చిర్భిటికా కర్కటుకా గ్రహసంఖ్యా॥

చిర్భిటా, సుచిత్రా, చిత్రఫలా. క్షేత్రచిర్భిటా, పాండుఫలా, పథ్యా, రోచనఫలా, చిర్భిటికా, కర్కటికా, (చిర్భిట. ఫేనదుగ్ధ, గోరక్షకర్కటీ. ఇవి బుడమకాయ సంస్కృతనామములు. హిందీ — కర్కటియా, ఫధర, గోరఖకకడి. కన్నడము — బాలుకమెక్కె. అరమెక్కె. అరవము — ముక్కుంకాయ్. ఇంగ్లీషు. Pubescent cncumber.

బుడమకాయగుణము రాజనిఘంటు.

శ్లో॥ బాల్యేతిక్తా చిర్భటా కించిదమ్లా గౌల్యాపేతా దీపనీపాచపాకే।
శుష్కారూక్షా శ్లేష్మవాతా రుచిఘ్నీసా జాడ్యఘ్నీ రోచనీ దీపనీచ॥

లేతబుడమకాయ కొంచముపులుపుగ, గౌల్యముగ, పక్వమందుదీపనముగ యుండును. బుడమపడుగు, రూక్షముగ, కఫమును, వాతమును, అరుచిని, జడత్వమును నాశముచేయును. ముఖమునశుద్ధిపరచునది. జఠరదీప్తిగలది.

మరియుభావప్రకాశ,

శ్లో॥ చిర్భిటం మధురం రూక్షం గురుపిత్తకఫాపహం।
అనుష్ణం గ్రాహివిష్టంభి పక్వంతృష్ణంచ పిత్తలం॥

బుడమకాయ మధురముగ, రూక్షముగ, గురుకరముగ, పిత్తమును, కఫమును హరించునదిగ, వేడిలేనిదిగ, మలబద్ధకరముగ, విష్టంభముగ యుండును. పండుకాయ దాహమును, పిత్తమును కలిగించును.

మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ చిర్భిటం మధురం రూక్షం గురుపిత్తకఫాపహం।
శీతం విష్టంభిసంగ్రాహి పక్వముష్ణంతు పిత్తలం॥

బుడమకాయ మధురముగ, రూక్షముగ, గురుకరముగ, పిత్తమును, కఫమును హరించునదిగ, శీతలముగ, విష్టంభముగ, మలబద్ధముగ, యుండును. బుడమదోసపండు వేడిగ, పిత్తజనకముగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ చిర్భిటం శీతలం గ్రాహిగురుశ్చ మధురస్స్మృతః। మలస్తంభకరః పిత్తే
మూత్రకృచ్ఛ్రాశ్మరీహరః॥ దాహం ప్రమేహం వాతంచ శోషంచైవ వి
నాశయేత్। తత్కోమలఫలం వాతకోపనం కఫపిత్తనుత్॥ తత్పక్వం పి
త్తంచోష్ణం మునిభిఃపరికీర్తితం॥

బుడమకాయ శీతలముగ, మలబద్ధముగ, గురుకరముగ, మధురముగ, మలస్తంభకరముగ, యుండును. మరియు పిత్తమును, మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, తాపమును, ప్రమేహమును, వాతమును, శోషను, నాశముచేయును.

లేతకాయ వాతప్రకోపముగ, కఫమును. పిత్తమును హరించునదిగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ సమస్తచిర్భిటం వాత కఫ కృత్స్వాదుశీతలం ॥

అన్నిరకముల బుడమకాయలు వాతమును, కఫమును, కలిగించునవిగ, మధురముగ, శీతలముగ యుండును.

పుష్పగుణము హారీసంహిత.

శ్లో॥ పుష్పంచ చిర్భిటంస్యైవ దోషత్రయకరంస్మృతం।
అపక్వం జీర్ణకఫకృత్పక్వం కించిద్విశిష్యతే॥

బుడమదోసపూత త్రిదోషములను కలిగించును. పచ్చికాయ అజీర్ణమును, కఫమును కలిగించును. పండినకాయ కొంచము విశేషముగలది,

వరుగు గుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ చిర్భిటస్యఫలం శుష్కం స్నేహభ్రష్టం పటోత్కటం।
అత్యంబు పానదోషఘ్నం సుగంధిరుచికృల్లఘు॥

నేతిలోవేయించ్చి బుడమవరుగు అధికజలపానము వలన గలిగినదోషమును హరించును. సుగంధముగా, రుచికరముగ, తేలికగ యుండును.

నాగుదోసకాయ పేర్లు.

శ్లో॥ అథవాలుకి బహుఫలా స్నిగ్ధఫలా క్షేత్రకర్కటీ క్షేత్రరుహా।
మధురఫలా శరదికా క్షుద్రేర్వారుశ్చ పీతపుష్పికా॥

వాలుకీ, బహుఫలా, స్నిగ్ధఫలా, క్షేత్రకర్కటీ, క్షేత్రరుహా, మధురఫలా, శరదికా, క్షుద్రేర్వారు, పీతపుష్పికా, ఇవి నాగుదోసకాయ సంస్కృతనామములు. హిందీ—ఖీరాయికకడి. కన్నడము—శ్యాయసౌంతే, ముల్లుసవుతె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వాలుకీ మధురాశీతా తృష్ణాహృచ్ఛ్రమాపహా।
పిత్తాస్రశమనీరుచ్యా కురుతే కాసపీనసౌ॥

నాగుదోసకాయ మధురముగ, శీతలముగ, కడుపుబ్బరమును, శ్రమను, పిత్తమును, రక్తదోషమును శమింపజేయునదిగ, రుచికరముగ, దగ్గను, పీనసరోగమును కలిగించునదిగ యుండును.

తియ్య నాగుజాతుల గుణము రాజనిఘంటు.

శ్లో॥ వాలుకానిచ సర్వాణి దుర్జరాణి గురూణిచ। మందానలం ప్రకుర్వంతి వాతరక్తహరాణిచ॥ స్యాద్వాలుకీ శరదిపక్వజ దోషకర్త్రీ హేమంతజాతుఖలు పిత్తహరాచరుచ్యా। ఖ్యాతంకరోతిఖలు పీనసార్ధ వ పక్వాపక్వా త్వతీవమధురా కఫకారిణీచ॥



తియ్య నాగుదోసకాయలు జాతుల కాయలన్నియు. కఠినముగ జీర్ణమగునవిగ, గురుకరముగ, మందాగ్నికరముగ, వాతరక్తహరముగ యుండును.

వర్షఋతువునందు, శరదృతువునందు కాచ్చిన కాయలు దోషకరమైనను, హేమంతఋతువు నందుకాచ్చిన కాయలు, పిత్తహరముగ, రుచికరముగ యుండును. సగము పండినకాయలు, పీనసరోగము కలిగించును.

బాగుగా పండినకాయలు అతిమధురముగ, కఫజనకముగ యుండును.

దోసాది తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ త్రపుస్యైర్వారు కూష్మాండ చారుబీజాది తైలకం। శ్లేష్మం కఫప్రదం శీతం మధురం గురుచస్మృతం॥ వాంతికృద్వాత పిత్తస్య నాశనం పరికీర్తితం॥

ముల్లుదోస, నక్కదోస, బూడిదగుమ్మడి, చార, మొదలగువాని బీజముల తైలము, వెంట్రుకల కనుకూలముగ, కఫప్రదముగ, శీతలముగ, మధురముగ, గురుకరముగ, వాంతిజనకముగ, వాతమును, పిత్తమును నాశముచేయునదిగ యుండును.

ముల్లుదోసకాయ పేర్లు.

శ్లో॥ త్రపుసీ పీతపుష్పీ కంటాలు త్రపుసకర్కటీ।
బహుఫలా కోశఫలా సాతుందిలఫలా మునిః॥

త్రపుసీ, పీతపుష్పీ, కంటాలు, త్రపుసకర్కటీ, బహుఫలా, కోశఫలా, తుందిలఫల, ముని, త్రపుస. కంటకిఫల, సుధావాస, సుశీతల, కంటాలు. పీతపుష్పా, త్రపుకర్కటీ, కంటకీలతా, కోశఫలా, ఇవిముల్లుదోసకాయ సంస్కృతనామములు. హిందీ-ఖీరా, క్షీరా, బాలమఖీరా. కన్నడము—ముళ్లుసవితె, తసేంయకాయి. అరవము—ముళ్ళువెళ్ళరిక్కాయ్. Scientific (Cucumis sativus)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ స్యాత్త్రిపుసీఫలం రుచ్యం మధురం శిశిరంగురు।
భ్రమపిత్త విదాహార్తి వాంతిహృన్నృహు మూత్రదం॥

ముల్లుదోసకాయ రుచికరముగ, మధురముగ, శీతలముగ, గురుకరముగ యుండును. మరియు భ్రమను, పిత్తమును, తాపబాధను, వాంతిని హరించును. అతిమూత్రమును కలిగించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ త్రపుసం లఘునీలంచ నవంత్రపుట్క్లమ దాహజిత్। స్వాదు పిత్తాపహం శీతం రక్తపిత్త హరంపరం॥ తత్పక్వ మష్ణముష్ణం స్యాత్పిత్తలం కఫవాతనుత్। తద్బీజం మూత్రలంశీతం హృద్యం పిత్తాస్ర కృచ్ఛ్రజిత్॥

పచ్చి ముల్లుదోసకాయ తేలికగ. నీలముగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు దాహమును, శ్రమను, తాపమును, పిత్తమును, రక్తపిత్తమును హరించును. పండుకాయ, ఉష్ణముగ, వేడిగ, పిత్తలముగ, కఫ, వాతములను హరించునదిగ యుండును.

బీజములు మూత్రజనకముగ, శీతలముగ, రూక్షముగ యుండును.

పందిరిదోసకాయ పేర్లు.

శ్లో॥ డంకరీ డాంకరీంచైవ దీర్ఘ్షేరుశ్చ డంకరిః।
డంకారీ నాగకుండీచ గజదంతఫలా మునిః॥

పంకిడ్, ఢాంగరీ, దీర్ఘాంగ్యాము, పంకిరి, పరకాశీ, నాగతుండీ, నలదంతఫలా, మని, ఇవి పందిరిదోస సంస్కృతనామములు. Scientific (Avariety of Trichonathe se anguiana)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఢాంకారీ శీతలా రుచ్యా వాతపిత్తాస్రదోషజిత్ ।
శోషహృత్తర్పణీ గాల్యా జాడ్యహా మూత్రరోధనుత్ ॥

పందిరిదోసకాయ శీతలముగ, రుచికరముగ, తృప్తికరముగ, గాల్యముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, శోషను, జడత్వమును, మూత్రనిరోధమును హరించును.

లేతకాయగుణము రాజనిఘంటు.

శ్లో॥ బాలం ఢాంకారికాఫలం సుమధురం శీతంచ పిత్తాపహం తృష్ణాదాహ నిబర్హ
ణంచ రుచికృత్సంతర్పణం పుష్టిదం । వీర్యోన్మేష కరం బలప్రదమిదం
భ్రాంతి శ్రమధ్వంసనం పక్వం చేత్కురుతే తదేవ మధురం తృడ్దాహ రక్తం
గురు ॥

పందిరిదోస లేతకాయ మధురముగ, శీతలముగ, పిత్తహరముగ, దాహమును, తాపమును నివారించునదిగ, రుచికరముగ, తృప్తికరముగ, పుష్టిని కలిగించునదిగ, వీర్యవృద్ధిని కలిగించునదిగ, బలప్రదముగ, భ్రాంతిని, శ్రమను ధ్వంసముచేయునదిగ యుండును.

పండుకాయ అతిమధురముగ, దాహమును, తాపమును, రక్తమును కలిగించును, గురుకరమైనది.

తియ్యదోసకాయ పేర్లు.

శ్లో॥ చీనా కర్కటికాజ్ఞేయా బీజకర్కటికా తథా ।
సుదీర్ఘా రాజలఫలా బాణైః కులకకర్కటీ ॥

చీనాకర్కటికా, బీజకర్కటికా, సుదీర్ఘా, రాజలఫలా, బాణ, కులకకర్కటీ, (చీనాకర్కటీ, బీజకర్కటీ, ఇవి తియ్యదోసకాయ సంస్కృతనామములు. హిందీ—చీనాకకడీ. కన్నడము—పడవలసౌంతే.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చీనాకర్కటికా రుచ్యా శిశిరా పిత్తనాశనీ ।
మధురా తృప్తిదా హృద్యా దాహశోషాపహారిణీ ॥

తియ్యదోసకాయ రుచికరముగ, శీతలముగ, పిత్తనాశకముగ, మధురముగ, తృప్తికరముగ, మనఃప్రియముగ, తాపమును, శోషను హరించునదిగ యుండును.

కరుబూజా దోసపేర్లు. (సిద్ధాపట్టము)

శ్లో॥ అథ ఖర్బూజా మధుఫలా షడ్రేఖా వృత్తకర్కటీ తిక్తా ।
తిక్తఫలా మధుపాకే వృత్తైర్వారుశ్చ షణ్ముఖానవధా ॥

ఖర్బూజా, మధుఫలా, షడ్రేఖా, వృత్తకర్కటీ, తిక్తా, తిక్తఫలా, మధుపాకా, వృత్తైర్వారు, షణ్ముఖా, ఇవి ఖర్బూజాదోస, (సిద్ధాపట్టము. సంస్కృతనామములు. హిందీ—ఖర్బూజా



ఖరడి. కన్నడము—కర్బూజుసౌంతే. అరవము—ములాంపళం. Scientific (Cucumis melo) ఆంగ్లము. Melon.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తిక్తం బాల్యే తదను మధురం కించిదమ్లంచ పాకే నిష్పక్వం చేత్తదమృత
సమం తర్పణం పుష్టిదాయి । వృష్యం దాహశ్రమ విశమనం మూత్రశుద్ధిం
విధత్తే పిత్తోన్మాదాపహర కఫదం ఖర్బుజం వీర్యకారి ॥

కరుబూజా దోసకాయ (సిద్ధాపట్టము) లేతకాయ చేదుగ, ముదురుకాయ మధురముగ, పండుకాయ, కొంచము పులుపుగ యుండును. బాగుగాముదిరి పండినయెడల అమృతసమానముగ, తృప్తికరముగ, పుష్టినిచ్చునదిగ, ధాతువృద్ధిగ యుండును. మరియు తాపమును, శ్రమను శమింపజేయును, మూత్రమును శుద్ధిపరచును. పిత్తమును, ఉన్మాదమును హరించును. కఫమును కలిగించును, వీర్యవంతమైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఖర్బూజం మూత్రలం బల్యం కోష్ఠశుద్ధికరం గురు । స్నిగ్ధం స్వాదుతరం శీతం
వృష్యం పిత్తానిలాపహం ॥ తేషు యచ్చామ్లం మధురం సక్షారంచ రసాద్భవేత్ ।
రక్తపిత్తకరం తత్తు మూత్రకృచ్ఛ్రకరం పరం ॥

కరుబూజా దోసకాయ (సిద్ధాపట్టము) మూత్రజనకముగ, బలకరముగ, కోష్ఠమును శుద్ధిపరచునదిగ, గురుకరముగ, స్నిగ్ధముగ, అతిమధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, పిత్తమును, వాతమును హరించునదిగ యుండును. పులుపుగ, మధురముగ, క్షారరసముగాయుండు కరుబూజా దోసకాయ రక్తపిత్తమును, అమిత మూత్రకృచ్ఛ్రరోగమును కలిగించును.

మరియు సుషేణసంహిత.

శ్లో॥ ఖర్బూజం ఫలరాజముత్తమగుణం పక్వం రసం బృంహణం బల్యం స్వాదు
తరం హిమం గురుమహాపిత్తానిలార్తింహరేత్ । స్నిగ్ధం మూత్రల వాత
రామయహరం సౌగంధి మత్యాదరాన్నీతం పాణియుగే దశాం గులమతో
నామ్నాకృతం విష్ణునా ॥

కరుబూజాదోసకాయ (సిద్ధాపట్టము) ఉత్తమ గుణములుగల ఫలరాజము, పండుకాయ బృంహణముగ, బలకరముగ, అతిమధురముగ, శీతలముగ, గురుకరముగ, పిత్తమును, వాతమును హరించునదిగ, స్నిగ్ధముగ, మూత్రజనకముగ, ఉదరరోగనివారకముగ, సుగంధముగ యుండును. ఈకాయను ఆదరముతో, విష్ణువు, రెండుచేతులచే పట్టుకొనుటచే, దీనికి దశాంగుళమని నామము కలిగినది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పక్వంతు ఖర్బూజం తృప్తికారకం పౌష్టికం మతం । కఫకృన్మూత్రలం బ
ల్యం కోష్ఠశుద్ధి కరంగురు ॥ స్నిగ్ధం సుస్వాదు శీతంచ వృష్యం దాహశ్రమా
పహం । వాతం పిత్తంచ ఉన్మాదం నాశయేదితి తన్మతం ॥ తతోఽమలం
మధు సిక్తం కించిదమ్లంచ తన్మతం । తత్తు వృద్ధంచ మధురం రసే క్షారంచ
అమ్లకం ॥ రక్తపిత్తం మూత్రకృచ్ఛ్రం కరోతీతి బుధాజగుః ॥

కరబూజాదోస (సిద్ధావట్టము) పండుకాయ, తృప్తికరముగ, శుక్రజనకముగ, కఫప్రదము గ, మూత్రజనకముగ, బలకరముగ, కోష్ఠమును శుద్ధపరచునదిగ, గురుకరముగ, స్నిగ్ధముగ, మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ నుండును. మరియు తాపమును, శ్రమము, వాతమును, పిత్తమును, ఉన్మాద మును నాశము చేయును.

దోసకాయ మధురముగ, చేదుగ, కొంచము పులుపుగ యుండును. మిగులపండిన కాయ మధురముగ, క్షారముగ, పులుపుగ యుండును. మరియు రక్తపిత్తమును, మూత్రపచ్ఛరోగమును కలి గించును.

అడవిదోసకాయగుణము.

శ్లో॥ అరణ్య కర్కటీ చోష్ణా రసేతిక్తాచ భేదకా।
సా కేకట్వీ కఫ కృమి పిత్తకంమాజ్వరాపహా॥

అడవిదోసకాయ వేడిగ, చేదుగ, భేదించునదిగ, కటుపక్వముగ యుండును. మరియు కఫమును, కృమిని, పిత్తమును, దురదను, జ్వరమును హరించును.

మరియు

శ్లో॥ తిక్తకర్కటకా పొక్తా రసేపాకే కటుస్మృతా।
తిక్తామూత్రకరీ వాంతికారకా మూత్రకృచ్ఛ్రహా॥
అధ్మానవాతంచా ష్ఠీలాం నాశయే దితికీర్తితా॥

చేదుదోసకాయ రసమందు, పక్వమందు కారముగ, చేదుగ, మూత్రజనకముగ, వాంతికా రకముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రమును, కడుపుబ్బరమును, అష్ఠీలవాతమును నాశము చేయును.

వివరణము.

దోసకాయలు అనేకజాతులుగా యుండును, తీగె ఆకులు, పూతలు, చిన్న పెద్ద భేదముల చే వికరీతుగా యుండును.

నక్క-దోసకాయలు చిన్న పెద్ద భేదముగాయుండును. వీనిని జొన్నతోచేర్చి పయిరు చే యుదురు. వీనితీగె, ఆకులు, నాగుచేతను గరగరలాడుచుండును. ఆకులు చిల్లులుగలిగి, బీరాకులవలె యుండును. పూలు పచ్చరంగుగయుండును. కాయలు పసిమిగా, చారలు గలిగి చిన్నపెద్ద భేదముగా యుండును. గింజలు గుమ్మడిగింజల ఆకారముగా తెలుపుగాను, నునుపుగా, చిన్నవిగాయుండును. ఈబీజములనుండి తైలము తీయుదురు. ఇవిసర్వత్రా దొరకును.

బుడమదోసకాయ తీగె, ఆకు, పూతలు, బీజములు చిన్నవిగా నక్క-దోసవలె నేయుండి కాయలుమాత్రం చిన్నవిగా కోడిగుడ్డంతవలయము గా పచ్చనిచారలు గలిగి బీజములు గలిగియుండును.

బుడమకాయతీగె ఆకు, పూలు, బీజములు, పైవానివలె నేయుండి, ఇవియు చిన్నకోడిగ్రు డ్డంతాకారముగలిగి, నలుపురంగు, చారలు కలిగియుండును. నక్క-దోస, బుడమదోస, బుడమకాయలన్ని కూరలకుపయోగింపబడుటయేగాక, ఎండించి వరుగు చేసి కూరలుపయోగింతురు. సర్వత్రాదొరకును.

నాగుదోస, ములుదోస, పండిలిదోస ఈమూడును, తోటలలో వేసి పెంచెదరు. తీగె, ఆకు, పూత, బీజములును కొంచము పెద్దవిగాయుండి, ఈమూడుజాతుల కాయలు, 12 అంగుళములవర కు పొడవుండి వలయమెక్కువగాయుండును. నాగుదోసకాయపైన సన్నని నాగుయుండును. ములుదో సకాయ పచ్చలమధ్యను సన్నని ముల్లువంటి నాగుండును. పండిలిదోసకాయ, నాగు మొదలవని లేక



పండా నునుపుగా యుండును. ఈమూటిని పచ్చిసమయములో కూరకుపయోగింతురు. సొరకాయవలె చప్పగాయుండును. పండిన మధురముగా యుండును. తినుటకుపయోగింతురు.

తియ్యదోసకాయ తీగె మొదలగువాని ఆకారమంతయు పైవానివలెనేయుండును. తోట లలోవేసి పెంచెదరు. కాయఅడుగుపక్క- పొడవుండి వలయమెక్కువగాయుండి. పాండువర్ణముగా యుండును. పండుతినుటకుపయోగింతురు. ఇది మిగులపండిన దీనికండ పేలవమైనవలె కణములుగా యుండును.

కరబూజాదోస (సిద్ధావట్టము) తీగె మొదలగునవి పైవానివలెనేయుండి, కాయగుండ్రము గా ఆరురేఖలుగలిగి, చిన్నఅక్షయపాత్ర గుమ్మడికాయవలె, పాండువర్ణముగాయుండును, ఈకాయ పైభాగము మెరుపుకలిగి తెలుపు రంగుగాను, నునుపులేకను యుండును. ఈపండును తినుటకుప యోగింతురు. ఈకాయలు కర్నూలుజిల్లా సిద్ధావట్టమను గ్రామములో విశేషముగా కాయుంచెదరు. గాన సిద్ధావట్టములను నామముకలిగినది.

చేదుదోస తీగె మొదలగునవి యావత్తు బుడమదోసవలె నేయుండి కాయలు మెరిపుచ్చ కాయలవలె చారలుగలిగి గుండ్రముగా, పుట్టనిమ్మకాయలంత కాయలుండును. పండినను చేదుగయుం డును. బీజములు దోసబీజములువలె యుండును. ఈతీగె పాటిస్థలములనిండను. ఇసుకభూములలోను, చవిటి భూములయందుకొన్నమవును. దీనికి వెర్రిదోస, వెర్రిబుడమ యనునామములు వాడుదురు.

పుచ్చకాయపేర్లు. (కర్బూజా)

శ్లో॥ కాలిందం కృష్ణబీజం స్యాత్కాలింగంచ సువర్తులం॥

కాలింద, కృష్ణబీజ, కాలింగ, సువర్తుల, (మాంసఫలా, హిత్రఫలా, చిత్రవల్లికా, చిత్రా), మ ధురఫల, వృత్తఫల, ఘృణాఫల, మాంసల, అల్పప్రమాణక, సుఖాశ, రాజతినిష, లతాపనస, నాటా మ్ర, మోరిట, శీర్ణవృంతి, బృహద్గోల, ముఖవాస, సేట, గోడుంబ, చేలాన, నీలబీజ, మూత్రల, ఇవి పుచ్చకాయ సంస్కృతనామములు. హిందీ - తరబూజా, హిందోనా. కన్నడము—కొండే, హొసెం బెక్కి, బచ్చంగాయి. ఆంగ్లము—వాటర్ మెలన్. Water declon.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కాలింగో మధురః శీతః పిత్తదాహ శ్రమాపహః।
వృష్యః సంతర్పణో బల్యో వీర్యపుష్టి వివర్ధనః॥

పుచ్చకాయ మధురముగ, శీతలముగ, పిత్తమును, తాపమును, శ్రమను, హరించునదిగ, ధాతువృద్ధిగ, తృప్తికరముగ, బలప్రదముగ, వీర్యవర్ధనముగ, పుష్టికరముగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ కాలిందం గ్రాహిదృక్శుక్ర శుక్రహృచ్ఛీతలంగురు।
పక్వంతుసోష్ణం సక్షారం పిత్తలం కఫవాతజిత్॥

పుచ్చకాయ పచ్చిది, మలబద్ధముగ, శీతలముగ, గురుకరముగయుండును. మరియు దృష్టిని పిత్తమును, శుక్లమును, హరించును

పుచ్చపండు వేడిగ, క్షారముగ, పిత్తజనకముగ, కఫ, వాతహరముగ యుండును.

మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ చేలానాం గురువిష్టంభ మధురం వాతపిత్తజిత్ ॥

పుచ్చకాయ గురుకరముగ, విష్టంభముగ, మధురముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మరియుహారీతసంహిత.

శ్లో॥ కాలింగం కఫకృద్వాతకరణం పిత్తనాశనం॥

పుచ్చకాయ కఫజనకముగ, వాతకరముగ, పిత్తనాశముగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ కలింగం శీతలం బల్యం మధురం తృప్తికారకం। గురుపుష్టికరం జ్ఞేయం మలస్తంభకరంతథా॥ కఫకృద్దృష్టి పిత్తఘ్న శుక్రఘ్నాతోస్తునాశకం। తత్పక్వం పిత్తలం క్షారం చోష్ణం వాత కఫప్రణుత్॥ మజ్జాస్తు మధురో బల్యో రుచికృద్ధాతు వర్ధకః। పర్ణం తిక్తం రక్తవృద్ధికరంచైవ ప్రకీర్తితం॥

పుచ్చకాయ పచ్చిది శీతలముగ, బలకరముగ, మధురముగ, తృప్తికరముగ, గురుకరముగ, పుష్టికారకముగ, మలస్తంభముగ, కఫజనకముగ యుండును. మరియు దృష్టిని, పిత్తమును, శుక్లమును హరించును.

పండుపుచ్చకాయ పిత్తజనకముగ, క్షారముగ, వేడిగ. వాతమును, కఫమును హరించునదిగ యుండును.

పుచ్చగింజలలోనిపప్పు మధురముగ, బలకరముగ, రుచిజనకముగ, ధాతువృద్ధిగయుండును' పుచ్చఆకు చేదుగ, రక్తవృద్ధికరముగ యుండును.

వివరణము.

పుచ్చ (కరుబూజా) తీగజాతిది. దీనిఆకులు చిల్లులు నొక్కులు గలిగి పొడవుగ, అంచుగాయుండును. పూలుపచ్చగాయుండును, కాయలు గుండ్రముగా మంటిబుడ్డివలె కొన్ని పొడవుగా పందిరిదోసకాయవలె అంతకన్న పెద్దవిగా కొన్ని యుండును. కాయపైభాగము నలుపురంగుమీదను, పసిమికలిసి తెలుపుచారలు మచ్చలుండును, పచ్చికాయ లోపలిభాగము తెలుపుగను, పండినవెనుక యెరుపుగను, యెక్కువ నీటిచే చేరయుండును. పుచ్చకాయలను. ఫాల్గుణ, చైత్ర, వైశాఖ, జ్యేష్ఠమాసములలో విశేషముగా కోయించి భక్షించెదరు. బీజములు నల్లగ, బీరగింజలవలెయుండును. ఇవి సర్వత్రకారవను.

బీరకాయపేర్లు.

శ్లో॥ కోశాతకీ స్వాదుఫలా సుపుష్పా కర్కోటకీ స్యాదపిపీతపుష్పా।
ధారాఫలా దీర్ఘఫలా సుకోశా ధామార్గవః స్యాన్నవసంజ్ఞకోయం॥

కోశాతకీ, స్వాదుఫలా, సుపుష్పా, కర్కోటకీ, పీతపుష్పా, ధారాఫలా, దీర్ఘఫలా, సుకోశా. ధామార్గవ, (ఘృతవేధనా, రాజిమత్ఫలా, జాలినీ, రాజకోశాతకీ ఇవిబీరకాయ సంస్కృతనామములు. హిందీ—తోరయి. కన్నడము—హీరె, ధారెబీరె. అరవము—పీర్కు. Scientific (Luffaacutangula).



గుణముకరాజనిఘంటు.

శ్లో॥ ధారాకోశాతకీ స్నిగ్ధా మధురా కఫపిత్తనుత్।
ఈషద్వాతకరీ పథ్యా రుచికృద్బల వీర్యదా॥

బీరకాయ స్నిగ్ధముగ, మధురముగ, కఫ, పిత్తహరముగ, కొంచమువాతముగ, పథ్యకరముగ, రుచిజనకముగ, బలమును, వీర్యమును, కలిగించునదిగ యుండును.

మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ కోశాతకీ లఘుస్నిగ్ధా మధురా కఫపిత్తనుత్।
ఈషద్వాతకరీ పథ్యా రుచకృద్బలవీర్యదా॥

బీరకాయ తేలికగ, స్నిగ్ధముగ, మధురముగ, కఫపిత్తహరముగ, కించిద్వాతజనకముగ, పథ్యకరముగ, రుచిదాయకముగ, బలమును, వీర్యమును కలిగించునదిగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ రాజకోశాతకీ శీతా మధురా కఫవాతకృత్।
పిత్తఘ్నీ దీపనీ శ్వాస జ్వర కాస కృమిప్రణుత్॥

బీరకాయ శీతలముగ, మధురముగ, కఫమును, వాతమును కలిగించునదిగ, పిత్తహరముగ, జఠరదీప్తిగ యుండును. మరియు శ్వాసను. జ్వరమును, దగ్గును, కృమిని నాశము చేయును.

మరియు హారీతసంహిత,

కోశాతకీఫలం స్వాదు మధురం వాతపిత్తనుత్।
విపాకేచ కఫంహంతి జ్వరేశస్తం ప్రదిశ్యతే॥

బీరకాయ స్వాదిష్ఠముగ, మధురముగ, వాతపిత్తహరముగ, పక్వమందు, కఫనాశకముగ, జ్వరరోగికి శ్రేష్ఠమైనదిగ యుండును.

మరియుసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పిత్తానిలఘ్నం కఫదద్విపాకపథ్యం జ్వరేస్వాదురసోపపన్నం।
హుతాశనో దీపనభేదకంచ కోశాతకం శాకవరంవదంతి॥

బీరకాయ పిత్తమును, వాతమును, కఫమును, హరించునదిగ, జ్వరమందుపథ్యకరముగ, మధురరసముగలదిగ, జఠరాగ్నిని దీపింపజేయునదిగ, దోషముల భేదించునదిగ యుండును. మరియు శాకములలో శ్రేష్ఠమైనదిగా చెప్పబడుచున్నది.

పెద్దబీరకాయపేర్లు.

శ్లో॥ మహాకోశాతకీప్రోక్తా హస్తిఘోషా మహాఫలా।
ధామార్గవో ఘోషకశ్చ హస్తిపర్ణశ్చ సస్మృతః॥

మహాకోశాతకీ, హస్తిఘోషా, మహాఫలా, ధామార్గవ, ఘోషక, హస్తిపర్ణ, (హస్తికోశాతకీ, బృహత్కోశాతకీ, వృత్తా, గ్రామ్యకోశాతకీ, మహత్పుష్పా, సపీతికా, హస్తికోశాతకీ, ఇవి పెద్దబీరకాయ సంస్కృతనామములు. హిందీ—సోనత, ఘియాతోరాయి. కన్నడము—హీరియదారె. అరవము—పెరిపీర్కు.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మహాకోశాతకీ స్నిగ్ధా రక్తపిత్తా నిలాపహా ॥

పెద్దబీరకాయ స్నిగ్ధమైనది, రక్తపిత్తమును, వాతమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ హస్తికోశాతకీ స్నిగ్ధా మధురాధ్మాన వాతకృత్ ।
వృష్యా క్రిమికరీచైవ వ్రణ సంరోపణీచసా ॥

పెద్దబీరకాయ స్నిగ్ధముగ, మధురముగ, కడుపుబ్బరమును చేయునదిగ, వాతజనకముగ, ధాతువృద్ధిగ, కృమిప్రదముగ, వ్రణసంరోపణముగ యుండును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ మహాకోశాతకీ స్నిగ్ధా మిష్టాపిత్త నిలాపహా ॥

పెద్దబీరకాయ స్నిగ్ధముగ, మధురముగ, పిత్తమును, వాతమును హరించునదిగ యుండును.

మరియు సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ విషఘ్నం మధురం వృష్యం మహాకోశాతకీఫలం ॥

పెద్దబీరకాయ విషహరముగ, మధురముగ, ధాతువృద్ధిగ యుండును.

పొట్టిబీరకాయ గుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ కఫపిత్త హరం వృష్యం లఘుకోశాతకీఫలం ।
కుష్ఠ మేహ క్షయ శ్వాస కాసా రుచి హరంపరం ॥

పొట్టిబీరకాయ కఫపిత్తముల హరించును. ధాతువృద్ధిచేయును, తేలికైనది, కుష్ఠము, ప్రమేహమును, క్షయను, శ్వాసను, దగ్గును, అరుచిని నివారించుట యందుత్తమమైనది.

నేతిబీరకాయగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ రక్తపిత్త హరం రుచ్యం ఘృతకోశాతకీఫలం ।
వృష్యంహిక్కా విషహరం శీతజ్వర వినాశనం ॥

నేతిబీరకాయ రక్తపిత్తహరముగ, రుచికరముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు ఎక్కిళ్ళను, విషమును, శీతజ్వరమును నాశముచేయును.

గుత్తిబీరకాయ పేర్లు.

శ్లో॥ లఘుకోశాతకీ గార్గిమ్యా సప్తపుత్రీ స్మృతాబుధైః ॥

లఘుకోశాతకీ, గార్గిమ్యా, సప్తపుత్రీ, ఇవి గుత్తిబీర సంస్కృతనామములు. హిందీ—సతపుతీతురాయి.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ సప్తపుత్రీ శీతలాస్యాత్ హృద్యాపాకే కటుఃస్మృతా।
స్నిగ్ధాపిత్త విషంకాసం జ్వరంవాతంచ నాశయేత్ ॥

యేడుకాయలగుత్తిబీర శీతలముగ, మనఃప్రియముగ, కటుపక్వముగ, స్నిగ్ధముగ యుండును. మరియు పిత్తమును, విషమును, దగ్గును, జ్వరమును, వాతమును నాశముచేయును.



చేదుబీర పేర్లు.

శ్లో॥ తిక్తకోశాతకీ క్ష్వేడా జాలినీ కృతవేధ.
కృతచ్ఛిద్రా తిక్తఘంటా మృదంగఫలికామతా ॥

తిక్తకోశాతకీ, క్ష్వేడా, జాలినీ, కృతవేధనా, కృతచ్ఛిద్రా, తిక్తఘంటా, మృదంగఫలికా, (మహతిక్తా, ఘంటాలీ, తిక్తా, కృతవధనికా, కృష్ణా, మహాఫలీ, వక్త్రా, కర్కశచ్ఛదా, కతచ్ఛిద్రా), ఘాంటాకీ, ఇవి చేదుబీర సంస్కృతనామములు హిందీ—కడవీతోరాయి, జంగలీతోరాయి, ఝిమనీ. కన్నడము—కాహీరే.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తిక్తకోశాతకీ శీతా కించిత్కట్వీ కషాయికా। తిక్తాపక్వా శయధ్మాన మలామాశయ శుద్ధికృత్ ॥ లఘ్వీరూక్షా వాతకఫ పిత్తపాండు విషాపహా। యకృత్కుష్ఠార్శః శోథఘ్నీ కాసోదర వినాశినీ॥ కామలా గుల్మశమనీ ఫలంచాస్యాస్తు భేదకం। కటుతిక్తంచ శీతంచ స్నిగ్ధంహృద్యంచ దీపనం॥ కాసారోచక మేహఘ్నం జ్వరకుష్ఠ కఫాపహం। శ్వాసం పిత్తంచ వాతంచ నాశయే దితికీర్తితం॥

చేదుబీరతీగ శీతలముగ, కొంచముకారముగ, వగరుగ, చేదుగ, పక్వాశయ శోధనముగ, కడుపుబ్బరముగ, మలాశయమును, అమాశయమును శుద్ధిపరచునదిగ, తేలికగ, రూక్షముగ యుండును. మరియు వాతమును, కఫమును, పిత్తమును, పాండురోగమును, విషమును, యకృత్తును, కుష్ఠును, మొలలను, వాపును, దగ్గును, ఉదరమును, కామెర్లను, గుల్మమును శమింపజేయును.

చేదుబీరకాయ భేదకముగ, కారముగ, చేదుగ, శీతలముగ, స్నిగ్ధముగ, మనఃప్రియముగ, జఠరదీపనముగ యుండును. మరియు దగ్గును, అరుచిని, ప్రమేహమును, జ్వరమును, కుష్ఠును, కఫమును, శ్వాసను, పిత్తమును, వాతమును నాశముచేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ క్ష్వేడస్తు కటుతిక్తోష్ణః ప్లీహపాండ్వర్శ శూలజిత్। కుష్ఠశ్వయథు కాస ఘ్నః శ్వాసోర్ధ్వ విషసర్పజిత్॥ తత్ఫలం భేదనం శీతంలఘు మేహత్రిదోషజిత్। తస్యబీజం మస్తకస్య శోధనం పరికీర్తితం॥

చేదుబీరతీగ కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు ప్లీహను, పాండును, మొలలను, శూలను, కుష్ఠును, వాపును, దగ్గును, ఊర్ధ్వశ్వాసను, సర్పవిషమును హరించును.

చేదుబీరకాయ భేదనముగ, శీతలముగ, తేలికగ యుండును. మరియు ప్రమేహమును, త్రిదోషములను హరించును.

చేదుబీరగింజలు మస్తకమును శోధించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ తిక్తకోశాతకం తిక్తం వాతలం కఫపిత్తజిత్। అవృష్యం కటుకేపాకే సారకం వాంతికారకం॥ పత్రత్ఫలంచ బీజంచ నస్యాన్నాసా శిరోర్తిజిత్ ॥

చేదుబీరతీగె చేదుగ, వాతకరముగ, కఫ, పిత్తహరముగ, అపథ్యముగ, కటుపక్వముగ, పాచకముగ, వాంతిజనకముగ యుండును.

చేదుబీరకాయ బీజములు నస్యము చేయించుటవలన, నాశిక శిరోరోగములను హరించును.

సమూలగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ సమూలస్య రసస్తస్య కోష్ణః స్తువంస్మృతః। పాండువిద్రధి గుల్మార్శః
శ్వాసకాస విషాంజయేత్॥ సర్వవాతాన్ సన్నిపాతాన్ వామనీ కుష్ఠశోఫజిత్॥

చేదుబీర సమూలరసము చేదుగ, వేడిగ, వగరుగ, వాంతిజనకముగ యుండును. మరియు పాండురోగమును, విద్రధిని, గుల్మమును, మొలలను, శ్వాసను, దగ్గును, విషమును, సమస్త వాతములను, సన్నిపాతములను, కుష్ఠును, వాపును హరించును.

వివరణము.

బీరతీగె పాకును, ఆకులు చిల్లులుగలిగి, కరుకుగ, దోసాకులకన్న పెద్దవి, అవి ఆకుపచ్చ రంగుగాయుండును. పచ్చని పూలుపూయును. బీరకాయ, కత్తివాడువంటి ఆరు, యేనిమిది ధారలు కలిగి, సామాన్యపు లావు, పొడవుగలిగి, లోపట లేతపనమందుతో తెల్లని విత్తనములు పండిన వెనుక కాయయంతయు, చిక్కెమువలె పీచుగాయుండి, బీజములు పుచ్చగింజలవలె నల్లగాయుండును. పెద్ద బీరకాయ పొడవు, లావునందు అధికముగాయుండి, తక్కిన ఆకారములన్నియు, పైదానికి సమానముగాయుండును. పొట్టిబీరకాయ గుండ్రముగా, అతిచిన్నదిగా యుండి, తక్కిన ఆకారములన్నియు, పైమోస్తరుగానే యుండును. ఇవి సర్వత్రా పెంచి కూరకుపయోగింతురు.

నేతిబీర తీగె, ఆకులు, బీరాకులకన్నను పెద్దవిగను, ఆకుపచ్చరంగు తక్కువగల ఆకులును, పచ్చనిపూతలును, ధారరహితముగా, నునుపుగా, పొడవుగానుండు కాయలు కలిగియుండును. నేతిబీర కాయ రంగునందు బీరకాయకన్నను, తెలుపుగా యుండును. ఇవి సర్వత్రా పెంచుదురు.

గుత్తిబీర తీగె, ఆకులు, పూతలు, బీరకు సమానముగాయుండి, కాయలు చిన్నవిగా, గుత్తికి ఏడువరకు బీరకాయలు కాయును. ఇవి అరణ్యములలోను, కంచెలమీదను యుండును. పైకాయ లన్నియు, కూరకుపయోగింతురు.

చేదుబీర తీగె, ఆకులు, పూతలు, కాయలు పొట్టిబీరవలెనే యుండి, కాయ చేదుగా యుండును. ఇది కంచెలమీదను, అరణ్యములలోను యుత్పన్నమగును. పెంచరు, దీని సర్వాంగము లను సమయోచితముగా, ఔషధములలోని కుపయోగింతురు.

తెల్లపొట్ల పేర్లు.

శ్లో॥ చిచిండః శ్వేతరాజః స్యాత్సుదీర్ఘో గృహకూలకః॥

చిచిండ, శ్వేతరాజి, సుదీర్ఘా, గృహకూలక, (బృహత్ఫలా, అహిఫలా, చిచండ, దీర్ఘ ఫలా, పేశ్మకూల, ఇవి తెల్లపొట్ల సంస్కృతనామములు. హిందీ—చచేండా, చిచేండా. కన్నడము—కింహావడలు. అరవము—పుడల్. Scientific (Trichosanthes anguana)

గుణము భావప్రకాశ.

శ్లో॥ చిచండో వాతపిత్తఘ్నో బల్యః పథ్యో రుచిప్రదః।
శోషిణేషి హితః కించిద్గుణైః హ్న్యూనః పటోలతః॥



తెల్లపొట్ల వాత, పిత్తహరముగ, బలకరముగ, పథ్యకరముగ, రుచిప్రదముగ, శోషరోగికి హితకరముగ యుండును. పొట్లలో హీనగుణముగలది.

పొట్టిపొట్ల పేర్లు. (లింగపొట్ల)

శ్లో॥ స్వాదాద స్వాదుపూర్వా సాస్వాదిష్టా జనవల్లభా।
రాజపూర్వా సుశాకాచ స్వాదుపత్రఫలాచసా॥

స్వాదుపటోల, స్వాదు, పూర్వాస్వాదిష్టా, జనవల్లభా, రాజపూర్వా, సుశాకా, స్వాదుప త్రఫలా, (స్వాదుఫటోలీ, పటోలీ, మండలీ, స్నిగ్ధపర్ణీ, స్వాదుపూర్వ, ఇవి లింగపొట్ల సంస్కృతనా ములు. ఆంగ్లము. Snake-govre.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పటోలీస్వాదుః పిత్తఘ్నీ రుచికృత్ జ్వరనాశనీ।
బలపుష్టి కరీపథ్యా జ్ఞేయాదీపన పాచనీ॥

పొట్టిపొట్ల మధురముగ, పిత్తహరముగ, రుచికరముగ, జ్వరనాశముగ, బలదాయకముగ పుష్టిప్రదముగ, పథ్యకారిగ, జఠరదీప్తిగ, జీర్ణముచేయునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పటోలం పాచనంహృద్యం వృష్యం లఘ్వగ్ని దీపనం। స్నిగ్ధోష్ణం హంతికా
సాస్ర జ్వరదోష త్రయక్రిమీన్॥ పటోలస్య భవేన్మూలం విరేచనకరం
సుఖాత్। నాలం శ్లేష్మ హరంపత్రం పిత్తహారి ఫలంపునః॥ దోషత్రయ
హరంప్రోక్తం తద్వత్తిక్తా పటోలికా॥

పొట్టిపొట్లకాయ జీర్ణకారిగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, తేలికగ, జఠరదీప్తిగ, స్నిగ్ధముగ. వేడిగ యుండును. మరియు దగ్గును, రక్తదోషమును, జ్వరమును, త్రిదోషములను, కృమిని హరించును.

పొట్టిపొట్లవేరు సుఖవిరేచనము కలిగించును. తీగె కఫమును హరించును. ఆకుపిత్తమును హరించును. పండుకాయ, త్రిదోషములను హరించును. చేదుపొట్లయందుకూడా ఈగుణములేకలవు.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పటోలీ బలకృత్స్వాదుః పథ్యా దీపనపాచనీ। రుచ్యాపుష్టి కరీజ్ఞేయా
వాతపిత్త జ్వరాపహా॥ శోషత్రిదోషశమనీ ఫలం వృష్యం రుచిప్రదం।
మధురంస్వాదు పథ్యంచ పాచనం లఘుదీపకం॥ హృద్యం స్నిగ్ధంచ ఉష్ణం
చ కఫరక్త త్రిదోషనుత్। కాసజ్వర కృమీన్హంతి పర్ణంవై పిత్తనాశనం।
మూలం రేచకరం ప్రోక్తం వల్లీచైవ కఫాపహా॥

పొట్టిపొట్లకాయ బలకరముగ, మధురముగ, పథ్యకరముగ, జఠరదీప్తిగ, జీర్ణకారిగ, రుచి కరముగ, పుష్టిదాయకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, జ్వరమును, శోషను, త్రిదో షములను శమింపజేయును, పండుకాయ, ధాతువృద్ధిగ, రుచిప్రదముగ, మధురముగ, స్వాదిష్టముగ, పథ్యకరముగ, జీర్ణకారిగ, తేలికగ, జఠరదీప్తిగ, మనఃప్రియముగ, స్నిగ్ధముగ, వేడిగ యుండును. మ రియు కఫమును, రక్తదోషమును, త్రిదోషములను, దగ్గును, జ్వరమును, కృమిని హరించును.

ఆకు పిత్తమును నాశముచేయును, వేరు విరేచనముచేయును, తీగె కఫమునుహరించును.

చతురంగములగుణము రాజనిఘంటు.

శ్లో॥ పటోలపత్రం పిత్తఘ్నం నాలంతస్య కఫాపహం।
ఫలం త్రిదోషశమనం మూలంచాస్య విరేచనం॥

పొట్లపొట్ల ఆకు పిత్తమును హరించును. తీగె కఫమును హరించును, కాయ, త్రిదోషములను శమింపజేయును. వేరు విరేచనమును కలిగించును.

పొట్లఆకుగుణము భావప్రకాశ.

శ్లో॥ పటోలపత్రం పిత్తఘ్నం దీపనం పాచనంలఘు।
స్నిగ్ధంవృష్యం తథోష్ణంచ జ్వరకాస కృమిప్రణుత్॥

పొట్లపొట్ల, చేదుపొట్ల, ఆకులు పిత్తహరముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ, తేలికగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, వేడిగ యుండును. మరియు జ్వరమును, దగ్గును, కృమిని హరించును.

నల్లపొడుగుపొట్ల పేర్లు.

శ్లో॥ మేకీరాజ పటోలీచ పర్వగీ పీలుపర్ణికా।
రాజనామా సుపథ్యాచ వృత్తబీజాచ పర్వరా॥

మేకీ, రాజపటోలీ, పర్వగీ, పీలుపర్ణికా, రాజనామా, సుపథ్యా, వృత్తబీజా, పర్వరా ఇవి నల్లపొడుగు పొట్ల సంస్కృతనామములు.

గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ పర్వరం పాచనం హృద్యం వృష్యం వహ్నికరంలఘు। దీపనం స్నిగ్ధముష్ణంచ కాసరక్త త్రిదోషహం॥ కృమిజిన్మధురం ప్రోక్తం వైద్యైర్విద్యా విచక్షణైః। కఫనాశకరీ వల్లీపత్రం పిత్తస్యనాశకం॥ మూలంతురేచకం చాస్య మునిభిః పరికీర్తితం॥

పొడుగునల్లపొట్లకాయ జీర్ణకారిగ. మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, తేలికగ, జఠరమునుదీపింపజేయునదిగ, స్నిగ్ధముగ, వేడిగ యుండును. మరియు దగ్గును, రక్తదోషమును, త్రిదోషములను, కృమిని నాశముచేయును. మధురమైనది.

తీగె కఫమును నాశముచేయును. ఆకు, పిత్తమును హరించును. వేరు విరేచనముచేయును.

చేదుపొట్లపేర్లు.

శ్లో॥ పటోలః కులకః ప్రోక్తః పాండుకః కర్కశచ్ఛదః। రాజీఫలః పాండుఫలో రాజీమానో మృతాఫలః॥ తిక్తోత్తమో బీజగర్భః కుష్ఠారిః కాసమర్దనః। పంచరాజీఫలో జ్యోత్స్నా కచ్ఛురో జ్వరనాశనః॥

పటోల, కులక, పాండుక, కర్కశచ్ఛద, రాజీఫల, పాండుఫల, రాజీమాన, అమృతాఫల, తిక్తోత్తమ, బీజగర్భ, కుష్ఠారి, కాసమర్దన, పంచరాజీఫల, జ్యోత్స్నా, కచ్ఛుర, జ్వరనాశన, (తిక్తపటోల, తిక్తక, పటు, పటుక, కర్కశదల, కులజ, నాదీమూల్, లతాఫలా, రాజఫలా, వరతిక్త, తిక్తభద్రక, కటుఫల, కటుక, కటు, అమృతఫల, పాండునాగఫలా, పంజర, జ్యోత్స్నీ, కచ్ఛుఘ్నీ, ప్రతీకా, కుష్ఠహా, కాసభంజనా, జారీ, నాదేయా, ఇవి చేదుపొట్ల సంస్కృతనామములు. హిందీ—కడ



వీపరవల. కన్నడము—కహిపడవల. అరవము—పేప్పుడల్. Scientific (Trichosantues dioica).

గుణమురాజనిఘంటు.

శ్లో॥ పటోలః కటుతిక్తోష్ణః సరః పిత్తబలాసజిత్।
కఫకండూర్తి కుష్ఠోగ్ర జ్వర దాహార్తినాశనః॥

చేదుపొట్ల కారముగ, చేదుగ, వేడిగ, విరేచనకారిగ యుండును. మరియు పిత్తమును, బలాసను, కఫమును, దురదను, కుష్ఠును, రక్తవికారమును, జ్వరమును, తాపమును నాశముచేయును.

మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ పటోలం కఫపిత్తాస్ర వ్రణ కుష్ఠ జ్వరాపహం। విసర్పనయనవ్యాధి త్రిదోషగరనాశనం॥ పటోలపత్రం పిత్తఘ్నం నాడీతస్యాకఫాపహా। ఫలం తస్య త్రిదోషఘ్నం మూలం తస్యవిరేచనం॥

చేదుపొట్లకాయ కఫమును, పిత్తమును, రుధిరవికారమును, వ్రణమును, కుష్ఠును, జ్వరమును, విసర్పమును, నేత్రవ్యాధిని, త్రిదోషములను, విషమును నాశముచేయును. ఆకు, పిత్తమును హరించును. తీగె కఫమును నివారించును, పండుకాయ, త్రిదోషములను హరించును. వేరు విరేచనమును చేయును.

మరియుహారీతసంహిత.

శ్లో॥ పటోలపత్రం వినిహంతిపిత్తం నాలంకఫఘ్నం ప్రవదంతిధీరాః। ఫలంచ తస్యాస్తు త్రిదోష శాంతికరోతి నూనం జ్వరిణోహితంస్యాత్॥

చేదుపొట్లఆకు పిత్తమును హరించును. తీగె కఫమును హరించును. కాయ త్రిదోషముల శాంతిచేయును. మరియు జ్వరరోగులకు నిశ్చయముగ హితమైనది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తిక్తాపటోలికా తిక్తా సారకోష్ణా కటుస్స్మృతా। భేదినీ పాచనీచైవ అగ్నిదీప్తికరీపరా॥ పిత్తం కఫంచ కండూంచ కుష్ఠం రక్తవికారకం। జ్వరం దాహంతృషాం కోష్ఠరోగం కృమించనాశయేత్॥ ఫలమస్యాః కటుస్తిక్తం పాకేస్వాదు లఘుస్స్మృతం। దీపనం పాచనంవృష్యం మలశోధన కారకం॥ వాతపిత్త కఫానాంతు యథాస్థానే నివేశకం। సారకంశ్వాస జ్వరహృత్త్రిదోష కృమినాశకం॥ పిత్తనాశ కరంపర్ణం మూలంకఫ వినాశకం। కఫనాశ కరంవల్లీ తైలంవాత కఫాపహం॥

చేదుపొట్లకాయ చేదుగ, సారకముగ, వేడిగ, కటువుగ, విరేచనకారిగ, జీర్ణకారిగ, జఠరదీప్తికరముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, దురదను, కుష్ఠును, రుధిరవికారమును, జ్వరమును, తాపమును, దాహమును, కోష్ఠరోగములను, కృమిని నాశముచేయును.

చేదుపొట్లపండు కారముగ, చేదుగ, మధురపక్వముగ, తేలికగ, జఠరదీప్తిగ, జీర్ణకారిగ, ధాతువృద్ధిగ, మలము ననులోమముచేయునదిగ, వాతమును, పిత్తమును, కఫమును, యథాస్థానము—

లమంద్యమునని, హారకముగ యుండును మరియు శ్వాసను, జ్వరమును, త్రిదోషములను, క్రిమిని నాశముచేయును.

ఆకు పిత్తమును నాశముచేయును, వేరు కఫమును హరించును. తీగ కఫమును హరించును. తైలము వాతమును, కఫమును హరించును.

వివరణము.

పొట్ల తీగవలెనే తీగపాకును, ఆకులు నునుపుగా నెరియును, కొంచము పసుపుపచ్చని ఆకుపచ్చగాయుండును. ఆకుయందు, తీగయందు, నొకవిధమగు వాసనయుండును. పువ్వులు, సన్నని పొట్టముగలిగి, తెల్లగ, పెడల్పుగా, జాలువలెయుండును. కాయలు, తెలుపుగ, ఆకుపచ్చనిరంగుమీద చారలుగలిగి, పొట్టిగయుండును.

తెల్లపొట్లకాయ నాల్గు అడుగులపర్య పొడవుండి, తెలుపురంగుమీదను, చారలుండి, పాముపాములాగుండును. పండిన యర్రగా యుండును. బీజములు నిండుగా కాకర గింజలాకారముగా పొట్టిగాయుండును. ఈకాయలు, లేతగాయుండునపుడు కూరకుపయోగింతురు. పొట్లలలో యిది హీన గుణముగలది. దీనిని వేశి పెంచెదరు.

పొట్టిపొట్ల లేక లింగపొట్లకాయలు అడుగువర్య పొడవుండి, ఆకుపచ్చరంగుపైన తెల్ల చారలుండును. ఇవి లేతగాయుండునపుడు, కూరకుపయోగింతురు. ఇది చేదుపొట్లతో సమానగుణము లుగలది, దీనిని వేశి పెంచెదరు. పండిన యర్రగానుండును.

నల్లపాముపొట్లకాయకూడా ఆకుపచ్చరంగుపైన తెల్లచారలుగలిగి, నాల్గు అడుగుల పర్య పొడవుండి, పామువలెయుండును. లేతసమయములో కూరకుపయోగింతురు. పండిన యర్రగా యుండును. దీనిని వేశి పెంచెదరు. ఇది చేదుపొట్లతో సమానగుణముగలది, చేదుపొట్ల దొరకనిసమయములో, దీనిని, లింగపొట్లను ఉపయోగించవచ్చును.

చేదుపొట్ల చేలకంచెలమీదను, అరణ్యములలోను, దానంతటని పెరుగును, తీగ మొదలు, ఆకారమంతయు, పైపొట్లలవలెనే యుండి, కాయలు మాత్రము కురుచగా, దొండకాయలకన్న కొంచము పెద్దవిగాయుండును. కాయలు లేతవిన్ని, పండువిన్నికూడా, చేదుగాయుండును. ఇది సర్వత్రా దొరకును. దీనిసమూలము నౌషధముల కుపయోగింతురు.

కాకర పేర్లు.

శ్లో॥ కరకా కారవల్లీచ చీరిపత్రః కరిల్లకా ।
సూక్ష్మవల్లీ కంటఫలా పీతపుష్పాం బువల్లికా ॥

కరకా, కారవల్లీ, చీరిపత్ర, కరిల్లకా, సూక్ష్మవల్లీ, కంటఫలా, పీతపుష్పా, అంబువల్లికా ఇవి కాకర సంస్కృతనామములు. హిందీ—కరేలా. కన్నడము—హాగల. అరవము—పాకల్. Scientific (Homordica muricata)

తెల్లకాకర పేర్లు.

శ్లో॥ కారవేల్లం కఠిల్లం స్యాదుగ్రకాండం సుకాండకం ।
కారవల్లీ వారివల్లీ బృహద్వల్ల్యపరాస్మృతా ॥



కారవల్ల, కఠిల్ల, ఉగ్రకాండ, సుకాండక, కారవల్లీ, వారివల్లీ, బృహద్వల్లీ, (సుషవీ, రాజవల్లీ, ఊర్ధ్వశితా, తోయవల్లి, కంటూర, కాండకటుకా, సుకాండా, ఉగ్రకాండ, నాససంవేదః) పటు, ఇవి తెల్లకాకరకాయ సంస్కృతనామములు. హిందీ—కరేలీ. Scientific (Momordica charutia)

పొట్టికాకరకాయ పేర్లు.

శ్లో॥ అనంతా సూక్ష్మమూలాచ ఖములా వల్లికాప్రియ ॥

అనంతా, సూక్ష్మమూలా, ఖములా, వల్లికాప్రియ, ఇవి పొట్టికాకర సంస్కృతనామములు. హిందీ—ఛోటాకరేలా. అరవము—మెంపకలోక్.

కాకర ద్రవ్యగుణము భావప్రకాశే.

శ్లో॥ కారవేల్లం హిమంభేది లఘుతిక్తమవాతలం। జ్వరపిత్త కఫాస్రఘ్నం పాండుమేహ కృమీన్హరేత్ ॥ తద్గుణా కారవేల్లీస్యా ద్విశేషాద్దీపనీలఘుః ॥

కాకరకాయ శీతలముగ, భేదకరముగ, తేలికగ, చేదుగ, వాతజనకముగ యుండును. మరియు జ్వరమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును, పాండురోగమును, ప్రమేహమును, క్రిమిని హరించును. తెల్లకాకరకాయను, పైగుణములేకలిగి, విశేషించి, జఠరదీపకముగ, తేలికగయుండును.

కాకరకాయగుణము రాజనిఘంటు.

శ్లో॥ కారవల్లీ సుతిక్తోష్ణా దీపనీ కఫవాతజిత్ ।
అరోచక హరాచైవ రక్తదోష హారీచసా ॥

కాకరకాయ చేదుగ, వేడిగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, వాతమును, అరుచిని, రక్తదోషమును హరించును.

మరియు అష్టాంగహృదయ.

శ్లో॥ కారవేల్లం సకటుకం దీపనం కఫజిత్పరం ॥

కాకరకాయ కారముగ, జఠరదీపనముగ, కఫమును హరించుటయందు శ్రేష్ఠముగ యుండును.

మరియుహారీతసంహిత.

శ్లో॥ కారవేల్లశ్చ వాతఘ్నః కఫఘ్నః పిత్తకారకః ॥
ఉష్ణో రుచికరఃప్రోక్తో రక్తదోష కరోనృణాం ॥

కాకరకాయ వాతహరముగ, కఫనాశముగ, వేడిగ, రుచికరముగ, రక్తదోషకరముగ యుండును.

మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ కారవేల్ల మపథ్యంచ రోచనం కఫపిత్తజిత్ ॥

కాకరకాయ అపథ్యముగ, రుచికరముగ, కఫ, పిత్తహరముగయుండును,

మరియుద్రవ్యగుణము.

శ్లో॥ కారవేల్లః సకోష్ణేటీ రోచనః కఫ పిత్తనుత్ ॥

అన్నిరకముల కాకరకాయలు అరకాకరకాయ. రుచికరముగ, కఫ, పిత్తహరముగ యుండును.

పొట్టికాకరగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ కషాయా పిచ్ఛిలాగుర్వీ సూతమ్నన్గ్లీ సుశీతలా।
రక్తపిత్త ప్రశమనీ మూత్రదోషనివారిణీ॥
కామిలాయాం విశేషేణ శస్యతే వ్రణరోపిణీ॥

పొట్టికాకరకాయ వగరుగ. పిచ్ఛలముగ, గురుకరముగ, శీతలముగ యుండును. మరియు రక్తపిత్తమును, మూత్రదోషమును, కామెర్లను నివారణచేయును. వ్రణరోపణమందు ప్రశస్తమైనది.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ కారవేల్లంచాతితిక్త మగ్నిదీప్తికరంలఘు। ఉష్ణం శీతం భేదకంచ స్వాదు పథ్యం సమీరితం॥ అరుచించకఫం వాతం రక్తదోషం జ్వరంక్రుమీన్। పిత్తం పాండుంచ కుష్ఠంచ నాశయే దితికీర్తితం। బృహమక్తం కారవేల్లం కటుతిక్తంచ దీపకం। అవృష్యం భేదకం స్వాదురుచ్యం క్షారం లఘుస్మృతం। అవాతలం పిత్తహరం రక్తరుక్పాండురోగహృత్। అరోచకం కఫం శ్వాసం వ్రణం కాసం కృమీంస్తథా। కోష్ఠం కుష్ఠ జ్వరంచైవ ప్రమేహాధ్మాన నాశనం। కామలాం నాశయత్యేవగుణా స్త్వన్యేతుపూర్వవత్॥ జలజం కారవేల్లం స్యాత్తిక్తం భేదకరం మతం। కఫం కుష్ఠం పాండురోగం కృమీన్పిత్తంచ నాశయేత్॥ వనజం కారవేల్లంతు దీపనం తిక్తకంమతం। హృద్యం జ్వరార్శః కాసఘ్నం కఫవాత కృమిహరం॥

చిన్నకాకరకాయ అతిచేదుగ, అగ్నిదీప్తిగ. తేలికగ, వేడిగ, శీతలముగ, భేదకముగ, స్వాదిష్టముగ, పథ్యకరముగ యుండును. మరియు అరుచిని, కఫమును, వాతమును, రక్తదోషమును, జ్వరమును, కృమిని, పిత్తమును, పాండురోగమును, కుష్ఠును నాశముచేయును.

పెద్దకాకరకాయ కారముగ, చేదుగ, జఠరదీపనముగ, అవృష్యముగ, భేదకముగ, స్వాదిష్ఠముగ, రుచికరముగ, క్షారముగ, తేలికగ, వాతములేకను యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, పాండురోగమును, అరుచిని, కఫమును, శ్వాసను, వ్రణమును, దగ్గును, కృమిని, కోష్ఠరోగమును, కుష్ఠును, జ్వరమును, ప్రమేహమును, కడుపుబ్బరమును, కామెర్లను నాశముచేయును. మరియు చిన్నకాకరకాయవలెగల గుణములుకలవు.

నీటికాకరకాయ చేదుగ, భేదకముగ యుండును మరియు కఫమును, కుష్ఠును, పాండురోగమును, కృమిని, పిత్తమును నాశముచేయును.

అడవికాకరకాయ జఠరదీప్తిగ, చేదుగ, మలప్రవృత్తిముగ యుండును. మరియు జ్వరమును, మొలలను, దగ్గును. కఫమును, వాతమును, కృమిని హరించును.

వరుగుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ కారవల్లీ శుష్కఫలం కాసఘ్నం మపినిర్దిశేత్।
భ్రష్టంచాగ్నికరం రుచ్యం పిత్తలం కఫవాతజిత్॥



కాకరవరుగు దగ్గును హరించును. శయింపజేసి, జఠరదీప్తిగ, రుచికరముగ, పిత్తజనకముగ, కఫమును, వాతమును, హరింపజేసిగ యుండును.

అరకాకరకాయపేర్లు.

శ్లో॥ కర్కోటకీ స్వాదుఫలా మనోజ్ఞా సుకుసిన్నిని।
పేశలా వంధ్యకర్కోటీ దేవీ కంటఫలాదసా॥

కర్కోటకీ, స్వాదుఫలా, మనోజ్ఞా, మనిస్విని, వనజ, అవంధ్యకర్కోటీ. దేవీ, కంటఫలా, (పీతపుష్పా, మహాజాలీ, మహాజాలికా, ఆరంభ్యా, వదజాలీ, పీతపుష్పి, ఫలశ్రీ, విషఘ్నా, వలిని. ఖలి. వాయుసీ, కంటక్యా, ఫలపూరక ఇవి అరకాకర సంస్కృతనామములు. హింది—కకోడా; శ్లేష్మసా. కన్నడము — మడువాగాల, ఎదెరాగల

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కర్కోటకీ కటూష్ణాచ తిక్తా విషవినాశనీ।
వాతఘ్నీ పిత్తహృత్త్సైవ దీపనీ రుచికారిణీ॥

అరకాకరకాయ కారముగ, వేడిగ, చేదుగ, విషనాశకముగ, వాతహరముగ, పిత్తనివారకముగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ కర్కోటీ మలహృత్కుష్ఠ హృల్లాసారుచినాశనీ।
శ్వాస కాస జ్వరాన్హంతి కటుపాకాచదీపనీ।

అరకాకరకాయ మలహరముగ, కుష్ఠును, హొల్లగారుటను, అరుచిని, శ్వాసను, దగ్గును, జ్వరమును, హరించునదిగ, కటుపక్వముగ, జఠరదీపనముగ యుండును.

మరియుహారీతసంహిత.

శ్లో॥ కర్కోటకం త్రిదోషఘ్నం రుచ్యంమధురంతథా॥

అరకాకరకాయ త్రిదోషహరముగ, రుచికరముగ, మధురముగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ కర్కోటకీ రుచికరా కట్వీచాగ్ని ప్రదీపనీ। తిక్తోష్ణా వాతకఫహృద్విషం పిత్తం వినాశయేత్॥ ఫలమస్యాస్తు మధురం లఘుపాకేకటుస్మృతం। అగ్నిదీప్తికరం గుల్మశూలపిత్త త్రిదోషనుత్॥ కఫ కుష్ఠ కాస మేహ శ్వాస జ్వరకిలాసనుత్। లాలాస్రావారుచి శ్వాస కిలాసహృదయవ్యథాః॥ నాశయే ద్వర్ణమస్యాచ రుచ్యం వృష్యం త్రిదోషనుత్। కృమి జ్వర క్షయ శ్వాస కాస హిక్కాస్యనాశనం॥ కందోమాక్షిక సంయుక్తః శీర్షరోగప్రశస్యతే॥

అరకాకరతీగె రుచికరముగ, కారముగ, జఠరదీపనముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు వాతమును, కఫమును, విషమును, పిత్తమును నాశముచేయును.

అరకాకరకాయ మధురముగ, తేలికగ, కటుపక్వముగ, జఠరదీపనముగయుండును. మరియు గుల్మమును, శూలను, పిత్తమును, త్రిదోషములను, కఫమును, కుష్ఠును, దగ్గును, ప్రమేహమును, శ్వాసను, జ్వ

రమును, కిలాసరోగమును, బొల్లిగాదటను, అరుచిని, వాతమును, కిలాసపక్షమును, హృద్రోగమును నాశ
ము చేయును.

ఆరగాకరలును రుచికరముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు త్రిదోషములను, కృమి
ని, జ్వరమును, క్షయను, శ్వాసము, దగ్గును, వెక్కిళ్ళను, మొలలను నాశము చేయును.

ఆరగాకరదుంప లేనిచేర్చి యుపయోగించిన శిరోరోగములకు త్తమమైనది.

మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ తద్వత్కర్కోటకం పుష్పం హృల్లాసారుచినాశనం ॥

ఆరకాకరకాయ కాకరకాయల గుణములుగలది. ఆరకాకరపుష్పము, బొల్లికారటను, అ
రుచిని నాశము చేయును.

గొడ్డారకాకరపేర్లు.

శ్లో॥ వంధ్యాకర్కోటకీ దేవీకుమారీ విషనాశినీ ।
మనోజ్ఞా నాగదమనీ వంధ్యా యోగీశ్వరీమతా ॥

వంధ్యాకర్కోటకీ, దేవీ, కుమారీ, విషనాశనీ, మనోజ్ఞా, నాగదమనీ, వంధ్యా, యోగీశ్వ
రీ, (కన్యా, నాగారీ, నక్రదమనీ, విషకంటకినీ, నాగారాతి, నాగహంత్రీ, పథ్యా, దివా, పుత్రదా,
సకందా, కందవల్లి, ఈశ్వరీ, శ్రీకంఠా, సుగంధా, సర్పదమనీ, విషకంటకినీ, వరా, కందకాలిని, భూ
తాపహా, సర్వావిఘ్నీ, విషమోహాప్రశమనీ, మహాయోగీశ్వరీ, కుమారికా, సుక్షమదనీ ఇవి గొడ్డారకాక
ర సంస్కృతనామములు. హింది—వంధ్యాకకోడా, వంధ్యాఖఖసా, వనకకోడా. కన్నడము—వం
ధ్యేముడహాగలు. అరవము—కాయప్పంపాకల్.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ వంధ్యాకర్కోటకీ తిక్తా కటూష్ణాచ కఫాపహా ।
స్థావరాది విషఘ్నీచ శస్యతేనా రసాయనే ॥

గొడ్డారకాకర చేదుగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, స్థావరాదివిష
ములను హరించును. మరియు రసాయనము, (ఆయురారోగ్యముల నిచ్చునది.

మరియు భావప్రకాశ.

శ్లో, వంధ్యాకర్కోటకీ లఘ్వీ కఫనుత్వ్రణశోధినీ ।
సర్పదర్ప హారీతీక్ష్ణా విసర్పి విషహారిణీ ॥

గొడ్డారకాకర తేలికగ, కఫహరముగ, వ్రణశోధకముగ, సర్పముయొక్క దర్పహరముగ,
తీక్ష్ణముగ, విసర్పమును, విషమును హరించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వంధ్యాకర్కోటకీ తిక్తా కట్వీచోష్ణా లఘుఃస్మృతా । రసాయనీ శోధనీ
చస్థావరాది విషాపహా ॥ కఫనేత్ర శిరోరోగ వ్రణవీసర్పకాసహా । రక్తదో
షం సర్పవిషం నాశయే దితికీర్తితా ॥



గొడ్డారకాకర చేదుగ, కారముగ, వేడిగ, తేలికగ, రసాయనముగ, శోధించునదిగ యుం
డును. మరియు స్థావరాదివిషములను, కఫమును, నేత్రరోగములను, శిరోరోగములను, వ్రణమును, విస
ర్పమును, దగ్గును, రక్తదోషమును, సర్పవిషమును నాశముచేయును

దుంపగుణము శోఢలనిఘంటు.

శ్లో॥ వంధ్యాకర్కోటకీకందో హంతిశ్లేష్మ విషద్వయం ॥

గొడ్డారకాకరదుంప కఫమును, స్థావరవిష, జంగమవిషములను హరించును.

దాళికగుణము అర్క ప్రకాశ.

శ్లో॥ వంధ్యాకర్కోటకీ జాతః సర్పదంశ వ్రణాపహః ॥

గొడ్డారకాకర దాళికము పాముకాటును, వ్రణమును మాన్పును.

వివరణము.

కాకర తీగ అమితముగాప్రాకి వ్యాపించును, ఆకులు చీలలుగలిగియుండును. పూత, ప
సుపుపచ్చగ యుండును. కాయలు. బుడుపులవంటి ముండ్లుగలిగి, పొడవుగ, ఆకుపచ్చరంగుని, తెలు
పురంగుని యుండును. కాయకురిందుగ, పొట్లగింజలకన్న, పొడవుగల బీజములుండును. పరిపిన పైన
పసుపురంగు, లోపల యెరుపురంగు యుండును. వీట్లను వేళ పెంచెదరు. లేతకాయలు కూరకుపయో
గింతురు. సర్వత్రాదొరకును.

పొట్టికాకర తీగమొదలగు అన్నిలక్షణములు, కాకరవలెనేయుండి, కాయలు, గుండ్రము
గా, పెద్దయుశిరికాయంత వలయముగా, బుడుపులవంటి ముండ్లుండును. ఈకాయలను, పచ్చివి కూర
కుపయోగింతురు. ఇవి కంచెలమీదను, వాటంట అవి వ్యాపించికాచును. పండుకాయ, కాకరకాయవ
లెనే రంగుకలిగి యుండును. బీజములు కొంచము చిన్నవిగాయుండును.

ఆరకాకర తీగకూడా, కాకరతీగవలెనే యుండి, ఆకుల చీలలలోను, వలయములోను
తక్కువయుండును. పచ్చని పూలుపూయును, దీనికాయలు, పనసకాయలాగు నిండుగా, సన్నని మృ
దువగు బుడుపులుగలిగి, ఆకుపచ్చనిరంగుగ, చిన్ననిమ్మకాయంత వలయముగలిగి గుండ్రముగా యుండు
ను. పండిన కాయను, కాకరకాయవలెనే రంగుకలుగును, పొట్టికాకరగింజలవంటి గింజలుండును. దీని
కి భూమిలో దుంపయుండి, ప్రతివర్షకాలములోను బయలు వెడలి వ్యాపించికాచును, ఇది చేలకంచె
లమీదను వ్యాపించును, సర్వత్రాదొరకును.

గొడ్డారకాకర తీగమొదలగునవి సమాకారముగానే యుండి, కాయలు లేక, నిండుగా,
పండులేకుండా పూతలుమాత్రముండును. కాయలుగల చెట్లుగల కంచెమీదనే తప్పక, ఇదియు యుం
డును. సర్వత్రాదొరకును. దీనిదుంప ఔషధముల కుపయోగింతురు.

దొండకాయపేర్లు.

శ్లో॥ బింబీ రక్తఫలా తుండీ తుండికేరీచ బింబికా ।
ఓష్ఠోపమఫలా ప్రోక్తా పీలుపర్ణీచ కథ్యతే ॥

బింబి, రక్తఫల, తుండి, తుండికేరి, బింబిక, ఓష్ఠోపమఫల, పీలుపర్ణి, (ప్రక్తి, సుకుం
డి, తుండికేరిక, తుండికేశ, బింబా, బింబకి, బింబజ, దంతచ్ఛదోపమ, గోష్ఠీ, రుచిరఫలా, ఛర్దిపీ
గోఘ్నా, మనుపర్ణా, మహాదాళి, బోధవాశిని, శ్లేష్మకృత్, కర్కశరీ, తిక్తరఫలా, కాంచనవాని

కా, తొండ ఇవి దొండకాయ సంస్కృతనామములు. హిందీ—కందూరి. కన్నడము—తొండెకాయి. అరవము—కోవై, ల్యాటిన్, కోకీనియా-ఇండికా. Coccinia Indica.

గుణముభావప్రకాశే.

శ్లో॥ బింబీఫలం స్వాదుశీతలం గురుపిత్తాస్రవాతజిత్ ।
స్తంభనం లేఖనం రుచ్యం విబంధాధ్మానకారకం ॥

దొండకాయ మధురముగ, శీతలముగ, గురుకరముగ, స్తంభనకారిగ, లేఖనముగ, రుచికరముగ, మలబద్ధకరముగ కడుపుబ్బరమును కలిగించునదిగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వాతమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ బింబీను మధురా శీతా పిత్తశ్వాస కఫాపహా ।
అసృగ్ జ్వరహారారమ్యా కాస జిత్తృహాబింబికా ॥

తియ్యదొండపండు మధురముగ, శీతలముగ, రమ్యముగ యుండును. మరియు పిత్తమును, శ్వాసము, కఫమును, రక్తస్రావమును, జ్వరమును, దగ్గును, నివర్తిజేయును.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ బింబీఫలం స్వాదుశీతం స్తన్యకృచ్ఛ్లేష్మ పిత్తజిత్ ।
హృద్దాహ జ్వర పిత్తాస్ర కాస శ్వాసక్షయాపహం ॥

తియ్యదొండకాయ మధురముగ, శీతలముగ, స్తన్యజనకముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, హృదయతాపమును, జ్వరమును, పిత్తరక్తమును, దగ్గును, శ్వాసము, క్షయను హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ బింబికా మధురా శీతా కఫ వాంతికరామతా । రక్త పిత్త క్షయ శ్వాస కామలా పిత్తశోఫహా ॥ రక్తరుగ్విషకాసాంశ్చ రక్తపిత్తజ్వరాన్ హరేత్ । ఫలమస్యా గురుస్వాదుశీతలం లేఖనంమతం ॥ మల స్తంభకరం స్తన్యముదరే వాతస్యనాశకం । రుచ్యం పిత్త రక్త దోషవాతచ్ఛాసంచ నాశయేత్ ॥ శోథవృద్ధి దాహ కాస శ్వాసనాశకరం మతం । పుష్పమస్యాః కండుపిత్తకామలానాం వినాశకం ॥ అస్యాః పర్ణోద్భవాశాకా శీతలా మధురాలఘుః । గ్రాహికా తువరాతిక్తా పాకేకట్వీచవాతలా । కఫ పిత్తహరాప్రోక్తా పూర్వైర్వైద్యవరైస్ఫుటం । మూలమస్యాహిమం మేహనాశనం ధాతువర్ధకం ॥ హస్తదాహ హరం భ్రాంతి వాంతినాశకరం మతం ॥

తియ్యదొండకాయ మధురముగ, శీతలముగ, కఫజనకముగ, వాంతికరముగ యుండును. మరియు రక్తపిత్తమును, క్షయను, శ్వాసము, కామెర్లను, పిత్తమును, వంజును, రక్తదోషమును, విషవికారమును, దగ్గును, రక్తపిత్తమును, జ్వరమును హరించును.



పండు గురుకరముగ, మధురముగ, శీతలముగ, లేఖనముగ, మలస్తంభకరముగ, స్తన్యజనకముగ, గర్భవాతప్రదముగ, రుచికారిగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వాతమును, శ్వాసము, వాపును, తాపమును, దగ్గును, శ్వాసము నాశముచేయును.

తియ్యదొండపువ్వును దురదను, పిత్తమును, కామెర్లను, నశింపజేయును.

ఆకుకూర శీతలముగ, మధురముగ, తేలికగ, మలబద్ధకరముగ, వగరుగ, చేదుగ, కటువిపాకముగ, వాతకారిగ, కఫమును, పిత్తమును హరింపునదిగ యుండును.

దుంప శీతలముగ, ప్రమేహనాశకముగ, ధాతువృద్ధిగ యుండును మరియు చేతులమంటలను, భ్రాంతిని, వాంతిని నాశమొనర్చును.

చేదుదొండపేర్లు.

శ్లో॥ తిక్తతుండీతు తిక్తాఖ్యా కటుకా కటుతుండికా ।
బింబీచ కటుతిక్తాది తుండీపర్యాయగాదసా ॥

తిక్తతుండి, తిక్తాఖ్యా, కటుకా, కటుతుండికా, కటుబింబి, తిక్తబింబీ ఈ మొదలగు, తిక్తకటు శబ్దములతో కూడిన, చేదుదొండ పర్యాయనామములు. దీని సంస్కృతనామములు హిందీ-కడవీకందూరి. కన్నడము—కహితొండలి. ల్యాటిన్—సిఫలేండ్రాఇండికా. Cephalandra Indica.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటుతుండీ కటు స్తిక్తా కఫ వాంతి విషాపహా ।
అరోచకాస్ర పిత్తఘ్నీ సదాపథ్యాచ రోచనీ ॥

చేదుదొండకాయ కారముగ, చేదుగ, యల్లవ్యాధిపథ్యకారిగ, రుచిజనకముగ యుండును, మరియు కఫమును, వాంతిని, విషదోషమును, అరుచిని, రక్తదోషమును, పిత్తమును హరింపజేయును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ తిక్తబింబీఫలం తిక్తం వామకం వాతకోపనం ।
శోథరుగ్విష పిత్తఘ్నం రక్తరుక్కఫపాండుహం ॥

చేదుదొండకాయ చేదుగ, వాంతిజనకముగ, వాతప్రకోపనముగ యుండును. వాపును, విషదోషమును, పిత్తమును, రక్తదోషమును, కఫమును, పాండురోగమును హరించును.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ తిక్తబింబీఫలం చామంభర్దనం కఫనాశనం ।
పక్వం పిత్తహరం శీతం మధురం రసపాకయోః ॥

చేదుదొండకాయ వాంతిని, కఫమును హరించును. పండు, పిత్తహరముగ, శీతలముగ, మధురముగ, మధురపక్వముగ యుండును.

నాగదొండపేర్లు.

శ్లో॥ యవతిక్తా మహాతిక్తా దృఢపాదా విసర్పిణీ ।
నాకులీ నేత్రమీలాచ శంఖినీ పత్రతండులీ ॥

యవతిక్తా, మహాతిక్తా, వృషపాద, కిరాతిక, నాడీలి, క్షేత్రమాల, శంఖినీ, పత్రతండులి, (తండులి, అరిష్టక, సూక్ష్మపత్రి, యోగేశ్వరీ, మహేశ్వరీ, తిక్తయవ, యవతిక్తా ఇవి నాగదొండ సంస్కృతనామములు. హిందీ—శంఖిని. Scientific (Andrographis Panienlata)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ యవతిక్తా సతిక్తాస్యా దీపనీ రుచితత్పరా।
క్రిమి కుష్ఠ విషఘ్నాను దోషఘ్నీ రేచనీ పరా॥

నాగదొండ చేదుగ, పులుపుగ, జఠరదీపనముగ, రుచికారిగ, విరేచనకారిగ యుండును. మరియు క్రిమిదోషమును, కుష్ఠును, విషవికారమును, ఆమదోషమును హరించును.

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ యవతిక్తా మహాతిక్తా సాగ్నికృద్బలవర్ధనీ।
తిక్తా జ్వరాతిసారఘ్నీ బాలానాంశుభదా సదా॥

నాగదొండ అతిచేదుగ, జఠరాగ్ని జనకముగ, బలవృద్ధిగ, చేదుగ, జ్వరాతిసారహరముగ, బాలురకు యెల్లప్పుడు శుభకరముగ యుండును,

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ యవతిక్తాను కటుకా రుచిరా చాగ్నిదీపనీ। సరామ్లా కటుకా
తీక్ష్ణస్నిగ్ధోష్ణాచ త్రిదోషహా॥ కుష్ఠామ విషదోషఘ్నీ రక్తదోషం
కృమీంతథా। శోఫంజయేచ్ఛోగరంచ నాశయేదితికీర్తితం॥

నాగదొండ కారముగ, రుచికరముగ, జఠరదీపనముగ, విరేచనకారిగ, పులుపుగ, చేదుగ, తీక్ష్ణముగ, స్నిగ్ధముగ, వేడిగ యుండును. మరియు త్రిదోషములను, కుష్ఠును, ఆమమును, విషదోషమును, రక్తదోషమును, కృమిని, వంజును, ఉదరరోగమును నాశమొనర్చును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శంఖినీసంభవం తైలం తీక్ష్ణం తిక్తం కటుస్మృతం। రక్తపిత్తకరం
చైవ సారకంచ మతంలఘుః। కృమి కుష్ఠార్శ మేహఘ్నం కఫవా
తహరంపరం। శుక్ర మేదహరం ప్రోక్తం పూర్వైర్దోషతమోఃపురా॥

నాగదొండతైలము తీక్ష్ణముగ, చేదుగ, కారముగ, రక్తపిత్తప్రదముగ, విరేచనకారిగ, తేలికగ యుండును. మరియు కృమిని, కుష్ఠును, మొలలను, ప్రమేహమును, కఫమును, వాతమును, శుక్లమును, కొవ్వును హరించును.

మరియు సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ యవతిక్తోద్భవం తైలమీషత్తిక్తం రసాయనం।
దీపనం లేఖనం మేధ్యం పథ్యం దోషత్రయాపహం॥

నాగదొండతైలము స్వల్పచేదుగ, ఆయురారోగ్యజనకముగ, జఠరదీపనముగ, లేఖనకారిగ, మేధాజనకముగ, త్రిదోషహారముగ యుండును.



వివరణము.

దొండ తీగజాతిదియు. శరతీగ అడవిపచ్చగను, ముదిరిన తెలుపుగను యుండును. ఆకు మూడుకోనలుగలిగి అరచేతికన్న తక్కువ వెడల్పుగలిగి యుపరి పసరుగలిగి మందముగాయుండును. అవి తెల్లనిపూలు పూయును. కాయలు రెండంగుళముల పొడవైగా పొడవుగలిగి గుండ్రముగాయుండును. కాయములో అపక్వమునిండుగ తెల్లని చారలుతోను పండిన యెరుపురంగుగను యుండును. పచ్చిసమయమందు త్వరగాపండక గట్టిగా అడుపచ్చగనేయుండును. వీని తొండిదొండయు చేదుదొండయనియు రెండు మూడు భేదములుగాయుండును. తియ్యదొండకాయలు తియ్యదొండ యని లుగలదిగా యుండును. వీనిని దొడ్లలో వసి పెంచి కాయలు కూరకుపయోగింతురు. శలకాకి కొంచము పులుపు. వీనికి మూలమందు దుంపయుండును.

చేదుదొండ ఆకారమంతయు తియ్యదొండ ఆకారముగానేయుండి పచ్చికాయమాత్రము చేదుగాయుండును. ఇదికంచెలమీదను, చెట్లమీదను, నలుమూలసర్వత్రాయుండును. అపువథౌషధయోగమందు ఆకులను, కాయలను, దుంపలనుకూడా యుపయోగింతురు.

నాగదొండతీగ ఆకులు మొదలగునవన్నియు పైవానివలెనేయుండి ఆకుకొంచెము చిన్నదిగాయుండును కాయమాత్రము అతిచిన్నదిగ, పచ్చిది నలుపురంగుగ గుండ్రటిదనముగా యుండును. ఇది కంచెలు మొదలగువానిమీద సర్వత్రాయుండును. ఉపయోగమందు ఆకు, కాయ, బీజములు, దుంప యుపయోగింతురు.

లింగదొండ పేర్లు.

శ్లో॥ లింగినీ బహుపత్రాస్యా దీశ్వరీ శైవవల్లరీ।
స్వయంభూ లింగసంభూతా లింగాచ త్రిఫలాన్వితా॥

లింగినీ, బహుపత్ర, ఈశ్వరి, శైవవల్లరి, స్వయంభూ, లింగసంభూత, లింగ, త్రిఫలాన్వితా, (చండా, గజాదేవి, లింగా, చండ, అయస్తంభినీ, శివమల్లికా, లింగీ, చిత్రఫలా, పంచాంగీ, లింగజా, దేవీ, అయస్తంభినీ, శివజా, శివవల్లి, బహుపుష్పా, బుద్ధినీ, ఇవి లింగదొండ సంస్కృతనామములు. హిందీ—శివలింగీ. కన్నడము—ఈశ్వరలింగి. ల్యాటిన్—బ్రియోనియాలాసీనియోసా. Bryonia laciniosa.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ లింగినీ కటుకోష్ణాచ దుర్గంధాచ రసాయనీ।
సర్వసిద్ధికరీ దివ్యా వశ్యా రసనియామినీ॥

లింగదొండ కారముగ, వేడిగ, దుర్గంధముగ, ఆయురారోగ్యజనకముగ, సమస్తసిద్ధులను గలిగించునదిగ, దివ్యమైనదిగ, వశీకరణకారిగ, రసమును బద్ధముచేయునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లింగినీ కటుకాచోష్ణా దుర్గంధాచ రసాయనీ। సర్వసిద్ధిప్రదా లోహస్తం
భినీ సూతబంధినీ॥ సిధ్మనాశకరీ వశ్యకారిణీచ ప్రకీర్తితా॥

లింగదొండ కారముగ, వేడిగ, దుర్వాసనగ, ఆయురారోగ్యప్రదముగ, సమస్తసిద్ధులనొసంగునదిగ, లోహమును స్తంభింపచేయునదిగ, పాదరసము బద్ధమొనర్చునదిగ, సిధ్మకుష్ఠును నాశమొనర్చునదిగ, వశ్యకరశక్తిగలదిగ యుండును.

విపరణము.

దీనిని మఱుగుడొండ, మఱుగుఆప, మఱుగుడొండ యనియెదరు. పశువులు దూడలను ఈనిన సమయములో, ఈఆకు, తీగె పశువులకు మేపుదురు ఇవి మొదలగువానియందు దుర్గంధముగల వాసన యుండును. దీనికాయ, సుమారింత గింజ గాపుయుండి, చిన్నదిగా యుండును. పచ్చిన సమయములో ఆకుపచ్చగను, పండిన యెఱుపుగను యుండును. కంచెలమీద సర్వత్రాయుండును. ఇదిపలు రకములుగలది.

కాకిదొండ పేర్లు.

శ్లో॥ కాకనాసా ధ్వాంక్షనాసా కాకతుండాచ వాయసీ।
సురంగీ తస్కరస్నాయు ర్ధ్వాంక్షతుండా సునాశికా॥

కాకనాస, ధ్వాంక్షనాసా, కాకతుండా, వాయసీ, సురంగి, తస్కరస్నాయు, ధ్వాంక్షతుండా, సునాశికా, (కాకాంగి, కాకతుండఫల, కాకతుండీ, వాయసాహ్వ, ధ్వాంక్షనఖీ, కాకాక్షి, ధ్వాంక్షనాశికా, కాకపాళి, కాకశృంగ, చోరస్నాయు, శిరోబలా, మూలిని, తుండికేశి, ఇవి కాకిదొండ సంస్కృతనామములు. హిందీ—కవాకోడి, కన్నడము—కాగెదొండ. అరవము—కుఱట్టయ్. ల్యాటిన్—జిమ్నెమాసిల్వెస్ట్రి. Gymnema Sylvestri.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాకనాసాతు మధురా శిశిరా పిత్తహారిణీ।
రసాయనీ దార్ఢ్యకరీ విశేషా త్పలితాపహా॥

కాకిదొండ మధురముగ, శీతలముగ, పిత్తహరముగ, ఆయురారోగ్య జనకముగ, బలము కలిగించునదిగ, విశేషించి నెరసిన వెంట్రుకలను నలుపుచేయునదిగ యుండును. (ఇవి బీజగుణములుగా చెప్పవలెను.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కాకనాసా కషాయోష్ణా కటుకా రసపాకయోః।
కఫఘ్నీ వామినీతిక్తా శోథార్శః శ్విత్రకుష్ఠహృత్॥

కాకిదొండ వగరుగ, వేడిగ, కారముగ, కటువిపక్వముగ, కఫహరముగ, వాంతికారిగ, చేదుగ యుండును. మరియు వాపును, మొలలను, బొల్లిని హరించును (ఇవి దుంపయొక్క గుణములుగా చెప్పవలెను.

మఱియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ మురంగీచ ఫలేత్యుష్ణా తిక్తాచ కఫనాశినీ।
అర్శసోనిచయంహంతి కఫ సంఘాత భేదినీ॥

కాకిదొండకాయ వడిగ, చేదుగ యుండును మరియు కఫమును, మొలలవ్యాధులన్నింటిని, కఫసంబంధ వ్యాధులన్నింటిని హరించును.

దాహివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కాకనాసా ఫలేవామ్యః శోథార్శః శ్విత్రకుష్ఠహృత్॥



కాకిదొండదుంప దాహకము వాంతికారిగ యుండును. మరియు వాపును, మొలలను, బొల్లిని హరించును.

వివరణము.

కాకిదొండ తీగెకు నిండుగా, వాడిగల సన్నని ముండ్లుండును, ఆకులు, అయుదురెమ్మలుగలిగి కరవసగా, చెపుమదనము గలిగియుండును. ఇది తాడిచెట్లు మొదలగు వానినల్లుకొని చుట్టుకొని పెరుగును, పుష్పములు నీలిమవర్ణముగా యుండును. కాయ యొక్కపచ్చికాయయంత పలయముగలిగి, పచ్చిన సమయములో నలుపురంగుపైని చారలుగలిగియుండి, పండిన యెఱుపుగాయుండును. కాయలోపలను, పచ్చి గింజలవంటి గింజలుండును ఈబీజములను వైద్యులు యుపయోగింతురు. దీనిదుంప పెద్దదిగా, నారగా, చేదుగాయుండును. ఇది సర్వత్రాదొరకును.

అరుదొండ పేర్లు.

శ్లో॥ అర్జటస్యా దార్తగళో బహుకంటః ప్రఫుల్లగః॥

అర్జట, ఆర్తగళ, బహుకంట, ప్రఫుల్లగ, (హుంకార, ఇవి అరుదొండ సంస్కృతనామములు. అరవము—ఆకొండై. కన్నడము—అముడ.

గుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ అర్జట స్తువరస్తిక్తో వ్రణశోధన రోపణః॥

అరుదొండ వగరుగ, శీతలముగ, వ్రణమును శుభ్రపరచునదిగ, వ్రణమును పూరించునదిగ యుండును.

వరుగుగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ హుంకారస్య ఫలంశుష్కం స్నేహభ్రష్టం తైలేరుచిప్రదం।
క్రిమిఘ్నం రోచనంహృద్య మగ్నిదీప్తి కరంపరం॥

అరుదొండకాయ వరుగును, నేతితోగాని, నూనెతోగాని వేయించిన, రుచిప్రదముగ, క్రిమిహరముగ, రోచనముగ, మనఃప్రియముగ, జఠరదీపనకారిగ యుండును.

వివరణము.

అరుదొండ తీగెకు నిండుగా, వాడిగల చిన్న ముండ్లుండును. ఆకులు రెమ్మలుగలిగి, కరవేపాకు ఆకులకన్న పెద్దవిగా, కోలగా యుండును. పూలు, సన్నని, కేసరములుగలిగి, దిరిశెనపూలవలె సువాసనగలిగి యుండును. కాయలు చిన్నవిగా, గుండ్రముగా యుండును. పచ్చికాయలను కూరవండి భుజింతురు. ఇది సర్వత్రాయుండును. దీని వేరుచెక్కను, జ్వరపు బిళ్లలు మొదలగువానికి, మేకపాలతో నూరి వారమునకొక కట్టుకట్టెదరు. కొంచము మంటరాగానే విప్పివేసెదరు.

బెండకాయ పేర్లు.

శ్లో॥ భేండా భిండాలికా భిండో భిండకః క్షేత్రసంభవః।
చతుష్పద శ్చతుః పుండ్రః సుశాకః పిచ్ఛలస్మృతః॥

భేండా, భిండాతిక, భిండ, భిండక, క్షేత్రసంభవ, చతుష్పద, కృతు, ఫంద్ర, సుశాక, వృల, (త్రిదేశ, అస్రపత్రక, కరపర్ణా, వృత్తబీజ, ఇవి బెండకాయ సంస్కృతనామములు. హింది— భిండి. Scientific (Hibischus es-culentus)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ భేండాత్వమ్ల రసాచోష్ణా గ్రాహిచ రుచికారకా।
రాజనామా నిఘంటౌచ ద్రవ్యైర్వృష్యా పరాస్మృతా॥

బెండకాయ ఫలుపురసముగ, వేడిగ, మలబద్ధముగ, రుచికరముగ, ధాతువృద్ధిగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కరఃర్ణ ఫలంరుచ్యం పిచ్ఛిలం గురువాతలం॥
వృష్యంశ్లేష్మ కరంబల్యం శుక్రవృద్ధి కరంపరం॥
కాసే మందానలే వాతే పీనసేమ వినిందితం॥

బెండకాయ రుచికరముగ, పిచ్ఛిలముగ, గురుకరముగ, వాతజనకముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, బలదాయకముగ, శుక్లవృద్ధిగ యుండును. మరియు దగ్గు, మందాగ్ని, వాత, పీనసరోగములు, గలవారికి అహితమైనది.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ భేండా త్వమ్లరసా సోష్ణాగ్రాహికా రుచికారికా॥

బెండకాయ పులుపురసముగ, వేడిగ, మలబద్ధముగ, రుచికరముగ యుండును.

కారుబెండకాయ పేర్లు.

శ్లో॥ డిండిశో రోమశఫలో మునినిర్మిత ఇత్యపి॥

డిండిశ, రోమశఫల, మునినిర్మిత ఇవి కారుబెండకాయ సంస్కృతనామములు. హిందీ— టీంటసు, ఢెండే.

గుణము భావప్రకాశ.

శ్లో॥ డిండిశో రుచికృద్భేదీ పిత్త శ్లేష్మాపహశ్స్మృతః।
శీతలో వాతకృద్రూక్షో మూత్రలశ్చాశ్మరీహరః॥

కారుబెండకాయ రుచినికలిగించునదిగ, విరేచనకారిగ, పిత్త, శ్లేష్మహరముగ, శీతలముగ, వాతజనకముగ, రూక్షముగ యుండును మరియు మూత్రదోషమును, శిలామేహమును హరించును.

పిండిబెండగుణము భావప్రకాశ.

శ్లో॥ పిండారం శీతలం బల్యం పిత్తఘ్నం రుచికారకం।
పాకేలఘు విశేషేణ విషశాంతికరంస్మృతం॥

పిండిబెండ శీతలముగ, బలకరముగ, పిత్తహరముగ, రుచికరముగ, లఘుపక్వముగ, విశేషించి విషశాంతికరముగ యుండును.

వివరణము.

బెండచెట్టు పురుషప్రమాణమునకు యెత్తగును. దీనిఆకులు వెడల్పు గలిగి చిల్లులతోగ రుసుగలిగియుండును. ఇది ఆకులునేయు కణుపునుండ కొమ్మలోనుండి గోగుపువ్వువంటి పూవుపూయు



ను. ప్రతిపుష్పము తప్పక కాయఐయులైనులను, కాయ తొమ్మిదంగుళములకన్న పొడవుండును. కాయలు మూరకుపయోగింతురు. పండియెండినపిదప విచ్చిన ఆరుభాగములుగానుండును. ఆరుభాగములలోను గుండ్రనిబీజములు నిండుగా యుండును. ఇవి సర్వత్రాశేష పెంచెదరు.

కారుబెండ అరణ్యములలోను చేలలోను మొలచును. చెట్టుఆకారమంతయు బెండచెట్టువలెనేయుండి, ఎక్కువ గరుసుగలిగి, చెట్టు పొట్టిగాయుండును. కాయలు అంగుళమున్నర పొడవుకన్న మాత్రముండి ఎక్కువహుగుతో గరుసుగాయుండును. పూలుబెండపూలవలెనే చిన్నవిగా సర్వత్రాయుండును.

పిండిబెండచెట్టు గురుగుచెట్టువలె కొమ్మలుగలిగి గుండ్రగా కొనలుగల ఆకులుగలిగి పచ్చనిపూలుపూచి, ఆకుపలకలుగల అంగుళమున్నర పొడవుగల కాయలు కాచును. ఆకాయలలో సన్నని గుండ్రని బీజములుండును. ఇవి సర్వత్రాయుండును.

వంకాయపేర్లు.

శ్లో॥ వార్తాకీ కంటవృంతాకీ కంటాలుః కంటపత్రికా।నిదాగ్ధిలు ర్మాంసఫలావృంతాకీచ మహోటికా॥ చిత్రఫలా కంటకీని మహతీ కటుఫలాచసా మిశ్రవర్ణాఫలా నీలాఫలా రక్తఫలాతథా। శాకశ్రేష్ఠా వృత్తఫలా నృపప్రియఫలాస్మృతా॥

వార్తాకీ, కంటవృంతాకీ, కంటాలు, కంటపత్రికా, నిదాగ్ధిలు, మాంసఫలా, వృంతాకీ, మహోటికా, చిత్రఫలా, కంటకిని, మహతి, కటుఫలా, మిశ్రవర్ణాఫలా, నీలఫలా, రక్తఫలా, శాకశ్రేష్ఠా, వృత్తఫల, నృపప్రియఫలా, (హింగులు, సింహీ, భంటాకీ, దుష్ప్రధర్షిణీ, వార్తా, వార్తాకు, వార్తాకురా, వార్తాక, శాకబిల్వ, రాజకూష్మాండ, మహాబృహతి, శాకబిల్వక, వార్తిక, వాతిగమ, వృంతాక వంగణ, అంగణ, బేర, నీలవృంతా, భాంటికా, నీలకంటకా, వృత్తాఖండికా ఇవి వంకాయ సంస్కృతనామములు. హిందీ—బైంగన్. భటా, భంటా. కన్నడము—బదనే. అరవము—కత్తిరిక్కాయ్, అంగ్లము. Bring. Scientific (Solanum Melongena).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వార్తాకీ కటుకారుచ్యా మధురా పిత్తనాశినీ।
బలపుష్టి కరోహృద్యా గుర్వాతేపుచ నిందితా॥

వంకాయ కటువుగ, రుచికరముగ, మధురముగ, పిత్తనాశముగ, బలకరముగ, పుష్టిదాయకముగ, మనఃప్రియముగ, గురుకరముగ యుండును. వాతరోగులకపథ్యకరమైనది.

మరియు అష్టాంగహృదయము.

శ్లో॥ వార్తాకం కటుతీక్ష్ణోష్ణం మధురం కఫవాతజిత్॥

వంకాయ కారముగ, చేదుగ, వేడిగ, మధురముగ, కఫవాతహరముగ యుండును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ నిద్రాకరం ప్రీతికరం గురుస్యాత్సవాతలం కాసవికారకారీ।
శ్లేష్మంసుతీక్ష్ణం కఫవర్ధనంచ సశ్వాసకాసా రుచివర్ధనంచ॥

వంకాయ నిద్రను కలిగించునదిగ, ప్రీతికరముగ, గురుకరముగ, వాతమును, దగ్గ మొదలగు వికారములను కలిగించునదిగ, కఫవర్ధకముగ. క్షయను, దగ్గును, అరుచిని వృద్ధిచేయునదిగ యుండును, పాముగువంకాయ శ్రేష్ఠమైనది.

మరియు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ అగ్నిప్రదా మారుతనాశనీచ శుక్రప్రదా శోణితవర్ధనీచ ।
హృల్లాస కాసారుచి నాశనీచ వార్తాకు రేషా గుణసప్తయుక్తా ॥

వంకాయ జఠరాగ్నిప్రదముగ, వాతనాశకముగ, శుక్లజనకముగ, రక్తవృద్ధిగ యుండును. మరియు వొల్లుకాయుటను, దగ్గును, అరుచిని నాశముచేయును. ఈయేడుగుణములు వంకాయయందుగలవు. ఇది పాముగువంకాయగా నెంచవలయును.

తెల్ల, పండు వంకాయలగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ సాబాలా కఫపిత్తఘ్నీ పక్వా సక్షారపిత్తలా ॥

లేతవంకాయ కఫపిత్తములను హరించును. పండువంకాయ క్షారముగ, పిత్తజనకముగ యుండును.

మధ్యరకపుకాయగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ సదాఫలా త్రిదోషఘ్నీ రక్తపిత్త ప్రసాదనీ ।
కండూకఫఘ్నా హారిణ్యైవ వార్తాకి గుణవత్తరా ॥

అతిలేతగాని, అతిముదురుగాకాని, మధ్యరకపు వంకాయ, త్రిదోషహరముగ, రక్తపిత్త ప్రసాదముగ, దురదను, దద్దులను హరించునదిగ గుణవత్తరమైనదిగయుండును.

నిప్పులోకాల్చిన వంకాయగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ అంగార పక్వవార్తాకుః కించిత్పిత్త కరీమతా ।
కఫమేదో నిలహరానరా లఘుతరాపరం ॥
అతోగురు తరాచైవ సతైల లవణాన్వితా ॥

నిప్పులో కాల్చినవంకాయ కొంచముపేడిగ, కఫమును, కొవ్వును, వాతమును హరించునదిగ, శీఘ్రముకారిగ, అతిలేలికగ యుండును. లవణముచేర్చి తైలములో పక్వముచేసిన వంకాయ, అతిగురుకరముగయుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వృంతాకం కటుతిక్తముష్ణ మధురం క్షారం క్షుధాదీపనం । హృద్యం రుచ్యమపిత్తలం కఫ మరుతత్సర్వ శాకోత్తమం ॥ సక్షారం కఫవాతహారి రుచికృత్వహ్నిస్తు సందీపనం(తీక్ష్ణోష్ణం మధురంతథా కటురసమీషచ్చ పిత్తప్రదం॥

వంకాయ కారముగ, చేదుగ, వేడిగ, మధురముగ, క్షారముగ, ఆకలిని వృద్ధిచేయునదిగ, మనఃప్రియముగ. రుచికరముగ, పిత్తము లేనిదిగ, కఫవాతహరముగ, సమస్తశాకములలో శ్రేష్ఠమైనదిగ యుండును.

క్షారములో చేర్చినవంకాయ కఫవాతహరముగ, రుచిజనకముగ, జఠరదీప్తిగ, చేదుగ, వేడిగ, మధురముగ, కటురసము, కొంచము పిత్తముచేయునదిగ యుండును.



మరియుభావప్రకాశ.

శ్లో॥ వృంతాకం స్వాదుతీక్ష్ణోష్ణం కటుపాకమపిత్తలం। జ్వరవాతబలాసఘ్నం దీపనం శుక్రలంలఘు ॥తద్బాలం కఫ పిత్తఘ్నం వృద్ధం పిత్తకరం గురు। వృంతాకం పిత్తలంకించి దంగారపరిపాచితం ॥ కఫమేదో నిలామఘ్నం మత్యంతలఘుదీపనం । తదేవహిగురుస్నిగ్ధం సతైలంలవణాన్వితం ॥

వంకాయ మధురముగ, తీక్ష్ణముగ, వేడిగ, కటుపక్వముగ, పిత్తములేనిదిగ యుండును. మరియు జ్వరమును, వాతమును, కఫమును హరించును. జఠరదీపనమును, శుక్లమును కలిగించును, లేలికగనుండును.

లేతవంకాయ కఫ, పిత్తములను హరించును. ముదురువంకాయ, పిత్తకరముగ, గురుకరగయుండును.

నిప్పులోకాల్చిన వంకాయ కొంచము పిత్తకరముగ, అతిలేలికగ, జఠరదీపనముగ యుండును.

లవణముచేర్చి తైలపక్వముచేసిన వంకాయ గురుకరముగ, స్నిగ్ధముగ యుండును.

తెల్లవంకాయ పేర్లు.

శ్లో॥ అపరం శ్వేతవృంతాకం కుక్కుటాండ సమంభవేత్ ॥

శ్వేతవృంతాక, కుక్కుటాండవము, (కుక్కుటాండఫల, ఇవి తెల్లవంకాయ సంస్కృతనామములు. హిందీ—సపేదుబైంగన్, అరవము—వెళ్లై కత్తిరిక్కాయ్.

గుణము భావప్రకాశ.

శ్లో॥ తదల్పం సువిశేషేణ హితం హీనంచ పూర్వవత్ ॥

తెల్లవంకాయ మొలలవ్యాధిలో అమితహితమైనది, నల్లవంకాయకన్న గుణహీనమైనది.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ తస్మాద్ధీర గుణఃకించి ద్దర్శ్మ చేవ హితస్మృతః ।

తెల్లవంకాయ, నల్లవంకాయకన్న స్వల్ప హీనగుణముగలది, మొలలయందు హితమైనది.

కొండవంకాయ పేర్లు.

శ్లో॥ ముంగిరిః పంగిలిశ్చైవ దీర్ఘోదారుశ్చ డంగరీ ॥

ముంగిరి, పంగిలి, దీర్ఘోదారు, డంగరి, ఇవి కొండవంకాయ సంస్కృతనామములు. అరవము—మలైక్కత్తిరిక్కాయ్.

గుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ డాంగరీ శీతలారుచ్యా దాహపిత్తాస్ర దోషజిత్ । శోషహృత్ప్రసదోషఘ్నీ జాడ్యదా మూత్రరోధకృత్ ॥ బాలండాంగరికాఫలం సుమధురం శీతంచ పిత్తాపహం తృష్ణాదాహ నిబర్హణంచ రుచికృత్సంతర్పణం పుష్టిదం । వీర్యోపేతమిదం బలప్రదమిదం భ్రాంతి శ్రమధ్వంసనం ॥ పక్వంచేత్కురుతే తదేవ మధురం తృడ్దాహ రక్తంగురు ॥

కొండవంకాయ, (బర్బరవంకాయ) రుచికరముగ, జఠర్యముగలదిగ యుండును. మరియు శ్వాసమును, పిత్తమును, రక్తదోషమును, శోషమును, రసదోషమును హరించును. మూత్రమునడ్డగించును.

లేత కొండవంకాయ మధురముగ, శీతలముగ, రుచిజనకముగ, తృప్తికరముగ, పుష్టిదాయకముగ, వీర్యోత్తేజకముగ, బలప్రదముగ యుండును. మరియు పిత్తమును, దాహమును, తాపమును, భ్రాంతిని, శ్రమను ధ్వంసముచేయును.

పండు కొండవంకాయ మధురమైనది. దాహమును, తాపమును, రక్తమును, బరువును కలిగించును.

యఱ్ఱవంకాయగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ రక్తవార్తాకజం క్షార మగ్నికృ న్మధురంపరం ।
పక్వంతు వార్తాకఫలం రుచ్యమగ్నికరంపరం ॥
త్రిదోషశమనం పథ్యం శ్వాసకాస క్షయాపహం ॥

యఱ్ఱవంకాయ క్షారముగ, జఠరాగ్నిజనకముగ, మధురముగ యుండును.

యఱ్ఱవంకాయపండు రుచికరముగ, జఠరాగ్నిజనకముగ, శీఘ్రకారిగ, పథ్యకారిగ యుండును. మరియు త్రిదోషములను, శ్వాసను, దగ్గును, క్షయను హరించును.

తీగెవంకాయగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ వల్లీవార్తాకముచితం రుచ్యమగ్నిదపిత్తలం ॥

తీగెవంకాయ పథ్యకారి, రుచికరమైనది, జఠరమును కలిగించును. పిత్తమును గలిగించును.

గుత్తివంకాయగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ గుచ్ఛవార్తాకజఫలం కటు తిక్తం కఫాపహం ॥

గుత్తివంకాయ కారముగ, చేదుగ, కఫహరముగ యుండును.

ముండ్లవంకాయగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ కంటకీ కటుతీక్ష్ణోష్ణా రక్తపిత్త ప్రకోపనీ ।
కండూకచ్ఛు హరీచైవ వార్తాకీ దోషలామతా ॥

ముండ్లుగలవంకాయ కారముగ, తీక్ష్ణముగ, రక్తపిత్తప్రకోపముగ, దురదను, దద్దులను హరించునదిగ, దోషయుక్తమైనదిగా యుండును.

సాముదాయగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ సర్వవృంతాకజఫల మామ కండూ కృమిప్రదం ॥

సమస్తమైన వంకాయలు ఆమమును, దురదను, కృములను కలిగించును.

పరుగుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ శుష్కవార్తాకజఫలం సంస్కృతం తద్రుచిప్రదం ॥
బల్యంచ బృంహణం హృద్యం గురు పిత్తకరంపరం ॥

హ్వాము చేసిన వంగపరుగు రుచిప్రదముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, మనఃప్రియముగ, గురుకరముగ, పిత్తజనకముగ, శీఘ్రకారిగ యుండును.



వివరణము.

వంగ క్షుపజాతిచెట్టు ఈచెట్లలో, కొమ్మలను, ఆకులను ముండ్లుగలవికొన్ని, నలుపుకాడ ఆకులవికొన్ని, నలుపులేనివికొన్ని యుండును. ముండ్లులేని యుండును. నలుపురంగుగా, పొడవుగానుండు కాయలను, సిరువంగయనియు, కీనిలోపల ముచ్చికల యొద్ద ముండ్లుగల కాయలుండును. అవి, కొంచములావుగా యుండును. కొన్ని నలుపుగాక, అతితెలుపుగాక మధ్యరకముగా యుండును. తెల్లవంకాయలు, కోడిగ్రుడ్లవలె అతితెలుపుగా, గుండ్రముగా యుండును. ఇవి కింహ్యాదుల ప్రాంతములలో విశేషముగాగలవు. గుండ్రముగా, పెద్దవిగా, చిన్నగుమ్మడికాయంత లావువుండు, లావుండు వంకాయను, కొండవంకాయ, లేక, బర్బరవంకాయ, లేక, కాలారువంకాయ యనెదరు. కొంచము పొడవుగలిగి, వట్రువగ యెఱ్ఱచారలుండు వంకాయ, యఱ్ఱవంకాయ యనెదరు. ఇది మహాసీసు ప్రాంతములలో విశేషముగాయుండును. తీగవంకాయ, చెట్టుకేవల తీగగాకను, చెట్టుగాకను, భూమిమీద వ్యాపియుండును. గుత్తివంకాయ, గుత్తులు గుత్తులుగా కాయును. నలుపువి, విశేషముగాయుండును. కాడను, ముచ్చికను ముండ్లుండుదానిని ముండ్లవంకాయ యనెదరు. వంగచెట్లను అన్నిప్రాంతములలోను సైరుచేయుదురు.

గోరుచిక్కుడుపేర్లు.

శ్లో॥ గోరాణీ వృషబీజాచ నిశాంధ్యఘ్నీచ బాకుచీ ।
సుశాకా వక్రశింబీచ గోరక్షఫలినీస్మృతా ॥

గోరాణీ, వృషబీజా, నిశాంధ్యఘ్నీ, బాకుచీ, సుశాకా, వక్రశింబీ, గోరక్షఫలిని ఇవి గోరుచిక్కుడు సంస్కృతనామములు, హిందీ—గ్వారకఫలీ, Scientfic (Cyamopsis Psoralioides).

గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ బాకుచికాశింబి రూక్షా వాతలా మధురా గురుః ।
సరా కఫకరీ చాగ్నిదీపనీ పిత్తనాశనీ ॥
పత్రెషస్యా నిశాంధ్యఘ్నం పిత్తనాశకరంపరం ॥

గోరుచిక్కుడుకాయ రూక్షముగ, వాతజనకముగ, గురుకరముగ, శీఘ్రకారిగ, కఫప్రదముగ, జఠరదీపనముగ, పిత్తనాశకముగ యుండును.

గోరుచిక్కుడుఆకు నిశాంధత్వమును, పిత్తమును, నాశముచేయుటయందుత్తమమైనది.

వివరణము.

గోరుచిక్కుడు క్షుపజాతిచెట్టు గజమెత్తువఱకు పెరుగును, ఆకులు చిల్లులుగలిగి పొడవుగ వావిలి ఆకులవలెయుండును. కాయలు పొడవుగ, కనిసెంబకాయలకన్న చిన్నవిగా యుండును, గింజలు కనిసెండగింజలవలెనే యుండును. ఈకాయలు కూరనుపయోగింతురు. దీనిని లేత పెంచెదరు. సర్వత్రా దొరకును.

కఱుపుచిక్కుడుకాయపేర్లు.

శ్లో॥ శింబీ కశింబీ కుత్స్యాహ్వాశింబీ పుస్తకశింబికా ॥

శింబీ, సశింబీ, పచ్చానిష్పాశింబీ, పుస్తకశింబికా (పుస్తకశింబీ ఇవి కణుపుచిక్కుడుకాయ సంస్కృతనామములు. హిందీ—సేమ, సేఫ్, Scientific (Dolichos).

గుణములు మదనపాలనిఘంటు.

శ్లో॥ శింబీ శీతా గురుర్బల్యా శ్లేష్మలా వాతపిత్తజిత్ ॥

కణుపుచిక్కుడుకాయ శీతలముగ, గురుకరముగ, బలప్రదముగ, కఫజనకముగ, వాతపిత్తహరముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శింబీద్వయంచ మధురం రసేపాకే హిమంగురు।
బల్యం దాహకరం ప్రోక్తం శ్లేష్మలం వాతపిత్తజిత్ ॥

పొట్టికణుపుచిక్కుడు పొడవుకణుపుచిక్కుడు రెండును రసమందు, పక్వమందు మధురముగ, శీతలముగ, గురుకరముగ, బలప్రదముగ, తాపకరముగ, కఫజనకముగ, వాతపిత్తహరముగ యుండును.

తెల్లచిక్కుడుకాయపేర్లు.

శ్లో॥ అసిశింబీ ఖంగశింబి శింబినీ స్రంశశింబికా।
స్థూలశింబీ మహాశింబీ బృహచ్ఛింబీ సుశింబికా ॥

అసిశింబీ, ఖంగశింబీ, శింబినీ, స్రంశశింబికా, స్థూలశింబీ, మహాశింబీ, బృహచ్ఛింబీ, సుశింబికా ఇవి తెల్లచిక్కుడుకాయ సంస్కృతనామములు. హిందీ—సఫేదుసేమ. కన్నడము—సేమ. ఆంగ్లము. White beans.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అసిశింబీతు మధురా కషాయా శ్లేష్మపిత్తజిత్ ।
వ్రణదోషాపహంత్రీచ శీతలా రుచిదీపనీ ॥

తెల్లచిక్కుడుకాయ మధురముగ, వగరుగ, శీతలముగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వ్రణదోషమును హరించును.

నల్లగింజల పొడవుచిక్కుడుకాయపేర్లు.

శ్లో॥ కోలశింబీః కృష్ణఫలా తథాపర్యంకపట్టికా ॥

కోలశింబీ, కృష్ణఫలా, పర్యంకపట్టికా, (కట్వా, సూకరపాదికా ఇవి నల్లగింజల పొడవుచిక్కుడుకాయ సంస్కృతనామములు. హిందీ—కరియాసేమ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కోలశింబిః సమీరఘ్నీ గుర్వుష్ణా కఫపిత్తకృత్ ।
శుక్రాగ్నిసా విదకృద్వృష్యా రుచికృద్బద్ధవిట్గురుః ॥

నల్లగింజల పొడుపుచిక్కుడుకాయ వాతహరముగ, గురుకరముగ, వేడిగ, కఫ, పిత్తజనకముగ, శుక్లమును, జఠరమును తగ్గించునదిగ, ధాతువృద్ధిగ, రుచిజనకముగ, మలబద్ధముగ, గురుకరముగ యుండును.



మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ కోలశింబి సమీరఘ్నీ గుర్వామ కఫపిత్తకృత్ ॥

నల్లగింజలపొడవుచిక్కుడుకాయ వాతహరముగ, గురుకరముగ, ఆమమును, కఫమును, పిత్తమును కలిగించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణాసర్వాంబలీ చోష్ణా గుర్వీ బల్యా రుచిప్రదా।
శుక్రాగ్ని మాంద్యజననీ మల స్తంభకరీమతా ॥
తువరా మాదకావాత కఫనుత్పిత్తలామతా ॥

నలుపుచిక్కుడుకాయలన్నియు వేడిగ, గురుకరముగ, బలదాయకముగ, రుచిప్రదముగ, శుక్లజనకముగ, అగ్నిమాంద్యముగ, మలబద్ధముగ, వగరుగ, మదకరముగ, వాతకఫహరముగ, పిత్తజనకముగ యుండును.

పాలచిక్కుడుకాయపేర్లు.

శ్లో॥ దధిపుష్పీ ఖట్వాంగీ ఖట్వా పర్యంకపాదికాకూపా।
ఖట్వాపాదీ వంశ్యా కాకోలీ కోలపాలికానపథా ॥

దధిపుష్పీ, ఖట్వాంగీ, ఖట్వా, పర్యంకపాదికా, కూపా, ఖట్వాపాదీ, వంశ్యా, కాకోలీ, కోలపాలికా ఇవి పాలచిక్కుడుకాయ సంస్కృతనామములు. హిందీ—మాధియాసేమ, చమరియాసేమ, కన్నడము—కాగరీ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దధిపుష్పీ మధురా శిశిరా సంతాప పిత్తదోషఘ్నీ।
నాశామయ దోషకరీ గురు స్తన్యారోచకఘ్నీచ ॥

పాలచిక్కుడు కారముగ, మధురముగ, శీతలముగ, సంతాపహరముగ, పిత్తదోషనాశకముగ, వాతరోగజనకముగ, గురుకరముగ, అరుచి నివారకముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ దధిపుష్పీతు మధురా కట్వీ శీతోష్ణ దామతా। వృష్యా హృద్యా గురుర్దైయా మలస్తంభాగ్నిమాంద్యకృత్ ॥ రుచిశుక్రప్రదాప్రోక్తా సంతాపారోచకాంజయేత్। త్రిదోషశమనీ ప్రోక్తా పూర్వైర్వైద్యైర్మనీషిభిః ॥ గురుహృద్యం బీజమస్యా రుచిదం స్తంభకరంమతం। కఫాగ్నిమాంద్యకరణం వాతం పిత్తంచనాశయేత్ ॥

పాలచిక్కుడుకాయ మధురముగ, కారముగ, శీతలముగ, వేడిగ, ధాతువృద్ధిగ, మనఃప్రియముగ, గురుకరముగ, మలబద్ధముగ, అగ్నిమాంద్యకరముగ, రుచిజనకముగ, శుక్లప్రదముగ యుండును. మరియు సంతాపమును, అరోచకమును, త్రిదోషములను శమింపజేయును.

పాలచిక్కుడుబీజములు గురుకరముగ, మనఃప్రియముగ, రుచిప్రదముగ, మలబద్ధముగ, కఫమును, అగ్నిమాంద్యమును కలిగించునదిగ, వాతపిత్తనాశకముగ యుండును.

## వివరణము.

చిక్కుడు విశేషముగా తీగసాగి వ్యాపించును. చిక్కుడుకాయలు పూతలు అనేకరకములుగా నుండును. చిక్కుడుతీగ సూక్ష్మముగా, కఠినముగా, సన్నని కఱుకుగలిగియుండును. ఒకకాడప మూడుఆకులుండును. పూతలు అనేకరంగులుగ నుండును. కణుపుచిక్కుడు తెల్లనిపూలు పూయును. తీగయొక్క ప్రతికణుపునందును గెలలుగాపూచి రెండుమూడుఅంగుళముల పొడవుగల కాయలు కాయును ఇవి బహు ఆహారముగాకాదు. ఈకణుపుచిక్కుడులోనే నాలుగుఅంగుళములపక్క పొడవుండుకాయలుగల తీగకూడాకలవు గాని పూవు మొదలగువానిలో భేదముగలదు. తెల్లకాయచిక్కుడు తీగ, ఆకు మొదలగునవి కణుపుచిక్కుడువలెనేయుండి, పూలుమాత్రము ఎఱుపు రంగుగను, కాయలు వెడల్పుగా తెలుపురంగుగను యుండును. గుత్తులుగాకాయును.

నల్లగింజలపొడవుచిక్కుడు తీగ, ఆకులు, మామూలుగానే యుండును. పూలు ఊదారంగుగా నుండును. కాయలు ఆరు అంగుళముల పొడవుగాయుండును. బీజములు నలుపురంగుగా యుండును. కణుపుచిక్కుడు, తెల్లచిక్కుడు, నల్లగింజల పొడవుచిక్కుడు ముదురుకాయలు. లో కృషహితముగా వండిభుజించెదరు. ఇవన్నియు వేళపెంచెదరు.

పాలచిక్కుడు తెల్లనిపూలుపూచి తెలుపురంగుగనుండును మరోజ్ఞమైనకాయలుకాయును. తీగచిక్కుడుతీగవలెనేయుండును. కాయలను కూరపప్పుయోగింపుదురు ఇవన్నియు సర్వత్రా ప్రసిద్ధముగా గలవు. మరియు అనేకరకములు గలవు.

### అనుముల పేర్లు.

శ్లో॥ నిష్పావీ గ్రామజాదిః స్యాత్ఫలినీ నఖపూర్వకా ।
మండపీ ఫలికాశింబీ జ్ఞేయా గుచ్ఛఫలాచసా ॥
వంశా ఫలికాచైవ నిష్పావి శ్చిపిటాతథా ॥

నిష్పావీ, గ్రామజా, ఫలినీ, నఖపూర్వకా, మండపీ, ఫలికాశింబీ. గుచ్ఛఫలా, వంశఫలికా, నిష్పావి, చిపిటా, (విశాలఫలికా, ఇవి అనుముల సంస్కృతనామములు.

### తెల్ల అనుముల పేర్లు.

శ్లో॥ నిష్పావో రాజశింబిః స్యాద్వల్లకః శ్వేతశింబికః ।
అన్యాంగులి ఫలాచైవ నఖనిష్పావికాస్మృతా ॥
వృత్తనిష్పావికా గ్రామ్యా నఖగుచ్ఛఫలా శరాః ॥

నిష్పావో, రాజశింబి, వల్లక, శ్వేతశింబికా, అంగులిఫలా, నఖనిష్పావికా, వృత్తనిష్పావికా, గ్రామ్యా, నఖగుచ్ఛఫలా, (నఖపుంజఫలా, అశన, మసుర. శ్వేతనిష్పావ, మాక్షీకా, మసూశర్కరా. పలంకషా, స్థూలశింబీ వృత్తా, మసునితా, ఇవి తెల్లఅనుముల సంస్కృతనామములు, హిందీ— నిష్పవ, ఛటవాంస, రాజశింబీకేబీజ. కన్నడము—అట్టువరె, అవరె,

### కాయలగుణము రాజనిఘంటు.

శ్లో॥ నిష్పావోద్వౌ హరిచ్ఛుభ్రౌ కషాయౌ మధురౌరసే ।
కంఠశుద్ధికరౌ మేధ్యౌ దీపనౌ రుచికారకౌ ॥
సంగ్రాహీ నముహీర్యంస్యా ద్దీపన్రేష్ఠం ద్వితీయకం ॥



పచ్చఅనపకాయలు, తెల్లఅనపకాయలు, రెండును, వగరుగ, మధురముగ, కంఠశుద్ధికరముగ, మేధాజనకముగ, జఠరదీపనముగ, రుచికరముగ, మలబద్ధముగ, సమానముగ వీర్యముగ యుండును. తెల్ల అనపకాయలు, రెంటిలో శ్రేష్ఠమైనవి.

### మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ గ్రామజా వాతలారుచ్యా తువరా మధురామతా । ముఖప్రియా కంఠశుద్ధి
కారిణీ గ్రాహిణీమతా ॥ అగ్నిదీప్తి కరీచైవ కఫపిత్త వినాశకా । బృహ
త్త్వగ్రామజారుచ్యా వాతలా చాగ్నిదీపనీ ॥ ముఖప్రియాచ సంప్రోక్తా శా
కజ్ఞాన విశారదైః । కృష్ణాతు గ్రామజాకంఠ్యా మేధ్యాచాగ్ని ప్రదీపనీ ॥ తువరాచ
రసేమాధ్వీ రుచ్యాచ గ్రాహిణీమతా । ప్రోక్తాంగు విఫలా వాతకారిణీ క
ఫకారిణీ ॥ విషనాశ కరీప్రోక్తా గుణాస్తస్యాస్తు కృష్ణవత్ । పీతాయాస్తు
ధికాజ్ఞేయాః పూర్వస్యా ద్వ్యాల్పవాదిభిః ॥

అనపకాయ వాతజనకముగ, రుచికరముగ, వగరుగ. మధురముగ, ముఖమునకు హితవుగ, కంఠమును శుద్ధిపరచునదిగ. మలబద్ధకరముగ, జఠరదీపనముగ, కఫపిత్తనాశకముగ యుండును.

పెద్దఅనపకాయ రుచికరముగ, వాతజనకముగ, జఠరదీపనముగ, ముఖప్రియముగ యుండును.

తెల్లఅనపకాయ వాతకరముగ, కఫజనకముగ, విషనాశకరముగ యుండును. మిగిలినగుణములు, నల్లఅనపకాయలను గలవి, కలవు.

పచ్చఅనపకాయ అన్నిటికంటె శ్రేష్ఠగుణములు గలది.

### అనుముబీజముల గుణము భావప్రకాశ.

శ్లో॥ నిష్పావో మధురోరూక్షో విపాకేఽమ్లో గురుఃసరః ।
కషాయః స్తన్యపిత్తాస్ర మూత్రవాత విబంధకృత్ ॥
విదాహ్యుష్ణో విషశ్లేష్మ శోథహృ చ్ఛుక్రనాశనం ॥

అనుములు మధురముగ, రూక్షముగ, పక్వమందు పులుపుగ, గురుతరముగ, శీఘ్రసుకారిగ, వగరుగ, స్తన్యమును, పిత్తమును, రక్తమును, మూత్రమును, వాతమును, విబంధమును కలిగించునదిగ, తాపకరముగ, వేడిగ యుండును, మరియు విషమును, కఫమును, వాపును హరించును. శుక్లమును నాశము చేయును.

### మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ నిష్పావో నిలపిత్తాస్ర మూత్ర స్తన్య కరఃసరః ।
విదాహ్యుష్ణో గురుః శ్లేష్మ శోథహృ చ్ఛుక్రనాశనః ॥

అనుములు వాతమును, రక్తపిత్తమును, మూత్రమును, స్తన్యమును కలిగించును. శీఘ్రసుకారి, తాపమును, వేడిని జనింపజేయును. గురుతరమైనవి, మరియు కఫమును, వాపును హరించును. శుక్లమును నాశముచేయును.

మరియు వాగ్భటసంహిత.

శ్లో॥ నిష్పావః ప్రోక్తో వాతపిత్తాస్రస్తన్యమూత్రకరో గురుః ।
సరో విదాహీ దృక్ఛుక్రకఫశోఫవిషాపహః ॥

అనుములు వాతమును, రక్తపిత్తమును, స్తన్యమును, మూత్రమును, కలిగించును. గురుకరమైనవి శీఘ్రమ కారి, తాపజనకమైనవి. మరియు దృష్టిని, శుక్లమును, కఫమును, వాపును, విషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మధురశ్చాలా సురుచ్యా మధురా ల్పకషాయకా ।
శిశిరా వాతలా బల్యా హ్యాధ్మానగురుపుష్టిదా ॥

అనుములు రుచికరముగ, మధురముగ, కొంచెముపగరుగ, శీతలముగ, వాతజనకముగ, బలప్రదముగ, కడుపుబ్బరముగ, గురుకరముగ, పుష్టికరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నిష్పావో మధురో రూక్షః పాకేమ్లః సారకో గురుః ।
ఉష్ణః శోషకరో బల్యః పుష్టికృత్స్తన్యరోమతః ॥
విషదృష్టిహరః ప్రోక్తః పూర్వవైద్యైః కృపాలుభిః ॥

అనుములు మధురముగ, రూక్షముగ, ఆమ్లపక్వముగ, సారకముగ, గురుకరముగ, వేడిగా శోషింపజేయునదిగ, బలకరముగ, పుష్టిప్రదముగ, వగరుగ, విషమును, దృష్టిని హరించునదిగ యుండును.

తెల్ల నల్ల వానిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నిష్పావస్తువరో మేధ్యాదీపనో మధురో రసే ।
కంఠశుద్ధికరో రుచ్యో గ్రాహకో మునిభిర్మతః ॥
నిష్పావసదృశా త్వస్యే గుణా జ్ఞేయాశ్చికిత్సకైః ॥

తెల్లఅనుములు నల్లఅనుములు, రెండును, వగరుగ, మేధాజనకముగ, జఠరదీపనముగ, మధురరసముగ, కంఠమునుశుద్ధిపరచునదిగ, రుచికరముగ, మలబద్ధకరముగ యుండును. మరియు తక్కినగుణములు, సామాన్యఅనుముల గుణములుగలవై యుండును.

యఱ్ఱఅనుములగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తనిష్పావకో రుచ్యో మధురః శీతలో గురుః ।
కించిత్కషాయో బల్యశ్చ వాతలః పుష్టికృన్మతః ॥
అధ్మాన కృద్గుణాత్స్వన్యే నిష్పావసదృశామతః ॥

యఱ్ఱఅనుములు రుచికరముగ, మధురముగ, శీతలముగ, గురుకరముగ, కొంచెమువగరుగ, బలప్రదముగ, వాతజనకముగ, పుష్టికరముగ, కడుపుబ్బరము చేయునదిగ యుండును. తక్కినగుణములు సామాన్య అనుములకు గలగుణములు వీనికిగలవు.

నదిఅనుములగుణము రాజనిఘంటు.

శ్లో॥ నదీనిష్పావకస్తిక్తః కటుకో స్రప్రదో గురుః ।
వాతలః కఫదో రూక్షః కషాయో విషదోషనుత్ ॥



నదీఅనుములు చేదుగ, కారముగ, రక్తజనకముగ, గురుకరముగ, వాతజనకముగ, కఫప్రదముగ, రూక్షముగ, వగరుగ, విషదోషహరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నదీనిష్పావకస్తిక్తం కటుర్వాతకరో గురుః ।
రక్తప్రదః కఫకరో రుచికృత్తువరో మతః ॥
విషదోషహరశ్చైవ మునిభిః పరికీర్తితః ॥

నదీఅనుములు చేదుగ, కారముగ, వాతకరముగ, గురువుగ, రక్తప్రదముగ, కఫజనకముగ, రుచిదాయకముగ, వగరుగ, విషదోషహరముగ యుండును.

వివరణము.

అనుము తీగెపాదును, ఆకులు, పూతలు, కాయలు మొదలగునవి, చిక్కుడు ఆకారముగానే యుండును. బీజములుకూడా, ఎరుపు, తెలుపు, నలుపు, పసుపు, మిశ్రవర్ణము అనేక రంగులుగా యుండును. దీనిని పైరుచేయుదురు. కాయలు పచ్చిగా నుండునపుడు కూరకుపయోగింతురు. పండిన బీజములు, పప్పును, పశువులు, గుఱ్ఱములు మొదలగువానికి, వండి ఆహారముగా యుపయోగింతురు. ఇవి సర్వత్రా పైరుచేయుదురు.

డోడిక పేర్లు.

శ్లో॥ డోడికా విషముష్టిశ్చ డోడిర్వ్యపి సుముష్టికా ॥

డోడికా, విషముష్టి, డోడి, సుముష్టికా, ఇవి డోడిక సంస్కృతనామములు. హిందీ— కరేరుకా.

గుణము భావప్రకాశ.

శ్లో॥ డోడికా పుష్టిదా వృష్యా రుచ్యా వహ్నిప్రదా లఘుః ।
హంతి పిత్తకఫార్శాంసి కృమిగుల్మవిషామయాన్ ॥

డోడిక పుష్టిప్రదముగ, ధాతువృద్ధిగ, రుచికరముగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరియు పిత్తమును, కఫమును, మొలలను, కృమిని, గుల్మమును, విషదోషములను నాశముచేయును.

వెల్లుల్లి పేర్లు.

శ్లో॥ రసోనో లశునోఽరిష్టో మ్లేచ్ఛకందో మహౌషధం ।
భూతఘ్నశ్చోగ్రగంధశ్చ లశునః శీతమర్దకం ॥

రసోన, లశునా, అరిష్ట, మ్లేచ్ఛకంద, మహౌషధ, భూతఘ్న, ఉగ్రగంధ, లశున, శీతమర్దక, (శుక్లకంద, వాతారి, రసోనక, కటుకంద, రాహుచ్ఛిష్ట, రాహుపృష్ట, మహాకంద, గృంజన, దీర్ఘపత్రక, పృథుపత్ర, స్థూలకంద, యవనేష్ట, బలేహిత, ఇవి వెల్లుల్లి సంస్కృతనామములు. హిందీ లహసన్, లసున. కన్నడము—బెళ్ళుల్లి. అరవము—వెల్లప్పూండు. ఆంగ్లము—galic Scientfic (Allium Satrium)

వెల్లుల్లియుత్పత్తి భావప్రకాశ.

శ్లో॥ యదామృతం వైనతేయో జహార సురసత్తమాత్ ।
తదా తతో పతద్బిందుః సరసోనో భవద్భువి ॥

చేసెంపుడు మొదటనుండి అమృతకలశమును, గరుత్మంతుడు దొంగిలించి తెచ్చునపుడు, లాగుకొనుట లో నేలకు అమృతబిందు వొకటి పడెనో, వెల్లుల్లి, అప్పుడు యుద్భవించెను.

వెల్లుల్లిరసములు భావప్రకాశ.

శ్లో॥ పంచభిశ్చ రసైర్యుక్తో రసేనామ్లేన వర్జితః।
తస్మాద్రసోన ఇత్యుక్తో ద్రవ్యాణాం గుణవేదిభిః॥

వెల్లుల్లి అమ్లరసవర్జితముగా, అయిదు రసములుగలది. కావున (రసోన) యొకరసము తక్కువగలదియను, సార్థకనామమిడిరి.

రసములవివరము భావప్రకాశ.

శ్లో॥ కటుకశ్చాపి మూలేషు తిక్తః పత్రేషు సంస్థితః।
నాలేకషాయ ఉద్దిష్టో నాలాగ్రే లవణస్మృతః॥
బీజేషు మధురఃప్రోక్తో రసస్తద్గుణవేదిభిః॥

వెల్లుల్లి మూలములో కటురసము, ఆకులలో చేదురసము, నాలమందు వగరురసము, నాళముయొక్క చివరభాగమందు, లవణరసము, బీజములయందు, మధురరసము యుండును. అమ్లరసరహితముగా అయిదురసములు అమృతమందుగలవు. అమృతముచే నుత్పన్నమైన వెల్లుల్లికి అయిదురసములే కలవని, బుధులచే చెప్పబడినది.

గుణము భావప్రకాశ.

శ్లో॥ రసోనో బృంహణో వృష్యః స్నిగ్ధోష్ణః పాచనస్సరః। రసేపాకేచ కటుకస్తీక్ష్ణో మధురకో మతః॥ భగ్నసంధానకృత్కంఠ్యో గురుః పిత్తాస్రవృద్ధిదః॥ బల వర్ణకరో మేధాహితో నేత్ర్యో రసాయనః॥ హృద్రోగా జీర్ణజ్వర కుక్షిశూల విబంధగుల్మారుచికాసశోఫాన్। దుర్నామ కుష్ఠానల సాదజంతు సమీరశ్వాస కఫాంశ్చహంతి॥

వెల్లుల్లి బృంహణముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, వేడిగ, జీర్ణకారిగ, శీఘ్రకారిగ, రసమందు, పక్వమందు కారముగ, తీక్ష్ణముగ, మధురముగ, విరిగిన యెముకలను జోడించునదిగ, కంఠమునకు హితవుగ, గురుకరముగ, పిత్తమును, రక్తమును వృద్ధిపరచునదిగ, బలమును, శరీరకాంతిని కలిగించునదిగ, మేధాజనకముగ, నేత్రములకు హితవుగ, రసాయనముగ యుండును. మరియు హృద్రోగమును, అజీర్ణజ్వరమును, కుక్షిశూలమును, మలబద్ధమును, గుల్మమును, అరుచిని, దగ్గును, వాపును, మొలలను, కుష్ఠును, అజీర్ణమును, కృములను, వాతమును, శ్వాసను, కఫమును హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ స్నిగ్ధోష్ణతీక్ష్ణఃకటుపిచ్ఛిలశ్చ గురుస్సరః స్వాదురసశ్చబల్యః। వృష్యశ్చ మేధాస్వరవర్ణచక్షుర్భగ్నాస్థిసంధానకరో రసోనః॥ హృద్రోగజీర్ణజ్వర కుక్షిశూల విబంధగుల్మారుచికాసశోషాన్। దుర్నామకుష్ఠానలసాదజంతు సమీరణశ్వాస కఫాంశ్చహంతి॥

వెల్లుల్లి స్నిగ్ధముగ, వేడిగ, తీక్ష్ణముగ, కారముగ, పిచ్ఛిలముగ, గురుతరముగ, శీఘ్రకారిగ, మధురముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, మేధాజనకముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, శరీరకాంతిని కలిగించునదిగ, నేత్రములకుహితవుగ, విరిగినయెముకలను జోడించునదిగ యుండును. మరియు హృ



ద్రోగమును, జీర్ణజ్వరమును, కుక్షిశూలమును, మలబద్ధమును, గుల్మమును, అరుచిని, దగ్గును, శోషను, మొలలను, కుష్ఠును, మందాగ్నిని, కృములను, వాతమును, శ్వాసను, కఫమును హరించును.

మరియుసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ రసోనః సర్వాంగం ప్రసరతి మరున్నాశకరః సరో వృష్యః స్నిగ్ధో గురురరుచికాస జ్వరహరః। కఫం శ్వాసం గుల్మం క్షపయతిచ కోష్ఠః క్రిమిహరః ప్రమేహాన్ కుష్ఠఘ్నశ్చయకృద్ధర ఉక్తస్త్వకొశిరః। ప్రభగ్నే సంధానో రుధిరయుతపిత్తం ప్రకురుతే జరావ్యాధిధ్వంసీ పచయతిచ శూలప్రశమనః॥

వెల్లుల్లి శరీరసర్వాంగములయందు వ్యాపించిన వాతరోగనాశకరమైనది, శీఘ్రముగా వ్యాపించునది. ధాతువృద్ధిగలది. స్నిగ్ధమైనది, గురుకరమైనది, మరియు అరుచిని, దగ్గును, జ్వరమును, కఫమును, శ్వాసను, గుల్మమును హరించును. పొట్టకులకుహితమైనది, క్రిమిని, ప్రమేహమును, మొలలను, కుష్ఠును, వాపును, శూలను శమింపజేయును, కొంచమైనను శీతలములేనిది, విరిగినయెముకలను జోడించునది, రక్తపిత్తమును కలిగించునది, ముసలితనమును నివారణచేయునదియైయున్నది.

మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ లశునో బృంహణో వృష్యః స్నిగ్ధోష్ణః పాచనస్సరః॥ భగ్నసంధానకృత్కంఠ్యో గురుః పిత్తాస్రబుద్ధిదః। రసాయనం కఫశ్వాస కాస గుల్మ జ్వరారుచీః। హంతిశోథ ప్రమేహార్శః కుష్ఠశూలానిలకృమీన్॥ తత్పత్రం మధురం క్షారం నాలోమధుర పిత్తలః। గృంజనః పిత్తలోగ్రోహి తీక్ష్ణో ర్శోరోగనాశనః॥ గంధాకృతిరసైః స్తుల్యః సూక్ష్మనాలః పలాండువత్॥

వెల్లుల్లి బృంహణముగ ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, వేడిగ, జీర్ణకారిగ, శీఘ్రకారిగ, విరిగినయెముకలను జోడించునదిగ, కంఠ్యములకు హితవుగ, గురుకరముగ, రక్తపిత్తజనకముగ, బుద్ధిబలమునిచ్చునదిగ, రసాయనముగ యుండును. మరియు కఫమును, శ్వాసను, దగ్గును, గుల్మమును, జ్వరమును, అరుచిని, వాపును, ప్రమేహమును, మొలలను, కుష్ఠును, శూలను, వాతమును, కృమిని హరించును. ఆకు మధురముగ, క్షారముగ యుండును నాళము మధురముగ, పిత్తలముగ యుండును. పెద్దవెల్లుల్లి పిత్తలముగ, మలబద్ధముగ, తీక్ష్ణముగ, మొలలరోగనాశకముగ యుండును. వెల్లుల్లి, పెద్దవెల్లుల్లి వాసనయందు రూపమునందు, రుచియందు, సమానముగా యుండును. నీరుల్లిపాళములవంటి ఆకారముగల, సన్నని నాళములు వెల్లుల్లికుండును.

వెల్లుల్లినిషేధము.

శ్లో॥ మద్యం మాంసం తథామ్లంచ హితం లశునసేవితాం।
వ్యాయామ మాతపం రోషమతినీరంపయోగుడం॥
రసోనమశ్నన్పురుషస్త్యజేదేతాన్నిరంతరం॥

వెల్లుల్లి భక్షణచేయువారలకు, కల్లు, మాంసము, పులుపు, హితమైనవి, భక్షించనవారు మరియు కసరతు, ఎండలో నుండుట, రోషము, విశేషనీరుత్రాగుట, పాలుత్రాగుట, బెల్లముతినుట యెల్లప్పుడు విడువవలెను. ఉన్మత్తోన్మాదిసహా.

## వివరణము.

వెల్లుల్లి దుంపజాతిది. దీనికి భూములోనుండి సంద్రముగా సన్నగల కాడలు బయలు వెడలును. వాట్లను, వెల్లుల్లికోళ్ళనెదరు, అవివుల్లికోళ్ళవలెనే ఆకారమంతయు యుండి వుల్లికోళ్ళకన్నను సన్నగా చిన్నవిగా యుండును. ఆమగుదుంప ముదిరిన వెనుక బయలువెడలు కాడల చివరను గుత్తిగా పూలుపూచి బీజము లేర్పడును. ఆబీజములను జాగ్రతపరచి చల్లి, మొక్కలు కొంత పెరిగినవెనుకను మళ్ళలో నాటుదురు. వెల్లుల్లి దుంపపైన తెల్లని రేకలుగలిగి గుండ్రముగా అందమైన కొనగలిగి యుండును. ఆదుంపను, చితిపిన కొంచము పొడవుగల గర్భములుండును. ఆగర్భములపైన దళసరియగు చర్మముండును. దానిని వలచిన తెల్లగా మృదువగు మనోహరమైన వెల్లుల్లి గర్భములుండును. దానిని ఉపయోగింతురు. ఇది సర్వత్రా పైరుచేయుదురు. మాత్ర అరతులము.

### మెట్టఉల్లి పేర్లు.

శ్లో॥ పలాండుస్తీక్ష్ణగంధశ్చ ఉల్లీచ ముఖదూషణః।
శ్వేతకందో క్రిమిఘ్నశ్చ బహుపత్రో శూద్రప్రియః॥

పలాండు, తీక్ష్ణగంధ, ఉల్లీచ, ముఖదూషణ, శ్వేతకంద, క్రిమిఘ్న, బహుపత్ర, శూద్రప్రియ, (విశ్వగంధ, దీపనీ, ముఖగంధక, రోచనీ, దుర్గంధ, సుకంద, ముకుందక, ధవలాఖ్య, సీత, భోజ్య ఇవి మెట్టవుల్లిసంస్కృతనామములు. హిందీ—ప్యాజు. కన్నడము—ఉల్లి. అరవము—ఈరవంగాయము.
Scientific (Allium Cepa).

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ పలాండుకటుకో బల్యః కఫపిత్తహరోగురుః।
వృష్యశ్చరోచనః స్నిగ్ధో వాంతిదోషవినాశనః॥

మెట్టఉల్లిగడ్డ కారముగ, బలకరముగ, కఫ, పిత్తహరముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ రుచిజనకముగ, స్నిగ్ధముగ, వాంతిదోషనివారకముగ యుండును.

### మరియుసుశ్రుతసంహిత.

శ్లో॥ నాత్యుష్ణవీర్యో నిలహా కటుశ్చతీక్ష్ణో గురుర్నాతికఫావహశ్చ।
బలావహః పిత్తకరోథకించిత్పలాండురగ్నించ వివర్ధయేచ్చ॥

మెట్టఉల్లిగడ్డ అతిఉష్ణవీర్యముకానిది, వాతనాశకరమైనది, కారముగలది, తీక్ష్ణమైనది, గురుకరమైనది, కొంచముకఫమును కలిగించునది, బలప్రదమైనది, స్వల్పపిత్తజనకమైనది, జఠరవృద్ధిచేయునది.

### మరియుఅష్టాంగహృదయము.

శ్లో॥ పలాండు స్తద్గుణన్యూనః శ్లేష్మలో నాతిపిత్తలః।
కఫవాతార్శసాం పథ్యః స్వేదేభ్యవహృతౌతథా॥

మెట్టఉల్లిగడ్డ వెల్లుల్లికన్న హీనగుణములుగలది, కఫజనకమైనది, స్వల్పపిత్తకరమైనది, కఫవాతజనకమైన మొలలవ్యాధియందు పథ్యకరమైనది. స్వేదన కర్మకు భోజనమునకు హితమైనది.



### మరియుహారీతసంహిత.

శ్లో॥ పలాండుర్వాత కఫహా శుక్రలః శూలగుల్మహృత్॥

మెట్టఉల్లిగడ్డ శుక్లజనకమైనది, వాతమును, కఫమును, శూలను, గుల్మమును హరించును.

### మరియుభావప్రకాశ.

శ్లో॥ పలాండుస్తు గుణైర్జ్ఞేయో రసోనసదృశోగుణైః।
స్వాదుపాకే రసేనుష్ణః కఫకృన్నాతిపిత్తలః।
హరతే కేవలం వాతం బలవీర్యకరోగురుః॥

మెట్టఉల్లిగడ్డ వెల్లుల్లితో సమానగుణములుగలది, రసమందు, పక్వమందు మధురమైనది, వేడిలేనిది, కఫజనకమైనది, స్వల్పపిత్తప్రదమైనది, కేవలవాతమును హరించునది, బలమును, వీర్యమును కలిగించునది, గురుకరమైనది.

### నీరుల్లి పేర్లు.

శ్లో॥ అన్యోరాజపలాండుఃస్యాత్ యవనేష్టో నృపాహ్వయః।
రాజప్రియో మహాకందో దీర్ఘపత్రశ్చరోచకః॥

రాజపలాండు, యవనేష్ట, నృపాహ్వయ, రాజప్రియ, మహాకంద, దీర్ఘపత్ర, రోచక, (నృపేష్టా, నృపకంద, నృపప్రియ, రక్తకంద, రాజేష్ట, ఇవి నీరుల్లి సంస్కృతనామములు. హిందీ—లాలప్యాజు. కన్నడము—కెంపువుల్లి. ఆంగ్లము. Onion.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ పలాండు నృపపూర్వః స్యాత్ శిశిరః పిత్తనాశనః।
కఫహృద్దీపనశ్చైవ బహునిద్రాకరస్తథా॥

నీరుల్లి శీతలముగ, పిత్తనాశనముగ, కఫహరముగ, జఠరదీపనముగ, అతినిద్రను కలిగించునదిగ యుండును.

### మరియుసుశ్రుతసంహిత.

శ్లో॥ స్నిగ్ధో రుచిష్యః స్థిరధాతుకర్తా బల్యోథ మేధా కఫపుష్టిదశ్చ।
స్వాదుర్గురుః శోణిత పిత్తశస్తః సపిచ్ఛిలః క్షీరపలాండురుక్తః॥

నీరుల్లి స్నిగ్ధముగ, రుచికరముగ, ధాతువులను స్థిరపరచునదిగ, బలప్రదముగ, మేధాజనకముగ, కఫకరముగ, పుష్టిదాయకముగ, మధురముగ, గురుకరముగ, రక్తపిత్తమందు ప్రశస్తమైనదిగ, పిచ్ఛలముగ యుండును.

### మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ వక్ష్యతే నృపపలాండు లక్షణం క్షారతీక్ష్ణ మధురో రుచిప్రదః।
కంఠశోష శమనోతి దీపనః శ్లేష్మపిత్తశమనోతి బృంహణః॥

నీరుల్లి క్షారముగ, తీక్ష్ణముగ, మధురముగ, రుచిప్రదముగ, కంఠశోషశమనముగ, అమితజఠరదీపనముగ, శ్లేష్మ, పిత్తశమనముగ, అమితబృంహణముగ యుండును.

### బీజములగుణము రత్నాకరము.

శ్లో॥ బీజంపలాండో వృష్యంస్యా ద్దంతకీటప్రమేహజిత్॥

ఉల్లిపాయలు ధాతుపుష్టిని, దంతములలోని పురుగులను, ప్రమేహమును, హరించునదిగ యుండును.

వివరణము.

ఉల్లిలో మెట్టఉల్లి, నీరుల్లియని రెండు భేదములు. మెట్టఉల్లి నీరుపారించకుండా మెట్టచేలలో పండును. నీరుల్లి మళ్ళలో నీరుపారించి పండించెదరు. [illegible] రెండు [illegible] గడ్డలు యుండునుగాని పైరెండు భేదములుగా గుణములు చెప్పబడినవి. మెట్టఉల్లి నీరుల్లికన్నా చిన్నవి. ఉల్లిగడ్డల్లి రెండును [illegible] యుండును. ఈ కారణముచేతనే ఉల్లిగడ్డలు వాసనకలిగియుండును. [illegible] భూమిలోగడ్డలు [illegible] పువ్వులు [illegible] వానిని [illegible] చేయుదురు. మెట్టఉల్లి, నీరుల్లి రెంటిని సర్వత్రా పైరు చేయుదురు. మాత్ర [illegible] ఉల్లిగడ్డలు ప్రతిహారములలోను ఉపయోగింతురు. వైష్ణవులు భక్షింపరు.

కందపేర్లు.

శ్లో॥ సూరణః కందలః కందో సుకందో స్థూలకందకః ।
దుర్నామారిః సువృత్తశ్చ వాతారిః కందవర్ధనః ॥

సూరణ, కందలు, కంద, సుకంద, స్థూలకందక, దుర్నామారి, సువృత్త, వాతారి, కందవర్ధనము (అర్శోఘ్న, తీవ్రకంద, కందార్హ, కందవర్ధన, బహుకంద, రుచ్యకంద, [illegible], ఓల్ల, కంద[illegible], కందాల, కందుల, కంద, తీవ్రకంద, [illegible], ఇవి కంద సంస్కృతనామములు. హిందీ— సూరణకంద, జమీకంద. కన్నడము— సూరణ. అరవము— కరణక్కిళంగు.

నాళశాకగుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ నాలం సూరణకం రుచ్యం కఫవాతహరం లఘు ।
అర్శస్సు విశేషేణ హితం కామాగ్ని దీపనం ॥

కందనాళశాకము రుచికరముగ, కఫవాతహరముగ, తేలికగ, విశేషించి, మొలలవ్యాధికి హితవుగ, కామాగ్నిని దీపింపజేయునదిగ యుండును.

కందగుణము భావప్రకాశ.

శ్లో॥ సూరణో దీపనో రూక్షః కషాయః కండూకృత్కటుః । విష్టంభీ విశదో రుచ్యః కఫార్శః కృంతనో లఘుః ॥ విశేషాదర్శసే పథ్యః ప్లీహగుల్మ వినాశనః । సర్వేషాం కందశాకానాం సూరణః శ్రేష్ఠముచ్యతే ॥ దద్రూణాం కుష్ఠినాం రక్తపిత్తినాం నహితో హిసః । సంధానయోగం సంప్రాప్తః సూరణో గుణవత్తరః ॥

కంద జఠరదీపనముగ, రూక్షముగ, వగరుగ, దురదను కలిగించునదిగ, కారముగ, మలబద్ధముగ, మంథరముగ, రుచికరముగ, కఫమును, మొలలను నశింపజేయునదిగ, తేలికగ, మొలలుగోగల వారికి పథ్యకరముగ, ప్లీహమును, గుల్మమును నాశముచేయునదిగ యుండును, దుంపకూరలన్నిటిలోకి కంద



శ్రేష్ఠమైనదిగా చెప్పబడుచున్నది. [illegible] రక్తపిత్తరోగులకు [illegible] అపథ్యమైనది. కంద సంధానయోగముచేత (కొంచెకము [illegible]) గుణవత్తరమగును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ దీపనః సూరణో రుచ్యః కఫఘ్నో విశదో లఘుః ।
విశేషాదర్శసే పథ్యః ప్లీహగుల్మ వినాశనః ॥

కంద జఠరదీపనముగ, రుచికరముగ, కఫహరముగ, మంథరముగ, తేలికగ, విశేషించి మొలలకు హితకారిగ యుండును. మరియు ప్లీహమును, గుల్మమును నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సూరణః కటుకో రుచ్యః దీపనః పాచనః క్రిమి కఫానిలః ।
శ్వాసకాస వమనార్శసాం హారీ శూలగుల్మ నాశనో రక్తదోషకృత్ ॥

కంద కారముగ, రుచికరముగ, జఠరదీపనముగ, పక్వము చేయునదిగ యుండును. మరియు క్రిమిని, కఫమును, వాతమును, శ్వాసను, దగ్గును, వాంతిని, మొలలను, శూలను, గుల్మమును నాశము చేయును. రక్తదోషమును కలిగించును.

అడవికంద పేర్లు.

శ్లో॥ సితసూరణస్తు వన్యో వనకందో రణ్యసూరణో వనజః ।
స శ్వేత సూరణాఖ్యో వనకందః కందపాలశ్చ సప్తాఖ్యః ॥

సితసూరణ, వన్య, వనకంద, అరణ్యసూరణ, వనజ, శ్వేతసూరణ, వనకంద, కందపాల, (వజ్రకంద, సుకందా), [illegible], చిత్రకంద, వనవల్లి, ఇవి అడవికంద సంస్కృతనామములు. హిందీ— జంగలీసూరణ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతసూరణకో రుచ్యః కటూష్ణః క్రిమినాశనః ।
గుల్మశూలాది దోషఘ్నః సచారోచక హారకః ॥

అడవికంద రుచికరముగ, కారముగ, వేడిగ యుండును. మరియు క్రిమిని, గుల్మమును, శూలాదిదోషములను, అరోచకమును హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ తద్వచ్ఛ్వేతశ్చ వజ్రకందః కఫఘ్నః పిత్తరక్తకృత్ ।

అడవికంద కందగుణములుగలది, మరియు కఫమును హరించును, రక్తపిత్తమును కలిగించును.

మరియు ద్రవ్యగుణము.

శ్లో॥ వన్యశ్చ వ్యకందః శ్లేష్మఘ్నః కటుపాకశ్చ పిత్తకృత్ ॥

అడవికంద కఫహరముగ, కటుపక్వముగ, పిత్తజనకముగ యుండును.

వివరణము.

కందమొక్కను సర్వత్రా పయిరుచేయుదురు. ఇది [illegible] యుండి, [illegible] గల, [illegible] ఆకారముగల [illegible] యుండును. కంద [illegible]

పాటిన, భూభాగమునందు [illegible]. [illegible] అప్పుడప్పుడు, దుంపలను తీయుదురు. దుంపలు గుండ్రముగా, [illegible] నల్లరంగుగను, లోపల తెలుపురంగుగను, [illegible] దుంప [illegible] బరువు ద్దొక్క యుండును. [illegible] ఆకులు, దుంపను [illegible] వంటలయందు పయోగింతురు. ఇదితియ్యకంద, [illegible] రెండుభేదములు, [illegible] దుంప [illegible]. [illegible] ఆకారముగా [illegible] యుండును, దుంపలోపలి భాగము తెలుపురంగుగా నుండును. ఇదిఅరణ్యములలో సర్వత్రాదొరకును.

పారికందపేర్లు.

శ్లో॥ హస్తికర్ణో హస్తిపత్రః స్థూలకందో తికందకః।
బృహత్పత్రో తిపత్రశ్చ హస్తికందః సుకర్ణకః॥

హస్తికర్ణ, హస్తిపత్ర, స్థూలకంద, అతికందకో, బృహత్పత్ర, అతిపత్ర, హస్తికంద, సుకర్ణ క, (గజకర్ణా, సుకంద, [illegible], [illegible], గిరివాసీ, నాగాశ్రియ, గజకర్ణ, గజకంద, నాగ కంద ఇవి పారికంద సంస్కృతనామములు. హిందీ—హస్తికర్ణకంద. కన్నడము—[illegible]. ఆంగ్లము. ట్యూబరస్‌రూట్. A tuberous root.

గుణముభావప్రకాశ.

శ్లో॥ గజకర్ణాతు తిక్తోష్ణా తథావాత కఫాంజయేత్। శీతజ్వరహారీ స్వాదుః పా
కే తస్యాస్తు కందకః॥ పాండు శోధ కృమి ప్లీహ గుల్మానాహోదరాపహః॥
గ్రాహిణ్యర్శో వికారఘ్నో వనసూరణకందవత్॥

పారికంద చేదుగ, వేడిగ, మధురపక్వముగ, [illegible] గుణములుకలదై యుండును. మ రియు వాతమును, కఫమును, శీతజ్వరమును, పాండురోగమును, వాపును, కృమిని, ప్లీహము, గుల్మమును, కడుపుబ్బరమును, ఉదరమును, గ్రహణిని, మొలలను హరించును.

వివరణము.

పారికందదుంపను భూమిలోనుండి, చామకవలె చామఆకులకన్న చాలాపెద్దవిగానుండు ఆకులు [illegible]. పారికందదుంప చామదుంప ఆకారముగానే [illegible] కాలిలావునుండు యుండును. ఇది విశాఖపట్టణమండల పాలకొండ ప్రాంతములయందు విశేషముగాగలదు. ఈదుంపలు ను [illegible] భక్షింతురు.

పెండలము పేర్లు.

శ్లో॥ స్థూలకందో గ్రామకందో దీర్ఘకందో సుకందకః॥

స్థూలకంద, గ్రామకంద, దీర్ఘకంద, సుకంద ఇవి పెండలము సంస్కృతనామములు. హిం దీ—అరవము—[illegible]. ఆంగ్లము—yam.

నాగపెండలము పేర్లు.

శ్లో॥ మానకస్స్యా న్మహాపత్రః మానకందో మహాచ్ఛదః॥

మానక, మహాపత్ర, మానకంద, మహాచ్ఛద, (స్థలపద్మ, విస్తీర్ణపర్ణ, మాణ, బృంహాచ్ఛద, మాణక, ఇవి నాగపెండలము సంస్కృతనామములు. హిందీ—మానకంద.



పెండలగుణము మదనపాలనిఘంటు.

స్థూలకందో గురుః శ్లేష్మవాతలః పిత్తశోధకృత్॥

పెండలము గురుకరముగ, కఫవాతజనకముగ, పిత్తమును, వాపును హరించునదిగ యుండును.

నాగపెండలగుణము రాజనిఘంటు.

శ్లో॥ మాణకః స్వాదుశీతశ్చ గురుః శోధహరః కటుః॥

నాగపెండలము స్వాదిష్టముగ, శీతలముగ, గురుకరముగ, శోధహరముగ, కారముగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ మానకః శోధహృచ్ఛీతో రక్తపిత్తహరో లఘుః॥

నాగపెండలము వాపునుహరించునది, శీతలమైనది, రక్తపిత్తమును నివారించునది, తేలి కయినది.

మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ మానకశ్శీతలో స్వాదుః పిత్తరక్తహరో గురుః॥

నాగపెండలము శీతలముగ, స్వాదిష్టముగ, పిత్తరక్తహరముగ, గురుకరముగ యుండును.

వివరణము.

పెండలము తీగప్రాకును, తీగ [illegible] ధారలుకలిగి యుండును. ఆకు లు [illegible] యుండును. ఆకులు [illegible] మెరుపుగను, [illegible] నలుపుగను, తమలపా కులకన్న [illegible] గాయుండును. భూమిలో [illegible] పాదవృద్ధి [illegible]. దుంపలోపలిభాగ ము తెలుపుగాయుండును. [illegible]. ఇది సర్వత్రాదొరకును.

చామదుంపపేర్లు.

శ్లో॥ శంఖాలుః శంఖసంకాశో మధ్వాలుః స్యాత్తరోమశః॥

శంఖాలు, శంఖసంకాశ, మధ్వాలు, రోమశ, (శ్యామకంద, ఇవి చామదుంప సంస్కృతనా మములు. Scientific (Dolichos bulbosns).

గుణముగుణపాఠము.

శ్లో॥ శ్యామకందశకం రుచ్యం మధురం బలవర్ధనం।
మలబద్ధ మజీర్ణంచ తన్నాశం శీతలం భవేత్॥

చామదుంప రుచికరముగ, మధురముగ, బలవర్ధనముగ, మలబద్ధకరముగ, అజీర్ణకరముగ యుండును. చామఆకులు, ఆకులకాడ, శీతలమైనది.

గుణముమదనపాలనిఘంటు.

శ్లో॥ ఆలుకంశీతలం సర్వం విష్టంభమధురంగురు।
సృష్టమూత్రమలం రూక్షం దుర్జరం రక్తపిత్తజిత్॥
కఫానిలకరం బల్యం వృష్యం స్తన్యవివర్ధనం॥

అన్నిరకముల దుంపలు శీతలముగ, మలబద్ధముగ, మధురముగ, గురుకరముగ, మూత్రప్రదముగ, మలజనకముగ, రూక్షముగ, కఠినముగ, జీర్ణముగునవిగ, రక్తపిత్తహరముగ, కఫవాతజనకముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, స్తన్యములను వృద్ధిపరచునవిగ యుండును.

మరియు.

శ్లో॥ శాకఃకంఘాలుకం శీతం మధురం వాతకారకం। శాకేకటుక విజ్ఞేయం రు
చిదం దాహపిత్తనుత్ ।శోషతృట్కాశ కృత్ప్రోక్తమస్యకందస్తు శీతలః।అ
గ్నిమాంద్య మలస్తంభ కఫకృత్పిత్తనుత్పరః॥

శామఆపహార శీతలముగ, మధురముగ, వాతకరముగ, కటుపక్వముగ, రుచికరముగ, తాపమును, పిత్తమును, శోషను, దాహమును, కఫమును హరించునదిగ యుండును.

దామదుంప శీతలముగ, అగ్నిమాంద్యకరముగ, మలబద్ధముగ, కఫజనకముగ, పిత్తహరముగ యుండును.

## వివరణము.

కాను పసుపుచెట్టువంటిదియును, దీనిఆకులు, తామరాకులవలె కొంచము కోలగాను నునుపుగా, నలుపురంగుగలిగి, భూమిలో దుంపనుండి బయలువెడలిన కాడకైయుండును. ఆకులను కూరకుపయోగింతురు, భూమిలో సుందరనిది కొంచము పాదవుగలది పైనయుపు-ప తెలుపురంగుగలవి. యెర్రుపుగలన్ని తెలుపురంగుగలవి, అనేకభేదములుగల దుంపలు ఖేదాకారములుగా యుండును. అన్ని దుంపలు లోపట తెలుపుగా యుండును. ఇది అంకటను పయిరుచేయుదురు. సర్వత్రాకారమును, దుంపలను ప్రతిమనుజాలు కూరకుపయోగింతురు

### ముల్లంగిదుంపపేర్లు.

శ్లో॥ మూలకం నీలకంఠంచ మూలాహ్వం దీర్ఘమూలకం।
భూక్షారం కందమూలంస్యాద్ధస్తిదంతంసితంతథా॥

మూలక, నీలకంఠ, మూలాహ్వ, దీర్ఘమూలక, భూక్షార, కందమూల, హస్తిదంతసిత, (శంఖమూల, హరిత్పర్ణ, దీర్ఘకందక, కందర, క్షారమూల, మూలస్య, భూమిక్షార, మహాకంద, చిప్య, హస్తిదంతక, రాజాలిక, కటుకందక, తీక్ష్ణపత్రక. మృత్క్షార, సిత ఇవి ముల్లంగిదుంప సంస్కృతనామములు. హిందీ—మూలీ. కన్నడము—మూలంగి. Scientific (Ropkauns satirrvs).

### గుణమురాజనిఘంటు.

శ్లో॥ మూలకం తీక్ష్ణముష్ణంచ కటూష్ణం గ్రాహిదీపనం।
దుర్నామగుల్మ హృద్రోగ వాతఘ్నం రుచిదంగురు॥

ముల్లంగిదుంప తీక్ష్ణముగ, వేడిగ, కారముగ, ఉష్ణముగ, మలబద్ధముగ, జఠరదీపనముగ, గ్రాహకముగ, గురుకరముగ యుండును. మరియు మొలలను, గుల్మమును, హృద్రోగమును, వాతమును హరించును.

### మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ మూలకం వాతలం రుచ్యం స్వాదూష్ణం పాచనంలఘు। హంతిత్రిదోషజం
శ్వాస గదాక్షిగలపీనసం॥ స్విన్నంసిద్ధం తదేవస్యాద్దోషత్రయ వినాశనం।



శుష్కంతత్ హిమశోథఘ్నం లఘుదోషత్రయాపహం॥ తత్పుష్పం శ్లేష్మ
పిత్తఘ్నం ఫలంవాత కఫాపహం॥

ముల్లంగిదుంప కారముగ, రుచికరముగ, స్వరమునకు హితవుగ, వేడిగ, జీర్ణకారిగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, శ్వాసను, నేత్రరోగములను, కంఠరోగమును, పీనసను హరించును.

నేతితోవండిన ముల్లంగిదుంప త్రిదోషములను, నాశముచేయును. ఎండిన ముల్లంగిదుంప వాపును హరించునదిగ, తేలికగ, త్రిదోషహరముగ యుండును.

ముల్లంగిపుష్పము కఫపిత్తములను హరించును. కాయ వాతకఫములను హరించును.

### మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ మూలకం గురువిష్టంభి తీక్ష్ణమామం త్రిదోషకృత్।
తదేవస్నేహ సిద్ధంచే త్కఫకృద్వాత పిత్తజిత్॥

పచ్చిముల్లంగిదుంప గురుకరముగ, మలబద్ధముగ, తీక్ష్ణముగ, త్రిదోషజనకముగ యుండును, నేతితోవేయించిన ముల్లంగిదుంప, కఫజనకముగ, వాతపిత్తహరముగ యుండును.

### రెండుముల్లంగిదుంపగుణము.

శ్లో॥ శుష్కం త్రిదోషశమనం శోథఘ్నం గరలఘు॥

రెండుముల్లంగిదుంప త్రిదోషములను, వాపును, విషమును, జయించును తేలికయ్యునది.

### ముల్లంగిఆకు కూరగుణముభావప్రకాశ.

శ్లో॥ పాచనం లఘురుచ్యోష్ణం పత్రం మూలకజంనవం।
స్నేహసిద్ధం త్రిదోషఘ్నం మసిద్ధం కఫపిత్తకృత్॥

వాడిపోని ముల్లంగిఆకుకూర చమురులో వేయించినది జీర్ణకారిగ, తేలికగ, రుచికరముగ, వేడిగ, త్రిదోషహరముగ యుండును. చమురులో వేయించకుండునది, కఫపిత్తజనకముగా యుండును.

### పుష్ప ఫలగుణము.

శ్లో॥ తత్పుష్పం కఫపిత్తఘ్నం తత్ఫలం కఫవాతజిత్॥

ముల్లంగిపుష్పము కఫపిత్తములను హరించును, కాయ, కఫవాతములను నాశముచేయును.

### నిఘంటురత్నాకరము.

శ్లో॥ బాలంతుమూలకం తిక్తం కటూష్ణంచ రుచిప్రదం। లఘ్వగ్నిదీపకం హృ
ద్యం తీక్ష్ణంతుపాచకం సరం॥ మధురం గ్రాహకం బల్యం మూత్రదోషార్శ
నాశనం। గుల్మక్షయ శ్వాస కాస నేత్రరోగ వినాశకం॥ నాభిశూలం
కఫం వాతం కంఠరోగవినాశకం। త్రిదోష దద్రుశూలఘ్నం ముదావర్తప్ర
ణుత్పరం॥ పీనసంచ వ్రణంచైవ నాశయే దితికీర్తితం।జీర్ణమూలం చోష్ణవీ
ర్యం దోషంచ దాహపిత్తకృత్॥ రక్తదోషం కరంచైవ బుధిభిః పరికీర్తి
తం। పక్వమూలంతుకటుకం చోష్ణమగ్నికరంమతం॥ భక్షితే భోజనాహ్వా
ర్యం పిత్తదాహప్రకోపనం। భోజనోత్తరవేలాయాం భక్షితం బలదంహి

తం॥ వేసవారయుతం చార్శః శూల హృద్రోగనాశకం। కించిదుష్ణ మూలశింబీ కఫవాత వినాశనీ॥ మూలపుష్పం కఫకరం పిత్తకృత్పరికీర్తితం॥

లేతముల్లంగిదుంప చేదుగ, కారముగ, వేడిగ, రుచిప్రదముగ, తేలికగ, జఠరదీపకముగ, మూత్రప్రియముగ, తీక్ష్ణముగ, జీర్ణకారిగ, పాచకముగ, మధురముగ, మలబద్ధముగ, బలకరముగ యుండును. మరియు మూత్రదోషమును, మొలలను, గుల్మమును, క్షయను, శ్వాసను, దగ్గును, నేత్రరోగములను, నాభిశూలను, కఫమును, వాతము, కంఠరోగమును, త్రిదోషములను, వ్రణములను, శూలను, ఉదావర్తమును, పీనసను, వ్రణమును నాశము చేయును.

నిలువయుండి వాడిన ముల్లంగిదుంప ఉష్ణవీర్యముగలది, శోషము, తాపమును, పిత్తమును, రక్తదోషమును కలిగించును.

పండుముల్లంగిదుంప కారముగ, వేడిగ, జఠరజనకముగ యుండును. భోజనమునకుపూర్వము భక్షించిన, పిత్తమును, తాపమును, ప్రకోపింపజేయును. భోజనము అనంతరము భక్షించిన బలకరముగ, హితనై నదిగ యుండును.

వేసవారముతో చేర్చి భక్షించిన ముల్లంగిదుంప మొలలను, శూలను, హృద్రోగమును నాశము చేయును.

ముల్లంగికాయలు కొంచము వేడిగ, కఫవాత హరముగ యుండును. ముల్లంగిపుష్పము కఫకారకముగ, పిత్తజనకముగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సోష్ణం తీక్ష్ణంచతిక్తం మధురకటురసం మూత్రదోషాపహారీ శ్వాసార్శః కాస గుల్మక్షయ నయనరుజా నాభిశూలామయఘ్నం। కంఠ్యం బల్యంచ రుచ్యం మలవికృతిహరం మూలకం బాలకంస్యాత్ ఉష్ణం జీర్ణంచ శోషప్రదముదితమిదం దాహ పిత్తాస్రదాయి। ఆమం సంగ్రాహిరుచ్యం కఫపవన హరం పక్వమేతత్కటూష్ణం భుక్తేః ప్రాగ్భక్షితం చేత్సదివితనుతే పిత్త దాహప్రకోపం। భుక్త్వాసార్ధంతు జగ్ధంహితకర బలకృద్వేశవారేణపచ్యేత్ పక్వం హృద్రోగశూల ప్రశమనముదితం శూల దుర్నామమూలం॥

లేతముల్లంగిదుంప వేడిగ, తీక్ష్ణముగ, చేదుగ, మధురముగ, కటురసముగ, కంఠమునకు హితవుగ, బలకరముగ, రుచిప్రదముగ, మలవికారహరముగ యుండును. మరియు మూత్రదోషమును, శ్వాసను, మొలలను, దగ్గును, గుల్మమును, క్షయను, నేత్రరోగములను, నాభిశూలను హరించును.

నిలువయుండివాడిన ముల్లంగిదుంప వేడిగలది, శోషను, తాపమును, పిత్తమును, రక్తదోషమును కలిగించును.

ముదిరిన పచ్చిముల్లంగిదుంప మలబద్ధముగ, రుచికరముగ, కఫవాతహరముగ, కటుపక్వముగ, వేడిగ యుండును. మరియు భోజనమునకుపూర్వము భక్షించిన, పిత్తమును, తాపమును, రక్తదోష



మును కలిగించును. వేసవారముతో చేర్చినంది భోజనముతో చేర్చి తినిన జీర్ణమైన హితకరముగ, బలజనకముగ యుండును.

పండుముల్లంగిదుంప హృద్రోగమును, శూలను శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ లఘుమూలం కటూష్ణంస్యా దృద్యంలఘుచ పాచనం। దోషత్రయ హరం స్వర్యం జ్వరశ్వాస వినాశనం॥ నాసికా కంఠరోగఘ్నం నయనామయ నాశనం। మహత్తదేవ రూక్షోష్ణం గురుదోష త్రయప్రదం॥ స్నేహసిద్ధం తదేవస్యా దోషత్రయ వినాశనం॥

చిన్నముల్లంగిదుంప కారముగ, వేడిగ, రుచికరముగ, తేలికగ, జీర్ణకారిగ, త్రిదోషహరముగ, స్వరమునకు హితవుగ, జ్వరమును, శ్వాసను, నాసికారోగములను, కంఠరోగములను, నేత్రరోగములను నాశముచేయునదిగా యుండును.

పెద్దముల్లంగిదుంప కారముగ, వేడిగ, గురుకరముగ, త్రిదోషజనకముగ యుండును, నేతితో వండిన్ని పెద్దముల్లంగిదుంప, త్రిదోషములను నాశము చేయును.

చణకముల్లంగిదుంప పేర్లు. (పెద్దముల్లంగి)

శ్లో॥ చాణాఖ్యమూలకంచాన్య చ్ఛాగేయం విష్ణుగుప్తకం।
స్థూలమూలం మహాకందం కౌటిల్యం మరుసంభవం॥

చాణాఖ్యమూలక, ఛాగేయ, విష్ణుగుప్తక, స్థూలమూల, మహాకంద, కౌటిల్య, మరుసంభవ, (కాలామర్కటక, మిశ్ర, ఇవి చణకముల్లంగి (పెద్ద) దుంప సంస్కృతనామములు. హిందీ—బడిమూలీ. కర్ణాటము—దొడ్డమూలంగి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చాణక్యమూలకం చోష్ణం కటుకం రుచ్యదీపనం।
కఫవాత క్రిమిఘ్నగుల్మం నాశయే గ్రాహకంగురుః॥

పెద్దముల్లంగిదుంప వేడిగ, కారముగ, రుచికరముగ, జఠరదీపనముగ, మలబద్ధముగ, గురుకరముగ యుండును. మరియు కఫమును, వాతమును, క్రిములు, గుల్మమును నాశము చేయును.

పచ్చముల్లంగిదుంప పేర్లు.

శ్లో॥ గర్జరం పిండమూలంచ పీతకంచ సుమూలకం।
స్వాదుమూలం సుపీతంచ నారంగం పీతమూలకం॥

గర్జర, పిండమూల, పీతక, సుమూలక, స్వాదుమూల, సుపీత, నారంగ, పీతమూలక, (గాజర, నారంగవర్ణ, ఇవి పచ్చముల్లంగి సంస్కృతనామములు. హిందీ—గాజర. కర్ణాటము—గాజరు మూలంగి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గర్జరం మధురంరుచ్యం కించిత్కటు కఫాపహం।
ఆధ్మాన క్రిమిశూలఘ్నం దాహపిత్త తృషాపహం॥

చర్మముల్లంగి దుంప మధురముగ, రుచికరముగ, కొంచెము కారముగ యుండును. మరియు కఫమును, కడుపుబ్బరమును, క్రిములను, శూలను, తాపమును, పిత్తమును, దాహమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ గాజరం మధురం తీక్ష్ణం తిక్తోష్ణం దీపనం లఘు।
సంగ్రాహి రక్తపిత్తార్శో గ్రహణీ కఫవాతజిత్॥

చర్మముల్లంగిదుంప మధురముగ, తీక్ష్ణముగ, చేదుగ, వేడిగ, జఠరదీపనముగ, తేలికగ, మలబద్ధముగ యుండును. మరియు రక్తపిత్తమును, మొలలను, గ్రహణిని, కఫమును, వాతమును జయించును.

యఱ్ఱముల్లంగిదుంప పేర్లు.

శ్లో॥ గృంజనం శిఖమూలంచ యవనేష్టంచ వర్తులం।
గ్రంథిమూలం శిఖాకందం కందడీండీర మోదకం॥

గృంజన, శిఖిమూల, యవనేష్ట, వర్తుల, గ్రంథిమూల, శిఖాకంద, కందడిండీర, మోదక, ఇవి యెఱ్ఱముల్లంగిదుంప సంస్కృతనామములు. హిందీ—జంగలీ గాజరా. కన్నడము— చంపికేయ ముల్లంగి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గృంజనం కటుకోష్ణంచ కఫవాత రుజాపహం।
రుచ్యంచ దీపనం హృద్యం దుర్గంధం గుల్మనాశనం॥

యెఱ్ఱముల్లంగిదుంప కారముగ, వేడిగ, రుచికరముగ, జఠరదీపనముగ, మనఃప్రియముగ యుండును. మరియు కఫమును, వాతమును, దుర్గంధమును, గుల్మమును నాశము చేయును.

గుండ్రముల్లంగి పేర్లు.

శ్లో॥ పిండమూలం గజాదంచ పిండకం పిండమూలకం॥

పిండమూల, గజాద, పిండక, పిండమూలక, ఇవి గుండ్రముల్లంగి సంస్కృతనామములు. హిందీ—గోలమూలీ. కన్నడము—వట్టముల్లంగి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పిండమూలం కటూష్ణంచ గుల్మవాతాది దోషనుత్॥

గుండ్రముల్లంగిదుంప కారముగ, వేడిగ యుండును. మరియు గుల్మమును, వాతాదిదోషములను హరించును.

వివరణము.

భూమిలోనుండు ముల్లంగిదుంపనుండి, చిల్లులుగల, పొడవుఆకులు పచ్చగా బయలు వెడలును. ఈదుంపలను, మద్రాసు, బెంగుళూరు ప్రాంతములలో విశేషముగా పయిరు చేయుదురు. ఈ దుంపలు, తెలుపు, పచ్చ, ఎఱుపు, నలుపు మొదలగు రంగుభేదములచే, అనేకరకములుగా యుండును వీనిదుంపలు, గుండ్రముగా, పొడవుగా దుంప పైభాగములో, పచ్చగా ఆకులుగలిగి, దుంప మొదలు



సన్నగా, మొలుకతోకవలె యుండును. వీనిలో పెద్దదుంపగలవి, చిన్నదుంపగలవి, గుండ్రనివిగను యుండును. వీనినన్నింటిని కూరకుపయోగింతురు. అన్నికాలముల ముల్లంగిదుంపలు, మద్రాసు మార్కెట్టులలో కనుపించును. మరియు పాలకొండ ప్రాంతములలోకూడా గలవు.

బంగాళాదుంప పేర్లు. (ఆలు)

శ్లో॥ ఆలుకం స్వాదుకందశ్చ మ్లేచ్ఛకందం సుకందకం॥

ఆలుక, స్వాదుకంద, మ్లేచ్ఛకంద, సుకందక. ఇవి బంగాళాదుంప సంస్కృతనామములు హిందీ—ఆలు. కన్నడము—ఆలు. ఆంగ్లము-(Potatoes)

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఆలుకం స్నిగ్ధముష్ణంచ వృష్యంవాత కఫాపహం।
దీపనం రుచిదం హృద్యం మధురం గ్రాహిశోథజిత్॥

బంగాళాదుంప స్నిగ్ధముగ, వేడిగ, ధాతువృద్ధిగ, వాతకఫహరముగ, జఠరదీపనముగ, రుచికరముగ, మనఃప్రియముగ, మధురముగ, మలబద్ధముగ, వాపునుహరించునదిగ యుండును.

వివరణము.

ఇది విదేశమునుండి షుమారు 60 సంవత్సరములక్రింద రాబడినది. దీనిదుంపను గుంట, గుంటగాయుండుచోటు, మొక్కగానోని పాతిన, తీగవలెనె మొక్కగా మొలచును. దీనిఆకులు బుడ్డప్రదుసుకాయలచెట్టు ఆకులాగుండును. భూమిలో దుంపలుపడును. ఇది యిసుకభూములలో బాగుగా పైరగును.

యఱ్ఱచిలగడదుంప పేర్లు.

శ్లో॥ రక్తస్తు రక్తపిండాలు రక్తాలూ రక్తపిండకః।
లోహితో రక్తకందశ్చ లోహితాలుః పదాహ్వయః॥

రక్త, రక్తపిండాలు, రక్తాలు, రక్తపిండక, లోహిత, రక్తకంద, లోహితాలు, ఇవి యెఱ్ఱచిలగడ సంస్కృతనామములు. హిందీ—రక్తాలు. కన్నడము— కెంపినగెణసు. ఆంగ్లము-Redswet-Potatoe.

తెల్లచిలగడదుంప పేర్లు.

శ్లో॥ అపరా శ్వేత పిండాలు శ్వేతాలుః శ్వేతపిండకః।
రోహితో శ్వేతకందశ్చ రోహితాలుః సుకందకః॥

శ్వేతపిండాలు, శ్వేతాలు, శ్వేతపిండక, రోహిత, శ్వేతకంద, రోహితాలు, సుకంద, ఇవి తెల్లచిలగడదుంప సంస్కృతనామములు. హిందీ—శ్వేతాలు, శకరకంద. కన్నడము—బిళియగెణసు. ఆంగ్లము-White sweet Potatoe)

యఱ్ఱచిలగడదుంపగుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తపిండాలుకః శీతో మధురాస్లః శ్రమాపహః।
పిత్తదాహాపహో వృష్యో బలపుష్టి కరోగురుః॥

తెల్లనేలగుమ్మడుదుంప శీతలమును, మధురముగ, తేలికగ, ధాతువృద్ధిగ, బలకరముగ, పుష్టి జనకముగ, గురుకరముగ యుండును. మరియు శ్రమను, పిత్తమును, తాపమును హరించును.

తెల్లచిలగడదుంప గుణము.

శ్లో॥ శ్వేతాలుః బలకృత్స్నిగ్ధా గురుర్వృష్యా కఫకారిణీ।
విష్టంభి పిత్తహారిణీ శైత్యకృద్రుచిప్రదా॥

తెల్లచిలగడదుంప బలకరముగ, స్నిగ్ధముగ, గురుకరముగ, కఫకారిణిగ, మలబద్ధముగ, పిత్తహారముగ యుండును. శైత్యముచేసి రుచిప్రదముగ యుండును.

వివరణము.

చిలగడదుంప తీగెపాకును, ఆకులు, కొనలుగలిగి, నలుపురంగుగ యుండును. భూమిలో నెఱుపురాటులు, తెలుపురాటులు దుంపలుండును. రాటు బహుపలచగా యుండును. దుంపలు పొడవుగ, చట్టుగా యుండును. ఈదుంపలను, నిప్పులలో యుడికించి, నీళ్ళలో యుడికించి ఫలహారముగాను భక్షించెదరు. మధురముగా యుండును. పచ్చిదికూడా భక్షించెదరు. కూరకుకూడా యుపయోగింతురు. దుంపలోపట అతి తెలుపుగా యుండును. దీనిని పశ్వాత్రి నైరుచేయుదురు. దీని కాడను, ఆకులను, పశువుల మేతకు వయోగింతురు.

మాకందిదుంప పేర్లు.

శ్లో॥ మాకంద్రీ బహుమూలాచ మాదినీ గంధమూలికా।
ఏకాదిశదమూలీచా శ్యామలాచ తథాపరా॥

మాకంది, బహుమూలా, మాదినీ, గంధమూలికా, ఏకాదశదమూలీ, శ్యామలా, (ఏకకంఠమూలీ. ఇవి మాకందిదుంప సంస్కృతనామములు. హిందీ—మాకనమూల. కన్నడము—మాగిని.
Seint fic (Colem lorbrintus)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మాకంద్రీ కటుకాలిక్తా మధురా దీపనీపరా।
రుచ్యాల్ప వాతలాపథ్యా సపర్ణాసు హితాధికా॥

మాకందిదుంప కారముగ, చేదుగ, మధురముగ, జఠరదీపనముగ. రుచికరముగ, స్వల్ప వాతముగ, పథ్యకారిగ యుండును. వర్షఋతువందు మాత్రము అంత హితవుగా యుండును, (గుణకారికాదు)

నేలగుమ్మడుదుంప పేర్లు.

శ్లో॥ విదారికా స్వాదుకందా సితాశుక్లా శృగాలికా।
విదారీ వృష్యకందాచ బిడాలీ వృష్యవల్లికా॥

విదారికా, స్వాదుకందా, సితా, శుక్లా, శృగాలికా, విదారీ, వృష్యకందా, బిడాలీ, వృష్యవల్లికా, (భూకూష్మాండీ, స్వాదులతా, గజేష్టా, వారివల్లభా, కంబఫలా, ఇక్షుగంధా, త్రివర్ణా, గజవాజిప్రియా, క్రోష్ట్రీ, వృష్యవర్ధినీ, వాజివల్లభా, గంధఫలా, భూమికూష్మాండ, వృశవల్లీ, వృష్యకందా, కంబవల్లీ, శ్యామకందా ఇవి నేలగుమ్మడుదుంప సంస్కృతనామములు. హిందీ—విదారికం



దా. కన్నడము—నెలగుంబల. అరవము—[illegible]. Scientific (Batatns Panicnlatus).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ విదారీ మధురా శీతాగురుః స్నిగ్ధాస్రపిత్తజిత్।
జ్ఞేయాచ కఫకృత్పుష్టిబల్యా వీర్యవివర్ధనీ॥

నేలగుమ్మడుదుంప మధురముగ, శీతలముగ, గురుకరముగ, స్నిగ్ధముగ, రక్తదోషహరముగ, పిత్తనివారకముగ, కఫజనకముగ, పుష్టిప్రదముగ, బలదాయకముగ, వీర్యవృద్ధిగ యుండును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ మధురో బృంహణోవృష్యః శీతః స్వర్యోతి మూత్రలః।
విదారికందో బల్యస్తు పిత్తవాత హరస్తుతః॥

నేలగుమ్మడుదుంప మధురముగ, బృంహణముగ, ధాతువృద్ధిగ, శీతలముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, మూత్రమునధికపరచునదిగ, బలప్రదముగ, పిత్తమును, వాతమును హరించునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ విదారి మధురాస్నిగ్ధా బృంహణీ స్తన్యశుక్రదా।
శీతాస్వర్యా మూత్రలాచ జీవనీ బల వర్ణదా॥
గురుఃపిత్తాస్ర పవనదాహాన్హంతి రసాయనీ॥

నేలగుమ్మడుదుంప మధురముగ, స్నిగ్ధముగ, బృంహణముగ, స్తన్యజనకముగ, శుక్రప్రదముగ, శీతలముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, మూత్రవృద్ధిగ, ఆయుర్వృద్ధిగ, బలప్రదముగ, శరీరకాంతినికలిగించునదిగ, గురుకరముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వాతమును, తాపమును హరించును. మరియు ఆయురారోగ్యములనిచ్చును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ విదారి మధురాశీతా వృష్యాస్నిగ్ధాచ పౌష్టికా। ధాతువృద్ధికరీ బల్యా కఫ
దుగ్ధప్రదా గురుః॥ రసాయనీ మూత్రలాచ స్వర్యారూక్షాచ గర్భదా। పి
త్తవాతహరా స్వాదు రక్తదుగ్దాహ వాంతిహా॥ జ్ఞేయాహ్యేతే గుణాఃకం
దే పుష్పం వృష్యంచ శీతలం। రసేపాకేచ మధురం కఫకృద్వాతలం
గురు॥ పిత్తనాశకరం హేతమ క్తంముని వరైఃపురా॥

నేలగుమ్మడుదుంప మధురముగ, శీతలముగ, శుక్లజనకముగ, స్నిగ్ధముగ, పుష్టికరముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, కఫమును, క్షీరమును కలిగించునదిగ, గురుకరముగ, రసాయనముగ, మూత్రజనకముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, రూక్షముగ, గర్భకారిణిగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, వాతమును, రక్తదోషమును, తాపమును, వాంతిని హరించును.

నేలగుమ్మడుపుష్పము ధాతువృద్ధిగ, శీతలముగ, రసమందు, పాకమందు మధురముగ, కఫజనకముగ, వాతకారకముగ, గురుకరముగ, పిత్తనాశకరముగ యుండును.

పాలనేలగుమ్ముడు దుంపపేర్లు.

శ్లో॥ అన్యా క్షీరవిదారిస్యా దిక్షుగంధేక్షు వల్లరీ।
ఇక్షువల్లీ క్షీరకందః క్షీరవల్లీ పయస్వినీ॥

క్షీరవిదారి, ఇక్షుగంధా, ఇక్షువల్లరీ, ఇక్షువల్లీ, క్షీరకంద, క్షీరవల్లి, పయస్వినీ, (క్షీరశు క్లా, క్షీరలతా, పయఃకందా, పయోలతా, పయోవిదారికా, మహాశ్వేతా, ఋష్యగంధికా, ఋష్యగం ధికా, ఋష్యగంధా, ఇక్షువల్లరీ, దుగ్ధవిదారీ, ధవళా, వర్మిణిక్షితి, ఇక్షుగంధికా, ఇవి పాలనేలగుమ్ము డు దుంప సంస్కృతనామములు. హిందీ—మూగవిదారి, బిలారికంద. కన్నడము—నేలగుంబల. అర వము—పాల్ కంబళకెంగు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జ్ఞేయా క్షీరవిదారీచ మధురామ్లా కషాయకా।
తిక్తాచ పిత్తశూలఘ్నీ మూత్రమేహా మయాపహా॥

పాలనేలగుమ్ముడుదుంప మధురముగ, పులుపుగ, వగరుగ, చేదుగ యుండును. మరియు పిత్తమును, శూలము, మూత్రదోషమును, ప్రమేహమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ప్రోక్తా క్షీరవిదారీతు మధురామ్లా కషాయకా। వృష్యాచ శుక్రజననీ పుష్టి దుగ్ధ ప్రదాకటుః॥ రసాయనీచ బల్యాచ శీతామూత్ర కఫప్రదా। స్నిగ్ధా వర్ణ్యా గురుస్వర్యా పిత్తమృగ్రక్త దోషహా॥ పిత్తశూల హరావాత దాహ జిన్మూత్ర మేహజిత్। జ్ఞేయాకంద గుణాహ్యస్యాః సర్వశావల్లి వద్గుణైః॥

పాలనేలగుమ్ముడుదుంప మధురముగ, పులుపుగ, వగరుగ, ధాతువృద్ధిగ, శుక్లజనకముగ, పుష్టికరముగ, క్షీరప్రదముగ, కారముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, బలదాయికముగ, శీతలము గ, మూత్రకారిగ, కఫజనకముగ, స్నిగ్ధముగ, శరీరకాంతిజనకముగ, గురుకరముగ, స్వరమును శుద్ధిప రచునదిగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, పిత్తశూలను, వాతమును, తాపమును, మూత్రదోషమును, ప్రమేహమును హరించును. దీనిదుంపగుణములే, తీగెకుకూడా గలవు.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ క్షీరకందో ద్విధాప్రోక్తా వినాలస్తు సనాలకః।
వినాలో రోగహర్తా స్యాద్వయస్తంభీ సనాలకః॥

పాలనేలగుమ్ముడు తీగలేనిది, తీగకలది, రెండు విధములుగా యుండును. తీగలేనిది, రో గములను హరించును. తీగెగలది, ముదిమిని రానీయక శరీరపటుత్వమును నిలుపును.

విపరణము.

నేలగుమ్ముడు తీగ విశేషముగా ప్రాకి వ్యాపించును. ఆకులు అయిదు, ఆరు, యేడు, చీ లికలుగలిగి యుండును. దుంప పైభాగము నలుపురంగుగలిగి, గుండ్రముగా, కొంచము పొడవుగలిగి, రెండు, మూడు వీశెలవఱకు బరువుగలదుంప యుండును. దుంపలోపలిభాగము, అతితెలుపుగా యుం డును. యొకదుంపను కాటుపెట్టిన తెల్లని పాలువచ్చును. యొకదానికి పాలురావు. పాలు రానిదానిని,



నేలగుమ్ముడనియు, పాలు వచ్చుదానిని, పాల నేలగుమ్ముడనియు వాడెదరు. ఇవి పర్వతభూములలో కొం డపల్లి ప్రాంతములలో విశేషముగా దొరకును. దుంపను యుపయోగింతురు. మాత్ర అరతులము.

నేలతాడిదుంప పేర్లు.

శ్లో॥ ముసలీ తాలమూలీచ సువహా తాలమూలికా।
గోధాపదీ హేమపుష్పీ ఖలీతాలీ దీర్ఘకందికా॥

ముసలీ, తాలమూలీ, సువహా, తాలమూలికా, గోధాపది, హేమపుష్పీ, ఖలితాలి, దీర్ఘకం దికా, (ఖలినీ, తాలికా, అర్కాక్షీ, తాలి, తాలపత్రికా, తాలపత్రీ, కాంచనపుష్పికా, మహావృ ష్యా, వృష్యకందా, ఖర్జూరీ, ఖలినీ, ఇవి నేలతాడి సంస్కృతనామములు. హిందీ—ముసలీ. కన్న డము—నెలగ. అరవము—నిలప్పనై. Sceinhfic (Curculigo orch-ioides)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ముసలీ మధురా శీతావృష్యా పుష్టి బలప్రదా।
పిచ్ఛిలా కఫదా పిత్తదాహ శ్రమ హరాపరా॥

నేలతాడిదుంప మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, పుష్టికరముగ, బలప్రదముగ, పిచ్ఛి లముగ, కఫజనకముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను హరించుటయందు శ్రేష్ఠ మైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ముసలీ మధురావృష్యా వీర్యోష్ణా బృంహణీగురుః।
తిక్తారసాయనీ హంతిగుదజా న్యనిలంతథా॥

నేలతాడిదుంప మధురముగ, ధాతువృద్ధిగ, ఉష్ణవీర్యముగ, బృంహణముగ, గురుకరముగ, చేదుగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు గుదజాన్య (మొలలు, భగందరాదిరోగ) ములను, వాతమును హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ ముసలీ రసపాకేభ్యాం స్వాదుః శీతాగ్నివర్ధనీ।
వాతపిత్త హరావృష్యా స్థైర్య మార్దవదాయినీ॥

నేలతాడిదుంప మధురరసముగ, మధురపక్వముగ, శీతలముగ, జఠరదీపనముగ, వాతపిత్త హరముగ, ధాతువృద్ధిగ, స్థైర్యమును, మార్దవమును కలిగించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ముసలీ మధురావృష్యా ధాతువృద్ధి కరీగురుః। తిక్తాపుష్టా బలకరీ పిచ్ఛిలా శ్లేష్మలామతా॥ రసాయనా శీతలాచ పిత్తదాహ హరీమతా। రక్తదోషం శ్రమంచైవ నాశయే దితికీర్తితం॥

నేలతాడిదుంప మధురముగ, శుక్లజనకముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, చేదుగ, పుష్టి దాయకముగ, బలకారిగ, పిచ్ఛిలముగ, కఫప్రదముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, రక్తదోషమును, శ్రమను నాశముచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ముసలీస్యా ద్ద్విధాప్రోక్తా శ్వేతాచా పరసంజ్ఞకా।
శ్వేతాస్వల్ప గుణోపేతా అపరాచ రసాయనీ॥

నేలతాడి తెలుపురంగు, నలుపురంగు భేదములచే రెండువిధములయ్యెను. తెల్లదుంప స్వల్పగుణముగలది నల్లదుంప, ఆయురారోగ్యముల నిచ్చునది.

వివరణము.

నేలతాడిదుంపమండి భూమి వెలుపలను, తాటిఆకుల ఆకారముగల ఆకులు, బయలువెడలును. భూమిలోదుంప, వెల్లుల్లిపాయవలె, మూరెడు పొడవుండును. ఇది నల్లభూములలోను యిసుక భూములలోను విశేషముగా యుండును. ఈదుంపల పైభాగము, అతినలుపుగను, తెలుపుగను, రెండు విధములుగా యుండును. నల్లదుంప శ్రేష్ఠము. దీనిని ఉపయోగింతురు. సర్వత్రా దొరకును. మాత్ర రెండుమాసములు.

శతావరిపేర్లు. (పిల్లి గడ్డలు)

శ్లో॥ శతావరీ బహుసుతా భీరు రిందీవరీ వరీ।
నారాయణీ శతపదీ శతవీర్యాచ పీవరీ॥

శతావరీ, బహుసుతా, భీరు, ఇందీవరీ, వరీ, నారాయణీ, శతపదీ, శతవీర్యా, పీవరీ, (శతమూలీ, మహాశీత, భీరుపత్రీ, ఋష్యప్రోక్తా, ఆహేరు, అభీరు, అభీరుపత్రి, మహాపురుషదంతి, రంగిణీ, ద్వీపిశత్రు, ఋషికతా, కాంచనకారిణీ, మధుభంజనీ, పీవరా, వృష్యా, దివ్యా, ద్వీపికా, వరకంటకా, సూక్ష్మపత్రా, సూక్ష్మపత్రికా, సుపత్రా, బహుమూలా, శతాహ్వయ, ద్వీపశత్ర్యా, స్వాదురసా, శతాహ్వా, లఘుపర్ణికా, జటా, ఆత్మగుప్తా, మూల, మహౌషధి, మధురా, కేశికా, శతపత్రికా, విశ్వస్థా, వైష్ణవీ, కార్ష్ణీ, వాసుదేవప్రియంకరీ, దుర్మరా, తైలవల్లీ, అర్ధకంటికా, సుపత్రికా, ఇవి శతావరి సంస్కృతనామములు. హిందీ—శతావర. కన్నడము—కిరియఘానడి, అరవము—కణ్ణీర్ముట్టాక్కిళంగు. Scientific (Asparagus racemosus)

శతావరిగుణము రాజనిఘంటు.

శ్లో॥ శతావర్యో హిమేవృష్యే మధురే పిత్తజిత్పరే।
కఫవాత హరేతిక్తే మహాశ్రేష్ఠే రసాయనే॥

శతావరి (పిల్లిగడ్డ) శీతలముగ, ధాతువృద్ధిగ, మధురముగ, పిత్తహరముగ, కఫవాతనివారకముగ, చేదుగ, అతిశ్రేష్ఠముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శతావరీ గురుఃశీతా తిక్తాస్వాద్వీ రసాయనీ।
మేధాగ్ని పుష్టిదాస్నిగ్ధా నేత్ర్యా గుల్మాతిసారజిత్।
శుక్ర స్తన్య కరీబల్యా వాతపిత్తాస్ర శోథజిత్॥

శతావరి గురుకరముగ, శీతలముగ, చేదుగ, మధురముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, తెలివిని కలిగించునదిగ, జఠరదీపనముగ, పుష్టికరముగ, స్నిగ్ధముగ, నేత్రములకు హితవుగ, గుల్మము



ను, అతిసారమును హరించునదిగ, శుక్లజనకముగ, క్షీరమును కలిగించునదిగ, బలకారియుగను యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, వాపును నివారణచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శతావరీతు మధురా శీతా వృష్యాచ తిక్తకా। రసాయనీ గురుఃస్వాదుః స్నిగ్ధా దుగ్ధప్రదాముతా॥ అగ్నిదీప్తికరీ బల్యా మేధ్యా శుక్రకరీమతా। చక్షుష్యా పుష్టికృత్ప్రోక్తా కఫవాత క్షయాపహా। రక్తదోష గుల్మహంత్రీ శోథాతిసారనాశినీ। తైలేఘృతే ప్రయోగార్థం ప్రశస్తా మునిభిర్మతా॥

శతావరి మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, చేదుగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, గురుకరముగ, స్వాదిష్టముగ, స్నిగ్ధముగ, పాలను కలిగించునదిగ, జఠరదీపనముగ, బలప్రదముగ, తెలివిని కలిగించునదిగ, శుక్రజనకముగ, నేత్రములకు హితవుగ, పుష్టికరముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, వాతమును, క్షయను, రక్తదోషమును, గుల్మమును, వాపును, అతిసారమును నాశము చేయును. తైల, ఘృతాదులయందు చేర్చి ప్రయోగించుట ప్రశస్తమైనది.

పెద్దశతావరి పేర్లు.

శ్లో॥ మహాశతావరీ చాన్యా శతమూలాప్యర్ధకంటకా।
సహస్రవీర్యా హేతుశ్చ ఋష్యప్రోక్తా మహోదరీ॥

మహాశతావరీ, శతమూలి, అర్ధకంటికా, సహస్రవీర్యా, హేరు, ఋష్య, మహోదరీ, (సురసా, మహాపురుషదంతికా, వీరా, తురంగిణీ, బహుపత్రికా, ఊర్ధ్వకంటి, మహావీర్యా, ఫణిజిహ్వా, మహతీ, సువీర్యా, స్వాదురసా, తుంగినీ, ఊర్ధ్వకంటా, మహాశతా, సువీర్యా, ఇవి పెద్దశతావరి సంస్కృతనామములు. హిందీ—బడీశతావర. అరవము—పెరియకణ్ణీర్ముట్టాక్కిళంగు.

పెద్దశతావరిగుణము భావప్రకాశ.

శ్లో॥ మహాశతావరీ మేధ్యాహృద్యా వృష్యా రసాయనీ।
శీతవీర్యా నిహంత్యర్శో గ్రహణీ నయనామయాన్॥

పెద్దశతావరి మేధాజనకముగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, రసాయనముగ, శీతవీర్యముగ యుండును. మరియు మొలలను, గ్రహణిని, నేత్రవ్యాధులను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ 3 మహాశతావరీ హృద్యామేధ్యా చాగ్ని ప్రదీపనీ। శుక్రలా శీతవీర్యాచ బల్యావృష్యా రసాయనీ॥ అర్శస్సంగ్రహణీరోగ నేత్రరోగ వినాశినీ। గుణాహ్యస్యాస్తు విజ్ఞేయాః పూర్వాయాః సదృశాగుణైః॥

పెద్దశతావరి మనఃప్రియముగ, మేధాజనకముగ, జఠరదీపనముగ, శుక్లజనకముగ, శీతవీర్యముగ, బలప్రదముగ, ధాతువృద్ధిగ, రసాయనముగ యుండును. మరియు మొలలను, సంగ్రహణిని, నేత్రరోగములను నాశముచేయును. మరియు శతావరికిగల గుణములుకూడా పెద్దశతావరికిగలవు.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ మహతీచైవ హృద్యాచ మేధాగ్ని బలవర్ధనీ।
గ్రహణ్యర్శో వికారఘ్నీ వృష్యాశీతా రసాయనీ॥

పిల్లశతావరి వశ్యత్రియముగ, బుద్ధిబలమునిచ్చునదిగ, బలప్రదముగ, గ్రహణీరోగహరము గ, మొలలనాశకముగ, ధాతువృద్ధిగ, శీతలముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మహతీ కఫవాతఘ్నీ తిక్తా శోషిస్తా రసాయనీ॥

పెద్దశతావరి కఫవాతహరముగ, చేదుగ, శోషిస్తముగ, రసాయనముగ యుండును.

ద్వివిధశతావరిగుణము రాజనిఘంటు.

శ్లో॥ శతావరీ ద్వయంవృష్యం మధురం పిత్తజిద్హిమం॥

శతావరి, పెద్దశతావరి రెండును ధాతువృద్ధిగ, మధురముగ, పిత్తహరముగ, శీతలముగ యుండును.

చిగుళ్ళగుణము అష్టాంగహృదయము.

శ్లో॥ శతావర్యంకురా స్తిక్తా వృష్యా దోషత్రయాపహాః॥

శతావరిచిగుళ్ళు చేదుగ, ధాతువృద్ధిగ, త్రిదోషహరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శతావర్యాహ్యంకురస్తు తిక్తో వృష్యో లఘుస్స్మృతః।
హృద్యాస్త్రిదోష పిత్తఘ్నో వాత రక్తార్శసాంహరః॥
క్షయసంగ్రహణీరోగ నాశన స్తిక్తకో లఘుః॥

శతావరిచిగుళ్ళు చేదుగ, ధాతువృద్ధిగ, తేలికగ, మనఃప్రియముగ, యుండును. మరియు త్రిదోషములను, పిత్తమును, వాతరక్తమును, మొలలను, క్షయను, సంగ్రహణిని నాశముచేయును.

వివరణము.

శతావరి దీనిని, పిల్లిగడ్డలు, పిల్లిపీగలు, పిల్లిపీచరయని దేశీయనామములు, వాడెదరు ఇది తీగపారినను, దీనితీగె గట్టిగా, తెలుపురంగుగలిగి, మిగుల వాడిగల ముండ్లతో నిండియుండును. ఆకులు బహుసన్నగా యుండును. తెల్లని పూలుపూయును. ఒక మొదలునకు, భూమిలో చిక్కుముడివలె, అనేకదుంపలు పొడవుగా, కొంచమెరుపుగా యుండును. పైతొట వలచిన్న లోపటిదుంప తెల్లగా, వి శేష నీరుకలిగియుండును. పెద్దచిన్న భేదము, కనిపెట్టుట దుస్తరము. రెండును కొంచము భేదము, సుకుమారముగ యుండును. దుంప నుపయోగింతురు. ఇది సర్వత్రా దొరకును. మాత్ర అరతులము.

పెన్నేరుదుంప పేర్లు.

శ్లో॥ అశ్వగంధా తురంగాహ్వా గోకర్ణశ్చా వరోహకః।
వరాహకర్ణీ వరదాబల్యా వాజీకరీ వృషా॥

అశ్వగంధా, తురంగాహ్వా, గోకర్ణ, అవరోహక, వరాహకర్ణి, వరదా, బల్యా, వాజీకరీ, వృషా, (వాజిగంధా, కటుకా, అశ్వావరోహక, తురగీ, హయా, అశ్వగంధికా, కాంబుకా, అశ్వా రోహా, అశ్వాకంతికా, తురగగంధా, కంబుకా, బలజా, వాజినీ, అశ్వావరోహిక, పుష్టిదా, బలదా, పుష్టికరా, పలాశపర్ణీ, వాతఘ్నశ్యామలా, కామరూపిణీ, కాలా, ప్రియకరీ, గంధపత్రీ, హయ ప్రియా, వరాహపత్రి, హయగంధనీ, వరగాత్రకరీ, పుణ్యా, హయగంధా, ఇవి పెన్నేరుదుంప సంస్కృత



నామములు. హిందీ—అసగంధా. కన్నడము—అసాను, అంగుర. అరవము— అముక్ర-రాంకిరు
Scientific (Physalis fletuosa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అశ్వగంధా కటూష్ణాస్యా త్తిక్తాచ మదగంధికా।
బల్యావాతహరా హంతి కాసశ్వాస క్షయవ్రణాన్॥

పెన్నేరుదుంప కారముగ, వేడిగ, చేదుగ, మదవ్రవాసనగ, బలకరముగ యుండును. మ రియు వాతమును, దగ్గును, శ్వాసను, క్షయను, వ్రణమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అశ్వగంధా నిలశ్లేష్మ శ్విత్రశోథ క్షయాపహా।
బల్యా రసాయనీతిక్తా కషాయోష్ణా తిశుక్రలా॥

పెన్నేరుదుంప వాతమును, కఫమును, బొల్లిని, వాపును, క్షయను హరించును. మరియు బలముగలది, ఆయురారోగ్యముల నిచ్చునది. చేదుగలది, వగరుగలది, వేడిగలది. అతిశుక్లవృద్ధిని కలి గించునదియై యున్నది.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ అశ్వగంధాతు వాతఘ్నీ బల్యావృష్యా రసాయనీ॥

పెన్నేరుదుంప వాతహరముగ, బలప్రదముగ, ధాతువృద్ధిగ, ఆయురారోగ్యముల నిచ్చున దిగయుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అశ్వగంధో జరావ్యాధి నాశకస్తుసరః స్మృతః। ధాతువృద్ధి కరః కించిత్క టుకో బలదః స్మృతః॥ కాంతిప్రదశ్చ సంప్రోక్త స్తథాచ మధుగంధికః। శరీర పుష్టికారీచ వృష్యశ్చోష్ణో లఘుస్స్మృతః॥ వాతంక్షయం శ్వాసకా సౌ వ్రణం శ్విత్రంచముష్కకం। కఫంవిష కృమీన్ శోథం తథాచైవ క్షతక్ష యం॥ కండూనాశ యతిత్యేవం పూర్వాచార్యై నిరూపితం॥

పెన్నేరుదుంప ముదిమిని, వ్యాధిని నాశముచేయునదిగ, వగరుగ, ధాతువృద్ధిగ, కొంచ ము కారముగ, బలకరముగ, శరీరకాంతిని కలిగించునదిగ, మధుగంధయుక్తముగ, శరీరమునకు పుష్టిని కలిగించునదిగ, శుక్లజనకముగ, వేడిగ, తేలికగ యుండును. మరియు వాతమును, క్షయను, శ్వాసను, దగ్గును, వ్రణమును, శ్విత్రకుష్టును, కఫమును, విషమును, కృమిని, వాపును, క్షతక్షయను, దురదను నా శముచేయును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ అశ్వగంధా పత్రలేపో గ్రంధిగండా పచీన్హరేత్॥

పెన్నేరఆకు పూయుటవలన, గ్రంధిని, గండమాలను, అపచిఅనే వ్రణమును హరించును.

వివరణము.

పెన్నేరు క్షుపజాతిచెట్టు 4 అడుగులవరకు ఎత్తుపెరుగును. విశేషముగా కొమ్మలు వంటి…గలుగజేయుటయందు గంధ్రముగా యుండును. కొమ్మలు, జన్నెము, ఉమ్మెత్తకొమ్మలవలె నెరసంప…

కొనలుగలిగి, ఉమ్మెత్తాకులవలె మందముగాయుండును. తెల్లని పూలుపూయును. కాయలు, పైనసన్న కేశములున్నట్టివి. పచ్చిమైనను తులో ఆకుపచ్చగను, పండిన యెఱుపుగను యుండును. కాయలో వా లా గింజలుండును. దీనికి భూమిలో చిన్నగుల్లగింజ గుండునంటి దుంప పొడవుగ మృదువుగ యుండు ను. దుంపనెండించి, పచ్చిని ఆహ్వానములో యుపయోగింతురు. ఇది పాటిభూములలో విశేషముగా యుండును. మాత్ర రెండు మాషములు.

### వారాహికంద పేర్లు. (పన్నిదుంప)

శ్లో॥ వారాహీ సూకరీకందః బ్రహ్మకందః సుకందకః।
క్రోష్టికకందః కిటిశ్చైవ మహావీర్యో మహౌషధిః॥

వారాహి, సూకరికంద, బ్రహ్మకంద, సుకందక, క్రోష్టికంద, కిటి, మహావీర్యా, మహౌష ధి, (సూకరీ, క్రోష్టికన్యా, గృష్టి, విష్వక్సేనకాంతా, వరాహీ, కౌమారీ, బ్రహ్మపుత్రీ, త్రినేత్రా క్రోడి, కన్యా, గృష్టికా, మాధవేష్టా, సూకరకంద, క్రోడ, వనవాసి, కుష్ఠనాశనీ, వన్య, అమృత, శబరకంద, శంబరికంద, వరాహకంద, వీర, వృద్ధిద, వ్యాధిహంత, చర్మకారాలుక, బదరా, కన్యా, వనమాలినీ, బిల్వమూల, ఇవి వారాహికంద (పన్నిదుంప) సంస్కృతనామములు. హిందీ—వారాహి కంద. కన్నడము—హిందినాట్టె. Scientific (Dioscorea globosa)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ వారాహీ తిక్తకటుకా విషపిత్తకఫాపహా।
కుష్ఠమేహ క్రిమిహరా వృష్యాబల్యా రసాయనీ॥

వారాహికంద (పన్నిదుంప) చేదుగ, కారముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, ఆయురారో గ్యముల నిచ్చునదిగ యుండును. మరియు విషమును, పిత్తమును, కఫమును, కుష్ఠమును, ప్రమేహమును, క్రిమిని హరించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ వారాహీ పిత్తలాబల్యా కట్వీతిక్తా రసాయనీ।
ఆయుః శుక్రాగ్నికృ న్మేహ కఫకుష్ఠా నిలాపహా॥

వారాహికంద (పన్నిదుంప) పిత్తకరముగ, బలప్రదముగ, కారముగ, చేదుగ, ఆయురా రోగ్యముల నిచ్చునదిగ, ఆయువును వృద్ధిపరచునదిగ, శుక్లజనకముగ, జఠరదీపనముగ యుండును. మ రియు ప్రమేహమును, కఫమును, కుష్ఠమును, వాతమును హరించును.

### మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ వరాహకందః శ్లేష్మఘ్నః కటుకో రసపాకతః।
మేహకుష్ఠ కృమిహరో బల్యోవృష్యో రసాయనః॥

వారాహికంద (పన్నిదుంప) కఫహరముగ, కటురసముగ, కటువిపక్వముగ, ప్రమేహమును కుష్ఠమును, కృమిని హరించునదిగ, బలకరముగ, ధాతువృద్ధిగ, రసాయనముగ యుండును.

### మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ వరాహ కందశ్చార్శోఘ్నో వాతగుల్మ నివారణః॥

వరాహకంద (పన్నిదుంప) మొలలను, వాతమును, గుల్మమును నివారణచేయును.



### మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వారాహకందః కటుకస్తిక్తో బల్యశ్చ పిత్తలః। రసాయనః శుక్రలశ్చ వృ
ష్యశ్చాగ్ని ప్రదీపకః॥ మధురోష్ణో వర్ణకరః స్వర్యశ్చాయుర్వివర్ధనః।
కుష్ఠంమేహం త్రిదోషంచ కఫంవాతం కృమింతథా॥ మూత్రకృచ్ఛ్ర హరం
ప్రోక్తో వైద్యవిద్యా విశారదైః॥

వారాహికంద (పన్నిదుంప) కారముగ, చేదుగ, బలకరముగ, పిత్తప్రదముగ, రసాయన ముగ, శుక్లజనకముగ, ధాతువృద్ధిగ, జఠరదీపనముగ, మధురముగ, వేడిగ, శరీరకాంతిజనకముగ, స్వ రమునకు హితవుగ, ఆయువును వృద్ధిబొందించునదిగ యుండును. మరియు కుష్ఠమును, ప్రమేహమును, త్రిదోషములను, కఫమును, వాతమును, కృమిని, మూత్రకృచ్ఛ్రము హరించును.

### వివరణము.

వారాహికంద (పన్నిదుంప) విశేషముగా తీగెపాకి వ్యాపించును. తీగె లేతపచ్చయైన లో ఆకుపచ్చగను, ముదిరిన యెఱుపురంగుగను యుండును. ఆకులు, గుండ్రమైనవిగలిగి చెండలను ఆకు వలె యుండును. పుష్పములు గుత్తులుగ, తెలుపురంగుగలిగి బహుచిన్నవిగా యుండును. వీనిలో కాయలు కాచునవి, కాయక పూలుపూచి రాలిపోవునవి రెండు జాతులుగలవు. కాయలు కొంచము పొడవుగా మూడు పలకలు గలిగియుండును. కాయలోపల ఆకువంటి పలుచని పొరయుండును. గాని బీజములుండ వు, కాయమొలవదు. దీనికి బీజము, తీగెను, చిల్లగింజలకన్న పెద్దవగు దుంపలుండును. అవి భూమిమీ దపడి, నాటుకొని తీగెపాకును. దీనికి భూమిలో దుంపయుండును. దుంప నలుపురంగుగ యుండి, దుంపమనిండుగ, పంటికోమములవంటి వేళ్ళుండును. దుంప లోపలిభాగము పచ్చగాయుండును. రెం డుబీరలవరక్కా- కానికగల దుంపయుక్త- యుండును. ఇది వ్యాపారికరము.

### అష్టకవర్గగణౌషధుల పేర్లు.

శ్లో॥ జీవక ఋషభకౌ మేదే కాకోల్యౌ ఋద్ధి వృద్ధికే।
అష్టవర్గోష్ట భిర్ద్రవ్యైః కథిత శ్చరకాదిభిః॥

జీవక, ఋషభక, మేదా, మహామేద, కాకోలి, క్షీరకాకోలి, ఋద్ధి, వృద్ధి, ఈయెనిమిది యౌషధులచేరిక అష్టకవర్గమని, చరకాదులు వచించిరి.

### సాముదాయగుణము భావప్రకాశ.

శ్లో॥ అష్టవర్గో హిమఃస్వాదు బృంహణః శుక్రలోగురుః।
భగ్నసంధాన కృత్కామ బలాస బలవర్ధనః॥
వాతపిత్తాస్ర తృడ్దాహ జ్వరమేహ క్షయప్రణుత్॥

జీవకాది యెనిమిదియౌషధులు శీతలముగ, మధురముగ, బృంహణముగ, శుక్లజనకముగ, గురుకరముగ, విరిగినయెముకలను గూడించునదిగ, కామ్యప్రదముగ, కఫదాయకరముగ, బలవర్ధనముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, దాహమును, శోషమును, జ్వరమును, ప్రమేహమును, క్షయమును హరించును.

జీవకకంద పేర్లు.

శ్లో॥ జీవకో జీవనో జీవ్యః శృంగాహ్వః ప్రాణదః ప్రియః।
చిరజీవ్యోచ మధురో మంగల్యః కూర్చశీర్షకః॥

జీవక, జీవన, జీవ్య, శృంగాహ్వ, ప్రాణద, ప్రియ, చిరజీవ, మధుర, మంగల్య, కూర్చశీర్షక. (హ్రస్వాంగ, వృద్ధిద, ఆయుష్మాన్, జీవద, దీర్ఘాయు, బలద, శ్వేత, శృంగక, శృంగహ్వ, కూర్చశీర్ష, భృంగాహ్వ. ఇవి జీవకకంద సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జీవకో మధురశ్శీతో రక్తపిత్తానిలార్తిజిత్।
క్షయదాహ జ్వరాన్ హంతి శుక్ల శ్లేష్మ వివర్ధనః॥

జీవకకందము మధురముగ, శీతలముగ, శుక్లవృద్ధిగ, కఫవర్ధనముగ యుండును. మరియు రక్తపిత్తమును, వాతమును, క్షయను, తాపమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జీవకో మధురశ్శీతః శుక్రలః కఫకృన్మతః।
రక్తపిత్త హరో బల్యో వాతపిత్త జ్వరాపహః॥
కృశతా క్షయదాహానాం రక్తదోషస్య నాశకః॥

జీవకము మధురముగ, శీతలముగ, శుక్లజనకముగ, కఫప్రదముగ, రక్తపిత్తహరముగ, బలప్రదముగ, వాతమును, పిత్తమును, జ్వరమును, కృశత్వమును, క్షయను, తాపమును, రక్తదోషమును నాశముచేయునదిగ యుండును.

జీవకదారివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ జీవకోర్ధః శుక్రకఫ బలకృ ద్భీతలఃసమః॥

జీవకదారివకము శుక్లమును, కఫమును, బలమును కలిగించును. సమశీతలమైనవి.

స్వరూపము కేయదేవ.

శ్లో॥ జీవంతీ సదృశై పత్రై ర్జీవకో గుల్మకస్స్మృతః।
కంటక్షీరీ తదానూపే భవతీ త్వగ్రబిన్మనిః॥

జీవకము గుల్మజాతిది, జీవంతి ఆకులవంటి ఆకులు చిన్నముండ్లుగలిగి, జలముగల ప్రదేశములందుత్పన్నమగును. జీవకము దుంపయందు పాలుండును.

సరా:— జీవంతిలోను, సూక్ష్మ పత్రములుగల లతకలదు.

మరియు శివనిఘంటు.

శ్లో॥ జీవకో హ్రస్వవిటపః కూర్చశీర్షశ్చ దక్షణే।
దేశే సంజాయతో కందోనిస్సారః సూక్ష్మపత్రకః॥

జీవకము చిన్నతుప, దక్షణదేశమం దుత్పన్నమగును. నిస్సారముగ సూక్ష్మపత్రములు గలది. దుంప నుపయోగించునది.

ఋషభకకంద పేర్లు.

శ్లో॥ ఋషభకో మాతృకో ధీరో విషాణీ వృషభో వృషః।
వృషలీ పలిమార్గా శ్రీమార్గా పృథివీపతి సుశీతల॥



ఋషభక, మాతృక, ధీర, విషాణి, వృషభ, వృష, వృషలీ, పలిమార్గ, శ్రీమార్గ, పృథివీపతి, సుశీతల. (ఋషభ, దుర్ధర, ధాంక్ష, వల్లిక, వృష, వీర, గోపతి, కకుద్మాన్, శృంగవ, శోడి, శృంగి, సుర్యా, భూపతి, కామి, రామప్రియా, ఉక్ష, లాంగలీ, గోబంధుర, బంధుర, గోరక్ష, వనవాసి, ఋషిప్రియ, మధుర, కామద. ఇవి ఋషభకకంద సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఋషభో మధురః శీతః పిత్తరక్త విశోషనుత్।
శుక్రశ్లేష్మకరో దాహ క్షయజ్వర హరశ్చసః॥

ఋషభకకందము మధురముగ, శీతలముగ, శుక్లజనకముగ, కఫప్రదముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, అతిసారమును, తాపమును, క్షయను, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఋషభకో మధుశ్శీతో గర్భసంధాన కారకః। శుక్రధాతు కఫానాంచ
కారకో బలదాయకః॥ వృష్యఃపుష్టి కరఃప్రోక్తః పిత్తరక్తాతి సారజిత్।
రక్తరుక్కృశతావాత జ్వరదాహ క్షయాపహః॥

ఋషభకము మధురముగ, శీతలముగ, గర్భమును కలిగించునదిగ, శుక్లజనకముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, బలదాయికముగ, వృష్యముగ, పుష్టికరముగ యుండును. మరియు పిత్తమును, రక్తాతిసారమును, రక్తదోషమును, కృశత్వమును, వాతమును, జ్వరమును, తాపమును, క్షయనుహరించును.

జీవకఋషభకగుణము భావప్రకాశ.

శ్లో॥ జీవకర్ష భకౌబల్యౌ శీతౌశుక్ర కఫప్రదౌ।
మధురౌ పిత్తదాహాస్ర కార్శ్యవాత క్షయాపహౌ॥

జీవకము, ఋషభకము రెండును బలముగలవి, శీతలమైనవి, శుక్లజనకమైనవి, కఫప్రదమైనవి, మధురమైనవి, మరియు పిత్తమును, తాపమును, రక్తదోషమును, కృశతను, వాతమును, క్షయను హరించును.

మరియు శోఢలనిఘంటు,

శ్లో॥ ఋషభో జీవకగుణో కామదః సవిశేషతః॥

ఋషభకము జీవకగుణములుగలది. విశేషించి, కామవృద్ధిని కలిగించును.

జీవకఋషభకములరూపము భావప్రకాశ.

శ్లో॥ జీవక ఋషభకౌజ్ఞేయౌ హిమాద్రి శిఖరోద్భవౌ।
రసోనకంద వత్కందౌ నిస్సారౌ సూక్ష్మపత్రకౌ॥
జీవకః కూర్చకాకార ఋషభో వృషశృంగవత్॥

జీవక ఋషభకకందములు రెండును హిమాలయ శిఖరముపైన యుత్పన్నమగును. నిస్సారము, సూక్ష్మపత్రములుగలవి, వెల్లుల్లిదుంప ఆకారముగల దుంపలుగలవియై యున్నవి. జీవకముయొక్క దుంపకూర్చకాకారముగాను, ఋషభకముయొక్క దుంప యెద్దుకొమ్ము ఆకారముగాను యుండును.

దారివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ఆర్షభః పిత్తదాహాస్ర కాసవాత క్షయాపహః॥

బుద్ధికందాద్రకము పిత్తమును, తాపమును, రక్తదోషమును, దగ్గను, దాహమును, క్షయ ను హరించును.

### మేదాకందముపేర్లు.

శ్లో॥ మేదా వసా మణిచ్ఛిదాత్రి జీవనీ శల్యపర్ణికా ।
మేదోద్రవా నఖచ్ఛేద్యా శల్యదా బహురంధ్రికా ॥

మేదా, వసా, మణిచ్ఛిదాత్రి, జీవనీ, శల్యపర్ణికా, మేదోద్రవా, నఖచ్ఛేద్యా, శల్యదా, బహురంధ్రికా, (క్షీరా, మధురా, రసా, మేదోద్భవా, శ్రేష్ఠా, విభావరీ, మేదసార, స్నిగ్ధా, మేదా, ద్రవా, సాధ్వీ, మేదోవతీ, పురుషదంతికా, శల్యపర్ణి, ఛిద్రబహులా, ధవ్యా, జీవనీ, స్నిగ్ధమేదా, ద్రవా, సాధ్వీ, మేదోవతీ, పురుషదంతికా, శల్యపర్ణి, ఛిద్రబహులా, ధవ్యా, క్షీ నికా, అస్వరా, స్వల్పపర్ణీ, ఇవి మేదాకంద సంస్కృతనామములు.

### గుణమురాజనిఘంటు.

శ్లో॥ మేదాతు మధురా శీతా పిత్తదాహార్తికాసనుత్ ।
రాజయక్ష్మ జ్వరహరా వాత దోషకరీపసా ॥

మేద మధురముగ, శీతలముగ, వాతజనకముగ యుండును. మరియు పిత్తమును, తాపము ను, దగ్గను, క్షయను, జ్వరమును హరించును.

### మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మేదాతు మధురా శీతా వృష్యా సాధ్వీగురుఃస్మృతా । శుక్రవృద్ధికరీ స్తన్యా స్నిగ్ధాచ శ్లేష్మలాసస్మృతా ॥ వాతం పిత్తం రక్తదోషం క్షయంచైవవినాశయేత్ । జ్వరం దాహంచ కాసంచ నాశయే దితికీర్తితం ॥

మేద మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, శుక్లవృద్ధికరముగ, క్షీరజనకముగ, స్నిగ్ధముగ, కఫప్రదముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, క్షయను, జ్వరమును, తాపమును, దగ్గను నాశముచేయును.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సునామేదోద్భవార్కస్తు దృశ్యః స్తన్యః కఫావహః ॥

మేదాద్రావకము యోగ్యమైనదృష్టిని, క్షీరములను, కఫమును కలిగించును.

### లక్షణము భావప్రకాశ.

శ్లో॥ మహామేద ఖనేమేదాస్యా దిత్యుక్తం మునీశ్వరైః ।
శుక్లకందో నఖచ్ఛేద్యో మేదోధాతుమివస్రవేత్ ॥
యఃసమేదేతివిజ్ఞేయో జిజ్ఞాసా తత్పరైర్జనైః ॥

మహామేద పుట్టినపాదులోనే మేదకూడా యుత్పత్తియగునని ఋషులచే చెప్పబడినది. మేదయొక్క కందము, తెలుపు రంగుగాయుండును. మేదయొక్క కందమును, గోటిచేగిల్లిన, మెదడువంటి రసము స్రవించును. అట్టిదానిని మేదాకందముగా గ్రహించువది.

### మహామేదకందపేర్లు.

శ్లో॥ మహామేదా వసుచ్ఛిదాత్రి జీవనీ పంశురాగిణీ ।
దేవేష్టా సురమేదాచ దివ్యా దేవమణి స్తథా ॥



మహామేద, వసుచ్ఛిదాత్రి, జీవనీ, పంశురాగిణీ, దేవేష్టా, సురమేదా, దివ్యా, దేవమణి, (జీవగంధా, మహాచ్ఛిదాత్రి, దుష్ప్రాపా, రుద్రసమ్మిత, మహామేదాభిధకంద, లతాజాత, సుపాండుర, విపాండుర, పాండురాగిణీ, పురోద్భవా, వృష్యా, త్రయంతి, దేవతామణి, సోమా, స్వర్గామేదా, మేదోద్భవా, వసుచిదాత్రి, పాండురాభా, మేదాపి, శుక్లకంద, ధాతుక్షయప్రదే ఇవి మహామేదాకంద సంస్కృతనామములు.

### గుణమురాజనిఘంటు.

శ్లో॥ మహామేదా హిమారుచ్యా కఫ శుక్రప్రవృద్ధికృత్ ।
హంతిదాహాస్ర పిత్తానిక్షయం వాతజ్వరంచసా ॥

మహామేద శీతలముగ, రుచికరముగ, కఫవృద్ధిగ, శుక్లవృద్ధిగ యుండును, మరియు తాపమును, రక్తవికారమును, పిత్తమును, క్షయను, వాతమును, జ్వరమును హరించును.

### మేద మహామేదగుణము భావప్రకాశ.

శ్లో॥ మేదాయుగం గురుస్వాదు వృష్యం స్తన్యకఫావహం ।
బృంహణం శీతలం పిత్తరక్త వాతజ్వరప్రణుత్ ॥

మేద, మహామేద రెండును, గురుకరముగ, మధురముగ, ధాతువృద్ధిగ, క్షీరప్రదముగ, కఫజనకముగ, బృంహణముగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వాతమును, జ్వరమును హరించును.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మహామేదోద్భవః శీతో రక్త వాతజ్వరప్రణుత్ ॥

మహామేద ద్రావకము శీతలమైనది, రక్తదోషమును, వాతమును, జ్వరమును హరించును.

### లక్షణముభావప్రకాశ.

శ్లో॥ మహామేదాభిధః కందో మోరంగాదౌ ప్రజాయతే ।
శుక్లార్ధక నిభఃకందో లతాజాతః సుపాండురః ॥

మహామేదకందము మోరంగాది దేశములయందుత్పన్నమగును. ఈకందరూపము, తెల్లి అల్లప్రదుంపవలెయుండును. ఇది తీగపారినను. పాండువర్ణముగాయుండును.

### బుద్ధికందపేర్లు.

శ్లో॥ బుద్ధిః ప్రాణప్రదా జీవ మంగల్యా సంపదాహ్వయా ।
ప్రాణప్రియా జీవధాత్రీ జీవశ్రేష్ఠా లక్ష్మీంకరీ ॥

బుద్ధి, ప్రాణప్రదా, జీవ, మంగల్యా, సంపదాహ్వయా, ప్రాణప్రియా, జీవధాత్రీ, జీవశ్రేష్ఠా, లక్ష్మీం, (వృష్యా, ప్రాణదా, యోగ్యా, సిద్ధి, సిద్ధా, చేతనీయా, రథాంగి, లోకకాంతా, యశస్యా ఇవి బుద్ధికంద సంస్కృతనామములు.

### గుణముభావప్రకాశ.

శ్లో॥ బుద్ధిర్బల్యా త్రిదోషఘ్ని శీతలా మధురాగురుః ।
ప్రాణైశ్వర్యకరీ మూర్ఛా రక్తపిత్త వినాశినీ ॥

బుద్ధి బలకరముగ, త్రిదోషహరముగ, శుక్లజనకముగ, మధురముగ, సుస్వరకరముగ, ఆయువును, సంపత్తును, వెంపొందించునదిగ యుండును. మరియు మూర్ఛను, రక్తదోషమును, పిత్తమును నాశము చేయును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ బుద్ధిస్తు మధురా స్నిగ్ధా మేధాశ్చ శీతలా స్మృతా। కఫం శుక్రం వర్ధయంతి ప్రాణైశ్వర్య బలప్రదా॥ రక్తశుద్ధికరీ రుచ్యా గుర్వీ కుష్ఠాపహా మతా। క్రిమి త్రిదోష మూర్ఛాస్రపిత్తతృట్ క్షయపిత్తహా। వాతం రక్తరుజం జ్వరం నాశయే దితికీర్తితా॥

బుద్ధి మధురముగ, స్నిగ్ధముగ, మేధాజనకముగ, శీతలముగ, కఫప్రదముగ, శుక్లవృద్ధిగ, ప్రాణమును, సంపదను, బలమును, వెంపొందించునదిగ, రక్తమును శుద్ధిపరచునదిగ, రుచికరముగ, గురువుగ యుండును. మరియు కుష్ఠమును, క్రిమిని, త్రిదోషములను, మూర్ఛను, రక్తపిత్తమును, దాహమును, క్షయను, పిత్తమును, వాతమును, రక్తదోషమును, జ్వరమును నాశము చేయును.

ద్రావకగుణముఅర్కప్రకాశ.

శ్లో॥ బుద్ధిద్రావ్యా బల్యా త్రిదోషఘ్నీ రక్తపిత్తవినాశకః॥

బుద్ధిద్రావకము బలకరముగ యుండును. మరియు త్రిదోషములను, రక్తపిత్తమును నాశము చేయును.

వృద్ధికంద పేర్లు.

శ్లో॥ వృద్ధి ర్బోధానికాచైవ ప్రియా సిద్ధిః సురోత్తమా।
వృద్ధిధాత్రీ సుమంగల్యా జనేష్టా జీవభద్రకా॥

వృద్ధి, బోధానికా, ప్రియా, సిద్ధి, సురోత్తమా, వృద్ధిధాత్రీ, సుమంగల్యా, జనేష్టా, జీవభద్రకా, (యోగ్యా, బుద్ధి, లక్ష్మీ, పుష్టిదా, శ్రీసంపత్, ఆశీ, భూతి, ముత్, సుఖ, జీవభద్ర) ఇది వృద్ధికంద సంస్కృతనామములు.

గుణముభావప్రకాశ.

శ్లో॥ వృద్ధి ర్గర్భప్రదా శీతా బృంహణీ మధురా స్మృతా।
వృష్యా పిత్తాస్రశమనీ క్షత కాస క్షయాపహా॥

వృద్ధి, గర్భప్రదమైనది, శీతలమైనది, బృంహణకారి, మధురమైనది, ధాతువృద్ధిగలది. మరియు పిత్తమును, రక్తదోషమును, క్షతక్షయను, దగ్గను, క్షయను హరించును.

మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ వృద్ధి గర్భప్రదా శీతా వృష్యా కాసక్షయాస్రనుత్॥

వృద్ధి గర్భమును కలిగించునదిగ, శీతలముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు దగ్గను, క్షయను, రక్తదోషమును హరించును.

వృద్ధిద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వృద్ధిజ్ఞా గర్భగతః శీతః క్షతకాస క్షయాపహః।



వృద్ధిద్రావకము శీతలమైనది, క్షతక్షయను, దగ్గను, క్షయను హరించును.

బుద్ధి వృద్ధిలక్షణము భావప్రకాశ.

శ్లో॥ బుద్ధి వృద్ధిశ్చ కందౌ ద్వావభవతః కోశయామలే। శ్వేతలోమాన్వితః కందో లతాజాతః సరంధ్రకః॥ స ఏవ బుద్ధివృద్ధిశ్చ భేదమస్యైతయోర్బ్రువే। తూలగ్రంథి సమా బుద్ధి ర్వామావర్త ఫలా చ సా। వృద్ధిస్తు దక్షిణావర్తఫలా ప్రోక్తా మహర్షిభిః॥

బుద్ధి, వృద్ధి రెండుకందములు, కోశయామల దేశమందుపుట్టుచున్నవి. వీనికందములు, తెల్లని రోమములవంటి కేశములతో చుట్టుకొనియుండును. ఇవి తీగెలగల తీగెపాదికి వ్యాపించును. బుద్ధి, వృద్ధికిగల భేదమును నుడువుచున్నాను. బుద్ధి తూలగ్రంథివంటి కాయలుగలిగి ఆకాయలు, వామావర్తముగా చుట్టబడ్డ రేఖలు గలదిగాయుండును. వృద్ధి మైదాకారముగల కాయలుగలదై, ఆకాయలకు దక్షిణావర్తముగా చుట్టబడ్డ రేఖలుగలదై యుండును.

కాకోలికంద పేర్లు.

శ్లో॥ కాకోలీ మధురా కాకీ కాలికా వాయసోలికా।
క్షీరా చ ధ్వాంక్షికా వీరా శుక్లా ధీరా చ మేదురా॥

కాకోలీ, మధురా, కాకీ, కాలికా, వాయసోలికా, క్షీరా, ధ్వాంక్షికా, వీరా, శుక్లా, ధీరా, మేదురా, (శీతపాకీ, పయస్యా, వాయసోలీ, ధ్వాంక్షోలీ, స్వాదుమాంసీ, వయస్థా, జీవంతీ, శుక్లక్షీరా, పయస్వినీ, కాయస్థికా, జీవనీయా, పాలికా, ఇది కాకోలికంద సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాకోలీ మధురా స్నిగ్ధా క్షయపిత్తానిలాస్రజిత్।
రక్తదాహ జ్వరఘ్నీ చ కఫశుక్ర వివర్ధనీ॥

కాకోలి మధురముగ, స్నిగ్ధముగ, కఫవృద్ధిగ, శుక్లమును వెంపొందించునదిగ యుండును. మరియు క్షయను, పిత్తమును, వాతమును, రక్తదోషమును, తాపమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాకోలీ శీతలా వృష్యా మధురా శుక్రకారిణీ। తిక్తా కఫకరీ గుర్వీ క్షయపిత్తతృషాహరా॥ రక్తదోషం రక్తపిత్తం పిత్తం దాహం జ్వరం విషం। వాతపిత్తరుజం చైవ నాశయే దితికీర్తితా॥

కాకోలి శీతలముగ, ధాతువృద్ధిగ, మధురముగ, శుక్లజనకముగ, చేదుగ, కఫప్రదముగ, గురుకరముగ యుండును. మరియు క్షయను, పిత్తమును, తాపమును, రక్తదోషమును, రక్తపిత్తమును, పిత్తతాపమును, జ్వరమును, విషమును, వాతపిత్తమును నాశము చేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కాకోల్యాః శుక్రలః శీతో పిత్తశోష జ్వరాపహః॥

కాకోలిద్రావకము శుక్లజనకముగ, శీతలముగ, పిత్తమును, శోషను, జ్వరమును హరించునదిగ యుండును.

## క్షీరకాకోలికంద పేర్లు.

శ్లో॥ ద్వితీయా క్షీరకాకోలీ క్షీరశుక్లా పయస్వినీ।
పయస్యా క్షీరమధురా వీరా క్షీరవిషాణికా॥

క్షీరకాకోలి, క్షీరశుక్లా, పయస్విని, పయస్యా, క్షీరమధురా, వీరా, క్షీరవిషాణికా, (మ ఖాదిరా, సుకోలి, క్షీరకాకోలికా, అప్సరా, జీవవల్లీ, జీవశుక్లా, క్షీరా, క్షీరవల్లీ, పయస్థా, దుగ్ధా ఖ్యా. ఇవి క్షీరకాకోలికంద సంస్కృతనామములు.

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ రసవీర్య విపాకేషు కాకోల్యా సదృశాచసా॥

క్షీరకాకోలి రసవీర్య విపాకములయందు, కాకోలికి సమానమైనది.

## మరియు గణనిఘంటు.

శ్లో॥ క్షీరకాకోలికా వృష్యా స్తన్యవృద్ధి కరీలఘుః।
రసవీర్య విపాకేషు కాకోలీ సదృశాచసా॥

క్షీరకాకోలి ధాతువృద్ధిగ, క్షీరముల పెంపొందించునదిగ, తేలికగ యుండును. మరియు రస, వీర్య, విపాకములయందు కాకోలికి సమానముగాయుండును.

## కాకోలిద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ కాకోలీ యుగలంశీతం శుక్రలం మధురంగురు।
బృంహణం వాతదాహాస్ర పిత్తశోష జ్వరాపహం॥

కాకోలి, క్షీరకాకోలి, రెండును శీతలముగ, శుక్లజనకముగ, మధురముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాతమును, తాపమును, రక్తదోషమును, పిత్తమును, శోషను, జ్వరమును హరించును.

## మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కాకోలికాద్వయం వృష్య మవస్థా స్థాపనంపరం।
స్వాదుపాక రసంబల్యం శీతవీర్యంచ జీవనం॥

కాకోలి, క్షీరకాకోలి రెండును ధాతువృద్ధిగ, వయస్సును నిలుపునదిగ, రసమందు, పక్వమందు మధురముగ, బలప్రదముగ, శీతవీర్యముగ, ఆయువును వృద్ధిపరచునదిగ యుండును.

## దాపికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ క్షీరకాకోలికా జాతో బృంహణో దాహవాతహా॥

క్షీరకాకోలి దాపికము ధాతువృద్ధిగ, తాపమును, వాతమును హరించునదిగ యుండును.

## కాకోలిద్వయలక్షణము భావప్రకాశ.

శ్లో॥ జాయతే క్షీరకాకోలీ మహామేదో ద్భవస్థలే। యత్రస్యా త్క్షీరకాకోలీ కాకోలీ తత్రజాయతే॥ పీవరీ సదృశఃకందః క్షీరం స్రవతిగంధవాన్। సంప్రోక్తః క్షీరకాకోలీ కాకోలీ లింగముచ్యతే॥ తథాస్యా త్క్షీరకాకోలీ కాకోల్యపి తథాభవేత్। పశాకించిద్భవే త్కృష్ణా మేదోయ ముభయోరపి॥



ఎచ్చట మహామేద యున్నదనుకొనో యచ్చట క్షీరకాకోలి జనించును, క్షీరకాకోలి యచ్చట పుట్టునో, యచ్చట కాకోలిపుట్టును. క్షీరకాకోలిదుంప, పెన్నేరుదుంపవలె యుండి, గంధయుక్తమగుపాలను స్రవించును. ఇకను కాకోలిలక్షణము చెప్పుచున్నాము. క్షీరకాకోలిదుంప యెట్లుండునో కాకోలిదుంపయు యట్లేయుండును. గాని, కాకోలిదుంప క్షీరకాకోలిదుంపకన్నను కొంచము నలుపువర్ణముగాయుండును.

## అష్టకవర్గ సాముదాయగుణము మదనపాల.

శ్లో॥ అష్టకవర్గో ష్టభిద్రవ్యైః శీతైఃశీతోరి శుక్రలః।
బృంహణం పిత్తదాహాస్ర శోషఘ్న స్తన్యగర్భకృత్॥

అష్టకవర్గ, జీవక, ఋషభక, మేదా, మహామేదా, ఋద్ధి, వృద్ధి, కాకోలి, క్షీరకాకోలి, ఈయెనిమిది యోషధులకందములు, శీతలముగ, అమితశుక్లప్రదముగ, ధాతువృద్ధిగ, క్షీరములను కలిగించునదిగ, గర్భదాయికముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, రక్తదోషమును, శోషను హరించును.

## ప్రతినిధియము భావప్రకాశ.

శ్లో॥ రాజ్ఞామష్టవర్గస్తు యతోయ మతిదుర్లభః।
తస్మాదస్య ప్రతినిధి గృహ్ణీయా త్తద్గుణం భిషక్॥

ఈఅష్టకవర్గ యోషధుల నెనిమిదింటిని, సంపాదించుట రాజులకుకూడా అతిదుర్లభము గాన, ఈఅష్టకవర్గ యోషధులకు బదులుగా, వీట్లగుణములను పోలియుండు, ప్రతినిధి యోషధుల నుపయోగించునది.

## ప్రతినిధియోషధులు భావప్రకాశ.

శ్లో॥ మేదాజీవక కాకోలి ఋద్ధిద్వంద్వే పిచాసతి। వరీవిదార్యా శ్వగంధా వారాహీ శ్చక్రమాత్క్షి పేత్॥ మేదా మహామేదా స్థానే శతావరీమూలం। జీవక ఋషభకస్థానే విదారిమూలం॥ కాకోలీ క్షీరకాకోలి స్థానే అశ్వగంధామూలం। ఋద్ధివృద్ధి స్థానే వరాహికందం గన్తై స్తత్తుల్యం క్షిపేత్॥

మేదా, జీవక, కాకోలీ, ఋద్ధి, వీనిజంటలకు, మొదటినుండి క్రమముగా, శతావరి, నేలగుమ్మడు, పెన్నేరు, వారాహికందముల నుపయోగించునది. మేదా, మహామేదలకు, బదులు శతావరి, దుంప. జీవక, ఋషభకములకు, బదులు, నేలగుమ్మడుదుంప. కాకోలి, క్షీరకాకోలులకు బదులు, పెన్నేరుదుంప, ఋద్ధి, వృద్ధులకు బదులు, వారాహికంద, (సన్నిదుంప) యుపయోగించునది.

తా:—ఈ అష్టకవర్గ యోషధులు యెనిమిది సంపాదించుట రాజులకుకూడా దుర్లభమనుటచే దొరకవని తాత్పర్యము. అరణ్యములయందు, పర్వతములయందు, అన్నిటచ్చట, ఈఅష్టకవర్గ కందములాకారముగల కందములు కనుపించును. ఆకారమాత్రమున నుపయోగించుట సమంజసముకాదు. కందములు రూపమేకమయ్యు, విషతుల్యముగా నుండును. ఉదాహరణము, కీరంగిచక్కెదుంప, వాల్లిదుంప, కందముల రూపమేకమయ్యు, ఆకారమందు పోలియుండును. గాన, అటువంటిదుంపలు దొరకిన, జనులు నుపయోగించి చూచి యుపయోగించుట మంచిది.

పాలామిశ్రీ పేర్లు.

శ్లో॥ అమృతా జీవనీజీవా సుధామూలా హ్యమృతోద్భవా।
పాలిందాపాలింద భృత్యోప్రిక్తా క్షీరకందా మతాబుధైః॥

అమృతా, జీవనీ, జీవా, సుధామూలా, అమృతోద్భవా, పాలిందా, పాలింభృత్, క్షీరకందా, ఇవి పాలామిశ్రీ సంస్కృతనామములు. హిందీ—పాలామిశ్రీ.

గుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ దీపనీతు సుధామూలీ శుక్రకృద్బలవర్ధనీ।
రక్తదోషహరీ హృద్యా కామసంజననీపరా॥
రసాయనీ పరంవృష్యా వయస్థా పుష్టిదామతా॥

పాలామిశ్రీ జఠరదీపనముగ, శుక్లజనకముగ, బలవర్ధనముగ, రక్తదోషహరముగ, మనఃప్రియముగ, కామమును జనింపజేయుట యందుత్తమమైనదిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, ధాతుపుష్టిని కలిగించుట యందుత్తమమైనదిగ, వయసును నిలుపునదిగ, పుష్టికరముగ యుండును.

లక్షణము.

పాలామిశ్రీ హిమాలయమునందు, టిబ్బతు మొదలగు పర్వతముల యందుత్పన్నమగును. దుంప తెలుపురంగుగా యుండును. రెండవరకము పాలామిశ్రీ, కాబూలు, బలఖ్, బుఖారా, మొదలగు దేశములనుండి వచ్చుచున్నది. పైరెండును మంచివే కాని, కొందరు మోసగాండ్లు, బంగాళా దుంపలు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లిగడ్డలు, ఆకలిబరూలాదోరకు ఇతరదుంపలను, పండి, కృత్రిమపాలామిశ్రీని తయారుచేసి, దేశములవెంట తిరిగి అమ్ముచున్నారు. గాన, బాగుగా విచారించి వాడుటయవసరము.

ఫిరంగిచెక్క పేర్లు.

శ్లో॥ ఫిరంగి దేశసంభూతా చీనదేశోధ విశ్రుతా।
నామతః చోపచీనీస్యా ద్దశ్వగంధ సమాభవేత్॥

ఫిరంగిదేశమం దుత్పన్నమగును. చీనాదేశమునుండి రాబడినది. చోపచీనియను నామము గలది. పెన్నేరు ఆకారముగలది. హిందీ—చోపచీనీ, చోబచీనీ. ఆంగ్లము—China Root Scientific (Smilak China)

గుణము భావప్రకాశ.

శ్లో॥ ద్వీపాంతర వచా కించి త్తిక్తోష్ణా వహ్నిదీప్తికృత్। విబంధాధ్మానశూల ఘ్నీ శకృన్మూత్ర విశోధినీ॥ వాతవ్యాధి నపస్మార మున్మాదం తనువేద నాం। వ్యాపోహతి విశేషేణ ఫిరంగామయనాశినీ॥

ఫిరంగిచెక్క— కొంచముచేదుగ, వేడిగ, జఠరదీపనముగ యుండును. మరియు మలబద్ధమును, కడుపుబ్బరమును, శూలను హరించును మలమూత్రములను శోధించును. మరియు వాతవ్యాధిని, అపస్మారమును, ఉన్మాదమును, శరీరవేదనను నాశముచేయును. విశేషించి సవాయిమేహవ్యాధులను నాశముచేయును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ద్వీపాంతర వచాతిక్తా చోష్ణాచాగ్ని ప్రదీపనీ। ధాతువృద్ధి కరీబల్యా మల మూత్ర విశోధినీ॥ తారుణ్యదా పౌష్టికేచ వృష్యాచైవ రసాయనీ। గర్భ ప్రదా బద్ధవిట్కా మాధ్మానో న్మాదనాశినీ॥ వాతంశూల మపస్మార ధా తుక్షయ వినాశినీ। అంగగ్రాహం ఫిరంగోపదంశం మాంద్యం కటిగ్రహం॥ పక్షాఘాత మురుస్తంభం రాజయక్ష్మ వ్రణౌ తథా। గండమాలాం నేత్ర రోగం శుక్ర శోణితదోషకం॥ సర్వాంగ కంపవాతంచ కుబ్జవాతంచ నా శయేత్॥

ఫిరంగిచెక్క— చేదుగ, వేడిగ, జఠరదీపనముగ, ధాతుపుష్టిగ, బలకరముగ, మలమూత్ర శోధనముగ, వయస్సు నిలుపునదిగ, పుష్టిప్రదముగ, వృష్యముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, గర్భ ప్రదముగ యుండును. మరియు మలబద్ధమును, కడుపుబ్బరమును, ఉన్మాదమును, వాతమును, శూలను, అపస్మారమును, ధాతుక్షయమును, అంగగ్రాహమును, సవాయిమేహమును, ఉపదంశమును, మాంద్యమును, కటిగ్రహమును, పక్షవాతమును, ఊరుస్తంభవాతమును, క్షయను, వ్రణమును, గండమాలను, నేత్ర రోగమును, శుక్ల, శోణితదోషములను, సర్వాంగకంపవాతమును, కుబ్జవాతమును నాశముచేయును.

మరియు ద్రవ్యనిఘంటు.

శ్లో॥ ఫిరంగరోగాన్ కుష్ఠాంశ్చ విసర్పాంశ్చ వినాశయేత్।
క్షీణానాం పుష్టికరిణీ చాగ్నిమాంద్యం నియచ్ఛతి॥

ఫిరంగిచెక్క— సవాయిమేహరోగములను, కుష్ఠును, విసర్పమును, అగ్నిమాంద్యమును హరించును. క్షీణశరీరులకు పుష్టిని కలిగించును.

నిషేధవస్తువులు అనంగతిమిర భాస్కర.

శ్లో॥ మద్యంత్యాజ్యం తథాతైలం కాంజికం శాకమేవచ।
క్షార మమ్లకసంచైవ లవణాం తిక్తభోజనం॥

ఫిరంగిచెక్కను, ఉపయోగించెడు మనుజులు, సారాయిలను, నూనెలను, (నువ్వుల, ఆవ, మొదలగు తైలములను) కలిపియుండెడు కాంజికములను, తోటకూర మొదలగు ఆకుకూరలను, క్షారపదార్థములను, పులుపుగల పదార్థములను, ఉప్పు చేదుగల వస్తువులను, భక్షించరాదు.

లక్షణము శివనిఘంటు.

శ్లో॥ అశ్వగంధ సమంపత్ర మాషవి గ్రంథిసంయుతా।
వర్ణతః పాటలాభాచ దృఢాచ మధురారసే॥

ఫిరంగిచెక్కచెట్టు ఆకులు పెన్నేరు ఆకులవలెయుండును. ఈపొదకు గణుపులు గల్గియుండును. దీనిరంగు, పసుపుగలిసి తెలుపుగా యుండును. దృఢముగా నుండును. మధురరసము గలిగి యుండును.

దాహికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ద్వీపాంతర వచాయాస్తు హరేచ్ఛూలం ఫిరంగకం॥

ఫిరంగిచెక్క దాహకము శూలను, సవాయిమేహవ్యాధులను హరించును.

## వివరణము.

శొంఠిచెట్టు పెన్నేరుచెట్టు ఆకారముగా యుండును. దీనిని ప్రథమమున భారతము నకు, చీనానుండి తెప్పించెను. ఇప్పుడు భారతదేశ మంతటను పెంచుచున్నారు. దీనిదుంప బహు గట్టిగ, చపులగొట్టిన లోపల తెల్లనిరంగుగ, అతి చిక్కనిదయుగ యుండును. ఇది బహు కఠినముగా యుండును. గాన అధిక కష్టముమీదను గాని, చూర్ణము గాదు. అంగడులయందు సర్వత్రా విక్రయిం చుదు. శొంఠిత్వరుంప నుపయోగించుట మంచిది. పొంతముదునరుంప అయ్యి అంతదిక్కుగా, కఠినము గా, తెల్లనిరంగుగా యుండి, అధికగుణము గలిగియుండును. మాత్ర ఒకమాషము.

### శొంఠిపేర్లు.

శ్లో॥ శుంఠీ విశ్వౌషధం విశ్వం కటుభద్రం కటూత్కటం।
మహౌషధం శృంగిబేరం నాగరం విశ్వభేషజం॥

శుంఠీ, విశ్వౌషధ, విశ్వ, కటుభద్ర, కటూత్కట, మహౌషధ, శృంగిబేర, నాగర, విశ్వ భేషజ, (మహౌషధి, శుష్కార్ద్రి, భేషజ, శృంగబేర, కఫారి, శుంఠి, ఇంద్రభేషజ, కటుగ్రంథి, శుం ఠ్య, కటూషణ, సౌపర్ణ, ఆర్ద్రిక, శోషణ, నాగరాహ్వ, ఆర్ద్రిజ, ఔషధి, అవాక్పత్ర, మాషక, రా హువృత, ఇవి శొంఠి సంస్కృతనామములు. హిందీ—సోంఠు, శుంఠీ, కన్నడము—శుంఠీ, అరవ ము—శుక్కు. Scientific (gingiber Officinale)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ శుంఠీకటూష్ణా స్నిగ్ధాచ కఫశోషా నిలాపహా।
శూలబంధో దరాధ్మాన శ్వాస శ్లీపదహారిణీ॥

శొంఠి కారముగ, వేడిగ, స్నిగ్ధముగ యుండును. మరియు కఫమును, వాపును, వాతము ను, శూలను, మలబద్ధమును, ఉదరమును, కడుపుబ్బరమును, శ్వాసను, బోదకాలిని హరించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ శుంఠీ రుచ్యామవాతఘ్నీ పాచనీ కటుకాలఘుః। స్నిగ్ధోష్ణా మధురాపాకే
కఫవాత విబంధనుత్॥ వృష్యాస్వర్యా వమిశ్వాస శూలకాస హృదా
మయాః। హంతిశ్లీపద శోథార్శో ఆనాహోదర మారుతాః॥ ఆగ్నేయ
గుణభూయిష్టం తోయాంశ పరిశోషియత్। సంగృహ్ణాతి మలంతత్తు గ్రా
హిశుంఠ్యా దయోతథా॥ విబంధ భేదినీయాతు సాకథం గ్రాహిణీభవేత్।
శక్తిర్విబంధ భేదేస్యాద్యతో నామలపాతనే॥

శొంఠి రుచికరముగ, ఆమవాతహరముగ, జీర్ణకారిగ, కారముగ, తేలికగ, స్నిగ్ధముగ, వే డిగ, మధురపక్వముగ, కఫమును, వాతమును, మలబద్ధమును నివారణచేయునదిగ, ధాతువృద్ధిగ, స్వర మునకు హితవుగ యుండును. మరియు వాంతిని, శ్వాసను, శూలను, దగ్గును, హృదయరోగములను, బో దకాలిని, వంజును, మొలలను, కడుపుబ్బరమును, ఉదరమును, వాతరోగములను నాశముచేయును. ఆ గ్నేయగుణముతో గూడి, జలాంశమును శోషింపజేయును, మలమును గ్రహింపుచున్న శొంఠి మొదలగు



పదార్థములు గ్రాహి (మలబద్ధకరముగలవని చెప్పబడ్డవి. మలబద్ధమును భేదింపునవియని శొంఠినిగుర చెప్పబడినవి. ఎట్లు మలబద్ధము చేయునదియని శంకింప చెప్పవచ్చును. శొంఠికి, మలబద్ధమును, భే దు శక్తిగలదుగాని, మలమును పడలింపుశక్తిలేదు. గాన, గ్రాహి, భేదియుగూడానని చెప్పవొప్పును.

### మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ నాగరం కఫవాతఘ్నం విపాకే మధురంకటు।
వృష్యోష్ణం రోచనం హృద్యం సస్నేహం లఘుదీపనం॥
పాండుసంగ్రహణీ పిత్తం నాశయే దితికీర్తితం॥

శొంఠి కఫ వాతహరముగ, మధురపక్వముగ, కారముగ, ధాతువృద్ధిగ, వేడిగ, ముఖమున కు ప్రియముగ, హృదయానందకరముగ, చమురుతోకూడినదిగ, తేలికగ, జఠరదీపనముగ యుండును. మరియు పాండురోగమును, గ్రహణిని, పిత్తమును నాశముచేయును.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శుంఠ్యా విబంధా మవాత శూల-శ్వాసబలాసహృత్॥
శొంఠిద్రావకము మలబద్ధమును, ఆమవాతమును, శూలను, శ్వాసను, కఫమును హరించును.

### అల్లముపేర్లు.

శ్లో॥ ఆర్ద్రికం గుల్మమూలంచ మూలజం కందలంపరం।
శృంగబేరం మహీజంచ సైకతేష్ట మనూపజం॥

ఆర్ద్రిక, గుల్మమూల, మూలజ, కందల, వర, శృంగబేర, మహీజ, సైకతేష్ట, మనూపజ, (అ పాకశాక, ఆర్ద్రాశ్వ, రాహుచ్ఛత్ర, సుశాక, శాఙ్గ, ఆర్ద్రశాక, సచ్ఛాక, కటుభద్ర, కటూత్కట, కందర, అపాక్యసక, చంద్రాశ్వ, రాహుచ్ఛన్న, సచ్ఛాక, ఆర్ద్రిక, భేషజ, శారద, మర్దక, భద్ర, శృంగి, ఆర్ద్రవిశ్వ, కటు, మహా, ఇవి అల్లము సంస్కృతనామములు. హిందీ—అదరఖ. కన్నడము— అద్రికా, అల్ల. అరవము—ఇంజి. ఆంగ్లము. Green ginger.

### గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణ మార్ద్రకం హృద్యం విపాకే శీతలంలఘు।
దీపనం రుచిదం శోఫ కఫ కంఠామయాపహం॥

అల్లము కారముగ, వేడిగ, ముఖప్రియముగ, శీతపక్వముగ, తేలికగ, జఠరదీపనముగ, రు చికరముగ యుండును. మరియు వంజును, కఫమును, కంఠరోగమును హరించును.

### మరియుద్రవ్యగుణము.

శ్లో॥ వాత పిత్త కఫేభానాం శరీరవన చారిణాం।
వికపవనిహం త్యంతాలవణార్ద్రిక కేసరీ॥

శరీరమందు సంచరించుచున్న వాత, పిత్త, కఫములను గజములను, హరించుటను, ఒకటియ్యు మహాపరాక్రమవంతమైన లవణముచేర్చిన, అల్లముదూపముగ సింహమైయున్నది.

### మరియుసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ శృంగబేరం రసేపాకే శీతలం మధురంలఘు। కటుకోష్ణంచ హృద్యంచ భేద కం చాగ్నిదీపకం॥ సూక్ష్మం రుచిప్రదం వృష్యం పాచకం సారకంపరం।

కంఠ మన్నేమాంద్యహారం శోధారుచి కఫాపహం ॥ వాతం కంఠరుజం శ్వా
సం శ్వాసమానాహాపాతకం। మలబంధం వమింశూలం నాశయే దితికీర్తితం॥

అల్లము రసమందు, పక్వమందు, శీతలముగ, మధురముగ, తేలికగ, కారముగ, వడిగ, మ
నఃప్రియముగ, భేదకముగ, జఠరదీపనముగ, రూక్షముగ, రుచిప్రదముగ, ధాతువృద్ధిగ, జీర్ణకారిగ, శ్ర
మముగ వ్యాపించునదిగ, కంఠమునకు హితవుగ యుండును. మరియు అగ్నిమాంద్యమును, వంజును, అ
రుచిని, కఫమును, వాతమును, కంఠరోగమును, దగ్గును, శ్వాసను, కడుపుబ్బరమును, వాతరోగమును,
మలబద్ధమును, వాంతిని, శూలను నాశముచేయును.

### కాంజికాదులతోచేర్చిన అల్లగుణము.

శ్లో॥ కాంజికా సైంధవం చార్ద్రిం పాచకం చాగ్నిదీపనం। మలబాధామ వాతా
నాం కఫ వాతవినాశకం॥ కేవలం లవణేనాథ మిశ్రితం చాగ్నిదీపనం। రు
చ్యం ప్రియం సరం ప్రోక్తం శోధవాత కఫాపహం॥ భోజనాత్పూర్వ ప
శ్చాత్తు కంఠజిహ్వా విశోధకం। జంబీర సైంధవయుతం రుచిదం ముఖశుద్ధి
కృత్॥ మూత్రకృచ్ఛ్రిం పాండురోగం రక్తపిత్తం వ్రణాంతథా। మూత్రా
శ్మరీం జ్వరం దాహం పిత్తం గ్రీష్మేశరద్యపి॥ నాశయే దితిప్రోక్తం శే
షవిశ్వాసమాణగాః॥

కాంజికము సైంధలవణము చేర్చిన అల్లము, జీర్ణకారిగ, జఠరదీపనముగ యుండును. మరి
యు మలబద్ధమును, ఆమవాతమును, కఫమును, వాతమును నాశముచేయును.

లవణముమాత్రము చేర్చిన అల్లము, జఠరదీపనముగ, రుచికరముగ, ప్రియముగ, శీఘ్రకారిగ,
యుండును. మరియు వంజును, వాతమును, కఫమును, హరించును. భోజనమునకుపూర్వము, భోజనానం
తరము, లవణములోచేర్చిన అల్లమును భక్షించిన, కంఠమును, జిహ్వను శోధించును.

నిమ్మపండురసము సైంధలవణముచేర్చిన అల్లము, రుచికరముగ, ముఖమును శుద్ధిపరచునదిగ,
యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, పాండురోగమును, రక్తపిత్తమును, వ్రణమును, శిలామేహమును,
జ్వరమును, తాపమును, పిత్తమును, గ్రీష్మఋతువునందు, శరదృతువునందుకూడా నాశముచేయును. శే
షగుణములు, శొంఠికి సమానముగా గ్రహింపవలెను.

షరా:—అల్లములో నిమ్మపండ్లరసమును, సైంధలవణము చేర్చి భావమిగారిదులు, అల్ల
మును శేవింపకూడదని, చెప్పిన ఋతువులు, వ్యాధులలోకూడా వుపయోగింపవచ్చునని భావము.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ అర్ద్రికా భేదినీ గుర్వీ తీక్ష్ణోష్ణా దీపనీమతా। కటుకామధురాపాకే రూక్షా
వాతకఫాపహా॥ యేగుణాః కథితాః శుంఠ్యాస్తేపి సంత్యార్ద్రికేఖిలాః।
భోజనాగ్రే సదాపథ్యం లవణార్ద్రికభక్షణం॥ అగ్నిసందీపనం రుచ్యం
జిహ్వాకంఠవిశోధనం॥

అల్లము విరేచనకారిగ, గురుకరముగ, తీక్ష్ణముగ, వేడిగ, జఠరదీపనముగ, కారముగ, మ
ధురపక్వముగ, రూక్షముగ, వాతమును, కఫమును హరించునదిగ యుండును. మరియు శొంఠియందు యే
గుణములుకలవో, అవియన్నియు, అల్లమునందుకలవు.



భోజనమునకుముందు లవణమునుచేర్చిన అల్లమును సేవించుట, ఎల్లప్పుడు హితవుగా
యుండును. మరియు జఠరదీపనముగ, రుచికరముగ, జిహ్వను, కంఠమును శోధించునదిగయుండును.

### నిషేధము భావప్రకాశ,

శ్లో॥ కుష్ఠ పాండ్వామయే కృచ్ఛ్రే రక్తపిత్తే వ్రణే జ్వరే।
దాహేనిదాఘశరదే నైవపూజిత మార్ద్రికం॥

కుష్ఠురోగ, పాండురోగ, మూత్రకృచ్ఛ్ర, రక్తపిత్త, వ్రణ, జ్వర, తాపవ్యాధులు కలవారలు
మరియు గ్రీష్మఋతువు, శరదృతువులయందు, అల్లమును ఉపయోగింపకూడదు. (అనగా, నైరోగులు
ఎల్లప్పుడు, తక్కినవారలు, గ్రీష్మశరదృతువులయందు, అల్లమును సేవింపకూడదని భావము.

### అంకురములగుణము భావప్రకాశ.

శ్లో॥ తస్యాంకురా రసాభావా ల్యక వాతకరామతాః।
రక్తదోషమ్య శమనా స్తే వృద్ధా కఫనాశనా॥

అల్లముయొక్క అంకురములు రసాభావము గలిగినను, కఫవాతములను కలిగించును. ముదు
రు అంకురములు, రక్తదోష శమనముగ, కఫనాశకముగ యుండును.

### దాహనకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అర్ద్రికస్య జ్వరం దాహం హరేద్రుచ్యగ్నిదీప్తికృత్॥

అల్లపుడాహనకము జ్వరమును, తాపమును హరించును. రుచికరముగ యుండును. జఠరదీ
ప్తినికలిగించును.

### అడవిఅల్లముపేర్లు.

శ్లో॥ పేడ వనార్ద్రకప్రోక్తా వనజా రణ్యార్ద్రకా॥

పేడ, వనార్ద్రక, వనజా, అరణ్యార్ద్రక, ఇవి అడవిఅల్లము సంస్కృతనామములు. హింది—
జంగలఅద్రక. కన్నడము—కట్టాల్ల.

### గుణమురాజనిఘంటు.

శ్లో॥ పేడస్తు కటుకామ్లాచ రుచికృద్బల్యదీపనీ॥

అడవిఅల్లము కారముగ, పులుపుగ, రుచికరముగ, బలప్రదముగ, జఠరదీపనముగయుండును.

### వివరణము.

అల్లము గుల్మజాతికందము. ఇదిసర్వత్రా సైరుచేయుదురు. దీనిఆకులు పసుపు ఆకులవలె
యుండును. ఇది యిసుకభూములలో నిరుపాతించి పండింతురు. దీనికి భూమిలో దుంపలుకన్నముగను
ఇది దుంపముదిరి తయారగునరికి పైరోమ్ములు ఆకులుపండి పడిపోవును. అప్పుడుత్రవ్వి దుంపలను గ్ర
హింతురు. ఇది సర్వత్రాదొరకును, దీనిప్రసిద్ధి శొంఠి, దప్పముల్లముపని, కర్పూరము తేమ, మ్మ్రకి
కెందుమాపములు. అల్లములో మామిడిల్లము మొదలగు మరికొన్నిజాతులు కలవు ఉపయోగమందు అల్లి
ము మాత్రమే.

ఖాండి అల్లమును, పాలకొండి యొండించిన ఖాండి యగును. కొండిమంచును విరచిన వె ళుము గా బెక్కి దుంపలనుగా యుండి దుంపలోపలి భాగము మంచిపిండివలెనుండి తెలుపుగా యుండును శోష్మము. ఇది వ్యాఖ్యానకారుడు. దీనిప్రకారి అల్లము. చర్మవాతకము. కర్పూరము, తేనె, మాత్ర లిందురూపములు. అడవిఅల్లము, పచ్చిఆకులకలె పొదవు ఆసయుండి, అల్లపుదుంపలవంటి దుంపలుండి గొంచెము అల్లపువాసన కొట్టుచుండును, ఇది విశేషముగా పాలకొండ పర్వతములందుగలదు. అన్యటివా రలు, అనుపానములవ ఉపయోగింతురు.

అతివసపేర్లు.

శ్లో॥ అతివిషా శ్వేతకందా విశ్వా శృంగీచ భంగురా।
ప్రతివిషా శ్వేతవచా విశ్వరూపా మహౌషధి॥

అతివిషా, శ్వేతకందా, విశ్వా, శృంగీ, భంగురా, ప్రతివిషా, శ్వేతవచా, విశ్వరూపా, మ హౌషధి. (విరూపా, కాశ్మీరా, శ్వేతా, విషా, అరుణా, శ్యామకందా, చీరా, చాందీ), ఉపవిషా ప్రవిషా, ఘుణవల్లభా, శృంగికా, అమృతా, శుక్లకందా, మృద్వీ, శిశుభైషజ్య, శోకాపహా, అతిసార ఘ్నీ. ఇవి అతివస సంస్కృతనామములు. హిందీ—అతీస. కన్నడము—అతివిషా—అరవము—అతివిడయం. Scientific (Aconitum heterophylum.)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణాతివిషా తిక్తా కఫ పిత్తజ్వరాపహా।
ఆమాతిసార కాసఘ్నీ విషచ్ఛర్ది వినాశనీ॥

అతివస కారముగ, వేడిగ, చేదుగ యుండును, మరియు కఫమును, పిత్తమును, జ్వరము ను. ఆమమును, అతిసారమును, దగ్గును, విషమును, వాంతిని నాశముచేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ విషాచోష్ణా కటుస్తిక్తా పాచనీ దీపనీ హరేత్।
కఫ పిత్తాతిసారామ విష కాస వమిక్రిమీన్॥

అతివస వేడిగ, కారముగ, చేదుగ, జీర్ణకారిగ, జఠరదీపనముగ, యుండును, మరియు కఫమును, పిత్తాతిసారమును, ఆమమును, విషమును, దగ్గును, వాంతిని, కృములను హరించును.

అతివసభేదము రాజనిఘంటు.

శ్లో॥ త్రివిధాతి విషాజ్ఞేయా శుక్ల కృష్ణారుణా।
రసవీర్య విపాకేషు నిర్విశేష గుణాచసా॥

అతివస తెలుపు, నలుపు, ఎరుపు భేదములచే మూడువిధములైనది, ఈమూడును, రస వీర్య, విపాకములయందు, సమానమైనవి. మరియు తెల్లఅతివస అధిక గుణముగలది.

మూటిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ త్రిప్రకారం చాతివిషం కించిదుష్ణంచ తిక్తకం। అగ్నిదీప్తికరం గ్రాహి త్రి దోషాణాంచ పాచకం॥ కఫ పిత్త జ్వరామాతిసార కాసవిషాపహం। య కృద్వాంతి తృషాచైవ కృమీనర్శాంశ్చ పీనసం॥ పిత్తోదరం చాతిసారం హ ర్షి వ్యాధిహరంమతం॥



తెలుపు, నలుపు, ఎరుపు, మూడువిధములగు అతివస, కొంచెము వేడిగ, చేదుగ, జఠరదీపన ముగ, మలబద్ధముగ, త్రిదోషములను పక్వము చేయునదిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, ఆమాతిసారమును, దగ్గును, విషమును, యకృతును, వాంతిని, దాహమును, కృమిని, మొలలి ను, పీనసను, పిత్తోదరమును, అతిసారమును, సమస్తవ్యాధులను నివారణచేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ శ్యామకందా చోపవిషా సావిజ్ఞేయా చతుర్విధా। రక్తా శ్వేతా భృశం కృష్ణా పీతవర్ణా తథైవచ॥ యథాపూర్వంచ విజ్ఞేయా బల్యాశ్రేష్ఠా గు ణోత్తమా। సర్వదోష హరోగ్రత్వా శ్లేష్మచ్ఛర్ది యమునాశినీ॥ శ్లేష్మ జాన్వింశతిం రోగాన్సద్యో హన్యా ద్రసాయనీ॥

అతివస ఎరుపు, తెలుపు, నలుపు, పచ్చరంగుల భేదముచే నాలుగు భేదములుగలది. ఇవి నాల్గును మొదటినుండి యొకదానికన్న, మరియొకటి శ్రేష్ఠమైనవిన్ని, అధికగుణములుగలవిన్ని యైయు న్నవి. ఇవి కారగుణమువలన సమస్తదోషములను హరించును. మరియు లేపనమువలన వాపును హరిం చును. యిరువది శ్లేష్మవ్యాధులను శీఘ్రముగ నాశముచేయును. మరియు ఆయురారోగ్యములనిచ్చును.

శుద్ధి రాజనిఘంటు.

శ్లో॥ దోలాయాం గోమయక్వాథే పచే దతివిషాంతథా।
సూర్యతాపే భవేచ్ఛుష్కా యోజయేత్తాం భిషగ్వరైః॥

పాత్రయందు ఆవుపేడరసమునుబోసి, అందు దోలాయంత్రముగా, అతివస యుడికించి యెండనెండించిన శుద్ధమగును. అన్నివిధముల యుపయోగింపనగు.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ విషజోదీప్తి కార్యార్కః కఫపిత్తాతి సారహా॥

అతివసదాళికము జఠరదీపనముగ, కఫమును, పిత్తమును, అతిసారమును హరించునదిగ యుండును.

లక్షణము.

అతివస సుపరిచిత దీనిఆకులు, కాకరాకులవలె చిల్లులుగలిగి యుండును. దీనికి క్రింద భూమిలో స్వల్పదుంపయుండును. అదుంప, ఎరుపు, తెలుపు, నలుపు, పచ్చపచ్చ రంగుల భేదముచే నాల్గువిధములుగా యుండును. నాల్గును, రస, వీర్య, విపాకములయందును సమానమైనను, నాటికయం దు తెల్లదుంపను విరివొగింతురు. మాత్ర ఒకమాసము మొదలు మూడుమాసములవరకు. ఇది దుకాణ ములలో సర్వత్రాదొరకును.

పసుపుపేర్లు.

శ్లో॥ హరిద్రా రజనీ గౌరీ రంజనీ వరవర్ణినీ।
పింజా పీతా వర్ణవతీ నిశా వర్ణవిలాసినీ॥

హరిద్రా, రజనీ, గౌరీ, రంజనీ, వరవర్ణినీ, పింజా, పీతా, వర్ణవతీ, నిశా, వర్ణవిలాసినీ, (నిశాహ్వా, కాంచనీ, యువతీ, హేమరాగిణీ, క్షణదా, జనేష్టా, యామినీ, క్షపా, తమసినీ, గంధ పలాసికా, సువర్ణవర్ణా, మంగళప్రదా, కావేరీ, ఉమా, వర్ణవతీ, పింజా, పీతవాలుకా, హేమరా

ని. రథాంగనామా, వర్ణినీ, పీతికా, బహులా, వర్ణినీ, రాత్రినామికా, హారితా, సువర్ణా, శివా, దీర్ఘరాగ, హలదీ, వర్ణదాత్రీ, హరిద్రా, ఆవేష్టా, వరా, వరాంగీ, విషఘ్నీ, పింగా, హారితా, మంగలా, లక్ష్మీ, మంగల్యా, శుభకాహ్వయా, భద్రా, శోభనా, శివా, శోభా, కృమిఘ్నీ, శ్యామా, యోషిత్ప్రియా, జ్వరాంతికా, జయంతీ, హట్టవిలాసినీ, దీర్ఘరాగ, నిశాఖ్యా, వర్ణవిలాసినీ, జయంతీ, ఇవి పసుపు సంస్కృతనామములు. హిందీ—హలదీ. కన్నడము—అరిశిన. అరవము—మంజళ్. ఆంగ్లము—Turmeric Scientific (Curcuma longa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ హరిద్రా కటుతిక్తోష్ణా కఫవాతాస్ర కుష్ఠనుత్ ।
మేహకండూ వ్రణాన్ హంతి దేహవర్ణ విధాయినీ ॥

పసుపు కారముగ, చేదుగ, వేడిగ, శరీరమునకు కాంతిని కలిగించునదిగ యుండును. మఱియు కఫమును, వాతమును, రక్తదోషమును, కుష్ఠము, ప్రమేహమును, దురదను, వ్రణమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హరిద్రా కటుకా తిక్తా రూక్షోష్ణా కఫపిత్తనుత్ ।
వర్ణ్యా త్వగ్దోష మేహాస్ర శోథపాండు వ్రణాపహా ॥

పసుపు కారముగ, చేదుగ, రూక్షముగ, వేడిగ, శరీరమునకు కాంతిజనకముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, చర్మదోషమును, ప్రమేహమును, రక్తదోషమును, వాపును, పాండురోగమును, వ్రణమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ హరిద్రా కటుకా తిక్తా దేహవర్ణ విధాయికా। ఉష్ణా రూక్షా శోధనీచ స్త్రీ
ణాం వైభూషణం మతా ॥ కఫంవాతం రక్తదోషం కుష్ఠంకండూం ప్రమే
హకం। త్వగ్దోషంచ వ్రణంశోథం పాండురోగం కృమీన్విషం ॥ పీనసంచా
రుచిం పిత్త మపచీం చైవనాశయేత్ ॥

పసుపు కారముగ, చేదుగ, శరీరమునకు కాంతిజనకముగ, వేడిగ, రూక్షముగ, శోధించునదిగ, స్త్రీలకు భూషణముగ యుండును. మఱియు కఫమును, వాతమును, రక్తదోషమును, కుష్ఠమును, దురదను, ప్రమేహమును, చర్మదోషమును, వ్రణమును, వాపును, పాండురోగమును, కృమిని, విషమును, పీనసను, అరుచిని, పిత్తమును, అపచిని నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ హరిద్రాయా మేహ శోథ త్వగ్దోష వ్రణ పాండునుత్ ॥

పసుపుద్రావకము ప్రమేహమును, వాపును, చర్మదోషమును, వ్రణమును, పాండురోగమును హరించును.

కస్తూరిపసుపు పేర్లు. (మండపసుపు)

శ్లో॥ దార్వీమేదా వ్రుగంధాచ సురభీ దారుదారుచ ।
కర్పూరా పద్మపత్రాస్యా త్సురీమ త్సురతారకా ॥



ద్రావీ, మేదా, ఆమ్రగంధా, సురభి, దారుదారు, కర్పూర, పద్మపత్రా సురభి, సుర తారకా, (సురభిదార, దారు, సురవాయికా, ఇవి కస్తూరి పసుపు సంస్కృతనామములు. హిందీ—కపూరహలదీ. కన్నడము—కస్తూరిఅరిశిన.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రగంధి ర్హరిద్రాన్యా సాశీతా వాతలామతా ।
పిత్తహృన్మధురా తిక్తా సర్వకండూ వినాశినీ॥

కస్తూరిపసుపు, (మండపసుపు) శీతలముగ, వాతకరముగ, పిత్తహరముగ, మధురముగ, చేదుగ, సమస్తదురదల నశింపుచేయునదిగ యుండును.

మరియు.

శ్లో॥ అన్నారుచి ప్రదాలఘ్వీ దీపనీచ వరాసరా ।
కఫం చోగ్రవ్రణంకాసం శ్వాసం హిక్కాం జ్వరంజయేత్ ॥
అభిఘాతభవంశోథం లేపాచ్ఛీఘ్రం వినాశయేత్ ॥

కస్తూరిపసుపు రుచిప్రదముగ, తేలికగ, జఠరదీపనముగ, సారకముగ యుండును. మఱియు కఫమును, ఉగ్రవ్రణమును, దగ్గును, శ్వాసను, ఎక్కిళ్ళను, జ్వరమును హరించును. దీనిలేపనము వలన దెబ్బతగులుటవలన వచ్చినవాపు, శీఘ్రముగా నివారించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కర్పూరక హరిద్రాయాః సర్వకండూ వినాశనః ॥

కస్తూరిపసుపు (మండపసుపు) ద్రావకము, సమస్తదురదలను నాశము చేయును.

అడవిపసుపు పేర్లు.

శ్లో॥ శోలీ వనహరిద్రాశ్చ వనారిష్టాచ శోలికా ॥

శోలీ, వనహరిద్రా, వనారిష్టా, శోలికా, (అరణ్యహరిద్రా, అరణ్యహలదీ, ఇవి అడవిపసుపు సంస్కృతనామములు. హిందీ—వనహలదీ, జంగలీహలదీ. అరవము—కాట్టుమంజళ్.

గుణము భావప్రకాశ.

శ్లో॥ అరణ్యహలదీకందః కుష్ఠవాతాస్ర నాశనః ॥

అడవిపసుపు కుష్ఠము, వాతమును, రక్తదోషమును నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శోలికా కటుకాగాల్యా రుచ్యాతిక్తాగ్ని దీపనీ ॥

అడవిపసుపు కారముగ, గాల్యముగ, రుచికరముగ, చేదుగ, జఠరదీపనముగాయుండును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ శోలికాకటు రుష్ణాచ తిక్తా చాగ్నిప్రదీపనీ ।
రక్తదోషం విషం శ్వాసం కాసం హిక్కాంచ నాశయేత్ ॥

అడవిపసుపు కారముగ, వేడిగ, చేదుగ, జఠరదీపనముగ యుండును. మరియు రక్తదోషమును, విషమును, శ్వాసను, దగ్గును, ఎక్కిళ్ళను హరించును.

దార్వికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అరణ్యాశహరిద్రాయాః కుష్ఠ వాతాస్ర నాశనః ॥

అడవిపసుపు దార్వికము కుష్ఠము, వాతమును, రక్తదోషమును నాశముచేయును.

వివరణము.

పసుపును సర్వత్రా వయిరుచేయుదురు. పసుపు ఆకులు, వెడల్పుగలిగి, అనుగువర్ణంపా దళములగి, పసుపుకలిక్కి ఆపవర్ణరంగుగా యుండును. ఇది తోలకరికివాటి ఆపలుపండి పడిపోయిన • వెనక మాఘమాసములో గడ్డదుంపలను తీసి వేదరసము మొదలగునవిపోసి యుడికించి ఎండవెండించి వాడుదురు. ఇది సర్వత్రా అమ్మబడును.

కస్తూరి పసుపు లేక మండపసుపు, యనునది ఆకులు మొదలగునవి పసుపువలెనేయుండి దుంపమాత్రము గుండ్రముగా లావుగ యుండును. అదుంపను ముక్కలుగాకోసి బజారులో విక్రయించుటపనవ్వును. ఈదుంపలు దుకాణములలో సర్వత్రాదొరకును.

అడవిపసుపు అరణ్యములలో యుత్పన్నమగును. అది మొదలగు ఆకారమంతయు, దుంపవాసనయు పసుపువలెనే యుండును గాని దుంపమాత్రము తెలుపురంగుగా యుండును. ఇది నూజవీడు ప్రాంత అరణ్యములలో విశేషముగా కలదు, అరణ్యములలో నల్లదుంపలుగల పసుపుకూడాకలదు. అది వానయందు పసుపుపోలియుండును. ఇది పాపికొండ ప్రాంతములలో దొరకును. రసవాదులకు ఎక్కువ యుపయోగము.

మ్రానిపసుపుపేర్లు.

శ్లో॥ దారుహరిద్రా పర్జన్యా దర్వీ పీతద్రు పీతికాః

కాలేయకం పీతదారు స్థిరరాగాచ కామినీ ॥

దారుహరిద్రా, పర్జన్యా, దర్వీ, పీతద్రు, పీతికా, కాలేయక, పీతదారు, స్థిరరాగా, కామినీ, (కటంకటేరీ, పీతదారు, నిశా, కాలీయక, కామవతీ, దారునిశా, పచంపచా, కర్కటకినీ, ద్వితీయాభా, కపీతక, కలీయక, హరిద్రు, పర్జనీ, హరిద్రా, కాష్ఠా, మర్మరీ, కర్కటినీ, హేమకాంతి, పీతత్వక్, విద్ధిస్థా, పీతచందన, కాష్ఠరజని, హైమవతీ, హేమకాంతిం తా, హేమకాంతా, వసుంధరా, ఇవి మ్రానిపసుపు సంస్కృతనామములు. హిందీ—దారూహల్దీ. కన్నడము—మరిపరిసిన. అరవము మరమంజల్. Scientific (Berberis asiatica).

గుణమురాజనిఘంటు.

శ్లో॥ తిక్తా దారుహరిద్రాతు కటూష్ణా వ్రణమేహనుత్ ॥

కండూ విసర్ప త్వగ్దోష విషకర్ణాక్షి దోషహా ॥

మ్రానిపసుపు కారముగ, వేడిగ, యుండును. మరియు వ్రణమును, ప్రమేహమును, దురదను, విసర్పమును, చర్మదోషమును, విషమును, చెవివ్యాధిని, నేత్రరోగమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ దర్వీ నిశాగుణాకింతు నేత్ర కర్ణ స్యరోగనుత్ ॥

మ్రానిపసుపు పసుపుగుణములుగలది. మరియు నేత్రరోగ, కర్ణరోగ, ముఖరోగములను హరించును.



మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ దర్వీ తద్వద్విశేషేణ కఫాభిష్యందనాశినీ ॥

మ్రానిపసుపు పసుపుగుణములుగలది. విశేషించి శ్లేష్మదోషముచే కలిగిన కంఠరోగమును, పొరలను నాశముచేయును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ తిక్తా దారుహరిద్రా స్యాదుష్ణా వ్రణదోషజిత్ ।

కర్ణ నేత్ర ముఖోద్భూతరోగా న్కండూశ్చనాశయేత్ ॥

మ్రానిపసుపు చేదుగ, నూష్ణముగ, వేడిగ యుండును. మరియు వ్రణమును, కర్ణవ్యాధులను, నేత్రరోగములను, ముఖదోషములను, దురదను నాశముచేయును.

దార్వికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ దార్వ్యా విశేషతో లేప నేత్ర కర్ణ స్యరోగనుత్ ॥

మ్రానిపసుపుదార్వికము పూయుటవలన, విశేషించి, నేత్రరోగములను, కర్ణవ్యాధులను నివారణచేయును.

దార్వీకరసాంజనముపేర్లు.

శ్లో॥ రసాంజనం తార్క్ష్యశైలం రసగర్భంచ తార్క్ష్యజం ॥

రసాంజన, తార్క్ష్యశైల, రసగర్భ, తార్క్ష్యజ, (దార్వీక్వాథోద్భవ, కాలశైలక్య, తార్క్ష్య, రసోద్భూత, రసాగ్రజ, కృతక, వీర్యాంజన, రసనాగర్భ, అగ్నిసార, ఇవి దార్వీకరసాంజన సంస్కృతనామములు. హిందీ—రసౌత.

సిద్ధిభావప్రకాశ.

శ్లో॥ దర్వీక్వాథ సమంక్షీరం పాదం పక్త్వాయధాఘనం ।

తదా రసాంజనఖ్యాతం నేత్రయోః పరమంహితం ॥

మ్రానిపసుపు పచ్చిచెక్కను, కషాయముపోరముగ, కషాయముకాచి, ఆకషాయమందు కషాయమునకు సమానముగా ఆవుపాలనుపోసి ఘట్టిపడువరకుకాచి, దించిన దార్వీకరసాంజనమగును. అది నేత్రములకు అమితహితకరైనది.

గుణముభావప్రకాశ.

శ్లో॥ రసాంజనం కటుశ్లేష్మ విష నేత్ర వికారనుత్ ।

ఉష్ణం రసాయనం తిక్తం ఛేదనం వ్రణదోషనుత్ ॥

దార్వీకరసాంజనము కారముగ, కఫమును, విషదోషమును, నేత్రరోగములను, హరించునదిగ, వేడిగ, ఆయురారోగ్యముల నొసగునదిగ, చేదుగ, ఛేదనముగ, వ్రణదోషహరముగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ దార్వీక్వాథోద్భవం తీక్ష్ణం కటుకంచ రసాయనం । ఛేదనంచ రసేచోష్ణం చ క్షుష్యం కఫనాశనం ॥ వృష్యం విషం రక్తపిత్తం ఛర్ది హిక్కావినాశనం। శ్వాసఘ్నం ముఖరోగఘ్నం పూర్వాచార్యైనిరూపితం ॥

దార్వీకరసాంజనము తీక్ష్ణముగ, కారముగ, రసాయనముగ, భేదనముగ, ఉష్ణరసముగ నేత్రములకు హితముగ, కఫనాశకముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు విషమును, రక్తదోషమును, పిత్తమును, వాంతిని, ఎక్కిళ్ళను, శ్వాసను, ముఖరోగములను హరించును.

దార్వికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ రసాంజనోద్భవా నేత్రవికార వ్రణదోషనుత్ ॥

దార్వీకరసాంజన దార్వికము నేత్రదోషములను, వ్రణదోషములను హరించును.

వివరణము.

మానిపసుపుచెట్టు సామాన్యముగ దీని చెక్క పసుపురంగుగ యుండును. దీనివేరు చెక్కను ఔషధముల కుపయోగింతురు. ఇది అచ్చటచ్చట సక్కువుగా దొరకును.

నమ్మదుంప పేర్లు. (నప్పదుంప లేక గిట్టిగడ్డ).

శ్లో॥ కస్సేరుః గుండకందః స్యాత్సుద్రముస్తా కసేరుకా ।
సూకరేష్టః సుగంధిశ్చ సుకందో గంధకందకః ॥

కసేరు, గుండకంద, క్షుద్రముస్తా, కసేరుకా, సూకరేష్టా, సుగంధి, సుకంద, గంధకందక, (కసేరుక, రాజకసేరుక ఇవి నమ్మదుంప సంస్కృతనామములు. హిందీ—కసేరు. కన్నడము—సేకి నగెడె. Scientific (Tnbess of Scirpuskysoor).

లక్షణముభావప్రకాశ.

శ్లో॥ కసేరు ద్వివిధం తత్తుమహద్రాజ కసేరుకం।
ముస్తాకృతి లఘుస్యాద్యా తచ్చిచోడ మితిస్మృతం ॥

నమ్మదుంప రెండు భేదములుగలది. పెద్దదుంపను రాజకసేరుకమనెదరు. తుంగగడ్డవలె చిన్నదిగానుండు దుంపను, చిచోడయనెదరు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కస్సేరుకః కషాయోల్ప మధురోతి ఖరస్తథా।
రక్తపిత్తప్రశమనః శీతో దాహ శ్రమాపహః॥

నమ్మదుంప వగరుగ, కొంచము మధురముగ, అతిరూక్షముగ, రక్తపిత్తశమనముగ, శీతలముగ, తాపమును, శ్రమను హరించునదిగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ కసేరుకద్వయం శీతం మధురం తువరంగురు।
పిత్త శోణిత దాహఘ్నం నయనామయనాశనం॥
గ్రాహిశుక్రానిల శ్లేష్మా రుచి స్తన్యకరంస్మృతం ॥

రెండువిధములగు నమ్మదుంపలు, శీతలముగ, మధురముగ, వగరుగ, గురుకరముగ, బలబద్ధముగ, ధాతువృద్ధిగ, కఫజనకముగ, అరుచికరముగ, క్షీరప్రదముగ యుండును. మరియు పిత్తము, రక్తదోషమును, తాపమును, నేత్రవ్యాధులను నాశము చేయును.



వివరణము.

నమ్మదుంపయని కొన్నిచోట్లను, నప్పదుంపయని గడివాడతాలూకా కొల్లేటిప్రాంతముల యందును, గిట్టిగడ్డయని కావలిప్రాంతములలోను, ఈదుంపకు పేరులుగలవు. ఈదుంప చెరువులలోను కొల్లేరు మొదలగు సరస్సులలోను, విశేషముగా యుత్పన్నమగును. దీనిఆకులు తుంగకాడవలెయుండి కొంచము పెద్దవిగాయుండును. కాడచివరను తుంగవలె గొలుసుక పుష్పములు కొనవలె సన్నగా యుండును. ఈఆకులు నత్తిగా నీటిపైకి లేచును. దుంప ముదిరినవెనుక ఆదుంపమధ్యనుండి ఒకకాడ వైకి వెడలి ఆకాడ చివరను కొడవటివంపుగల యెర్రని పూవులపైకి వెడలును. అవూవు కార్తికమాస ప్రాంతములలో బయలువెడలును. అప్పుడు దుంపలనుతీసి వండి భక్షించెదరు. దుంపపల్లచేరు చుట్టుకొని తుంగగడ్డాకారముగా పైకి కాయంత కొంచము పొడవుగా యుండును. ఇదికొల్లేటియందు కావలితాలూకా చెరువులయందు విశేషముగా కలవు. ఈదుంపలను యానాదులు మొదలగువారలు తెచ్చి విక్రయించెదరు.

గోవిందదుంపపేర్లు.

శ్లో॥ విష్ణుకందో విష్ణుగుప్తః సుపుష్పీ బహుసంపుటః ।
జలవాసే బృహత్కందో దీర్ఘవంతో హరిప్రియః ॥

విష్ణుకంద, విష్ణుగుప్త, సుపుష్ప, బహుసంపుట, జలవాస, బృహత్కందా, దీర్ఘవంతా, హరిప్రియ, ఇవి గోవిందదుంప సంస్కృతనామములు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ విష్ణుకందస్తు మధురః శిశిరః పిత్తనాశనః।
దాహశోష హరోవృష్యః సంతర్పణహారకః పరః ॥

గోవిందదుంప మధురముగ, శీతలముగ, పిత్తనాశకముగ, తాపహరముగ, శోషమునివారించునదిగ, రుచికరముగ, తృప్తినికలిగించుటయం దుత్తమమయ్యునదిగా యుండును. విష్ణుకంద కోంకణ ప్రసిద్ధనామము.

వివరణము.

గోవిందదుంప అరణ్యములయందుత్పన్నమై తీగెసాగును. ఈదుంపను యానాదులు మొదలగువారలు ఆహారముగా వండి భుజించెదరు. ఇది సర్వత్రా యుండును.

కోలకంద పేర్లు.

శ్లో॥ కోలకందః క్రిమిఘ్నశ్చ పంచలో వజ్రపంచలః।
పటాలః సుపుటశ్చైవ పుటకందశ్చ సస్తథా ॥

కోలకంద, క్రిమిఘ్న, పంచల, వజ్రపంచల, పటాలు, సుపుట, పుటకంద ఇవి కోలకంద సంస్కృతనామములు. హిందీ—పుటాలు, కాశ్మీరప్రసిద్ధనామము. కన్నడము—సంపుటగెడ్డె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కోలకందః కటుష్ణోష్ణః క్రిమిదోష వినాశనః।
వాంతివిచ్ఛర్ది శమనో విషదోష నివారణః।

కోలకంద క్షారముగ, చేదుగ, క్రిమిదోషనాశనముగ, వాంతిహరముగ, అమితకాంతి కరము, ముగ, విషదోషనివారణముగ యుండును.

ధరణీకంద పేళ్లు.

శ్లో॥ ధరణీ ధారణీయాచ వీరపత్రీ సుకందకః।
కందాలు ర్వనకందశ్చ కందాఢ్యో దండకందకః॥

ధరణి, ధారణి, వీరపత్రి, సుకందక, కందాలు, వనకంద, కందాఢ్య, దండకందక, ఇవి ధరణీకంద సంస్కృతనామములు. కన్నడము—నెలగడ్డె. ఇది అనూపప్రసిద్ధము.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురో ధరణీకందః కఫపిత్తా మయాపహః।
రక్తదోష ప్రశమనః కుష్ఠకండూతి నాశనః॥

ధరణీకంద మధురముగ నుండును. మరియు కఫమును, పిత్తవ్యాధులను, రక్తదోషమును, కుష్ఠము, దురదను నాశముచేయును.

మాలాకంద పేళ్లు.

శ్లో॥ అథమాలాకందస్స్యా ద్వాలికందశ్చ పంక్తికందశ్చ।
త్రిశిఖదలా గ్రంథిదలా కందలతా కీర్తితాపోడ॥

మాలాకంద, వాలికంద, పంక్తికంద, త్రిశిఖదలా, గ్రంథిదలా, కందలతా, (బలకంద, ఇవి మాలాకంద సంస్కృతనామములు. కన్నడము—కరియగోలీ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మాలాకందః సుతీక్ష్ణః స్యాద్గండమాలా వినాశకః।
దీపనో గుల్మహారశ్చ వాతశ్లేష్మా పకర్షకృత్॥

మాలాకంద తీక్ష్ణముగ, జఠరదీపనముగ యుండును. మరియు గండమాలను, గుల్మమును, వాతమును, కఫమును హరించును.

చండాలకంద పేళ్లు.

శ్లో॥ పోత్రికశ్చండాలకందస్స్యా దేకపత్రో ద్విపత్రకః।
త్రిపత్రాద్ధ చతుఃపత్రః పంచపత్రశ్చ భేదతః॥

చండాలకంద, ఏకపత్ర, ద్విపత్ర, త్రిపత్ర, చతుఃపత్ర, పంచపత్ర, ఈ భేదముచేతను, ఐదు విధములయ్యినది. కన్నడము—నాడిగగడ్డె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చండాల కందో మధురః కఫపిత్తాస్ర దోషజిత్।
విషభూతాది దోషఘ్నో విజ్ఞేయశ్చ రసాయనః॥

చండాలకంద మధురమైనది. కఫమును, పిత్తమును. రక్తదోషమును, విషదోషమును, భూతబాధను హరించును. మరియు ఆయురారోగ్యముల నిచ్చును.

శైలకంద పేళ్లు.

శ్లో॥ అథశైలకంద ఉక్తో ద్రావకకంద స్శిలాంకిరటజశ్చ॥
కరవీరకంద సంజ్ఞో జ్ఞేయ స్శిలచిత్రపత్రకోనామా॥



శైలకంద, ద్రావకకంద, శిలాంకిరటజ, కరవీరకంద, కరవీరకందసంజ్ఞ, శిలచిత్రపత్రక, ఇవి శైలకంద సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ లోహద్రావీ శైలకందః కటూష్ణో వాతాపస్మార హారీవిషారిః।
శోఫఘ్నః స్యాద్బంధకారీరసస్య ద్రాగేవా దేహసిద్ధిం విధత్తే॥

శైలకంద లోహమును ద్రవింపజేయునది, (కరగించునది) కారముగలది, వేడిమిగలది, రసమును బంధించునది, వెంటనే దేహసిద్ధిని కలిగించునది. మరియు వాతమును, అపస్మారమును, విషమును, వంజును హరించునది.

లక్ష్మణాకంద పేళ్లు.

శ్లో॥ లక్ష్మణా పుత్రకందాచ పుత్రదా నాగినీతథా।
నాగాహ్వా నాగపత్రీచ తులినీ మజ్జికాచసా॥
అస్రబిందుచ్ఛదాచైవ సుకందా దశధాహ్వయా॥

లక్ష్మణా, పుత్రకందా, పుత్రదా, నాగినీ, నాగాహ్వా, నాగపత్రీ, తులినీ, మజ్జికా, అస్రబిందుచ్ఛదా, సుకందా, (మక్షికా, ఇవి లక్ష్మణాకంద సంస్కృతనామములు. కన్నడము-పుటమగడ్డె.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ లక్ష్మణా మధురా శీతా స్త్రీవంధ్యత్వవినాశనీ।
రసాయనకరీ బల్యా త్రిదోషశమనీపరా॥

లక్ష్మణాకంద మధురముగ, శీతలముగ, స్త్రీలవంధ్యత్వమును నాశముచేయునదిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, బలప్రదముగ, త్రిదోషములను శమింపజేయుటయం దుత్తమమైనదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లక్ష్మణాకందకః శీతో మధురశ్చ రసాయనః।
గర్భప్రదశ్చ వృష్యశ్చ త్రిదోష వ్రణనాశనః॥

లక్ష్మణాకంద శీతలముగ, మధురముగ, రసాయనముగ, గర్భకారిణిగ, ధాతుపుష్టిగ యుండును. మరియు త్రిదోషములను, వ్రణమును, వాతమును, నివారణచేయును.

ద్రావకగుణములర్క ప్రకాశ.

శ్లో॥ లక్ష్మణార్కంతు యోన్యాసేవ్యం ద్యాపిలభే తేసుతం॥

లక్ష్మణకంద ద్రావకమును, వంధ్యాస్త్రీ సేవించిన, పుత్రసంతానాలగును.

లక్షణము.

—లక్ష్మణకందము చాలా తక్కువగా దొరకును, ఇది పర్వతములు, మొదలగువానిమీద యుత్పన్నమగును. దీనిఆకులు పెడల్పుకలిగి యర్రచందనమువంటి మచ్చలు గలిగియుండును. దీనిక్రిందను తెల్లని రంగుగల దుంపయుండును.

త్రిపర్ణీకందపేర్లు.

శ్లో॥ త్రిపర్ణికా బృహత్పత్రీ ఛిన్నగ్రంథినికా తథా।
కందాలుః కందబహులా హ్యమ్లవల్లీ విషాపహా॥

త్రిపర్ణికా, బృహత్పత్రీ, ఛిన్నగ్రంథినికా, కందాలు, కందబహులా, అమ్లవల్లీ, విషాపహా, (బృహత్పత్రీ, ఛిన్నగ్రంథికా, కందాలు, ద్రుమారుహా, ఇవి త్రిపర్ణీకంద సంస్కృతనామములు. ఇది అనూప ప్రశస్తమైనది. తిలపర్ణి కొంకణ నామము.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ త్రిపర్ణీ మధురా శీతా శ్వాస కాస వినాశనీ।
పిత్తప్రకోపశమనీ విష వ్రణహరాపరా॥

త్రిపర్ణీకందము మధురముగ, శీతలముగనుండును. మరియు శ్వాసము, దగ్గు, పిత్తప్రకోపము, విషము, వ్రణమును హరించును.

లక్షణము రాజనిఘంటు.

శ్లో॥ అశ్వారి పత్రసంకాశైః తిలబిందు సమన్వితైః।
స్నిగ్ధా స్థలభూమిష్ఠః తిలకందోఽపి విశ్రుతః॥

త్రిపర్ణీకందము గన్నేరు ఆకులవంటి ఆకారముగలిగి, నూవుగింజలవంటి మచ్చలుగలిగి, తేమగల భూములయందు, తిలకందయను నామముతో ప్రసిద్ధిచెంది యుండును.

గుచ్ఛకందపేర్లు.

శ్లో॥ గుచ్ఛాహ్వకంద స్తబకాహ్వకందో।
గులచ్ఛకందశ్చ విఘుంటికాభిధః॥

గుచ్ఛాహ్వకంద, స్తబకాహ్వకంద, గులచ్ఛకంద, విఘుంటికా, ఇవి గుచ్ఛకంద సంస్కృత నామములు. కన్నడము—మచ్చలియాగడ్డె, తైలపారు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ గులచ్ఛకందో మధురః సుశీతలో।
వృష్యప్రదస్తర్పణ దాహనాశనః॥

గుచ్ఛకంద మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, తృప్తికరముగ, తాపనాశకముగ యుండును.

హస్తిజోడీకంద నామగుణము.

శ్లో॥ హస్తిపర్యాయ పూర్వస్తు జోడీనైద్యవర్ణైః సమీరితః।
కరజోడీ రితిఖ్యాతో రసబద్ధాది వశ్యకృత్॥

హస్తిజోడి, కరజోడి, ఇవి హస్తిజోడీకంద సంస్కృతనామములు. హస్తిజోడీకంద, పాదరసము బంధించునది. వశీకరణము చేయునది.

పరికగడ్డపేర్లు.

శ్లో॥ శృంగాటకః శృంగరుహో జలవల్లీ జలాశ్రయా।
శృంగకందః శృంగమూలీ విషాణీ సప్తనామకః॥



శృంగాటక, శృంగరుహా, జలవల్లీ, జలాశ్రయా, శృంగకంద, శృంగమూలీ, విషాణీ. (శృంగాటు, జలాశయ, శృంగమూల, జలకంద. ఇవి పరికగడ్డ సంస్కృతనామములు. Scientific (Trapabispinosa)

పరికగడ్డకాయలపేర్లు.

శ్లో॥ శృంగాటకం జలఫలం త్రికోణఫలమిత్యపి॥

శృంగాటక, జలఫల, త్రికోణఫల, (జలఫలి, సంఘాటికా, వారికంటక, శృంగాటు, వారికుబ్జక, జలకంటక, శృంగరుహ, త్రికోటు, త్రికటు, త్రిక. ఇవి పరికగడ్డకాయల సంస్కృతనామములు. హిందీ—సింఘాడా.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శృంగాటకః శోణితపిత్తహారీ లఘుః సరో వృష్య తమోవిశేషాత్।
త్రిదోష తాప శ్రమ శోషహారీ రుచిప్రదో మేహన దార్ఢ్య హేతుః॥

పరికగడ్డ రక్తపిత్తహరముగ, తేలికగ, విరేచకముగ, అధికధాతువృద్ధిగ, త్రిదోషశమనముగ, తాపనివారకముగ, శ్రమనాశకముగ, శోషను నివర్తిచేయునదిగ, రుచిప్రదముగ, లింగమునకు దార్ఢ్యమును కలిగించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శృంగాటకః శ్యామలివృష్యో లఘుర్గ్రాహీ రుచిప్రదః। శుక్రలో వాతకఫకృ
ద్గురు మేహన దార్ఢ్యకృత్॥ తువరో మధురః శీతస్తర్పణః స్వాదుపిత్త
జిత్। దాహ త్రిదోష మేహఘ్నో రక్తదోష భ్రమాపహః॥ శోషసంతా
పహారీ క్తః పూర్వవైద్యై మహర్షిభిః॥

పరికగడ్డ అధికధాతువృద్ధిగ, తేలికగ, మలబద్ధముగ, రుచిప్రదముగ, శుక్లజనకముగ, వాతకారకముగ, కఫప్రదముగ, గురుకరముగ, లింగమునకు దార్ఢ్యమును కలిగించునదిగ, వగరుగ, మధురముగ, శీతలముగ, తృప్తికరముగ, స్వాదిష్టముగ యుండును. మరియు పిత్తమును, దాహమును, త్రిదోషములను, ప్రమేహమును, రక్తదోషమును, భ్రమను, శోషను, తాపమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ శృంగాటం గురువిష్టంభి శీతలం రక్తపిత్తనుత్॥

పరికగడ్డ గురుకరముగ, మలబద్ధముగ, శీతలముగ, రక్తపిత్తహరముగ యుండును.

గుణముభావప్రకాశ.

శ్లో॥ శృంగాటకం హిమం స్వాదుగురు వృష్యం కషాయకం।
గ్రాహిశుక్రానిల శ్లేష్మప్రదం పిత్తాస్ర దాహనుత్॥

పరికగడ్డకాయలు శీతలముగ, మధురముగ, గురుకరముగ, శుక్లజనకముగ, వగరుగ, మలబద్ధముగ, వాతకారకముగ, కఫప్రదముగ యుండును. మరియు రక్తపిత్తమును, తాపమును హరించును.

మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ గ్రాహిపిత్తానిల శ్లేష్మప్రదం శృంగాటకంతథా॥

పరికగడ్డకాయలు పిత్త, వాత, కఫ, జనకముగ యుండును.

లక్షణము.

పరిశోగడ్డతీగ పెద్దపెద్ద చెట్లపులలో పరోవరములలో యున్నవగును. దీనిఆకులు సంధ్రముగలిగి, లకుపచ్చగ, యెఱుపుగాయుండును. దీనికి దిగువను దుంపయుండును.

పరిశోగడ్డతీగను మాడుధారలుగల కాయలు కాచును. ఆకాయ చివరను రెండు ముండ్లు వకమొనగా కల్గియుండును. ఈకాయలు కొన్ని పచ్చనిరంగుగ, కొన్ని మెరుపురంగుగ, కొన్ని మా నరిరంగుగ, మరియు మందిరంగు, రంగులేక కొన్నిటికి దిగువను యొకరంగు, పైనమరియొకరంగు ఈవి ధుగా కాయలు అద్భుతముగా యుండును. ఆకాయను పగులతీసిన తెల్లనిపప్పుయుండును. ఆపప్పును జహూపరిగ్రహమైనదానిగా నెంచి ప్రతిష్ఠులు భక్షించెదరు. ఈకాయలను కూరకుకూడా యుపయోగింతు రు పప్పును యెండించి పిండిచేసి ఫలహారములు తయారుచేయుదురు.

నరా:—గుణములలో రాజనిఘంటులో రాజవల్లభ నిఘంటులలో వ్రాసినవి కేవలము దుంప గుణములు. నిఘంటురత్నాకరము ధాన్యప్రకాశములలో వ్రాసినవి దుంపయొక్క— కాయయొక్క గుణము లచేరిక మదనపాల నిఘంటుకేవలకాయదిగా కనుపించుచున్నది.

ముఖాలుకంద పేర్లు.

శ్లో॥ ముఖాలు ర్మండపారోహో దీర్ఘకందః సుకందకః।
స్థూలకందో మహాకందః స్వాదుకందశ్చసస్తథా॥

ముఖాలు, మండపారోహ, దీర్ఘకంద, సుకందక, స్థూలకంద, మహాకంద, స్వాదుకంద, ఇవి ముఖాలుకంద సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ముఖాలుకఃస్యా న్మధురః శిశిరః పిత్తనాశనః।
రుచికృ ద్వాతకృచ్చైవ దాహశోష తృషాపహః॥

ముఖాలుకందము మధురముగ, శీతలముగ, పిత్తనాశనముగ, రుచికరముగ, వాతజనకముగ యుండును. మరియు తాపమును, శోషను, దాహమును హరించును.

పిండాలుకంద పేర్లు.

శ్లో॥ పిండాలుః స్యాద్గ్రంథిలః పిండకందః కందగ్రంథీ రోమశో రోమకందః।
రోమాలుః స్యాత్సోపి తాంబూలపత్రో లాలాకందః పిండకోయందశాహ్వం॥

పిండాలు, గ్రంథిల, పిండకంద, కందగ్రంథి, రోమశ, రోమకంద, రోమాలు, తాంబూలప త్ర, లాలాకంద, పిండకోయ, ఇవి పిండాలుకంద సంస్కృతనామములు. హిందీ—పెండాలు. కన్నడ ము—బిలియహెండల.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పిండాలు ర్మధురశ్శీతో మూత్రకృచ్ఛ్ర మయాపహః।
దాహశోష ప్రమేహఘ్నో వృష్యః సంతర్పణోగురుః॥

పిండాలుకందము మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, తృప్తికరముగ, గురుకరముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రరోగమును, తాపమును, శోషను, ప్రమేహమును హరించును.



కాసాలుకంద పేర్లు.

శ్లో॥ కాసాలుః కాసకందశ్చ కంటాలు శ్శాలుకశ్చసః।
అలుర్విశాలపత్రశ్చ పత్రాలుశ్చేతి సప్తధా॥

కాసాలు, కాసకంద, కంటాలు, శాలుక, ఆలు, విశాలపత్ర, పత్రాలు, ఇవి కాసాలుకంద సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాసాలు రుగ్రకండూతి వాతశ్లేష్మ మయాపహః।
అరోచక హరః స్వాదుః పథ్యో దీపనకారకః॥

కాసాలు మధురముగ, పథ్యకరముగ, జఠరదీపనకరముగ యుండును. మరియు అధికదురదను, వాతమును, కఫవ్యాధులను, అరుచిని హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ కాసాలుకం కండూకారం మధురం పథ్యకారకం।
దీపనం రుచిప్రదంప్రోక్తం కఫ వాత రుజాపహం॥

కాసాలుకందము దురదను కలిగించునదిగ, మధురముగ, పథ్యకరముగ, జఠరదీపనముగ, రుచిప్రదముగ యుండును. మరియు కఫ, వాతవ్యాధులను నివారణచేయును.

శుభ్రాలుకంద పేర్లు.

శ్లో॥ శుభ్రాలు ర్మహిషీకందో లులాయకందశ్చ శుక్లకందశ్చ।
సర్పాభోఽ వనవాసి విషకందో నీలకందోన్యః॥

శుభ్రాలు, మహిషీకంద, లులాయకంద, శుక్లకంద, సర్పాభ, వనవాసి, విషకంద, నీల కంద, ఇవి శుభ్రాలుకంద సంస్కృతనామములు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణో మహిషీకందః కఫవాతమయాపహః।
ముఖజాడ్యహరోరుచ్యో మహాసిద్ధికరఃపరః॥

శుభ్రాలుకందము కారముగ, వేడిగ, రుచికరముగ, మహాసిద్ధికరముగ, తెలుపుగాయుండు ను. మరియు కఫమును, వాతవ్యాధులను, ముఖజాడ్యమును హరించును.

ఘోండాలుకంద పేర్లు.

శ్లో॥ ఘోండాలు ర్లోహితాలుశ్చ రక్తపత్రో మృదుచ్ఛదః॥

ఘోండాలు, లోహితాలు, రక్తపత్ర, మృదుచ్ఛద, ఇవిఘోండాలుకంద సంస్కృతనామము లు. కన్నడము—నోన్నగెణసు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఘోండాలుః శ్లేష్మవాతఘ్నః కటూష్ణో దీపనశ్చసః॥

ఘోండాలుకందము శ్లేష్మమును, వాతమును హరించును. కారముగ, వేడిగ, జఠరదీపనము గయుండును.

పానీయాలుకంద పేర్లు.

శ్లో॥ పానీయాలు స్థలాలుః స్యాదనూపాలు రవాలుకః ॥

పానీయాలు, జలాలు, అనూపాలు, అవాలుక ఇవి పానీయాలుకంద సంస్కృతనామములు. కన్నడము—నీరుగెణసు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పానీయాలు స్త్రిదోషఘ్నః సంతర్పణకరః పరః ॥

పానీయాలుకందము త్రిదోషహరముగ, తృప్తికరముగ యుండును.

నీలాలుకంద పేర్లు.

శ్లో॥ నీలాలు రసితాలుఃస్యాత్ కృష్ణాలుః శ్యామలాలుకః ॥

నీలాలు, రసితాలు, కృష్ణాలు, శ్యామలాలుక, ఇవి నీలాలుకంద సంస్కృతనామములు. కన్నడము—కరియగెణసు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నీలాలు ర్మధురః శీతః పిత్తదాహ శ్రమాపహః ॥

నీలాలుకందము మధురముగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను హరించును.

స్థావరవిష భేదనామములు.

శ్లో॥ వత్సనాభః సహారిద్రః సక్తుకశ్చ ప్రదీపనః ।
సౌరాష్ట్రికః శృంగికశ్చ కాలకూట స్తథైవచ ॥
హాలాహలో బ్రహ్మపుత్రో విషభేదా అమీనవా ॥

వత్సనాభ, హారిద్ర, సక్తుక, ప్రదీపన, సౌరాష్ట్రిక, శృంగిక, కాలకూట, హాలాహల, బ్రహ్మపుత్ర, విషము ఈతొమ్మిది భేదములుగలది.

వత్సనాభము పేర్లు.

శ్లో॥ అమృతంస్యా ద్వత్సనాభో విషముగ్రం మహౌషధం ।
గరలం మరణం నాగం స్తోకకం ప్రాణహారకం ॥

అమృత, వత్సనాభ, విష, ఉగ్ర, మహౌషధ, గరల, మరణ, నాగ, స్తోకక, ప్రాణహారక, (స్థావరవిష, క్ష్వేడ, దారద, కాకోల, ఆహేయ, గరద, కసాయాల, గర, ఘోర, హాలాహల, భుగర, జాంగల, తీక్ష్ణ, రస, రసాయన, జంగుల, జాంగుల, జీవఘాత, కేవల, ప్రాణహార, ఇవి వత్సనాభ సంస్కృతనామములు. హిందీ—బచనాగ్, మీఠావిష. కన్నడము—వరసనవి, వత్సనాభవిష. అరవము—వసనవి. ఇంగ్లీషు—Aconite.

గుణము భావప్రకాశ.

శ్లో॥ విషం ప్రాణహరం ప్రోక్తం వ్యవాయిచ వికాశిచ । ఆగ్నేయం వాతకఫ హృద్యోగవాహీ మదావహం ॥ వ్యవాయి సకలకాయగుణ వ్యాపనపూర్వకం పాకగమనశీలం । వికాశీ ఓజశ్శోషణ పూర్వకం సంధిబంధశ్లైథిల్య



రణశీలం। ఆగ్నేయం అధికాగ్నిక్రా। యోగవాహీ సంగింగణ గ్రాహకః మదావహం తమో గుణాధిక్యేన బుద్ధివిధ్వంసకం॥

వత్సనాభము ప్రాణహారమైనది. వ్యవాయి, (పక్వమగుటకుముందు వ్యాపించి పచనమగునది) వికాశి. (ఓజస్సును శోషింపజేసి, సంధిబంధములను శిథిలపరచునది) ఆగ్నేయం. (అగ్నితో సమానము గలది) వాతమును, కఫమును హరించునది. యోగవాహి. (గుణములను గ్రహించునది) మదావహము. (తమోగుణాధిక్యమువలన బుద్ధిని చెడగొట్టునదై యున్నది.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ వత్సనాభోఽతి మధురః ప్రోష్ణో వాత కఫాపహః ।
కంఠరుక్ సన్నిపాతఘ్నః పిత్త సంతాపకారకః ॥

వత్సనాభము అధికమధురముగ, వేడిగ, పిత్తజనకముగ, తాపకారకముగ యుండును. మరియు వాతమును, కఫమును, కంఠరోగమును, సన్నిపాతమును హరించును.

మరియు శాలిగ్రామనిఘంటు.

శ్లో॥ రూక్షముష్ణం తథాతీక్ష్ణం సూక్ష్మమాశు వ్యవాయిచ । వికాశి విశదంచైవ లఘ్వపాకీ చ తేదశ ॥ తద్రౌక్ష్యాత్కోపయేద్వాయు మౌష్ణ్యాత్పిత్తం సశోణితం। తైక్ష్ణ్యాన్మతిం మోహయతి మర్మబంధాన్ ఛినత్తిచ ॥ శరీరావయవాన్ సౌక్ష్మ్యాత్ప్రవిశేద్వికరోతిచ । ఆశుత్వాదాశు తద్ధ్యంతి వ్యవాయాత్ ప్రకృతిం భజేత్ ॥ వికాశిత్వాద్విసర్పంతి దోషాన్ ధాతూన్ మలానపి । అతిరిచ్యేత వైశద్యాద్దుశ్చికిత్స్యంచ లాఘవాత్ ॥ దుర్జరంచా విపాకిత్వాత్ తస్మాత్క్లేశయతే చిరం ॥

వత్సనాభము రూక్షముగ, వేడిగ, తీక్ష్ణముగ, సూక్ష్మముగ, ఆశుగ, వ్యవాయిగ, వికాశిగ, విశదముగ, లేలికగ, అపక్వకారిగ, ఈపదిగుణములు వత్సనాభమందుగలవు. రూక్షగుణముచేత వాతమును, ఉష్ణగుణమువలన, పిత్తమును, రక్తమును కుపితముచేయును, తీక్ష్ణగుణమువలన, మతిభ్రమమును, మరియు మర్మసంధులను సడలజేయును. సూక్ష్మగుణమువలన, శరీరావయవములందు వ్యాపించి, వికారములను, ప్రకాశింపజేయును. ఆశుగుణమువలన, అతిశీఘ్రముగా, శరీరావయవములను ప్రకాశింపజేయును, వ్యవాయి గుణమువలన, జీవుని ప్రకృతినిపొందును. వికాశిగుణమువలన, జీవునియొక్క, వాత, పిత్తాదిదోషములయందును, రసరక్తాది సప్తధాతువులయందును, మూత్రాదిమలములయందును, వ్యాపించి ప్రకాశించును. విశదగుణమువలన, అతివిరేచనములను కలిగించును, లఘుగుణమువలన, చికిత్సకసాధ్యముగాకయుండును. అపాకిగుణమువలన, జీర్ణముకాకయుండును. మరియు కష్టసాధ్యమైన, దీర్ఘకాలకష్టములను, పొందింపజేయును.

మరియు.

శ్లో॥ విషం రసాయనం బల్యం వాతశ్లేష్మ వికారనుత్ । కటుతిక్తం కషాయంచ మదకారి సుఖప్రదం ॥ వ్యవాయిచ శిరోవ్యాపీ కుష్ఠవాతాస్ర నాశనం। అగ్నిమాంద్య శ్వాసకాస ప్లీహోదర భగందరం ॥ గుల్మపాండు వ్రణార్శాంసి నాశయే ద్విధిసేవితం ॥

వత్సనాభవిషము విషయుక్తముగ, (సర్పాలు తెలియంగనవిరే?), ఆయుర్వేద శేక్తలవలన శో ధింపఁబడినయెడల ఉమునలమాత్రగా, సేవించిన, ఆయురారోగ్యములను వృద్ధిపరచునదిగ, బలప్రదముగ, వాతశ్లేష్మ వికారహారముగ, కారముగ, వేడిగ, వగరుగ, మదకరముగ, (బుద్ధిని చెరచునదిగ) సుఖప్రదముగ, వ్యవాయిగ, శరీరమునకు వ్యాపించునదిగ యుండును. మరియు విషము, వాతరక్తమును, అగ్నిమాంద్యమును, శ్వాసను, దగ్గును, శ్లేష్మము, ఉదరమును, భగంధరమును, గుల్మమును, పాండువు, వ్రణమును, మొదలగు వానిని నాశనము చేయును.

మరియు

శ్లో॥ విషం ప్రాణహరం ప్రోక్తం వ్యవాయిచ వికాశిచ। ఆగ్నేయం వాతకఫ
హృద్యోగవాహి మదావహం॥ తదేవయుక్తియుక్తంతు ప్రాణదాయి
రసాయనం। యోగ్యానాం త్రిదోషఘ్నం బృంహణం వీర్యవర్ధనం॥

వత్సనాభవిషము వ్యవాయిగ, వికాశిగ, ఆగ్నేయగుణకరముగ, యోగవాహిగ, మదజనకముగ యుండును. విషమును, శోధనాదులచే పరిశుద్ధపరచి యుక్తమాత్రను సేవించిన, ప్రాణదాతగ, ఆయురారోగ్యములను వృద్ధిపరచునదిగ, ధాతువృద్ధిగ, శుక్లవృద్ధిగ యుండును. మరియు వ్రణమును, వాతమును, కఫమును, త్రిదోషములను హరించును.

వత్సనాభరూపము భావప్రకాశే.

శ్లో॥ సింధువార సదృక్పత్రో వత్సనాభ్యాకృతి స్తథా।
యత్పార్శ్వే న తరోర్వృద్ధి ర్వత్సనాభః సభాషితః॥

వత్సనాభము లేతఆకులు, వావిలి ఆకు ఆకారముగా యుండును. దుంప, దూడబొడ్డు ఆకారముగా యుండును. వత్సనాభము చెట్టు ప్రక్కను, (సమీపమున అంటె) ఏచెట్టు పెరుగక యుండును. అట్టిదానిని, వత్సనాభముగా గ్రహించునది.

హారిద్రవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ హరిద్రాతుల్యమూలో యోహారిద్రఃస ఉదాహృతః॥

హారిద్రావిషమూలము పసుపుదుంప ఆకారముగా యుండును.

సక్తుకవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ యద్గ్రంథిః సక్తుకేనైవ పూర్ణమధ్యఃస సక్తుకః॥

దేనిమూలముయొక్క కణుపునందు, పేలపిండివంటి చూర్ణము నిండియుండునో దానిని సక్తుకవిషముగా తెలియంగనది.

ప్రదీపనవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ వర్ణతో లోహితోయఃస్యా ద్దీప్తిమాన్ దహనప్రభః।
మహాదాహకరఃపూర్వైః కథితః సప్రదీపనః॥

యెఱుపురంగుగలిగి, దీప్తిగూడి, అగ్నివంటి కాంతిగలిగి, అమితతాపకరమైనదానిని, ప్రదీపనవిషముగా తెలియంగనది.

సౌరాష్ట్రికవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ సురాష్ట్రవిషయేయఃస్యాత్ససౌరాష్ట్రిక ఉచ్యతే॥

సౌరాష్ట్ర దేశమందుత్పన్నమగు, విషమును, సౌరాష్ట్రికవిషమని తెలియంగనది.



శృంగివిషరూపము భావప్రకాశే.

శ్లో॥ యస్మిన్ గోశృంగకే బద్ధే దుగ్ధం భవతిలోహితం।
సశృంగికఇతిప్రోక్తో ద్రవ్యతత్త్వవిశారదైః॥

దేనిని ఆవుకొమ్ముకుకట్టిన, దానిపాలు, రక్తవర్ణముగా యగునో, అట్టివిషము, శృంగివిషమని తెలియంగనది.

కాలకూటవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ దేవాసుర రణేదేవై ర్హతస్య పృథుమాలినః। దైత్యస్య రుధిరాజ్జాత స్తరురశ్వత్థ సన్నిభః॥ నిర్యాసః కాలకూటోస్య మునిభిః పరికీర్తితః। సోహిక్షేత్రే శృంగబేరే కొంకణే మలయేభవేత్॥

దేవాసురయుద్ధమందు దేవతలవలన చంపబడిన, పృథుమాలియను రాక్షసునియొక్క రక్తముపడినచోట్లను, రావివృక్షమువంటి ఆకారముగల వృక్షము ఉత్పన్నమయ్యెను, దానిపాలయొక్క జిగురును, కాలకూటవిషముగా తెలియంగనది. ఈవృక్షములు, అహిక్షేత్రమందున, శృంగిబేరమందున, కొంకణదేశమందున, మలయాచలమందున యుండును.

హాలాహలవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ గోస్తనాభ ఫలోగుచ్ఛ స్తాలపత్రచ్ఛద స్తథా। తేజసాయస్య దహ్యంతే
సమీపస్థా ద్రుమాదయః॥ అసౌహాలాహలోజ్ఞేయః కిష్కింధాయాం హి
మాలయే। దక్షిణాబ్ధి తటేదేశే కొంకణేఽపిజాయతే॥

దేనిపండ్లు, ద్రాక్షపండ్లవలె గుత్తులుగాయుండునో, ఆకులు, తాటిపత్రములవలె నుండునో, దేనితేజస్సువలన, సమీపవృక్షములు మాడిపోవునో, దానిని హాలాహలవిషముగా తెలియంగనది, ఈ వృక్షములు, కిష్కింధయందు, హిమాలయమందు, దక్షిణసముద్రతటమునందు, కొంకణదేశమునందు యుండును.

బ్రహ్మపుత్రవిషరూపము భావప్రకాశే.

శ్లో॥ వర్ణతః కపిలోయఃస్యాత్తథా భవతిసారతః।
బ్రహ్మపుత్రః సవిజ్ఞేయో జాయతే మలయాచలే॥

దేనిరంగు కపిలవర్ణముగాయుండునో దేనిసారభాగముకూడా కపిలవర్ణముగా యుండునో దానిని బ్రహ్మపుత్రవిషముగా తెలియంగనది. ఇది మలయాచలమందుగలదు.

జాతిభేదములుభావప్రకాశే.

శ్లో॥ బ్రాహ్మణః పాండురస్తేషు క్షత్రియో లోహితప్రభః।
వైశ్యఃపీతః సితఃశూద్రో విషఉక్తశ్చతుర్విధః॥

తెలుపురంగుగలవిషము బ్రాహ్మణజాతి, యెఱుపురంగుగలవిషము క్షత్రియజాతి, పచ్చరంగుగల విషము వైశ్యజాతి, నలుపురంగుగలవిషము శూద్రజాతి, ఈప్రకారము నాలుగుభే[illegible]గలవు.

ప్రయోగభేదములు భావప్రకాశ.

శ్లో॥ రసాయనే విషం విప్రం క్షత్రియం దేహపుష్టయే।
వైశ్యంవ్యాధివినాశాయ శూద్రంవధ్యావధాయహి॥

రసాయనోపయోగమునకు బ్రాహ్మణజాతివిషమును, దేహపుష్టికి క్షత్రియజాతివిషమును, వ్యాధులకు వైశ్యజాతివిషమును, మారణమునకు శూద్రజాతివిషమును, యుపయోగింపవలెను.

కందవిషభేదనామములు సుశ్రుతసంహిత.

శ్లో॥ కాలకూట వత్సనాభ సర్షప కపాలం కర్దమక వైరాటక ముస్తక శృంగీ
విష ప్రపౌండరీక మూలక హాలాహల మహావిష కర్కటకానితి త్రయోద
శ కందవిషాణి॥ ఇత్యేవం పంచపంచా [illegible] స్థావరవిషాణిభవంతి॥

కాలకూట, వత్సనాభ, సర్షప, కపాలక, కర్దమక, వైరాటక, ముస్తక, శృంగీవిష, ప్రపౌండరీక, మూలక, హాలహల, మహావిష, కర్కటక, ఈపదమూడున్ను, కందవిషములు, ఈప్రకారము మూల, త్వక్, సార, పుష్పాది విషములు 55 యేబదియైదు అయియున్నవి.

మరియుసుశ్రుతసంహిత.

శ్లో॥ చత్వారి వత్సనాభాని ముస్తకే ద్వేప్రకీర్తితే।
షట్ చైవ సర్షపాణ్యాహుః శేషాణ్యేకైకమేవతు॥

పైచెప్పబడిన కందవిషములలో, వత్సనాభము నాలుగుభేదములుగాను, ముస్తకవిషము రెండు భేదములుగాను, సర్షపవిషము ఆరుభేదములుగాను యుండును. తక్కినవన్నియు నొక వకటిగా యుండును.

విషభేదములు సుశ్రుతసంహిత.

శ్లో॥ స్థావరం జంగమంచైవ ద్వివిధం విషముచ్యతే।
దశాధిష్ఠాన మాద్యంతు ద్వితీయం షోడశాశ్రయం॥

స్థావరవిషములు జంగమవిషములని, విషములు రెండుభేదములుగానుండును. వీనిలో స్థావర విషము కంద, మూల, పత్ర, పాషాణాదులు, పది భేదములుగా యుండును. జంగమ విషము, చలించునట్టి (తిరుగులాడు) సర్ప, వృశ్చిక, లూతాదుల విషములు. పదునారు భేదములుగా యుండును.

స్థావరవిష పదిభేదములు, సుశ్రుత.

శ్లో॥ మూలం పత్రం ఫలం పుష్పం త్వక్క్షీరం సారఏవచ।
నిర్యాసోధాతవశ్చైవ కందశ్చ దశమఃస్మృతః॥

మూల(వేరు) పత్రం(ఆకు) ఫలం(కాయ) పుష్పం(పువ్వు) త్వక్(చాట) క్షీరం(పాలు) సార(చావ) నిర్యాస(బంక) ధాతువ(ఖనిజములగు పాషాణాదులు) కంద(దుంపలు) ఈప్రకారము స్థావరవిషములు పది భేదములుగలవు.

మూలవిషములు సుశ్రుతసంహిత.

శ్లో॥ క్లీతక్లీతకాశ్వమార గుంజా సుబంధ గర్గక కరఘాట।
విద్యుచ్ఛిఖా విజయా నిత్యేత్యష్టౌమూలవిషాణి॥



క్లీతక, అశ్వమార, గుంజ, (గురుగింజ) సుబంధ, గర్గరక, కరఘాట, విద్యుచ్ఛిఖా, విజయ, ఈయెనిమిదింటివేరులు విషముగా చెప్పబడుచున్నవి.

వ్యా:—అశ్వమార అనగా గన్నేరని కొందరును, ముడిపాకని కొందరును, కరఘాటయనగా మంగచెట్టు వేరని కొందరును, విద్యుచ్ఛిఖా యనగా పొత్తిదుంపయని కొందరు వి...యనగా జాయిచెట్టు వేరని కొందరు చెప్పుచున్నారు.

పత్రవిషములు సుశ్రుతసంహిత.

శ్లో॥ విషపత్రికా లంబా వరదారుక కరంభ మహాకరంభాణి పంచపత్రవిషాణి॥

విషపత్రిక, లంబా, వరదారుక, కరంభ, మహాకరంభ ఈఅయిదింటిఆకులు విషముగా చెప్పబడుచున్నవి.

వ్యా:—విషపత్రికాయనగా గంజాయి ఆకనికొందరు లంబాయనగా చేదుసార ఆనిగెం వరదారు యనగా దేవదారని కొందరును చెప్పుచున్నారు.

ఫలవిషములు సుశ్రుతసంహిత.

శ్లో॥ కుముద్వతీ రేణుకా కరంభ మహాకరంభ కర్కోటక వేణుక ఖద్యోతక
చర్మరీభగంధా సర్పఘాతి నందన సారపాకానీ తిద్వాదశఫలవిషాణి॥

కుముద్వతీ, రేణుక, కరంభ, మహాకరంభ, కర్కోటక, వేణుక, ఖద్యోతక, చర్మరీ, ఇభగంధ, సర్పఘాతి, నందన, సారపాక, ఈపదిరెండు ఫలవిషములుగా చెప్పబడుచున్నవి.

వ్యా:—పైనామములుగల ఫలములు దేశభాష వాడుక గానరాకయున్నవి. లోకమందు ప్రసిద్ధముగా చెప్పబడిన మహావిషఫలములగు ముసిడికాయ ఉమ్మెత్తకాయ పచ్చగన్నేరుకాయ నామములింపు కానరావు.

పుష్పవిషములు సుశ్రుతసంహిత.

శ్లో॥ వేత్ర కాదంబ వల్లిజ కరంభ మహాకరంభాణి పంచపుష్పవిషాణి॥

వేత్ర, కాదంబ, వల్లిజ, కరంభ, మహాకరంభ, ఈఅయిదింటి పుష్పములు విషముగా చెప్పబడుచున్నవి.

త్వక్సారనిర్యాసవిషములు సుశ్రుతసంహిత.

శ్లో॥ అంత్రపాచక కర్తరీయ సౌరీయక కరఘాట కరంభ నందన వరాటకాని స
ప్తత్వక్సార నిర్యాసవిషాణి॥

[illegible]చక, కర్తరీయ, సౌరీయక, కరఘాట, కరంభ, నందన, వరాటక, ఈయేడింటి [illegible] రకములు విషములుగా చెప్పబడుచున్నవి.

క్షీరవిషములు సుశ్రుతసంహిత.

[illegible] స్నుహీ జాలక్షీరాణి త్రీణిక్షీరవిషాణి॥

[illegible]మడు) జాలక్షీరి. ఈమూడింటిపాలు విషముగాచెప్పబడుచున్నవి

[illegible]విషములు సుశ్రుతసంహిత.

[illegible]న్మహరితాలంచ ద్వేధాతువిషే॥

శిలాజిత్తు, హరితాలం (తాళకం) ఈ రెండును పార్థివ. (ఖనిజ, విషములుగా చెప్పబడుచున్న[illegible]

దమున్నది.

వరా:—శిలాజిత్తకమ్ము అనగా పాషాణమని కొందరు చెప్పుచున్నారు. [illegible]

పాషాణాదులు పార్థివ వర్గలో చూచునది.

వరా:—మూలీవరాటి ఉద్భిజ్జాదుల విషములు గుర్తించుటకు తగు సహాయక గ్రంథము[illegible]

లవ తెలుంగుట దుర్లభముగాన హిమాలయ, వింధ్యాచల నివాసులగు కొండజాతులవలన గ్రహించునది[illegible]

ని దల్లవ మితాగ్రులు వ్రాయుచున్నారు. వర్లకమిర్పుని కాలమునకే తెలియని ఇప్పుడు అతిదుర్ల[illegible]

న్ తప్పదు.

## స్థావరవిషభక్షణదోషములు.

శ్లో॥ స్థావరంతు జ్వరం హిక్కాం దంతహర్షం గలగ్రహం।
ఫేనవమ్యరుచి శ్వాస మూర్ఛాశ్చ జనయేద్విషం॥

స్థావరవిషము జ్వరమును, ఎక్కిళ్ళను, దంతహర్షమును, కంఠపడుటను, నోటవెంటనురుగ[illegible]
ను, అరుచిని, శ్వాసను, మూర్ఛను కలిగించును.

## శుద్ధవిషగుణము.

శ్లో॥ యేదుర్గుణా విషేఽశుద్ధే తేస్యుర్హీనవిశోధనాత్।
తస్మాద్విషం ప్రయోగేషు శోధయిత్వా ప్రయోజయేత్॥

యేదుర్గుణములుగలవో అవి శుద్ధిచాయని విషమందుగలవు. గాన దోషములు రహితమగున
ట్లు శుద్ధిచేస్ని విషమును, సమస్తౌషధములయం దుపయోగించునది.

## విషసేవనవిధి సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ నానారసౌషధైర్యేతు దుష్టాయాంతి హతాగదాః। తేనస్యంతి విషేదత్తే
శీఘ్రం వాతకఫోద్భవాః॥ శరద్గ్రీష్మవాసంతేషు వర్షాసుచప్రదాపయేత్।
చాతుర్మాస్యే హేమంతేశిశిరే కుష్ఠయిాతాదికానపి॥ దాతవ్యం సర్వరో
గేషు ఘృతాశినిహితాశిని। క్షీరాశిని ప్రయోక్తవ్యం రసాయనరతేనరః॥
బ్రహ్మచర్యావిధానాంహి విషకల్పేసమాచరేత్। పథ్యే స్వస్థా మనాభూ
త్వా తథాసిద్ధిర్నసంశయః॥ ఆచార్యేణతు భోక్తవ్యం శిష్యప్రత్యయకా
రకం। విషేశుద్ధిర్హి తదపిమాత్రయా నాన్యథాభవేత్॥ సర్వరోగప్రశమ
నం దృష్టి పుష్టికరంవిషం॥

అనేకవిధములగు ఔషధప్రయోగములవలన నివారణకాని [illegible]
నవలన నివర్తియగును. శరద్గ్రీష్మాది సమస్తఋతువులయందు (ఆరుఋ[illegible] (ఆట) క్షీరం(పాలు) పా
గానే యివ్వవలసినది. విషము నాలుగుమాసములు సేవించిన వస్తు[illegible]లు) ఈప్రకారము స్థావరవి
యును. విషమును, సమస్తరోగములందు యుపయోగించునది. రసా[illegible]
మును, పథ్యాహారమును, క్షీరములను, సేవించి (బ్రహ్మచర్య దీక్ష[illegible]
రెను. ఈప్రకారము పథ్యకరముగ సేవించిన ఆరోగ్యసిద్ధి నిశ్చయ గర్గక కరఘాట।
శు విశ్వాసమును కలిగించుటకుగాను గురువు (వైద్యగురువు) [illegible]॥



[illegible]చెప్పబడును. శుద్ధిచేసినవిషమును స్వాదుముగ సేవించి దాహదులను. శుద్ధిచేసిన విషమును మాత్రతో
పాడము యుపయోగించిన సమస్తరోగములను హరించును. దృష్టిని శుద్ధిపరచును. శరీరమునకు పుష్టిని
[illegible]కలిగించును.

## విషమాత్రప్రమాణము.

శ్లో॥ ప్రశాస్తకంఠవేద్యాన పథ్యస్తం తిలమాత్రయా।
సర్వరోగహరంన్నాణాం జాయతే శోధితంవిషం॥

శుద్ధిచేసిన్ని విషమును, నువ్వుగింజప్రమాణము మాత్ర ప్రారంభించి యొకటి దినములు[illegible]
తిమ్ముకొని, అనంతరము మరియొక నువ్వుగింజ ప్రమాణమును వృద్ధిచేయుచు సేవించిన సమస్తరోగము
లు నివర్తిజెందును.

## మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ప్రథమేసార్షపీమాత్రా ద్వితీయే సార్షపద్వయం। తృతీయేచ చతుర్థేచ
పంచమే దివసేతథా॥ షష్ఠేచ సప్తమేచైవ క్రమవృద్ధ్యా వివర్ధయేత్।
సప్తసర్షపమాత్రేణ ప్రథమం సప్తకంభవేత్। ఏవంమాత్రా విషం దేయం
[illegible] చతుర్థసప్తకేత
తృతీయం సప్తకేక్రమాత్। వృద్ధిహ్రాసా ప్రదాతవ్యం [illegible] పరాంమాత్రా భిషగ్వరైః। [illegible]
థా॥ ఏవం సప్త సమాయాతే పరాంమాత్రాం [illegible] కారయేత్॥ సేవన క్రమహాన్యాతు [illegible]
[illegible]తు తలస్యాగంతు [illegible] గుంజామాత్ర[illegible]
[illegible] ఏవంమాత్రా సేవనంస్యా[illegible]। వి[illegible]
[illegible] పరామాత్రాధికామతా। [illegible]
[illegible]ం॥
[illegible]గింజప్రమాణము
[illegible]వారు.

విషసేవనకాలము మనుజుడు నెయ్యి, పాలు, పంచదార, తేనె, గోధుమలు, వీయ్యము, మిరియములకారము, నైంధవలవణము, దానిమ్మపండ్లు, మధురపదార్థములు, శీతలపానకము, బ్రహ్మచర్య ము, చల్లని దేశములో నుండుట, చల్లనికాలములో విషమాత్రను సేవించుట, చల్లనినీరు త్రాగుటను లాచరింతురు.

స్థావరవిషాధిక భక్షణచేసిన సప్తవేగములు సుశ్రుతసంహిత.

శ్లో॥ స్థావరస్యోపయుక్తస్య వేగేతు ప్రథమేన్నృణాం। శ్యావాజిహ్వా భవేత్స్తంభా మూర్ఛాశ్చాసశ్చ జాయతే॥ ద్వితీయే వేపథుః స్వేదోదాహః కంఠ రుజస్తథా। విష మామాశయప్రాప్తం కురుతే హృదివేదనాం॥ తాలుశోషం తృతీయేతు శూలం చామాశయేభృశం। దుర్వర్ణే హరితేశూనే జాయతే చాస్యలోచనే॥ పక్వాశయ గతేతోదో హిక్కాకాసోంత్రకూజనం। చతుర్థే జాయతేవేగే శిరసశ్చాతి గౌరవం॥ కఫప్రసేకో వైవర్ణ్యం పర్వభేదశ్చ పంచమే। సర్వదోష ప్రకోపశ్చ పక్వాదానేచ వేదనా॥ షష్ఠే ప్రజ్ఞా ప్రణాశశ్చ భృశంవాప్యతిసార్యతే। స్కంధపృష్ఠ కటీభంగః సన్నిరోధశ్చ సప్తమే।

...రవిష అనుచితసేవనవలన మనుష్యునకు యేడురీతుల వేగము...న దోషములు రహితముగు...

...ట్లు శుద్ధిచేసిన విషమును ...లుకకు వలుపురంగుగలిగి, కళింద్వా మేర్పడు...

... చమట, శాపము, దురద, ఆమా...

...మాడపస్థితియందు, పెద్ద...మునిఘంటు.

శ్లో॥ నానారసానవదైశ్చ్యర్థమునుబంధి... హీనారోగదాః। తేసస్యంతి విషేదత్తే శీఘ్రం వాతకఫోద్భవాః॥ ...వ్యానం తేను వర్షానుచప్రదాపయేత్। చాతుర్మాస్యే హతేరోగా కుష్ఠయీతాదికానపి॥ దాతవ్యం సర్వరోగేషు ఘృతాశినిహితాశిని। క్షీరాశిని ప్రయోక్తవ్యం రసాయనరతేనరః॥ బ్రహ్మచర్యా విధానాంహి విషకల్పేసమాచరేత్। పథ్యే స్వస్థా మనాభూత్వా తథాసిద్ధిర్నసంశయః॥ ఆచార్యేణతు భోక్తవ్యం శిష్యప్రత్యయకారకం। విషేశుద్ధిర్న్తదపిమాత్రాయా నాన్యథాభవేత్॥ సర్వరోగప్రశమనం వృష్టిపుష్టికరంవిషం॥

అనేకవిధములగు ఔషధప్రయోగములవలన నివారణకాని వా... (శాట) క్షీరం(పాలు) సేవవలన నివర్తియగును. శరద్గ్రీష్మాది సమస్తఋతువులయందు (ఆవుబు...లు) ఈప్రకారము స్థావరవిషానే యివ్వదలచినది. విషము నాలుగుమాసములు సేవించిన వస్తు... యును. విషమును, సమస్తరోగములందు యుపయోగించునది. రసా... మును, పథ్యాహారమును, క్షీరములను, సేవించి బ్రహ్మచర్య దీక్ష... తెను. ఈప్రకారము పథ్యకరముగసేవించిన ఆరోగ్యసిద్ధి నిశ్చయ... గర్గక కరఘాట। కు విశ్వాసమును కలిగించుటకుగాను గురువు (వైద్యగురువు) తినవలె॥